A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY
MADRAS

BY

MAHĀMAHŌPĀDHYĀYA S. KUPPUSWAMI SASTRI, M.A.
PROFESSOR OF SANSKRIT AND COMPARATIVE PHILOLOGY, PRESIDENCY COLLEGE,
AND CURATOR, GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

Prepared under the orders of the Government of Madras

VOL. II—Prabandhas—Śṛṅgāraprabandhas
(PART II)

MADRAS
PRINTED BY THE SUPERINTENDENT, GOVERNMENT PRESS

1927

CONTENTS.

CLASS I—PRABANDHAS—*cont.*

(3) *Śṛṅgāraprabandhas.*

Name of the work.	Numbers
Madanamōhinīvilāsamu ...	617
Madhuravāṇīvilāsamu ...	618
Manucaritramu ...	619–640
Manucaritramu : with commentary ...	641
Manucaritraśabdasūcī ...	642
Mādhavābhyudayamu ...	643, 644
Mitravindāpariṇayamu ...	645, 646
Mukundavilāsamu ...	647, 648
Mūrkhacaritramu ...	649
Mairāvaṇacaritramu ...	650
Mollarāmāyaṇamu...	651–659
Yayāticaritramu ...	660–662
Raghuvaṁśamu ...	663
Ratnāvālīpariṇayamu ...	664, 665
Rasikajanamanōbhirāmamu ...	666–670
Rāghavapāṇḍavīyamu ...	671–677
Rāghavapāṇḍavīyādarśamu with text ...	678–681
Rāghavapāṇḍavīyamu with commentary ...	682–686
Rāghavayādavapāṇḍavīyamu ...	687
Rāghavavāsudēvīyamu ...	688, 689
Rājavāhanavijayamu ...	690
Rājaśēkharavilāsamu ...	691–694
Rādhākṛṣṇavilāsamu ...	695, 696
Rādhāmādhavasamāgamamu ...	697, 698
Rādhāmādhavasaṁvādamu ...	699–705
Radhāmādhavasaṁvādamu with meaning ...	706
Rādhikāsāntvanamu ...	707–710
Rādhikāsāntvanamu with commentary ...	711–713
Rāmābhyudayamu...	714–718
Rukmāṅgadacaritramu ...	719–726
Rukmiṇīpariṇayamu ...	727, 728
Laṅkāvijayamu ...	729
Laṅkāvijayavyākhyā ...	730
Lakṣmīnārāyaṇasaṁvādamu ...	731, 732
Lakṣmīnṛsiṁhavilāsamu...	733
Lakṣmīvilāsamu ...	734, 735
Vallabhāṁbāpariṇayamu...	736

Name of the work.	Numbers
Vallabhāmbāpariṇayasūcī	737
Vasucaritramu	738–748
Vasucaritramu with commentary	749–761
Vāṇīvilāsavanamālika	762–766
Vikacōtpalamāla	767
Vikramārkacaritra	768
Vijayavilāsamu	769–781
Vijayavilāsamu with commentary	782–785
(Allāḍa) Vijayabhūpatisiṁhavilāsamu...	786
Viṣṇumāyānāṭakamu	787, 788
Viṣṇumāyāvilāsamu	789, 790
Vīrabhadravijayamu	791–795
Vaijayantīvilāsamu	796–801
Vaijayantīvilāsamu : Saṭīkamu...	802, 803
Śakuntalāpariṇayamu	804–806

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

VOLUME II, PART 2.

CLASS I. PRABANDHAS—*(continued)*.

3. ŚṚṄGĀRAPRABANDHAS—(*cont.*)

No. 617. మదనమోహినీవిలాసము.

MADANAMŌHINĪVILĀSAMU.

Pages, 5. Lines, 21 on a page. Mode of writing, good but containing mistakes.

Begins on fol. 146*a* of the MS. described under No. 601.

Fragmentary.

This Prabandha apparently describes the love of Nalakūbara to Madanamōhini who were made to meet by the mediation of a parrot. The name of the author is not given.

Beginning:

క. ఒనరించి భృత్యు లంతటఁ
జనుపిమ్మటఁ దమ్మికొలనిచల్లని గాడ్పుం(ల్)
దనమది విరహానలమున్
కనకన(మని) రవలు తిన్నఁగాఁ బైనొలయన్.

End:

సీ. పిమ్మటిగొని మిన్ను బెదరిచూచి చరించు
నెఱక లార్చుచుఁ గేళి కెకిరి యెకిరి
తల్లడింపుచు భామ తాపంబుఁ దలపోసి
యలమినకౌఁగిట నాఁచి యాఁచి
క నుండి నిట్టూర్పు లడరంగ నూరార్చు
మొన(ముకురు)ముకురున మోపి మోపి

తెగువమైఁ జన లేక తిరిగి సారెకుఁ గాంచి
నిలుచున్నఁ గన్నీరు నించి నించి
తవిలి నెఱసంజ మఱిమఱి యనలఁ ద్రోయ
జాఱికఁ గూడక చనుసట్టిజోడుఁ బాసి
కరఁగి విరహాగ్ని . . . . .

(వి-వి.)—

తుదమొదళ్లు లేనిస్వల్పభాగముమాత్రము. వ్రాఁత చాకచక్యముగ నున్నది. తప్పులు కలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందలికథ నలకూబరుఁడు, మదనమోహిని వీరలను గుఱించి నదిగాఁ గాన్పించుచున్నది. నలకూబరుఁ డాపడఁతికొఱకుఁ జింతింపుచుండ నొకచిలుక వచ్చి వాని నోదార్చి యానాతిం గూర్చెద ననుటయు నస్తమగాగవర్ణనము నీభాగమునవర్ణింపఁబడినవి. దీని నెవ్వరు రచియించిరో తెలియరాదు.

No. 618 మధురవాణీవిలాసము.

MADHURAVĀṆĪVILĀSAMU.

Pages, 122. Lines, 22 on a page. Mode of writing, fair but containing plenty of mistakes.

Begins on the fol. 26*a* of the MS. described under No. 372.

Incomplete. Contains the first five Āśvāsas.

This is the same work as that described under R. No. 41*d* of the Triennial Catalogue of MSS., Part 3, Vol. I.

(వి-వి.)—

తొలియైదాశ్వాసము లున్నవి కాని గ్రంథము పూర్తియైనట్లు తోఁపదు. వ్రాఁత యొకతరబడిగా నున్నది కాని తప్పులు పెక్కులు గలవు.

ఇది త్రై. క్యా. నెం 41 రున వర్ణితమైన గ్రంథమువంటిదే.

No. 619. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 136. Lines, 6 on a page. Mode of writing, good but not quite correct. Condition, good. Appearance, not old.

Complete in six Āśvāsas.

The date of transcription and the name of the scribe given in the MS. are extracted in the Telugu remarks below.

This celebrated Prabandha describes mainly the events and incidents that led to the birth of Svārōciṣa Manu and his father, as given in the Mārkaṇḍēya Purāṇa (Sanskrit). The work is therefore called also Svārōciṣamanusambhavamu. The author is the well known Allasāni Peddanārya, son of Cokkanāmātya of Nandavara sect, and disciple of Śaṭhakōpayati. The author bore the title Āndhrakavitāpitāmaha, and dedicated the work to Kṛṣṇadēvarāya of the Tuluva line of kings. This king is said to have borne the titles of Vīrapratāpa, Mūrurāyaragaṇḍa Rājaparamēśa, etc; and his genealogy and some of his victories are referred to in the introduction of the work which is given as extracts below.

Beginning:

శ్రీవక్షోజకురంగనాభ మెదపైఁ జెన్నొంద విశ్వంభరా
దేవిం దత్కమలాసమీపమునఁ బ్రీతి న్నిల్పినాఁడో యనం
గా వందారుసనందనాదినిజభక్తశ్రేణికిం దోఁచురా
జీవాత్ముండు కృతార్థుఁ జేయు శుభదృష్టిం గృష్ణరాయాధిపున్.

* * *

క. కొలుతున్ మద్గురు విద్యా
నిలయుం గరుణాకటాక్షనిబిడజ్యోత్స్నా
దళితాశ్రితజనదురిత
చ్ఛలగాఢధ్వాంతసమితి శఠగోపయతిన్.

* * *

క. అని యిష్టదేవతావం
దనసుకవిస్తుతులుఁ గుకవితతినికృతియుఁ జే
సి నవీనకావ్యరచనకు
ననుకూలకథల్ దలంచునాసమయమునన్.

సీ. ఉదయాచలేంద్రంబు మొదల నెవ్వనికుమా
రతకుఁ గ్రౌంచాచలరాజ మయ్యె
నావాజిపతిశకంధరసింధురాధ్యక్షు
లరిగాపు లెవ్వానిఘన(ఖర)తరాసి
కాపంచగౌడధాత్రీపదం బెవ్వాని
కళ(సి)వారుగా నేఁగునట్టిబిరుదులు

సకలయాచకజనాశాపూర్తి కెవ్వాని
ఘనభుజాదండంబు కల్పశాఖి
ప్రబలరాజాధిరాజవీరప్రతాప
రాజపరమేశబిరుదవిభ్రాజి యెవ్వఁ
డట్టి శ్రీకృష్ణదేవరాయాగ్రగణ్యుఁ
డొకనాఁడు కుతూహలం బుప్పతిల్ల.

* * * *

క. భువనవిజయాఖ్యసంస
ద్భువనస్థితసింహపీఠిఁ బ్రాజ్ఞులగోష్ఠిన్
గవితామధురిమ డెందము
దవులం గొలువుండి సదయత న్ననుఁ బలికెన్.

తే. సప్తసంతానములలోనఁ బ్రశస్తిఁ గాంచి
ఖిలము గాకుండునది ధాత్రిఁ గృతియె కానఁ
గృతి రచింపుము మాకు శిరీషకుసుమ
పేశలసుధామయోక్తులఁ బెద్దనార్య.

క. హితుఁడవు చతురవచోనిధి
వతులపురాణాగమేతిహాసకథార్థ
స్మృతియుతుఁడ వాంధ్రకవితా
పితామహుఁడ వెవ్వ రీడు పేర్కొన నీకున్.

క. మనువులలో స్వారోచిష
మనుసంభవ మరయ రససమంచితకథలన్
వినుపింపు కలిధ్వంసన
మనఘ భవచ్చతురరచన కనుకూలంబున్.

కావున మార్కండేయపురాణోక్తప్రకారంబునం జెప్పు మని కర్పూరతాంబూలంబు వెట్టినం బట్టి మహాప్రసాదం బని మోదంబున నమ్మహాప్రబంధనిబంధనంబునకుం బ్రారంభించితి నేతత్కథానాయకరత్నం బగునమ్మహీనాథువంశావతారం బెట్టిదనిన.

* * * *

తే. వానివంశంబు తు(భువా)న్వవాయ మయ్యె
నందుఁ జెకచంద్రుఁడున్నృపు లుదయంబునొంది

నిఖిలభువనప్రపూర్ణనిర్ణిద్రకీర్తి
నధికు లైరి తదీయాన్వయమునఁ బుట్టి.

మహాస్రగ్ధర. ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శతకమతఁ వసంఘాతవాతా
శనరాడాశాంతదంతిస్థవిరకిరులజంఝాటముల్ మాన్చి యి
[మ్మే
దిని దోర్దండైకపీఠిం దిరముపఱిచి కీర్తిద్యుతుల్ రోద
[సిం బ
ర్వ నరాతుల్ నమ్రులై పార్శ్వములఁ గొలువఁ దీవ్రప్ర
[తాపంబుఁ జూపెన్.

క. వితరణఖని యాతిమ్మ
క్షితిపాగ్రణిమణికి దేవకీదేవికి నం
చితమూర్తి యీశ్వరప్రభుఁ
డతిపుణ్యుఁడు పుట్టె సజ్జనావనపరుఁడై.

* * * *

క. ఆయీశ్వరనృపతికిఁ బు
ణ్యాయతమతి యైనబుక్కమాంబకుఁ దేజ
స్తోయజహితు లుదయించిరి
ధీయుతు లగునారసింహతిమ్మనరేంద్రుల్.

* * * *

తే. ఆనృసింహప్రభుండు తిప్పాంబవలన
నాగమాంబికవలన నందనులఁ గాంచె
వీరనరసింహరాయభూవిభుని నచ్యు
తాంశసంభవుఁ గృష్ణరాయక్షితీంద్రు.

క. వీరనృసింహావనీశుఁడు నిజభుజ
దారుణకరవాలపరుషధారాహతవై
రారి యగుచు నేకాతప
వారణముగ నేలె ధర నవారణమహిమన్.

క. ఆవిభునవంతరంబ ధ
రావలయము దాల్చెఁ గృష్ణరాయఁడు చిన్నా

దేవియు శుభమతి తిరుమల
దేవియుఁ దనుఁగూర్పనట్టిదేవేరులుగన్.

* * * *

సీ. తొలుదొల్త నుదయాద్రిశిలఁ దాఁకి తీండ్రించు
నసిలోహమున వెచ్చనై జనించె
మరి కొండవీ డెక్కి మార్కొని నలినైన
యలకసవాపాత్రు నంటి రాఁజె
నటసాగి జమ్మిలోయఁ బడి వేగ దహించెఁ
గోన బిట్టేర్చెఁ గొట్టానఁ దగిలెఁ
గనకగిరి స్ఫూర్తిగరఁచె గౌతమిఁ గ్రాఁచె
నవల నాపొట్నూర రవులుకొనియె
మాడెములఁ గ్రచ్చె (బ్రేల్చె) నొడ్డాది మసియొనర్చెఁ
గటకపురిఁ గాల్చె గజరాజు గలఁగి పఱవఁ
దోఁకచిచ్చన నౌర యుద్ధురతఁ గృష్ణ
రాయబాహుప్రతాపజాగ్రన్మహాగ్ని.

మ. ధరఁ గొంధాళులు కృష్ణరాయలచమూధాటీగతి వింధ్యగ .
హ్వరముల్దూరఁగఁ జూచి తారచటఁ గాఁపైయుండుటన్ జాలన
చ్చెరువై యొఱ్ఱనివింతగీఁకటులు వచ్చెం జూడరే యంచు వే
సారిదిం జూతురు వీరరుద్రగజరాట్ఛుద్ధాంతముగ్ధాంగనల్.

చ. అభిరతిఁ గృష్ణరాయఁడు జయాంకములన్ లిఖియించి తాళస
న్నిభముగఁ బొట్టునూరికడ నిల్పినకంబము సింహభూధర
ప్రభు తిరునాళ్లకున్ దిగుసురప్రకరంబు కళింగమేదినీ
విభు నపకీర్తికజ్జలము వేమఱుఁ బెట్టి పఠించు నిచ్చలున్.

సీ. గీ . . . .
మూరురాయరగండాంకవీరకృష్ణ
రాయభూభృద్భయంకర ప్రబలధాటి.

క. ఏవంవిధగుణవంతున
కావల్లత్తురగబహువిధారోహకళా
రేవంతున కతిశాంతున
కావిష్కృతకీర్తిధవళితాశాంతునకున్.

* * * *

అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన మనుసంభవ చరిత్రంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన జైమినిస్వాయంభువకథాశ్రవణానంతరంబున మీఁద నెవ్వండు మనువయ్యె నే(జెం)గింపు మనవుడుఁ బక్షులు మార్కండేయుండు క్రోష్టికిం జెప్పినప్రకారంబున నిట్లని చెప్పం దొడంగె.

మ. వరణాద్వీపవతీతటాంచలమునన్ వప్రస్థలీచుంబితాం
బరమై సౌధసుధాప్రభాధవళితప్రాలేయరుఙ్మండలీ
హారిణం బై యరుణాస్పదం బనఁగ నార్యావర్తదేశంబునన్
బుర మొప్పున్ మహికంఠహారతరళస్ఫూర్తి న్విడంబింపుచున్.

End:

శా. వ్యాయామస్థిరసంధిబంధకటకాధ్యాసానుగక్రోణిభృ
త్కాయగ్రావభిదావిధాభిదురదోఃఖడ్గాగ్ర యుగ్రాచల
జ్యాయఃకీర్తిభగప్రపంచ వరపంచారామరామామణీ
గేయామేయజయాంక పంకజదృగంగీకారధీరాకృతీ.

క. కాంతాలతాంతశర యే
కాంతికభక్తిప్రతోషితాంభోధిసుతా
కాంతా ప్రతాపవదరవి(రవిశశి)
కాంతాయితవిమతనృపతికాంతాహృదయా.

వనమయూరము. రాజవరమేశ ఫణిరాజముఖఫుల్లాం
భోజముఖ భోజముఖభూపవిపులాంసో
త్తేజితమహీభరణదీక్షితభుజా ని
ర్వ్యాజభయదాజివిజితారినృపరాజీ.

Colophon:

గద్య. ఇది శ్రీమదంధ్రకవితాపితామహ సర్వతోముఖాంక పంకజాక్షపాదాంబుజాధీనమానసేందిందిర నందవరవంశోత్తంస శఠగోపతాపసప్రసాదాసాదితకవితామతల్లి కాల్లసానిచొక్కనామాత్యపుత్ర పెద్దనార్యప్రణీతం బైనస్వారోచిషమనుసంభవం బనుమహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

(బి-బి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. నిర్దోషమన పీలు లేదు. శైథిల్యగ్రంథపాతగహితము.

గ్రంథాంతమున నిట్లున్నది:—

"విజయనామసంవ్వత్సర మాఖ బ ౧౮. ఆ వరకు మనుచెరిత్ర ప్రతిలో వున్న క్రమంగాను తటవర్తి వెంకన్న వ్రాశెను."

మార్కండేయపురాణసూచితస్వారోచిషమనుసంభవ ప్రకారమిందు విస్తరించి క్రొత్తసేఁత యగుప్రబంధరూపమున వ్రాయఁబడినది. దీనికి స్వారోచిషమనుసంభవ మనునామాంతరముఁగలదు. దీని నల్లసాని పెద్దనార్యుఁడు రచించెను. ఈతనితండ్రి చొక్కనామాత్యుఁడు. ఇక్కవిశఠగోపయతిశిష్యుఁడు. నందవరవంశీయుఁడు. ఈతని "కాంధ్రకవితాపితామహుఁ" డను బిరుదము గలదు. ఏ తత్కృతిభర్త శ్రీకృష్ణదేవరాయలు. తుళువవంశపురాజు. ప్రబలరాజాధిరాజ, వీరప్రతాప, రాజపరమేశ, మూరురాయరగం డాద్యనేకబిరుదాంకితుఁడు. ఈతనివంశవిజయాదికము లుదాహృతపద్యములవలనఁ దెలిసికొనఁదగు.

No. 620. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, $17 \times 1\frac{3}{8}$ inches. Pages, 154. Lines, 6 on a page. Mode of writing, indifferent and not free from mistakes. Condition, injured. Appearance, very old.

Complete; but some leaves are torn in the beginning and some are missing.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది కాదు. తప్పులును గలవు. శైథిల్యగ్రంథపాతములు మెండు.

ఇది పూర్వవర్ణితముంబలె.

No. 621. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, paper. Size, 12×8 inches. Pages, 310. Lines, 24 on a page. Mode of writing, good but not quite free from mistakes. Condition, good. Appearance, old.

Complete.

Transcribed only on one side. Different readings are interlined and those selected are written on the opposite side.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగ నున్నది. అంతనిర్దుష్టముకాదు. శిథిలము కాదు. గ్రంథము పత్రమున కొకవైపుననే వ్రాయంబడినది. పాఠాంతరములు పంక్తులనడుమ వ్రాయంబడి యున్నవి. అంగీకృతపాఠము లెదుటివైపున గలవు.

పూర్వమువలె నెుండునది.

No. 622. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Pages, 120. Lines, 6 on a page. Mode of writing, good but containing plenty of mistakes.

Begins on fol. 24*a* of the MS. described under No. 234.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత లెస్సగా నున్నది తప్పులు మిక్కిలి కలవు. శిథిలము కాదు.

ఇది మున్ను బేర్కొనంబడినదానివంటిదే.

No. 623. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1¾ inches. Pages, 221. Lines, 5 on a page. Mode of writing, fair but not quite correct. Appearance, old. A few leaves in the end are worm-eaten.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రా లందముగ నున్నవి. తప్పు లంతగా లేవు. గ్రంథపాతము లేదు కాని శైథిల్య మించించుక గలదు.

పూర్వవర్ణితముంబోలినది.

No. 624. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16⅝ × 1⅛ inches. Pages, 177. Lines, 5 and 6 on a page. Mode of writing, indifferent and incorrect. Condition, good. Appearance, old.

Complete.

Same work as the above.

The date of transcription and the name of the scribe found at the end of the work are given below:—

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగలేదు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతరహితము. గ్రంథాంతమున నిట్లున్నది:—

"శ్రీపెనుమర్లసోమేశ్వరా నీ వేగతిసుమ్మీ. విజయనామ సంవ్వత్సర మాగ(ఘు)శు 3 గు వరకు శ్రీరామలింగస్వామికృపను నండూరి భీమప్పగారికామరాజు వసుచెరిత్ర మనుచెరిత్ర సంపూర్ణంగా వ్రాశియిచ్చెను" అని.

మున్నటిదానికీరుననే యొలుంగునది.

No. 625. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 17⅛ × 1⅜ inches. Pages, 135. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but not quite correct. Condition, injured. Appearance, old.

Complete.

Same work as the above.

The scribe's name and the date of transcription noted at the end of the MS. are extracted below:—

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాంత యొకతీరుగానున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

గ్రంథాతమున—

"కాళయుక్తినామసం॥ నిజశ్రావణశు ౧౪ శె సరిగె అలమూరి అచ్చన్నకొమాళ్లు గంగ్గరాజు ఆత్మార్థమై మనుచరిత్ర అరుఆశ్వాసములును సంపూర్ణంగాను ప్రతినున్నక్రమాన వ్రాశెను." అనియున్నది.

తక్కింగలవి శేషములు పూర్వమువోలెం గాన నగు.

No. 626. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 11⅛ × 1⅛ inches. Pages, 64. Lines, 5 on a page. Mode of writing, bad but fairly correct. Condition, injured. Appearance, old.

Incomplete.

Contains the third Āśvāsa.

Same work as the above.

(ఒ-ఒ.)—

మూఁడవయాశ్వాసముమాత్రము గలదు. వ్రాలు లెస్సలు కావు. తప్పులు మిక్కిలి లేవు. పాతము లేదు కాని మిక్కిలి శిథిలము.

మున్నుఁబోలె.

No. 627. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 74. Lines, 5 on a page. Mode of writing, very bad and full of mistakes. Condition, injured. Appearance, very old.

Incomplete, contains the Āśvāsās 2 and 3.

Same work as the above.

(ఒ-ఒ.)—

రెండుమూఁడాశ్వాసములుమాత్రము కలవు వ్రాఁత తిన్ననిది కాదు. తప్పులు కుప్పలు. గ్రంథ మతిప్రాచీనము తునుకలుతునుకలు. పుర్వులపాలును.

పూర్వమువోలె.

No. 628. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 12½ × 1⅜ inches. Pages, 48. Lines, 7 on a page. Mode of writing, fair but not correct. Condition, injured. Appearance, rather old.

Contains the Āśvāsās 1 to 3 complete except the introductory portion in the 1st Āśvāsa.

Same work as the above.

The name of the scribe and the date of transcription given at the end of the MS. are extracted below :—

(వి-వి.)—

కృత్యవతరణిక తక్కఁ దొలిమూఁడాశ్వాసములు నిండుగఁ గలవు. వ్రాఁత యొకవితముగ నున్నది కాని నిర్దుష్టము గాదు. గ్రంథపాతరహితము. అతిప్రాచీనము. పుర్వులకు బువ్వయైనది. ముక్కలుముక్కలు.

పూర్వవర్ణితమువంటిదే.

గ్రంథముతుదపత్రమున "పింగళిసంవ్వత్సర భాద్రపదశు ౧౦ బు॥ వరకు రేవళ్ళారాజు వెంకట్రాముడు ప్రదరాఖ్యచరిత్ర గొందాలగురువప్పకు వ్రాసియిచ్చెను" అని కాన్పించుచున్నది.

No. 629. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 17⅛ × 1⅝ inches. Pages, 122. Lines, 7 on a page. Mode of writing, good but incorrect. Condition, injured Appearance, old.

Complete but a few leaves are missing here and there.

Same work as the above.

The scribe gives his name at the end of the 1st Āśvāsa which is extracted below :—

(వి-వి.)—

సమగ్రము కాని కొన్నిపత్రములుమాత్ర మచ్చటచ్చట చూఁషట్టుకున్నవి. వ్రాఁత చొక్కమైనదే. నిర్దుష్టము కాదు. శైథిల్యము గలదు. ప్రతి పాఁతదే.

పూర్వము వలెనే.

ప్రథమాశ్వాసము చివర వ్రాయసకాని పే రీతీరున నున్నది. "శంకరభట్ల పాపంన్న వ్రాసినది మొదటి ఆశ్వాసము" అని.

No. 630. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 13¾ × 1¼ inches. Pages, 99. Lines, 5 or 6 on a page. Mode of writing, bad and incorrect. Condition, injured. Appearance, old.

Contains the first 3 Āśvāsās.

Same work as the above.

Below are extracted the name of the scribe and the date of transcription :—

(వి-వి.)—

తొలిమూఁడాశ్వాసములుమాత్రము. వ్రాఁత యందముగ లేదు. తప్పులు కలవు. శైథిల్యము కలదు.

పూర్వ వర్ణితగ్రంథమువలెనే యుండును.

పుస్తకముతుదను :—

"ప్లవంగనామసంవ్వాత్సర నిజశ్రావణబ ౫ శని వారం పెద్యేటి బాపిరాజు కొమారుడు గంగరాజు మనుచెరిత్ర మూడు ఆశ్వాసాలు సంపూర్ణంగాను పింగ్గళి . . . . కుమారుఁడు సుబ్బరాజు బడిలోను స పూర్ణముగాను చదవెనూ." అని కలదు.

No. 631. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 46. Lines, 6 on a page. Mode of writing, not good and not quite correct. Condition, good. Appearance, old.

Breaks off in the 3rd Āśvāsa.

Same work as the above.

The name of the owner written on the face of the MS. is given below :—

(వి-వి.)—

మొదటినుండి మూఁడవయాశ్వాసమునఁ గొంతవఱ కున్నది. వ్రాఁత చక్కఁగ లేదు. తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతమును లేదు.

పూర్వమువలె.

గ్రంథాదిపత్రముమీఁద.

"తెయ్యేటిరంగయ్యకొమారుడు రామబ్రహ్మం మనుచెరిత్ర పుస్త కము . . . . ." అనియున్నది.

No. 632. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 11¼ × 1⅞ inches. Pages, 20. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but full of mistakes. Condition, not injured. Appearance, old.

Contains a portion in the 1st Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమాశ్వాసమునఁ గొంతభాగమే కలదు. వ్రాఁత యొకతీరున నున్నది. తప్పులు మెండు. అశిథిలము. గ్రంథపాతము లేదు.

పూర్వమువలె.

No. 633. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages, 54. Lines, 5 on a page. Mode of writing, bad and full of mistakes. Condition, much injured. Appearance, old.

Contains portions in 1 to 3 Āśvāsās arranged irregularly.

Same work as the above.

(వి-వి.)—

1, 2, 3 ఆశ్వాసములలోనికొన్నిపద్యములుమాత్రము తాఱుమాఱుగ నున్నవి. వ్రాఁత బాగుగ నుండలేదు. తప్పులు కుప్పలు. మిక్కిలి శిథిలము. పాతములును గలవు.

పూర్వమువలెనే తెలిసికొనునది.

No. 634. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 18 × 1⅝ inches. Pages, 38. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but not quite correct. Condition, injured. Appearance, old.

Contains Āśvāsās 1 and 2 without the introductory portion.

Same work as the above. A few stanzas occurring in the beginning of the 3rd Āśvāsa are written on the front leaf by a different scribe.

(వి-వి.)—

అవతారికతప్ప 1—2 ఆశ్వాసములు నిండుగాఁ గలవు. వ్రాఁత యొక వైఖరిగా నున్నది. నిర్దుష్టము కాదు. ప్రాచీనము. శైథిల్యము మెండు పురుగుల పాలైనది.

మున్ను వర్ణింపఁబడినదానితీరునఁ గనునది.

తొలియాకుమీఁద మూఁడవయాశ్వాసపు మొదలిపద్యములు పెరయ తనివ్రాఁతఁ గొన్ని గలవు.

No. 635. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1⅜ inches. Pages, 196. Lines, 5 on a page. Mode of writing, not good and not free from mistakes. Condition, badly injured. Appearance, old.

Breaks off in the 6th Āśvāsa. Leaves are in disorder.

Same work as the above.

(వి-వి.)—

ఆఱవయాశ్వాసమునఁ గొంతకొఱగా గ్రంథమంతయు నున్నది. వ్రాలందములు గావు. తప్పులు లేకపోలేదు. అతిశిథిలము మిక్కిలి ప్రాచీనము. పత్రములు తాఱుమాఱుగా నున్నవి.

పూర్వమువోలె.

No. 636. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1⅜ inches. Pages, 116. Lines, 5 on a page. Mode of writing, indifferent and incorrect. Condition, bad Appearance, old.

Contains Āśvāsās 1 to 3 complete and the 4th incomplete.

Same work as the above.

(వి-వి.)—

తొలిమూఁడాశ్వాసములు, నాలవయాశ్వాసమునఁ గొంత వఱకుఁ గలదు. వ్రాఁత యింపైనది కాదు. నిర్దుష్టమును గాదు. ప్రాచీనము. పత్రములు పెక్కులు చిరిఁగిపోయినవి.

పూర్వము వోలె.

No. 637. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 17⅜ × 1½ inches. Pages, 14. Lines, 7 on a page. Mode of writing, ordinary and not free from mistakes. Condition, much injured. Appearance, old.

Begins on fol. 12*a*. The other work herein is Āndhrabhāṣābhūṣaṇa 1*a*.

Contains a portion of the 3rd Āśvāsa with neither the beginning nor the end.

Same work as the above.

(వి-వి.)—

మూఁడవయాశ్వాసమునఁ గొంతభాగము తుదమొదళ్లు లేక యున్నది. వ్రాఁత సామాన్యము. నిర్దుష్ట మనఁదగదు. అతి శిథిలము. ప్రాచినమును.

మున్నుఁబోలె.

No 638. మనుచరిత్రము.

MANUCARITRAMU.

Pages, 18. Lines, 5 on a page. Mode of writing, neither good nor free from mistakes.

Begins on fol. 124*a* of the MS. described under No. 127.

Contains the 1st Āśvāsa without introduction and a small portion of the 2nd Āśvāsa.

Same work as the above.

(వి-వి)—

తొలియాశ్వాసము, మలియాశ్వాసమునఁ గొంతవఱకు నున్నది. అవతరణిక లేదు. వ్రాలు బాగుగ లేవు. తప్పులతడక. మిక్కిలి ప్రాచీనము. అతిశిథిలము.

పూర్వపుగ్రంథమువలెనే యెఱిఁగికొనునది.

No. 639. మనుచరిత్రము.
MANUCARITRAMU.

Substance, palm-leaf. Size, 17¼ × 1⅝ inches. Pages, 9. Lines, 7 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, bad. Appearance, old.

Begins on fol. 16*a*. The other work herein is Āndhranāmasaṅgrahamu.

Contains a few stanzas towards the end of the 3rd Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

తృతీయాశ్వాసము నందలి కొన్ని పద్యములు. ఆశ్వాసాంతమువరకునున్నవి. వ్రాలు మంచివే కాని తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 640. మనుచరిత్రము.
MANUCARITRAUM.

Substance, palm-leaf. Size, 17⅜ × 1¼ inches. Pages, 144. Lines, 6 on a page. Mode of writing, fair but not free from mistakes. Condition, worm-eaten. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకతీరున నున్నది కాని నిర్దుష్టముకాదు. గ్రంథపాతము లేదు. శైథిల్యము కలదు. పుర్వ్వులపాలు.

పూర్వవర్ణితగ్రంథమువలెనే.

No. 641. మనుచరిత్రము. (సటీకము)
MANUCARITRAMU. (With commentary.)

Substance, paper. Size, 11⅝ × 7 inches. Pages, 419. Lines, 24 or 25 on a page. Mode of writing, good and correct. Condition, fair. Appearance, old. Written on one side of paper.

Complete in two volumes, each containing 3 Āśvāsās.

Same work as the above but with a commentary which was prepared by Zūlūri Appayya Śastry in the year 1831 under the orders of

Mr. C. P. Brown and was written by the former in his own hand as stated in the English and Telugu notes below.

Note of Mr. C. P. Brown appearing on the fly-leaves of the two volumes is as follows :—

"The Manucaritra volume I. With a commentary in the autograph of the learned author Zūlūri Appayya Śāstri who composed it at the desire and at the expense of Mr. C. P. Brown."

"The Manucaritra; volume IInd and last. With a commentary explaining every word, in the original handwriting of Zūluri Appayya, a Brahmin of extraordinary learning, who understood and accomplished this arduous and important work at the desire and in the pay of C. P. Brown."

The date of completion of the commentary and the name of the scribe (commentator) found at the end of the 2nd volume are extracted in the Telugu remarks below.

Beginning:

శా. శ్రీవక్షోజ కురంగనాభ మెదపై జెన్నొంద విశ్వంభరా
దేవిం దత్కమలా సమీపమున బ్రీతి న్నిల్పినాఁడో యనం
గా వందారు సనందనాది నిజభక్తశ్రేణికిం దోచు రా
జీవాక్షుండు కృతార్థు జేయు శుభదృష్టిం గృష్ణరాయాధిపున్.

టీ. లక్ష్మీదేవియొక్క స్తనసంబంధమైన కస్తూరి వక్షస్థలముమీఁదను ఒప్పుచుండగాను భూదేవినికూడా ఆ లక్ష్మీదేవియొక్క సరసను ప్రేమచేతను ఉంచినాడా అనేటట్టుగా స్తోత్రముసేయుచున్న సనందనుఁడు మొదలుగా గల భక్తసమూహామునకు కనుపడుతున్నటువంటి తామర రేకులవంటికన్నులుగలవిష్ణుమూర్తి మంగళకరమైనవీక్షణముచేతను యీ కృతినాయకుడైనకృష్ణదేవరాయప్రభువును ధన్యునిగా చేయుగాక.

అనగా విష్ణుమూర్తివక్షస్థలమందు లక్ష్మీస్తనకస్తూరి అంటితే నల్లనిదేహకాంతి గలభూదేవిని గూడా లక్ష్మీదేవిసరసను నిల్పినాడా యేమి అనేటట్టుగా సనందనాదులకు తోఁచబడెనని తాత్పర్యము.

* * * *

End:

వనమయూరము. రాజపరమేశ ఫణిరాజబల ఫుల్లాం
భోజముఖ భోజముఖభూప విపులాంసో
త్తేజిత ధరా భరణ దీక్షిత భుజా ని
ర్వ్యాజ భయదాజి విజితారినృపరాజీ.

టీ. రాజపరమేశ్వరబిరుదుగలవాఁడా శేషాహివంటిబలముకలవాఁడా వికసించినకమలమువంటిముఖముకలవాఁడా భోజుఁడుమొదలైనరాజుల యొక్క విస్తారమైన భుజబలముచేతను మిక్కిలి మెరుగుపెట్టబడినటువంటి భూమియొక్క భరించడమందు సంజాతదీక్షగల బాహువులుగలవాఁడా నిర్నిమిత్తమానట్టుగాను భయమునిస్తూవుండే యుద్ధములయందు జయింపబడిన శత్రురాజసమూహముగలవాఁడా.

Colophon :

ఇది శ్రీమదంధ్రకవితాపితామహ సర్వతోముఖాంక పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర నందవర వంశోత్తంస శఠగోపతాపస ప్రసాదాసాదిత చతుర్విధ కవితామతల్లికా ల్లసానిచొక్కయామాత్యపుత్ర పెద్దనార్య ప్రణీతంబైన స్వారోచిషమనుసంభవంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

టీ. ఇందుకుటీక ప్రథమాశ్వాసప్రకారమే అని విచారించవలసినది.

ప్రథమాశ్వాస గద్య టీక.

ఇది సంపదతో గూడిన ఆంధ్రకవిత్వమునకుబ్రహ్మఅనేటట్టుగా అంతటావ్యాపించినటువంటి బిరుదుగలిగినటువంటిన్నీ విష్ణుమూర్తియొక్క పాదములనే కమలములకు వశమైనటువంటి మనస్సనేతుమ్మెదగలిగినటువంటిన్నీ నందవగసంజ్ఞగల వంశమునకు అనఁగా నందవరీకవంశమునకు శిరోభూషణమైనటువంటిన్నీ శఠగోపయతియొక్క అనుగ్రహముచేతన పొందబడినటువంటి నాలుగువిధములనగా బంధకవిత్వచిత్రకవిత్వగర్భకవిత్వఆశుకవిత్వములనేభేదములుగలిగినటువంటి కవిత్వమందుశ్రేష్ఠుడైనటువంటిన్నీ అల్లసానిచొక్కయఅనేప్రధానియొక్క కొమారుడైనటువంటి పెద్దనఅనేపూజ్యునిచేతను చెప్పఁబడినటువంటి స్వారోచిషమనుసంభవమనే మహాప్రబంధమందు . . . . .

(వి-వి.)—

సమగ్రము. (రెండుసంపుటములు) వ్రాలుపత్రమునకొకవైపునమాత్రమె వ్రాయఁబడి యందముగా నున్నవి. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు కాని పుర్వులచేమాత్రము కొంచెము మెసవఁబడి యున్నది.

ఇందలిమూలము పూర్వవర్ణితగ్రంథమువంటిదే. వ్యాఖ్యాత మూలమునందలిపదముల నన్వయానుక్రమముగ లెక్కించి క్రమముగ నాలెక్క

గల పదముల యర్థమునుమాత్రమే వ్రాసియున్నాఁడు. దీనిని జూలూరిఅప్పయ్యశాస్త్రిగారు మె॥సి. పి. బ్రౌనుదొరవారియనుమతిచొప్పున రచియించి స్వహస్తమున వ్రాసినట్లు గ్రంథాంతమున వారు వ్రాసికొనిరి. ఇందుఁబ్రతిసంపుటము మొదలి పత్రమునఁ బై విషయమునే మే॥ దొరవారింగ్లీషున వ్రాసియున్నారు.

తుదను (రెండవసంపుటముచివరను);

"ఖరనామసంవత్సర మార్గశిరబ౧౧ గురువారం ఆ౧౮౩౧సం॥ డిశంబరునెల ౨౯ తేది వరకు మహారాజశ్రీ చార్లిసుపిలిఫ్బ్రౌన్ దొరగారిసెలవుప్రకారము జూలూరిఅప్పయ్య యాస్వారోచిసమనుసంభవమునకు అనగా మనుచరిత్రకు టీక చెయ్యడ మయినది" అని యున్నది.

No. 642. మనుచరిత్రశబ్దసూచి.

MANUCARITRAŚABDASŪCI.

Substance, paper. Size, 12¼ × 8 inches. Pages, 726. Lines, 19 on a page. Mode of writing, good but not quite free from mistakes. Condition, good. Appearance, old.

Complete.

The following note of Mr. C. P. Brown appearing on the fly-leaf of the MS. explains the nature of the work.

"This verbal index to the Manucaritra, a celebrated Telugu poem, was compiled at Masulipatam in the year 1832 under the directions of C. P. Brown."

Beginning:

అంక—అవతారిక - ౫౧ - ప్ర - ౪౩ - ౪౬ - ష - ౧౩౧.
అంకపాళి - అవ - ౧౫-ష౧౦౦.
అంకము - తృ - ౨౮.
అంకముచేరి - అవ - ౪.
అంకమునకు - ప్ర - ౩.
అంకముల్ |- అవ - ౭౯ - ద్వి - ౪. G.P.M
అంకములన్ |- అవ.
అంకస్థాయిగా - చ - ౧౧౩.
అంకస్థిత - ప్ర - ౨౩.
అంకించి - చ - ౩౪.
అంకితము - పం - ౫౯.
అంకుర - అవ - ౪ - చ - ౪ - ష ౩౧.
అంకురం - ష ౧౭.
అంకురంబుల - చ - ౨౮.
అంకురత్ - తృ - ౧౫౧.
అంకురము - ద్వి - ౭౮.

End :

ఱూమధామము - పం - ౧౧౪.
ఱూమాది - తృ - ౧౩౯.
ఱూమాదులు - వ - ౫౧.
ఱూరాఱూరిగా - తృ - ౧౨౯.
హ్రాదంబు - పం - ౮౯.
హ్రాదాంసభః - చ - ౬౪

The end.

(వి-వి.)—

సమగ్రము. ' అ ' మొదలు ' ఱ ' వఱకు. వ్రాంత చక్కఁగా నున్నది కాని నిర్దోష మన వలను కాకున్నది. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది మనుచరిత్రయందుఁ బ్రయోగింపఁబడిన పదములయొక్క యకారాదిశబ్దసూచి. అన్ని పదములు నున్నటులఁ దోఁపదు. (ఇందలిపద్యసంఖ్య యిప్పటిముద్రితగ్రంథములపద్యసంఖ్యకు సరిపడదు.) ఇది మచిలీపట్టణమునందుఁ దమయాజ్ఞానుసారముగ 1832 వ సంవత్సరమున వ్రాయఁబడినట్టు మే॥ సి. పి. బ్రౌనుదొరవారు ముఖపత్రముమీఁద నింగ్లీషున వ్రాసియున్నారు.

No. 643. మాధవాభ్యుదయము.

MĀDHAVĀBHYUDAYAMU.

Substance, palm-leaf. Size, 18 × 1½ inches. Pages, 144. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, many leaves are left blank and many torn. Appearance, old.

Contains the first five Āśvāsas.

This Prabandha narrates the chief incidents that are associated with the ten incarnations of God Viṣṇu and the portion contained in this MS. breaks off in the story of Śrī-Kṛṣṇa. The author is Auḍūri Kiccaya, son of Tippamāmba and Cina Guravaya of Hārītagōtra and of Nandavara family. The author was a disciple of Rūpāvatāra Cenna Kṛṣṇa Śāstri, son of Nārāyaṇārya, and had two brothers, one elder named Sūraya and one younger Pina Sūraya. The work was composed at the instance of Nālvīṭi Nāgayāmātya and dedicated to God Vēṅkaṭācalapati of Tirupati. The author's daughter was married to the patron's brother; and the patron's grandfather is said to have

composed Kṛṣṇaśataka and Ulūcīpariṇaya (Yakṣagāna). The author's other works are Haṁsaviṁśati and a Telugu rendering of Kālidās's Raghuvaṁśa.

Beginning:

శా. శ్రీరామామణి నీవు దాధనద-స్సీమాత్మవక్షోజకా ?
శ్రీరాంకం బితరార్పితం బనఁగ నెమ్మిన్ భర్త కాదంచుఁ బ
ల్కా రాడన్ సరి చూతు విందు కిటు లేలా వాదు లంచు న్వయ
స్యారత్నం బన మందహాస మిడుశ్రీశౌరిం బ్రశంసించెదన్.

*　　*　　*　　*

సీ. సశిరశ్చతుర్వేదసంహితానిర్ణిత
సర్వస్తుతచతుర్దశమతరసుఁడు
షట్ఛాస్త్రసూత్రైకసందర్భకృతిజాత
సాధ్వీద్వ్యసప్తమశాస్త్రకర్త
యహత్వాదినూత్న కావ్యార్థసాలంకార
కవితాభినిర్మాణకౌశలుండు
కల్పనాచాతుర్యకల్పితబహుకథా
కృతసదేకోనవింశతిపురాణుఁ

డిందిరాధీశపాదారవిందయుగళ
మందిరానందతరుకందమానసాబ్జుఁ
డైనరూపావతారనారాయణార్య
చెన్నకృష్ణేంద్రు మద్గురు సన్నుతింతు.

*　　*　　*　　*

వ. అని . . . యే నొకక-కావ్యంబు శబ్దార్థవైభవభవ్యంబుగాఁ జేయం బూనియున్నయవసరంబున.

*　　*　　*　　*

ఉ. నందనచక్రవర్తి తననందవరంబున నుండి కాశి కిం
పొందఁగ యోగవాగమహిమోన్నతి నిచ్చలు నేఁగి గాంగవా
రిం దగునిత్యకృత్య మొనరించి శివుఁ బ్రణుతించి వచ్చున
చ్చంద మెఱింగి యానృపతిజవ్వని తాఁ జనుదేరఁ గోరినన్.

సీ. సతితోడఁ జని కాశి కతఁడు గంగావారిఁ
గృతకృత్యుఁడై యాత్తఋతుమతి యగు

లక్ష్మనతో మరలి పోఁ దలంచి తద్ఘోషాన
ఘోంగవాగాలు రాకునికి వగచి
అచటివిప్రుల వేఁడ నప్పుడె నూఱిండ్లు
పదమూఁడు గోత్రముల్ పరఁగుబ్రాహ్మ
ణోత్తముల్ నిజశక్తి ఘోంగవాగాలు గ్ర
మ్మఱఁ బంపుగాఁ జేయుమహిమ కలరి
రాజు తనయేలునందవరంబు వారి
కగ్రహారంబుగా నిచ్చి యరిగె వార
లటుల నందవరం బగ్రహారముగఁ బ
రిగ్రహించుట నందవరీకు లైరి.

క. ధాత్రిఁ దగునాశ్వలాయన
సూత్రపవిత్రు లగుతద్ద్విజులయందును జా
రిత్రాఢ్యుఁడు శ్రీవత్సస
గోత్రుం డగుపెద్దిభ ట్లకుంతితయశుఁ డై.

సీ. వసుధ ని ల్లెసఁగు శ్రీవత్సగోత్రప
విత్రు లౌనూఱిండ్లవిప్రులందు
ధీరుఁ డైవెలసెఁ గోడూరిశంకరయోగి
వీరభద్రుఁడు తత్కుమారులందుఁ
జినఘం డెమున వసించెను కీర్తివిజితగం
గాధరుం డైనగంగాధరుండు
పోతరా జనువాఁడు బుధసన్నుతౌదార్య
ధూర్వహుం డై గోపిదోనను జేరి
వీరభద్రుండు పూజితవీరభద్రుఁ
డగుచు నూల్వీట నిల్చెఁ దదన్వయమున
మల్లధీమణి నాగయామాత్యుదేవ
రమ్మసుతు లార్గురలరి రారసికులందు.

బోడెల్లయామాత్యచూడావతంసంబు
రామరాజునుబస్వరాజులింగ
రాజును గనియె నగ్రజుఁడు రామనమంత్రి
గాంచిన సత్పుత్రకత్రయమునఁ

బెద్దవాఁ డెల్లప్ప పెద్దరామన్నను
చిన్నరామన్నను బేర్మిఁ గాంచె
నా పెద్దరామన్న యకరిమ్మను వరించి
కనినసందనపంచకంబునందుఁ
దనరు బోడన్న రాఘవమ్మను వరించి
యెల్లయామాత్యుఁ గాంచి వర్ధిల్లె నతని
యనుజుఁ డగుచిన్నమంత్రి యకరిమ్మయందుఁ
దనయు నెల్లయమంత్రి(ని) గని చెలంగె.

క. ఆపెదరామనసోదరుఁ
డౌ పినరామన దివాకరమ్మనుసతియం
దేవుసఁ గనినసుతత్రయి
భూపతినుతుఁ డెల్లయప్రభుఁడు వహి కెక్కెన్.

గీ. అమితసద్గుణసహితుఁ డైనట్టియెల్ల
యప్రభుఁడు(బు)చ్చిమాబింకయందు రామ
యార్య వేంకటరామ నారాయణార్య
నమితసమ్మోదమునఁ గాంచి యవని వెలయు.

శా. ఆరామన్నకుఁ దమ్ముఁ డైనబసవప్పామాత్యచంద్రుండు పో
ల్పారం గాంచినపుత్రకద్వయమునం దగ్రోద్భవుం డంగలీ
లారమ్యుం డగునెల్లమంత్రి గనె మల్లప్పప్రభుం దత్సుతుల్
ధీరుల్ ముప్వురు వారిలోన విలసిల్లెన్ మల్లనార్యుం డిలన్.

క. తనరు శుభాకృతినిర్జిత
మనసిజుఁ డౌబస్వరాజు మల్లప్రభుమ
ల్లనమంత్రి వెంగమాంబా
వనితను వరియించి పుత్రపౌత్రోదయుఁడై.

ఉ. అంగజరూపుఁ డాబసవయాగ్రణిసోదరుఁ డై చెలంగునా
లింగన . . . .
. . . .
. . . . వహి కెక్కె దిశల్.

సీ. ఆలింగరాజుపుత్రాగ్రణి యగుతిప్ప
యార్యుండు తిప్పమ్మయందుఁ గనియె

మల్లప్ప చిన్నయ్యమంత్రి హేమాద్రి తి
మ్మప్ప యనెడి సుతుల నందగ్రజుండు
మల్లప్ప కొండమాంబాసాధ్వియందు స
న్మతి సాంద్రు నెల్లయామాత్యచంద్రు
రసిక శేఖరుఁ డైనముసలప్రధానునిఁ
బాపన్న నుమ్మయప్రభువరేణ్యు
బుద్ధినిర్జితఫణిరాజు బుచ్చిరాజు
సల్లలిత మేరుధైర్యుఁ జినెల్లయార్యుఁ
గాంచె శ్రీవిష్ణుపదపద్మకలితభక్తి
నలరునమ్మంత్రివరులలో నగ్రభవుఁడు.

*　　　*　　　*　　　*

గీ. ప్రస్తుతు లొనర్పఁ గొండమాంబాప్రియుండు
పాటితారాతిధాటి నూల్వీటిలింగ
రాజు(మల్ల)ప్ప . . . . .

*　　　*　　　*　　　*

క. ఆమంత్రికి సోదరుఁ డై
. . . .
. . . ముసలయప్రధానుం డలరున్.

*　　　*　　　*　　　*

గీ. అని జనులు మెచ్చఁ దగుముసలన్న గరిడి
మిట(ట్ట)కులవార్ధిరత్న మై మెలఁగుచిన్న
మాంబ ననమానసుగుణకదంబ నలరఁ
బరిణ(యం) బయి యెల్లయప్రభునిఁ గనియె.

*　　　*　　　*　　　*

క. ఏవంవిధసద్గుణఖని
యై వెలసినయెల్లయార్యుఁ డతులితకీర్తి
శ్రీ విలసిల్లెన్ లక్ష్మాం
బావనిత వరించి పుత్రపౌత్రోదయుఁ డై.

గీ. ఆముసలయార్యునకుఁ దమ్ముఁ డై తనర్చు
మంత్రిపాపన్న యోబళమ్మను వరించి

తిప్పయామాత్యశేఖరు నప్పకొండ
యప్రభు సుచర్యుఁడ సుపహాదార్యుఁ డాశ్రి
తావనసుకార్యుఁ డగుపాపయార్యుఁ గనియె.

క. ఆమల్లప్పకు సోదరుఁ
డైమహి వహిఁ కెక్కు చిన్నయాగ్రణి . . .
తీమణి నందమయుం దభి
రామలఁ గనెఁ దాతయార్య రమణయమంత్రిన్.

క. అందగ్రజుండు తాతన
. . . .
. . . . . బుచ్చమాంబికను వరియించెన్.

వ. తత్సహోదరుండు.

* * * *

గీ. రసికుఁ డారమణయమంత్రి బసిసికొండ
దుగ్గరాజకులాబ్ధికిఁ దోయజారి
కళ యన(నపు) హించు పెల్లాంబికను వరించి
పుత్రపౌత్రాభివృద్ధి విస్ఫూర్తి వెలయు

గీ. అట్టిచిన్నయమంత్రికి ననుజుఁ డగుచుఁ
దనరు హేమాద్రికట్టకేసనతనూజ
వేంకటమ్మను వరియించి వేడ్కఁ గాంచె
నాత్మజత్రితయంబు సం దగ్రజుండు.

గీ. . . . .
. . . . మూర్తీటిలింగ
రాజు హేమాద్రి రామయప్రభుఁడు వెలయు

గీ. అతని తమ్ముఁడు తిప్పరాజార్యమౌళి
వనము ముంగరముసలన్న వర్గకుమారి
శేషమాంబను . . . . మించి
యెల్లయను గాంచె మది వేడ్క యుల్లసిల్ల.

శా. ఆహేమాద్రికిఁ (బిన్నత)మ్ముఁ డగుతిమ్మప్పప్రధానుండు
. . . . . . వేంకటాంబావరా
రోహారత్నమునందుఁ గాంచె సుకుమారున్ దిప్పరాజాగ్రణిన్.

క. ఆబోతెల్లన కనుజుం
డై బిరుదుసియోగి యనఁగ నతులితకీర్తిన్
శ్రీబంధురుఁ డతికృపఁ బ
ద్మాబంధుఁడు పాపయెల్లమంత్రి రహించెన్.

చ. అతఁడు సుత త్రయిం గనెఁ దదగ్రజుఁ డెల్లన గన్నపుత్రులం
దతులసుకీర్తి పిప్పనచివాగ్రణి గాంచెఁ బెదెల్లనార్యు స
న్మతిఁ జినయెల్లయప్రభుని మల్లనమంత్రిని సందుఁ బెద్దవాఁ
డతులితలీలఁ గన్నతనయత్రయి నెల్లన గాంచె నెల్లయన్.

గీ. ఆచినెల్లయ యలయెల్లయార్యుఁ గనియె
నతఁడు బుచ్చమ్మయందు నారాయణార్యు
సూరయను గాంచె నామల్లధీరవరుఁడు
తిమ్మమాంబికయం దెల్లధీరుఁ గనియె.

శా. . . . .
నారా నూర్విటి పాపరాజకులమల్లామాత్యునెల్లాన్వయా
దాగత్వం బి . . . . బకుఁ బ్రియుండై మించె నంచున్
[మతిన్.

శా. ఆపాపెల్లయపుత్రుఁ డైతనరు నెల్లామాత్యుఁ డబ్జాస్త్రజి
ద్రూపశ్రీసిధ (రామయా)హ్వయకుమారున్ గాంచెహర్యమ్మయం
దా పుణ్యాంబుధి . . (ప్రభుని . . గోపామాత్యునిన్ గాం
[చెనా)
గోపామాత్యుఁ డనూనదానకలనాకుంఠీకృతాంభోధి యై.

క. ఓనేపలిరఘుపతిసుత
యై నెగడినయక్కమాంబయం దనువందన్.
(సూనుల నల్వురఁ గ)నెఁ ద
త్సూనులలో నెల్లయార్యసోముఁడు వెలయున్.

గీ. . . . . . యెల్ల
యార్యమణి మంగమను సుబ్బమాంబను దిరు
వేంగళమ్మను వరియించి వేడ్కఁ గాంచె.

క. ఆమంత్రి వెనుక సు(బ్బ)య
ధీమణి వహిఁ గెక్కెన్.

* * * *

గీ. అనుచు భటు లెంచఁ దగుసుబ్బయార్యమౌళి
యలరు ముప్పూరివేంకటాచల(ము)పుత్రి
వెంకటమ్మను వరియించి వేడ్క నెల్ల
యార్యుఁ గేశవయామాత్యవర్యుఁ గనియె.

వ. అం దగ్రజుండు.

సీ. . . . . సుబ్బన్నయెల్లయామాత్యుఁ డలరు.

గీ. . . . . ఎల్లయప్రభుఁడు ముద్ద
రాజవేంకటరామయాగ్రణి తనూజ
యైనలక్ష్మాంబను వరించి యవని వెలయు.

శా. ఆలీలం దగుసుబ్బరాజు కనుజుం డై వేంకటార్యుండుత
ద్వాలాంబాసతి చెన్నయార్య గిరియప్పన్ గాంచి రాపుత్రులన్
. . . జెన్న యార్యుఁడు వరించెన్ వేడ్క నక్కాంబికన్.

సీ. అపాపయెల్లయ కాత్మజుఁ డగుబోడ
రాజు తిప్పాంబికారమణియందుఁ
గన్నయెల్లయమంత్రి గనియెఁ దిప్పనమంత్రి
నతఁ డగ్రమహిషి పేరమ్మయందు
బెదయెల్లయామాత్యుఁ బినయెల్లయార్యునిఁ
గాంచె నందుఁ బెదెల్లఘనుఁడు రంగ
మాంబికయందుఁ బేరన్నను బుచ్చన్న
ననఘు సుబ్బయ నెల్లయార్యుఁ గనియె
నందుఁ బేరన్న వరియించె నక్కమాంబ
నట్టితిప్పన్న మఱియు లచ్చమ్మయందుఁ
గన్నతనయత్రయంబున వన్నెకెక్క
నలఘుఘృణి హేళి యగునెల్లయార్యమౌళి.

చ. సముచితభాషణాహిపతి సన్మతిగీష్పతి తిప్పరాజు ల
చ్చమసుతుఁ డెల్లయప్రభుఁడు సాధుజనుల్ తను సన్నుతింప నిం
పుమిగులుసొంపునన్ వనముముంగరచిన్నయమంత్రిపుత్రిఁ జె
న్నమను వరించి కాంచె సచివాగ్రణి నెల్లయసమంత్రిధీమణిన్.

క. ఆపాపెల్లయసోదరుఁ
డేపున జిటియెల్లయార్యుఁ డిల వహికెక్కెన్.

* * * *

సీ. ఆచిఱెల్లయకు నాగాంబ కుద్భవమైన
యాత్మజత్రయమునం దమ్మిరాజు
గనియె నెల్లప్పనుఘను సుతత్రయి మంత్రి
వర్యుఁ డెల్లయ రాఘవమ్మయందు
. . . .
. . . . నెల్లసచివమణిని
వినయనయోన్నతి వేంకటపతిఁ గాంచెఁ
దదమాత్యులకుఁ బినతమ్ముఁ డగుచుఁ
బ్రబలుపాపన్నకు దివాకరమ్మ కుదయ
మైరి బుచ్చనమంత్రి నుల్లప్ప పెద్ద
బోడయామాత్య మణి పిన్నబోడయార్యుఁ
డలఘుగుణయుక్తు లైనయీయనఘులందు.

గీ. . . . .
అమ్మిరాజాన్వయాబ్ధిసుధాంశుఁ డెల్ల
యప్రభునియెల్లఘును వేంకటార్యవరాళి.

క. ఆవెంకటపతి కిచ్చాం
బావనరుహాముఖిని వేడ్కఁ బరిణయమై ధా
త్రీవరసభ మెచ్చఁగఁ దగుఁ
బావనమతిఁ బుత్రపౌత్రభాగ్యోదయుఁడై.

గీ. మహిని నాయమ్మిరాజుకు సహజుఁ డగుచు
వెలయు నాగార్యుఁ డౌడూరికులపయోధి
చంద్రుఁ డగుచిన్నయప్రధానేంద్రపుత్రి
క లగులక్ష్మమ్మ జానకమ్మల వరించె.

క. అం దగ్రమహిషి కతనికి
నందనుఁ డగు నెల్లమంత్రి.

* * * *

గీ. అగ్రసతి యైనలక్ష్మాంబయం దతండు
పెద్దయను నాగయను గాంచెఁ బెద్దిరా జ
నంతమను బెండ్లియై యెల్లయార్యుఁ దిమ్మ
ఘనుని ముసలప్రధాను నందనులఁ గనియె.

క. ఆసచివులలో నెల్లన
భాసురమతి రామమాంబఁ బరిణయ మయ్యెన్
భాసిలు తిమ్మన లచ్చ
మ్మా సతిని వరించి సుబ్బమంత్రిం గనియెన్.

క. ఆముసలన తిమ్మాంబా
భామిని వేడుక వరించి బహువైభవసు
త్రాముఁడు శుభధాముఁడు
గుణధాముఁ డగుచి నెల్లయప్రధానునిఁ గనియెన్.

క. ఆముసలప్రభుచినయె
ల్లామాత్యుఁడు . . . . . శ్రీ
నూవ(మ)రును రామయార్య
గ్రామణిసుత లక్ష్మమాంబికను వరియించెన్.

క. ఆయెల్లన రెండవసతి
యై యలరినగురువమాంబయందు వధూటీ
కాయజుఁ డగుమల్లప్పన్
ధీయుతు నాగప్రధానతిలకుం గనియెన్.

క. అం దగ్రజుండు మల్లన
యిందుముఖీరత్న మనినుతించఁగ జను లు
ర్విం దగుబాలాంబాసతి
యందుఁ గనియెఁ బాపయార్యు నసదృశచర్యున్.

క. సల్లలితకీర్తి నూర్విటి
మల్లనవిభుపాపయార్యమణి శుభలీలన్
నెల్లూరి వెంగయప్రభు
తల్లజుసుతఁ దిమ్మమాంబఁ దగ వరియించెన్.

వ. తత్క్రమంబున.

గీ. సరసుఁ డానాగరాజు నిజద్వితీయ
భార్య యగుజానకమ్మయం దార్యనుతుల
నతులసత్కీర్తివైభవాన్వితులఁ గనియెఁ
దిప్పరాజును హరియప్ప ధీరమణిని.

క. ఆతిప్పయమంత్రికిఁ దను
జాతుం డగురామమంత్రిచంద్రుండు తనూ
జాతునిఁ గనియెన్ గుణని
ఖ్యాతుని వేంకటపతీంద్రుఁ గగుణాసాంద్రున్.

క. వరమతి తిప్పయతమ్ముఁడు
సరసకవుల్ మెచ్చఁ గృష్ణశతక ములాదీ
పరిణయము యక్షగాన
స్ఫురణన్ హరియప్ప సరసముగ రచియించెన్.

గీ. అనఘగుణశాలి యాహరియప్పమంత్రి
వనముముంగరయెల్లప్పవరతనూజ
యైనసేనమ్మయందు నాగార్య సూర
మంత్రి నుతసత్యుఁ బాపయామాత్యుఁ గనియె.

క. అందగ్రజుండు విభవపు
రందరుఁ డగునాగరాజు రతినిభ లగుగో
విందమ యక్కమ యనుసతు
లందముగ వరించి శేషయార్యునిఁ గనియెన్.

క. . . . . . నాగయార్యుని
శేషుం డని . . వినుతి సేయఁగఁ దగదే.

వ. ఆనాగయామాత్యు, సహోదరుఁడు.

క. సదయుఁ డగుసూరయార్యుఁడు
. . . . . లచ్చమను వరియించెన్.

ఉ. ఆసచివేంద్రుసోదరుఁ . . . . .
. . . . . . మించెను పాపరాజిలన్.

సీ. . . . . . హరియప్పపాపరాజు,

సీ. రావలూరప్పకొండ్రాజుకూరిమిపత్ని
యగు నెల్లమాంబికయందు శేష
యార్యుని బాలమ్మయనుపుత్రిఁ దిమ్మయ
ప్రభుమౌళిఁ బెద్దనారాయణార్య
నయశాలి యగుచిన్ననారాయణామాత్యుఁ
గనియెఁ దత్సుతులలో . . .
. . . తిమ్మయప్రభుఁడు వెలయు.

గీ. అట్టి . . . . పావ
యార్యమణి వరించె నటులవెలయు
రావులూరితిమ్మరాజు కగ్రజ యైన
బాలమాంబ యనఁగఁ బరఁగుసతిని.

* * * *

సీ. . . . .
ఆపాపయామాత్యుఁ డాబాలమాంబికా
సాధ్వీకామణియందు సరసహృదయుఁ
డైగణించఁగ మించునాగరాజామాత్య
విశ్రుతాచలధైర్య వేంకటార్య
సారయశస్సాంద్రు నారాయణప్రధా
నేంద్రు సాద్గుణ్యానిస్తంద్రు లగుచు
వినుతిఁ గాంచి రహించిన వేంకటమ్మ
దేవరమ్మనఁ దనరుపుత్రికలఁ గనియె
మఱియుఁ దగునయ్యవా రనుమంత్రివరుని
బేరమాంబిక యనుసత్కుమారిఁ గాంచె.

క. అందు . . . .

క. మెచ్చఁ దగు సుగుణముల ధీ
మచ్చతురుఁడు వేంకటార్యమణి యాడూరి
కిచ్చయసత్కవిసుత యగు
నచ్చమ్మనుసతి వరించి యవనిన్ వెలయున్.

క. ఆయనసోదరుఁ డగునా
రాయణమంత్రీంద్రుఁడు.

* * * *

క. . . . .
. . . . రావులూరి శేషా
గ్రణిసుత యగు పేరమాంబికను వరియించెన్.

సీ. ఆమంత్రిమౌళికి ననుజాత యగు వేంక
టమ్మను వరియించి సమ్మదమునఁ
బుత్రపౌత్రావాప్తిఁ బొల్పొందు నూళ్వేటి
నాగార్యహరియప్ప నందనయగు
గిరియమ్మకుఁ బవిత్రహరితసగోత్ర నె
ల్లూరి వెంగనసత్కుమారుఁ డైన
యకలయప్రభుమణి కాత్మజుఁ డగు గుర్వ
యామాత్యు నెంచ బ్రహ్మకుఁ దరంబె.

* * * *

గీ. అతనిసోదరుఁ డగు వెంగయార్యమౌళి
సల్లలితకీర్తి చిల్మకూరెల్లమరును(సు)
మంత్రి సుత వైనజానకమ్మను వరించి
పుత్రపౌత్రాభివృద్ధిచేఁ బుడమి వెలయు.

గీ. అట్టి వెంకటమ్మకుఁ జెల్లె లైన దేవ
రమ్మయను సాధ్వి యయ్యలురాజు గణప
విభుతనూభవుఁ డై మించు వేంకటాచ
లప్రధానున కర్ధాంగలక్ష్మి యయ్యె.

క. ఆనారీమణితమ్ముఁడు
ధీనిధి యగునయ్యవారు.

* * * *

గీ. శౌరిజాకారుఁ నాయయ్యవారు మంత్రి
చంద్రుఁ డం . . . . .
పెద్దసుబ్బయమంత్రికిఁ బ్రియతనూజ
యైన శేషాంబను వరించి యవని వెలయు.

క. అరసికాగ్రణిసో దరి
యై రహిఁ వహిఁ కెక్కు పేరమాంబాసాధ్విన్
గోరంట్లతిరుపతికి సుకు
మారుం డగుముసలయార్యమణి వరియించెన్.

గీ. అనుచు సుజనులు వినుతింప నవనిఁ దనరు
నట్టిసహజన్ములు మఱందు లలర మెలఁగ
సేతుశీతాచలాంతరక్ష్మాతలమున
బావయార్యునినాగయ ప్రభుఁడు వెలయు.

* * * *

గీ. భోగవిజితబిడౌజుఁ డానాగరాజు
పంకజాతస్థితివహించుపద్మఁ దెగడి
యుచితగుణశీల యగు రావులూరిబుచ్చి
రాజుసుత చెంచమాంబను రహిఁ వరించె.

వ. . . . కోడూరిశంకరయోగివంశపయఃపారావారహరిణాంకుండును . . . నూల్వీటినాగరాజహరియప్రభుపాపయామాత్యుపుత్రుండును శ్రీవత్ససగోత్రశుభాశ్వలాయనసూత్రపవిత్రుండును సమస్తసద్గుణసాంద్రుండును నగునాగయామాత్యచంద్రుండు . . . నిజాస్థానమధ్యంబున . . . సుఖాసీనుండైయుండి సారసాహిత్యప్రసంగసమయంబున.

సీ. శ్రీనంధవరవంశసింధుసుధాభాను
భూరివిక్రమపరాభూతభానుఁ
దిప్పమాంబాగర్భదివ్యాబ్ధిసంతాను
నాడూరిచినగుర్వయార్యసూను
సంగీతసాహిత్యచతురతన్సమాను
లనుచు బుధు ల్మెచ్చ నవనిలోను
దనరుసూరయమంత్రి పినసూరయామాత్యు
లన్నదమ్ములుగఁ బొల్పగుసుధీనుఁ

జెన్నకృష్ణార్య పాదరాజీవభక్తి
లబ్ధకవితాభినిర్మాణలలితబుద్ధి

వైభవనిధాను శ్రీకిచ్చయాభిధాను
నన్నుఁ బిలిపించి యిట్లని సన్నుతించె.

చ. చతురత హంసవింశతియు సత్కవినాయక కాళిదాసక
ల్పితరఘువంశమున్ మఱియుఁ బెక్కులు సత్కృతు లంధ్రభాష శ్రీ
పతికి సమర్పణంబుగ శుభం బొదవన్ రచియించి సద్యశ
స్స్ఫురి నుతి గన్నధన్యుఁడవు ధారుణి నాదురికిచ్చయాగ్రణీ.

క. మీ రిపుడు చేయఁబూనిన
సారతరసుధాసమానశబ్దార్థాలం
కారవిలసత్ప్రబంధము
శౌరికి నంకిత మొనర్పు చతురత మెఱయన్.

* * * *

వ. కావున శ్రీమద్రమేశ్వరుం డగుశ్రీవేంకటాచలేశ్వరుని భవత్కృతికిఁ బతిగాఁ జేయు మని కర్పూరతాంబూలాభరణాది సత్కారంబుగా బహూకరించుటయు నేనును నత్యంతసంతోషితాంతఃకరణుండనై యద్దేవదేవు నిట్లని కైవారంబు చేసెద.

* * * *

క. ఏతాదృశబహూమ (హిమా) ?
ఖ్యాతగుణాయతికి వేంకటాచలపతికిన్
భూతరుణీతుల్యాత్మజ
మాతృకళాజాలమేలుమంగాపతికిన్.

* * * *

వ. అంకితంబుగా రచియింపంబూనినమాధవాభ్యుదయంబనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

End:

వ. అంత నయ్యింతులు సీమంతినీమణి యగురుక్మిణీకాంత క్రమ్మఱఁ గంతుసంతాపసంతప్త యగుటకుఁ జింతించి వసంతశశికాంతమలయనిశాంతపవనాదిసామంతులతో నిరంతరమదాక్రాంతశుకాదిశకుంతబలసంతాది (?) గొల్వఁ గాంత వెడలఁ బంతగించులతాంతకుంతధరుని దంతియాన కాంతావియోగచింతాంతరదురంతసంతాపంబుకొంత.(?)

గద్య. ఇది శ్రీమదవుడూరిగురవయామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర చెన్నకృష్ణశాస్త్రిసద్గురువరపాదారవిందవందనసమాసాదితకవిత్వనిర్మాణచాతుర్యధౌరేయ కిచ్చయనామధేయప్రణీతం బైనమాధవాభ్యుదయంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

(వి-వి.)—

ఐదాశ్వాసములు గలవు. వ్రాఁత యొక తరబడిగా నున్నను నిర్దుష్టము కాదు. గ్రంథపాతములు మెండు. శైథిల్యమును గలదు.

ఇందు దశావతారకథలు విస్తరించి వర్ణింపఁబడినవి. ఈ గ్రంథము కృష్ణావతారపుఁగథయందె ముగియుచున్నది. ఏతత్కర్త యవుడూరి కిచ్చయ. తండ్రి చినగురవయ; తల్లి తిప్పమాంబ; అన్న సూరయ; తమ్ముఁడు పినసూరయ; నందవర వంశీయుఁడు. రూపావతారచెన్నకృష్ణశాస్త్రిశిష్యుఁడు. ఈతఁడు 'హంసవింశతిని', కాళిదాసకృత 'రఘువంశమును' దెలిఁగించెనఁట. ఈ గ్రంథము నీతఁడు నాల్వీటి నాగయామాత్యుని ప్రోత్సాహమున వేంకటాచలపతి కంకిత మొసఁగెను. ఈ కవి కూఁతురు రీనాగయామాత్యుని తమ్ముఁడగు వేంకటార్యుని భార్య. ఈ నాగయ, వేంకటార్యుల తాత యగు హరియప్పామాత్యుఁడు కృష్ణశతకమును, ఉలూచీపరిణయము (యక్షగానము)ను రచియించెను. ఈ నాల్వీటివారు తొలుతఁ గోడూరివా రనఁబడిరి. ఉదాహృతపద్యముల వలన వీరి వంశాదికము లగు విశేషములు తెలియనగు.

No. 644. మాధవాభ్యుదయము.
MĀDHAVĀBHYUDAYAMU.

Substance, paper. Size, $12\frac{7}{8} \times 8\frac{1}{4}$ inches. Pages, 34. Lines, 21 on a page. Mode of writing, good but containing plenty of errors. Condition. good. Appearance, old.

Breaks off in the first Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమాశ్వాస మించుకకొంతగాఁ గలదు. వ్రాఁత యందముగా నున్నది. తప్పులు కుప్పలు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వవర్ణితగ్రంథమువంటిదే.

No. 645. మిత్రవిందాపరిణయము.

MITRAVINDĀPARIṆAYAMU.

Substance, palm-leaf. Size, 17¼ × 1⅓ inches. Pages, 137. Lines, 8 or 9 on a page. Mode of writing, bad and containing plenty of mistakes. Condition, injured. Appearance, old.

Complete in six Āśvāsās.

A Prabandha describing the story of the marriage of Śrī-Kṛṣṇa with Mitravindā, one of his eight chief consorts. The author is Kandurti Vēṅkaṭācalakavi, son of Prasannāmba and Rāmaya of Śāṇḍilyagotra and Āpastambasūtrā. The author belongs to the Āṟuvēla Niyōgi sect of Brahmans, and his grandfather Gōvindaya is stated to have composed Bhāratīpariṇaya which was dedicated to Vīravēṅkaṭapatirāya who gave him many presents. The author was the disciple of Rēvūri Kālahastidēśika and received the title of Kathāśukavi from the Pāṇḍya King Vijayaraṅgacokkabhūpāla for his skill in poetical composition. The author states that he had written the Rāmāyaṇa, the Bhārata and the Bhagavata in Telugu prose, besides many Nāṭakās, and Cāṭu and Citra Padyams. The work was dedicated to God Raṅganātha of Śrīrangam.

Beginning:

శా. శ్రీకంఠోజ్జ్వలవామపార్శ్వమున గౌరీకాంత రంజిల్ల నీ
వేకాలంబుఁ దదున్నతస్థితుల న న్నేలింపుచుంచుం బద
వ్యాకోచాంబుజ మాశ్రయించుతటిఁన్ భర్గోత్తమాంగంబునం
దాకల్పంబు నటింపఁ జేయువారి నిత్యశ్రీలు మా కీవుతన్.

* * * *

సీ. అష్టభాషామహితాశుప్రబంధని
ర్మితచాతురీధుర్య శతసహస్ర
లేఖినీలేఖ్యకలితకవిత్వాపాక
నాహ్యాతవ్యస్తాక్షరాదిచతురుఁ
జలజిహ్వా ? కాచ(లాచలజిహ్వాకాచల)
జిహ్వాకారచనాదిశేషనిపుణు
నోష్ఠ్యనిరోష్ఠ్యవర్ణోదీర్ణకల్పనుఁ
గథినత్రిపాదసంఘటనకుశలు
నఖిలలక్షణలక్ష్యసిద్ధాంతపాణి
నీయకాణాదకాపిలానేకతంత్ర

కోవిదుని రేపురికులాబ్ధికుముదబంధుఁ
జెలఁగిమదిఁగాళహస్తిదేశికుభజింతు.

* * * *

క. అని యిష్టదేవతావం
దనము న్సుకవీంద్రనందనము దుష్కవినిం
దనమొనరించి యొకప్రబం
ధనిబంధన మాచరింపఁ దలఁచుచు నుండన్.

సీ. . . . .

హీరకటకకిరీటకేయూరతార
హారమంజీరచాకచక్యములవాఁడు
కల నాకానాకపురుషుఁ డుత్కలిక దొలఁకఁ
బ్రేమ నాప్రోల వేకువజాము వేళ.

* * * *

ఉ. నీ వొనరింపఁబూనినయనిందితకావ్యమణీసురాగవా
గ్వ్యాపుకపుష్పగుచ్ఛరసవైఖరికిం గడుఁ జిక్కి సొక్కి (కొక్కి) మ
ద్వావమిళింద మట్లగుట భక్తిసమర్పణ మాచరింపు మెం
తే విభవంబు లబ్బునని నిత్యదయాపరిపూర్ణదృష్టితోన్.

తే. అంత మేల్కాంచి యద్భుతాయత్తచిత్త
వృత్తితో ! గాల్యకరణీయవిధు లొనర్చి
హితపురోహితవిద్వత్కవీంద్రబంధు
మిత్రగురువక్త్రముల జూడ్కి మెలఁగఁ జేసి.

చ. కలఁగనురీతు లన్నియు నాకానాకమైనను దప్పనీక నే
నలరుచుఁ జెంగట న్నిలిచినట్టులుగా వివరింప నన్ను వా
రలు కరుణించి ఘోసుకవిరాజ నెరా జగదద్భుతంబు నీ
తలఁపు ఫలించె నీవె కద ధన్యుఁడ వన్యులు నీకు సాటియే.

క. కలఁ దోఁచుదివ్యపురుషుం
డలరంగనివాసుఁ డతని కర్థము నీకా
వ్యలలామ మియ్యఁ దగు మీ
కులజులు తద్భక్తులౌట గుణరత్ననిధీ.

సీ. వినవయ్య సర్గాదిఁ దనరుపరబ్రహ్మ
మామాయతోఁ గూడి హరిహరాబ్జ
భవుల నిర్మించె నప్పద్మయోనికిఁ గల్గి
రలకశ్యపాదిసంయములు వారి
లోనశాండిల్యుం డనూనప్రభావుఁ డై
వెలసె నతండు నుర్వీతలమున
నతనిగోత్రమున సదాచారసంపన్ను
లంకురించిరి తదీయాన్వవాయ

కలశజలరాశికల్పకకామధేను
కౌస్తుభకళానిధులు కార్యఖడ్గనిపుణు
లందుఁ బ్రఖ్యాతిఁ (జెంది) విద్యలనుబుధు ల
చెూబా ఖళ యనంగ జగతి నచెూబాఖళకృతి.

*   *   *   *

శా. మెప్పించెం గటకాధిపాశ్వపతిభూమీపండితశ్రేణిఁ దా
నిప్పించెన్ శిబికర్ణఖేచరులయ ట్లిష్టార్థమర్థ్యాళికిన్
గప్పించె న్నిజకీర్తిచంద్రికల దిక్కాండంబు యజ్ఞంబులన్
రప్పించెన్ హవిరంశభుక్తికి హరిబ్రహ్మాదుల న్నిచ్చలున్.

క. అవిద్వత్కేసరియం
దావిర్భవమందె భూభృదాయతకటక
త్స్మావాసవిభవధుర్యుఁడు
గోవిందయ విమతవాదికుంజరహరి యై.

సీ. . . . .

అతఁడు సామాన్యుఁడా షట్సహస్రకులప
రితకుం(కం)డు ర్తిధవళాంతరీపదీపుఁ
డాగమాంచలపద్యా(ధ్యా)విహారహారి
విశ్వపరితోపకారి గోవిందశౌరి.

చ. పటుతరగోస్తనీమధురపాకసమంచిత మై రసోర్మిప
ర్యట మనుభారతీపరిణయం బను కావ్య మొసంగి వీరవేం
కటపతిరాయలం దనిపి కాంచె మణీకనకాభిషేక ము
త్కటగతి నమ్మహామతి సుఖస్థితిశోభియశోభిరాముఁ డై.

తే. అతని కుదయించిరి తనూజులు

సీ. కుద్ధర్మనీమనీషాసముత్మేషవా
    చస్పతి మంథాద్రిసమసమగ్ర
ధృతి యైనవేంకటపతి శౌర్యజితవైరి
    సమ్మర్దుఁ డై పొల్చు తిమ్మయార్యుఁ
డమితగాంధర్వవిద్యానిషద్యాయమా
    నుఁడు నారణప్ప సన్నుతకకుప్ప
టలికానిరంతరోజ్జ్వలకీర్తి గోపాల
    మంత్రి బాహాటశాస్త్రమహితపాండి

తీనిరాకృతనాసత్యధీవిశేషుఁ
డై చెలఁగురంగయామాత్యుఁ డలయుగంధ
రాదిమంత్రివతంస మేధాభిరాముఁ
డతులగుణధాముఁ డగు రాముఁ డనఁగ జగతి.

క. వారార్గురిలో సురగిరి
   ధీరుఁడు రామయ్య . . . . . .
   . . . .

మ. అనవద్యాయతకీర్తి పాండ్యవసుధాధ్యక్షుండు దక్షుండు స
జ్జనపర్యాయసుద్రుమం బహితరాజన్యచ్ఛిదాకేళిసం
జనితోల్లాసుఁడు మంత్రి హేళి యని తన్ సర్వోన్నతశ్రీవిలా
సునిఁ గాపింపఁదదున్నమద్భుజ మనా సొంపొందు నెల్లప్పుడున్.

*   *   *   *

సీ. అఖిలశ్రుతులు నేర్చె ననుమాత్రమే గాదు
    స్థిరశతక్రతువులు చేసె నెవఁడు
గాయమంత్రీంద్రుఁ డన్ ప్రౌఢి మాత్రంబె కా
    దొకనాఁటఁ గోట లేఁ డొడిచె నెవఁడు
దానకర్ణుఁ డను వార్తామాత్రమె కా ద
    భీష్టార్థ మర్థుల కిచ్చె నెవ్వఁ
డైశ్వర్యవంతుఁడౌ ననుమాత్రమే గదు
    కరిఘటల్ భాగసాలఁ గట్టె నెవ్వఁ

డట్టిచెన్నమరాజశతాధ్వరికుల
కలశవారాశిచంద్రుఁ డాగంద్రకోట
వేంకటపతయ్య తనకూఁతుఁ బెండ్లిసేయ
నతఁడు సేకొనె నలప్రసన్నాంబ నెలమి.

* * * *

క. వాఁరువురు లక్ష్మీరం
భోరువు గౌర్యబ్జముఖులఁ బోలినగురువాం
ఛారత్నము మూర్తమ్మను
ధీరుం డగునిన్నుఁ గని రుదీర్ణప్రౌఢిన్.

క. భువి రామఘనునినందనుఁ
. . . కథాశువేంకటాచలసుకవీ!

సీ. చదివినా వేమేమి చదువ యోగ్యంబులో
యవియెల్ల నిస్సంశయంబు గాఁగ
వచనకావ్యములుగా రచియించినావు భా
రతభాగవతములు రామకథయు
ఘటియించినావు ద్రాక్షాపాకముగ బహు
నాటకములు సమున్నతిఁ జెలంగఁ
జాటించినావు దిక్కోటరంబుల బుధ
కోటిమెచ్చ నపారచాటుకృతుల
నర్థగుంభసముజ్జృంభితాశుమధుర
చిత్రవిస్తరకవితాప్రసిద్ధి నీకు
సహజమేకద పాండ్యభూజాని సభకఁ(గఁ)
థాశుకవి యనఁ గీర్తిఁ జెన్నలరినావు.

చ. కవిజనకల్పకం బఖిలకావ్యరసజ్ఞుఁ డఖండపాండ్యభూ
ధవుఁడు మహానుభావుఁ డతిధార్మికుఁ డర్యగవజ్రధార యై
నవిజయరంగచొక్కనరనాథుఁడు నీకవితాసమగ్రవై
భవములు మెచ్చి నీకొసఁగె భర్మమణీశిబికాదిసంపదల్.

* * * *

ఆ. అనిన స్వప్నగతుని నస్వప్నదుర్లభు
రంగనాథుఁ డని యెఱుంగఁ బలికి

రింతకంటె భాగ్య మేమి పతత్కృతికన్య
ధన్య యయ్యె ననుచుఁ దలఁచి మదిని.

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన మిత్రవిం
దాపరిణయం బనుమహాప్రబంధరత్నంబునకుం గథాక్రమం బెట్టి దనిన.

End:

క. ఈకత వ్రాసినఁ జదివిన
నాకొనిన న్వారి కాయురున్నతవిభవం
బాకల్పకీర్తు లొసఁగున్
శ్రీకృష్ణుం డసియె మునిపరిక్షిత్తునకున్.

* * * *

మత్త. వైరిశిక్షణ దీనరక్షణ భవ్యవీక్షణ బంధురా
హీరచందనహారకుందన వేందునిందనకృద్యశా
భూరికంద(ధ)రహారిమందరభూధ్రసంద(ధ)రకచ్ఛపా
నీరదాంజనసారఖంజననీలభంజనవిగ్రహా.

Colophon:

గద్య. ఇది శ్రీమదలమేలుమంగాసనాథ వేంకటనాథదయాసమేధ
మానచతుర్విధకవితాధురంధర మంత్రియుగంధరకుం(కం)దుర్తిరామయ
మనీషిపుత్ర ఆపస్తంబసూత్రశాండిల్యసగోత్రపవిత్ర నిరసూయాపర
కవివరవిధేయ కథాశువేంకటాచలకవినామధేయప్రణీతం బైన మిత్ర
విందాపరిణయం బనుమహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. ఆఱాశ్వాసములు. వ్రాలు బాగుగా లేవు. తప్పుల
తడక. శైథిల్యగ్రంథపాతములు విశేషముగాఁ గలవు. ప్రాచీనము.

ఇందు వర్ణితమైనకథాంశము మిత్రవిందాకృష్ణుల వివాహము.
గ్రంథకర్త కం(కుం)దుర్తి వేంకటాచలకవి. ఆఱువేలనియోగి. రేవురి
కాశహాస్తిదేశికుని శిష్యుఁడు. ప్రసన్నాంబారామవిభులకుమారుఁడు.
పాండ్యరాజ్యాధిపతి యైనవిజయరంగచొక్కభూపాలునిఁ దనకవితా
వైఖరిమెప్పించి 'కథాశుకవి' యనుఁ బ్రసిద్ధిఁ గాంచి యాతనిచేత
ననేకబహుమానములం బడసినాఁడు. ఇకఁడు విచే వింతనుఁ బూర్వము

భారత భాగవత రామాయణములు వచనకావ్యములుగాఁ జేయఁబడుట యేకాక పెక్కు నాటకములు చాటువులు సైతము రచియింపఁబడినవి. ఈ కవి చిత్రకవితాధురంధరుఁడునట. ఈతని తండ్రి యగురామయ పాండ్యరాజువద్ద మంత్రిగా నుండెనఁట. తాత యగుగోవిందయ 'భారతీపరిణయ' మనునొక కావ్యమును రచించి వీరవేంకటపతిరాయల కంకితమొసంగి యతనివలనఁ బెక్కు పారితోషికముల నందె నఁట. ఏతత్కృతి రంగనాథాంకితము. ఈ రంగనాథస్వామి కవికి స్వప్నమున దర్శన మిచ్చి యేతద్గ్రంథముం దనకుం గృతి యొసంగం గోరె నఁట. తక్కుంగలయవి యుదాహృతపద్యములవలనఁ గనుంగొన నగు.

No. 646. మిత్రవిందాపరిణయము.

MITRAVINDĀPARIṆAYAMU.

Substance, paper. Size, 12 × 7½ inches. Pages, 231. Lines, 20 on a page. Mode of writing, good but not free from mistakes and omissions. Condition, good. Appearance, old.

Begins on fol. 217*a*. The other works herein are—Dīkṣābōdhamu 1*a*, Mṛtyuñjayavilāsamu 132*a* and Śrīmadana-Kāmēśvarīvilāsa.

Complete in six Āśvāsās.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత బాగుగా నున్నను, తప్పులు, గ్రంథపాతములు మిక్కిలికలవు. శైథిల్యము లేదు.

పూర్వమువోలె.

No. 647. ముకుందవిలాసము.

MUKUNDAVILĀSAMU.

Pages, 132. Lines, 22 on a page.

Variations in reading are noted between the lines in a few places.

Begins on fol. 84*a* of the MS. described under No. 357.

Complete in three Āśvāsas.

This is the same work as the one described under R. No. 46 of the Triennial Catalogue of Telugu MSS., Vol. I, Part 3.

The stanza containing the name of the scribe and the date of transcription is given below as found at the end of the MS.

(వి-వి.)—

సంపూర్ణము. (మూఁడాశ్వాసములు). వ్రాఁత యందమైనది. తప్పులు లేవన వీలు లేదు. శైథిల్యగ్రంథపాతములు లేవు. పాఠాంతరములు బంతులనడుమ నక్కడక్కడఁ గాన్పించుచున్నవి.

త్రై.క్యా. నె 46 రున వర్ణితమైనగ్రంథమును బోలినదియే.

గ్రంథాంతమున నొకచంపకమాలికావృత్తమునఁ బ్రతివిలేఖకునిపేరును, విలేఖనము ముగిసినకాలమును నిట్లున్నవి :—

"సుకృతవిశిష్టముష్టిపలిసోమన్నృపాలమహేంద్రునానతిన్
బ్రకటమనీషధర్మవర రామకవీంద్రుఁడు వ్రాసె రామమూ
ర్తికిని సమర్పణంబుగ నుతించగ సర్వజిదాఖ్యవర్షకా
ర్తికసితపక్షపూర్ణిమకుఁ బ్రీతి ముకుందవిలాససత్కృతిన్."

No 648. ముకుందవిలాసము.
MUKUNDAVILĀSAMU.

Substance, paper. Size, $9\frac{1}{4} \times 7\frac{7}{8}$ inches. Pages, 118. Lines, 22 on a page. Mode of writing, indifferent and containing mistakes. Condition, bad. Appearance, old.

Complete.

Same work as the above.

The date of transcription and the name of the scribe are extracted below as given at the end of the MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చొక్కమైనది కాదు. తప్పులు కలవు. శైథిల్యము మిక్కిలి కలదు. ప్రతి యత్యంతప్రాచీనము. గ్రంథపాతములు లేవు.

పూర్వవర్ణితగ్రంథమువంటిదే.

గ్రంథాంతమున—

" స్వస్తిశ్రీజయాభ్యుదయశాలివాహనశకవర్షంబులు అగునేటి ప్రజోత్పత్తినామసంవత్సర శ్రావణ శు ౧౫ భానువారం ప్రొద్దుటూరురామేశ్వరంకరుణాలురావులూరులింగ్గరాజు వ్రాశినదస్తరు." అని యున్నది.

No. 649. మూర్ఖచరిత్రము.

MŪRKHACARITRAMU.

Substance, palm-leaf. Size, $12\frac{5}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 15. Lines, 5 on a page. Mode of writing, indifferent and incorrect. Condition, good. Appearance, old.

Wants the beginning and the end.

The work is intended to hurl abuses and insults on some person inimical to Mājeṭi Sarveśaliṅgam who, it may be noted here, appears as the scribe of many MSS. in the Library prepared at the time of Mr. C. P. Brown.

Beginning:

అనినమూర్ఖచరిత్రంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

క. ధర మూర్ఖచరిత్రము ని
ష్ఠురగతి నై సంతతంబు శోభిల్లును ద
న్నర చేతోమోదం బై
పరిపరివిధములను జనులు పకపక నగఁగన్.

వ. అది యెట్లనిన.

క. విద్వచ్ఛ్రేష్ఠుం డై తగు
సద్ద్విజునిం జూచి సకలజనములు కడిమిన్
హృద్వ్యధి నిగుడుకుతుకం
బుద్వేలంబుగను బలికి రున్నతమతితోన్.

End:

క. అప్పిస్తా నని పత్రం
బొప్పఁగ వ్రాయించి పుచ్చుఁ కొనరఁగ వేసఁ దా
నప్పియ్యక గడపుచు మా
య ప్పియ్యుమటంచు నడుగు నందఱు వినఁగన్

గీ. పొంగి మాజేటిసర్వేశలింగవర్యు
తోడను విరోధ మిటు సేయఁ గూడనట్టి
కార్యమునఁ బరువు పోవుటగాని యిందు
వచ్చులాభంబు లేదు భావమునఁ దెలియ.

ఆద్యంతములు లేవు. వ్రాఁత బాగున్నది. తప్పులు గలవు. శైథిల్యముగాని గ్రంథపాతములుగాని లేవు.

ఇది మాజేటిసర్వేశలింగము (ఈఁతడే బ్రౌఁ దొరవారికిఁ దాళపత్రగ్రంథములఁ బెక్కిటిని వ్రాసియిచ్చెను) అనువానితో విరోధముఁ బెట్టికొనినవాని నెవనినో దూషించుచు రచింపఁబడినది.

No. 650. మైరావణచరిత్రము.

MAIRĀVAṆACARITRAMU.

Pages, 84. Lines, 28 on a page. Mode of writing, fair but incorrect. Condition, good.

Begins on fol. 162*a* of the MS. described under No. 340.

Complete in three Āśvāsas but without the prefatory portion.

A Prabandha describing how Rāma and Lakṣmaṇa sleeping in the batlte-field in Laṅkā were carried away by Mairāvaṇa of Pātalalankā and how they were brought back by the valour of Hanumanta. The work was composed by Mādaya or Māḍaya, son of Sarvayāmātya. It was dedicated to Veñjaḻḻa Gōpāmātya, son of Abbamāmba and Abbayāmātya of Kāṇḍava family and Śrīvatsagōtra. The patron was a follower of the Rāmānuja sect of Vaiṣṇavism. In a MS. of the Tānjore Palace Library there is an introduction in which further particulars about the author are given.

Beginning:

వ. అనవరతాభ్యుదయపరంపరాభివృద్ధిగా నాశీర్వదించి యేరచియింపంబూనిన మైరావణచరిత్రం బనువిచిత్రప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

(ప్రథమాశ్వాసాంతపద్యములు.)

చ. యవనకళింగవంగమగధాంధ్రపుళిందదశార్ణచోళభూ
ద్రవిణ(ళ)విదేహకుంతలవిదర్భయుగంధరసింధుమేదినీ

ధవవరమంత్రివర్గసతతస్తవనూతనచాటుకావ్యస
త్ప్రవిమలవాగ్విలాస ఘనబంధుర కాండవవంశవర్ధనా.

క. రామాంబికామనోహర
రామాజననికరనూత్నరతిరాజ లస
ద్రామానుజమతసువ్రత
రామార్జునకీర్తిలసిత రసికవదాన్యా.

*   *   *   *

ద్వితీయాశ్వాసము (మొదలు).

క. శ్రీపతివరసంతతకరు
ణాపూర్ణవిశేషలబ్ధతాగుణమూర్తీ (?)
రూపవతీవికచత్సుమ
చాపా వెంజళ్లయబ్బసచివునిగోపా.

*   *   *   *

ద్వితీయాశ్వాసము (అంతము).

చ. . . . .
. . . . కాం
డవకులకంజభాస్కర . . .

క. శ్రీవత్సగోత్రజలనిధి
జైవాతృక విపులసకలశాస్త్రాగమవి
ద్యావాణీప్రియ విశ్రుత
దేవేంద్రసమానభోగ ధీవరచంద్రా.

మాలిని అతులితగుణహారా యబ్బమాంబాకుమారా.
రతిపతిజితరూపా రమ్యసంపద్దిలీపా.
ధృతిసుమనతగోత్రా [?] దిక్తటస్తోత్రపాత్రా
వితతసుమతిశేషా విష్ణుభక్త్యంబరీషా.

End:

ఉ. ఈకథ నెవ్వరేని లిఖియించిన విన్నఁ బఠించిరేనియుఁ
బ్రాకటరాజ్యవైభవము బంధుసమృధి(ద్ధ)త పుత్రలాభమున్
భీకరచోరశత్రుజనబృందనివారణ మీప్సితార్థమున్
జేకురు నెల్లసౌఖ్యములు శ్రీహనుమంతుకృపారసంబునన్.

*   *   *   *

మా. అలఘుతరచరిత్రా యబ్బయామాత్యపుత్రా
కలుషజనవిదూరా కామినీచిత్తచోరా
విలసితగుణలీలా వేదశాస్త్రానుపాలా
జలజహితసమానా సర్వవిద్యానిధానా.

Colophon:

గద్య. ఇదిశ్రీమద్భీమేశ్వరవరప్రసాదలబ్ధకవితాధురీణ సకలశాస్త్రప్రవీణ సుకవిజనమిత్ర సర్వయామాత్యపుత్ర మాడ(ద)నామధేయప్రణీతంబైనమైరావణచరిత్రంబనుమహాప్రబంధంబునందుఁ బ్రబంధపరిపూర్తివిలాసంబగుతృతీయాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. కృత్యవతరణిక తక్క మూఁడాశ్వాసములు. వ్రాఁత యొకవైఖరి నున్నను తప్పులు కలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు రావణుపంపునఁ బాతాళలంకావాసి యగుమైరావణుఁడు లంకయందు దాహావభూమి నలసి నిద్రించుచున్నరామలక్ష్మణులం గొంపోయి చెఱఁబెట్ట వానిం జంపి యాసోదరద్వయమును విడిపించుట మున్నగుహానుమత్పరాక్రమము వర్ణింపఁబడినది. ఈ గ్రంథకర్త యగుమాదన సర్వయామాత్యునిపుత్రుఁడు. ఈగ్రంథము వెంజళ్లగోపామాత్యున కంకితమీఁబడినది. ఈతఁ డబ్బమాంబాబ్బయామాత్యులపుత్రుఁడు కొండవంశీయుఁడు. ఏరాజునొద్దనో మంత్రిగా నుండెను. తంజాపుర పుస్తకభాండాగారమునందుగ్రంథమునఁ గృత్యవతరణిక కలదని తెలియవచ్చుచున్నది. విశేషముల నుదాహృతభాగమువలనఁ గనుఁగొనునది.

No. 651. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6\frac{1}{8}$ inches. Pages, 304. Lines, 13 on a page. Mode of writing, good but containing many mistakes; and written on one side of paper. Condition, good. Appearance, good. Variations in reading are noted between the lines and on the blank page.

Complete in six Kāṇḍas, the last being split up into three Āśvāsās.

A Telugu rendering of the Sanskrit Rāmāyaṇa of Vālmīki, by Molla, daughter of Ātukūrī Kēsana Setti, a Vīraśaiva. She is said to have composed this work by the grace of god Śrīkaṇṭha Mallēśvara worshipped at Gōpavara.

The following note in Mr. C. P. Brown's hand appears on the first page of the MS. " Mem. The యుద్ధకాండ in two MSS is written in two different ways—one, probably, is borrowed from another translation—not that by Bhaskara however ".

Beginning :

ఉ. శ్రీమహిమాభిరాముఁడు వసిష్ఠమునీశ్వరపూజితుండు సు
త్రామవధూకళాభరణరక్షకుఁ డాశ్రితపోషకుండు దూ
ర్వామలసన్నిభాంగుఁడు మహాగుణశాలి దయాపరుండు శ్రీ
రాముఁడు భక్తలోకముల రమ్యతరంబుగఁ బ్రోచుఁ గావుతన్.

*   *   *   *

సీ. . . . .
స్తుతగుణోద్దాము నాచనసోము భీము
నవ్యమంజులవాగ్ధుర్యు నన్నపార్యు
రసికుఁ డైనట్టిశ్రీనాథు రంగనాథుఁ
దిక్కకవిరాజు భోజు నుతించిమించి.

*   *   *   *

క. గురులింగజంగమార్చన
పరుఁడును శివభక్తిరతుఁడు బాంధవహితుఁడున్
ధర నాతుకూరికేసయ
వరపుత్రిని మొల్ల నాఁగ వర్ధిలుదానన్.

సీ. . . . .
కావ్యసంపత్తిక్రియలు నిఘంట్లు క్రియలు [?]
క్రమము లేమియు నెఱుఁగ విఖ్యాతిఁ గోప
వరపుశ్రీకంఠమల్లేశువరముచేత
నెఱిఁ గవిత్వంబు చెప్పంగ నేర్చుదాన.

క. చెప్పు మనె రామభద్రుఁడు
చెప్పించినపలుకుమీఁదఁ జెప్పెద నేనన్
ఎప్పుడు నిహపరసాధన
కిప్పుణ్యచరిత్ర తప్పు లెన్నకుఁ డెందున్.

*   *   *   *

క. మును సంస్కృతంబు తేటగఁ
దెనిఁగించెడిచోట నేమి తెలియకయుండన్
దనవిద్య మెఱయఁ గ్రమ్మఱ
ఘన మగుసంస్కృతముఁ జెప్పఁగా రుచియగునే.

ఆ. తెనె సోక నోరు తియ్యన యగురీతిఁ
దోన యర్థ మెల్లఁ దోఁపకున్న
గూఢశబ్దవితతి కొట్లాట పనిమెల్లఁ
మూఁగ చెవుడు నాడుముచ్చ టగును.

క. కందువమాటలు సామెత
లందముగాఁ గూర్చి చెప్ప నది తెనుఁగునకున్
బొంది రుచి యై వీనుల
విం దై మతి కానిపించు విబుధుల కెల్లన్.

*   *   *   *

ఉ. రాజితకీర్తి మున్నె రఘురామచరిత్రము సత్కవీశ్వరుల్
తేజ మెలర్పఁ జెప్పి రటది తెల్పియుఁ గ్రమ్మరఁ జెప్పనే లనన్
భూజనకల్పకం బనుచు భుక్తికి ముక్తికి మూలమంచు నా
రాజును నెవ్వ రైన రఘురాము నుతించినఁ దప్పుగల్గునే.

క. వారాంగన శ్రీరాముని
పేరిడి రాఁజిలుకఁ బెంచి పెంపు వహించెన్
నేరుపుగలచందంబున
నారాముని వినుతిసేయ నర్హము గాదే.

క. నేరిచి పొగడినవారిని
నేరక కొనియాడువారి నిజకృప మనుపన్
గారణ మగుటకు భక్తియె
కారణ మగుఁ గాక చదువు కారణ మగునే.

ఉ. నల్లలితప్రతాపగుణసాగరుఁ డై విలసిల్లి ధాత్రిపై
బల్లిదుఁ డైనరామనరపాలకు సన్నుతిసేయుజిహ్వకున్
జిల్లరరాజలోకములఁ జేకొని యాడఁగ నిచ్చ పుట్టునే
యల్లము బెల్లముం దినుచు నప్పటినిప్పటి కాస సేతురే.

వ. అని వితర్కించి ముదంబున నిష్టదేవతాప్రార్థనంబును బురాతనకవీంద్రస్తుతియు నొనర్చి నాయొనర్పంబూనిన మొల్లరామాయణంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

*　　*　　*　　*

క. ఈరామచరిత మెవ్వరు (?)
వారక విన్నట్టివారు వ్రాసినవారున్
గోరి పఠించినవారును
శ్రీరామునికరుణ మేలుఁ జెందెద రెందున్.

క. జలజాక్ష భక్తవత్సల
జలజాసనవినుతపాద జలజాత సుధా
జలరాశికన్యకోజ్జ్వల
జలజాకరచారుహంస జానకినాథా.

Colophon:

గద్య. ఇది శ్రీమద్గౌరీశ్వరవరప్రసాదకవిత్వచమత్కారా[(ర)నారీగుణోత్తమవిచక్షణనిత్యశైవాచారసంపన్న గురులింగజంగమార్చనవినోద సూరిజనవినుతా] తుకూరికేసనసెట్టి తనయ మొల్లవిరచితంబైనరామాయణకావ్యంబునందు . . పరశురామగర్వాపహరణంబు సేయుటయు . యుద్ధకాండ సర్వమును దృతీయాశ్వాసము సంపూర్ణము.

గద్యమునందలి కుండలీకృతభాగము యుద్ధకాండ ద్వితీయాశ్వాసాంతమునఁ జూపట్టుచున్నది.

(వి-వి.)—

సంపూర్ణము. (ఆఱుకాండములు ; యుద్ధకాండము మాత్ర మాశ్వాసత్రయసంబద్ధము). వ్రాఁత తిన్ననిది కాని తప్పులు మెండు. పత్రమున కొకవైపుననే వ్రాయఁబడినది శైథిల్యము లేదు. గ్రంథపాతము లించించుక గలవేమో, పాఠాంతరములు, బంతులనడుమను ఎదుటి పత్రముల మీఁదను వ్రాయఁబడియున్నవి.

ఇందు రామాయణకథ సంక్షేపముగా వర్ణింపఁబడినది. వాల్మీకి రామాయణము ననుసరించి వ్రాయఁబడినట్లు తోఁచుచున్నది. దీని నాతుకూరి కేసనసెట్టికూఁతురు మొల్లయనునామె గూర్చినది. ఈవిడ గొప

వరపు శ్రీకంఠమల్లేశ్వరుని వరప్రసాదమునఁ గవిత్వముచెప్పఁ గలిగినది. తండ్రి వీరశైవుఁడు.

యుద్ధకాండమునఁ దృతీయాశ్వాసము మొదటినుండి రమారమి యేఁబదిపద్యములవఱ కుండెడుపాఠబేధ మీప్రతికడపట (25 పత్రములు మీఁద) వ్రాయఁబడియున్నది.

యుద్ధకాండ ప్రారంభపత్రమున కెదుర (174 వ పేజీ) నీతీరున నున్నది:—

వరా.—యీ యుద్ధాకాండఆరంభంనుంచిని మరివక ప్రతిప్రకారం మికిలిప్రతిభేదములుగావున్నందున వనచరవీరులు అనేపద్యమువరకున్ను —ని౹ సెక్షనులో వ్రాయడం ఆరంభించడమయినది" అని.

ఈ పాఠభేదవిషయమునుగుఱించినయొకకొంత మే॥ బ్రౌనుదొర వారిచే గ్రంథము తొలిపత్రముపై నింగ్లీషున వ్రాయఁబడియున్నది.

No. 652. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 181. Lines, 5 on a Page. Mode of writing, indifferent and incorrect. Condition, injured. Appearance, old.

Incomplete; the third Āśvāsa alone in the Yuddhakāṇḍa is wanting.

Same work as the above.

(వి-వి.)—

యుద్ధకాండములోనితృతీయాశ్వాసముతప్ప తక్కినగ్రంథము పూర్తిగాఁ గలదు. వ్రాలు బాగుగా లేవు; తప్పులు కలవు; శైథిల్యము కలదు. గ్రంథపాతములు కానరావు.

పైనిజేరొ్కనఁబడినగ్రంథమువంటిదే.?

No. 653. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 144. Lines, 7 or 8 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, injured. Appearance, old.

Complete, but many leaves are missing throughout the MS. and some are broken.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణమేకాని కొన్నితొలిపత్రములు, అచ్చటచ్చటకొన్నిపత్రములు లేవు. కొన్నివిఱిగిపోయినవి. వ్రాఁత యొకమోస్తరుగా నున్నది. తప్పులు లేక పోలేదు. శైథిల్య గ్రంథపాతములు మెండు.

పూర్వము వోలె.

No. 654. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 124. Lines, 7 on a page. Mode of writing, fair but not quite free from mistakes. Condition, fair. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకవైఖరి నున్నది. నిర్దుష్ట మనుటకు వీలులేదు. శైథిల్య మించుక కలదు. గ్రంథపాతములు కానరావు.

పూర్వమువోలెఁ గనునది.

No. 655. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $14 \times 1\frac{1}{3}$ inches. Pages, 8. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but contains many mistakes. Condition, injured. Appearance, very old.

Contains some verses of the third Āśvāsa in the Yuddhakāṇḍa.

Same work as the above.

(వి-వి.)—

యుద్ధకాండమందలి మూఁడవయాశ్వాసములోని కొన్ని పద్యములు. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులు తండోపతండములు. శైథిల్య మధికము. పత్రముల సంఖ్యగలభాగఁ మన్నింటఁదునిగిపోయినది.

పూర్వమువోలె.

No. 656. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $10\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 194. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but containing plenty of mistakes. Condition, injured. Appearance, old.

Contains the Kiṣkindhā, the Sundara and the Yuddhakāṇḍas complete

Same work as the above.

The date of transcription and the name of the scribe given at the end of the M.S. are extracted below.

(వి-వి.)—

కిష్కింధ, సుందర, యుద్ధ కాండములు సంపూర్ణముగా నున్నవి. వ్రాఁత యంతగాఁ దిన్ననిది కాదు. తప్పులు కుప్పలుకుప్పలు. శైథిల్యము మెండు. కొన్నియాకులుచిటిఁగిపోయినవి. గ్రంథపాతమున్నట్లు తోఁపదు.

పూర్వవర్ణితమువంటిదియు.

గ్రంథాంతమున.

"కీలకసంవత్సరమార్గశిర బ. ౧౫ శనివారంవరకు పరంగిబావయ్యల య్యుద్ధకాండ్డసంపూర్ణంగ్గా వ్రాశెనూ" అనియున్నది.

No. 657. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, $15 \times 1\frac{1}{8}$ inches. Pages, 186. Lines, 5 or 6 on a page. Mode of writing, good but incorrect. Condition, injured. Appearance, very old.

Complete but a leaf in the first and a few pages in the last portion of the MS. are missing.

Same work as the above.

The date of transcription given in the end is extracted below.

(వి-వి.)—

సంపూర్ణమే యైనను, మొదటనొకపత్రమును, కడపటఁ గొన్నిపత్రములును గానఁరావు. వ్రాఁత బాగుగానున్నది. నిర్దుష్టముకాదు. శైథిల్యము కలదు. గ్రంథపాతము కలదు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున.

" అక్షయనామసంవత్సర భాద్రపదశుద్ధ ౭ మీ॥. " అనియున్నది.

No. 658. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Pages, 97. Lines, 24 on a page. Mode of writing, good but not free from mistakes.

Begins on fol. 63*a* of the MS. described under No. 28. Wants the third Āśvāsa of the Yuddhakāṇḍa.

Same work as the above.

(వి-వి.)—

యుద్ధకాండమున మూఁడవయాశ్వాసము తప్ప తక్కినదంతయుఁ గలదు. వ్రాఁత బాగుగానున్నది. తప్పులు లేకపో లేదు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

గ్రంథవుముఖపత్రమున.

" యీ మొల్లరామాయణంలో అయిదు అశ్వాసములపరియంతరం యెత్తివాసం లేదు గాని యుద్ధాకాండనుగురించి రెండువిధాలుగా వున్నది. కొన్నిగ్రంథములు వకతరహాగా కొన్నిగ్రంథములు వేరే తరహాగా వున్నది. మెట్టుకు ఆరెండుతరహాలు భాస్కరరామాయణమును అనుసరించినవి కావు. " అని యున్నది.

No. 659. మొల్లరామాయణము.

MOLLARĀMĀYAṆAMU.

Substance, palm-leaf. Size, 15 × 1¼ inches. Pages, 4. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. Condition, injured. Apperance, very old.

Begins on fol. 1*a*. The other work herein is Vijayavilāsa 3*a*.

Contains a few stanzas in the beginning.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదిఁ గొన్నిపద్యములుమాత్రము. వ్రాలొకతర బడిగా నున్నవి. తప్పులు కలవు. శైథిల్యగ్రంథపాతములు మెండు.

పూర్వమువోలె.

No. 660. యయాతిచరిత్రము.

YAYĀTICARITRAMU.

Substance, paper. Size, 13 × 8⅛ inches. Pages, 109. Lines, 22 on a page. Mode of writing, good but containing mistakes. Condition, fair. Appearance, old.

Complete in five Āśvāsas.

A Prabandha in five Āśvāsas dealing with the marriage of Yayāti and Dēvayānī, by Ponnikanṭi Telaganārya, son of Bhāvanāmātya. This work is written in pure Telugu i.e., without the admixture of Sanskrit (Tatsama) words, and the author is the pioneer of the writers of such works. Amin Khan, an official of the court of Malk Ibrahim Kutubsha of Golconda approached the author through Mariṅganṭi Appana and got this poem dedicated to himself. The patron is spoken of as a learned and philanthropic gentleman. It is stated that his ancestors lived at Satyacintāmaṇi Poṭlacerla where he built a mosque. He is also said to have done many other acts of charity and literary patronage. Fazul Khan, one of his sons, is said to have negotiated peace between Śrīraṅgarāya of Vijayanagar and the Golconda Nawab.

Beginning:

చ. సిరులమెఱుంగుబోఁడి తనచెక్కుల సిబ్బెపుగబ్బిగుబ్బలన్
బరువడి నాల్గుచేతులను బట్టఁగ నల్వఁ దలంచి కేలుఁదా
మరఁ గుడికన్ను మూయుటకు మాటికి నవ్వెడు వెన్నుఁ డింపుతోఁ
దిరముగఁ బ్రోచుఁ గావుత మదిం జెలరేఁగి యమీనుఖానునిన్.

* * * *

సీ. . . . .
మిసిమిబంగారుమేడలమీఁదియెడల
నిడినముత్యాలుఁ జుకరాలుఁ దడఁబడంగఁ
దెలియ కెల్లరు వెఱగంద నలరు నెపుడు
మేలువజ్జీర్లగమికొండ గోలకొండ.

క. ఆపీడేలున్ సొబగుల
పూవిల్తుఁడు నిచ్చ బాగపున్బలియనపున్(?)
దీవులకుఁ బాదుశాలకు
దేవర యిభరాముశాహు తేజుఁ డగంగన్.

*   *   *   *

సీ. . . . .
వెలయు మలికిభరాముశాఁ గొలిచి మనుచు
కలనఁ దనచెయ్యి మీఁదుగాఁ గడిమి మెఱసి
మేలుసిరు లందునట్టియమీనుఖాన
యొడయఁ డొకనాఁడు నిండుపేరోలగమున.

మ. పొలఁతు ల్చుట్టలు రాయవారులు దొరల్ ప్రోడ ల్చెలు ల్మన్నెవా
రలు మావంతులు దీవులేలుబలియుల్ రౌతు ల్మొదల్గాఁ దనున్
గొలువ న్వంత సమంది కబ్బములు పేర్కొ వించుఁ బిల్పించి న
న్నలరంగాఁ దనదండ నుంచుకొని నెయ్యం బొప్ప మన్నింపుచున్.

*   *   *   *

మ. తనకు న్నిచ్చలు మ్రొక్కువారిని సిరుల్ దైవారఁగాఁ జల్లమా
పున నెల్లప్పుడుఁ జూచి మన్పఁగలపెన్ప్రోడ న్మరింగంటియ
ప్పనగారి న్మదిలోనిమాట దెలియం బాటింపుచుం గాంచిన్
గని యామేటి తలం పెఱింగి పొసఁగంగా నన్ను మన్నింపుచున్.

ఆ. పిలిచి పొన్నికంటితెలగన్న నీచేయు
నచ్చతెనుఁగుఁగబ్బ మన్నియెడల
మించి వెలయఁగా నమీనుఖానున కిచ్చి
పుడమిలోన సిరులఁ బొగడఁ గనుము.

క. మున్నెవ్వరు నొడువని(?)
తెన్నిది కడుమీఱి యచ్చతెనుఁగుంగబ్బం
బెన్నిక మీఱఁగఁ జెప్పిన
నిన్నుం బొగడంగఁగలఁడె నెలతాల్పైనన్.

ఉ. అచ్చతెనుంగుపద్దె మొకఁడైనను గబ్బములోన నుండినన్
హెచ్చనియాడుచుందు రది యెన్నుచు నేర్పునఁ బొత్తమెల్ల ని
ట్లచ్చతెనుంగున న్నొడువ నందలిచంద మెఱుంగువారు నిన్
మెచ్చరొ యబ్బురం బనరొ మేలనరో కొనియాడరో వినన్.

క. తెనుఁగునను మాఱుపేర్లిడి
పెనఁచిన వినఁగూడ దనుచు బిరుదులఁ బేర్లన్
మును వేల్పుబాస వెంబడి
నునిచెదఁ గాదనకుఁడయ్య యుల్లములందున్.

వ. అనిపలికి లాలసరిగజాంకుశుండును రాయపక్షిసాళ్వుండును, సతతాసింహాసనాధీశుండును సింగిణీసూత్రాణుండును, తురగారోహణరేవతుండును సింహతలాటరాయుండును నగుమలికిభరాముపాదుశాహునకు హితవరియై చదువులకుం గుదురై మన్ననల కెన్నికయై చెన్నొందునమీనుఖానసింగంబు వంగడంబు నేర్పఱిచెద నది యెట్లనిన.

సీ. మున్నీటిరాణియౌ విన్వాక యేవేల్పు
నడుగుకెందామర నలరు తేనె
బాసవాల్గములెన్నఁ బ్రామినుల్ లేవేల్పు
చెలువంపు బావాలగిలుకరవలు
కడిఁదిరక్కసిమూఁక మెడచాలు పేవేల్పు
చేసన్నసుడివాలుచికిలికఖుకు
కమ్మదెమ్మెలపూఁపదిమ్మ దా నేవేల్పు
మంచుమించులపానుపంచుదూది
యతఁడు దానైనకర్తారుఁ డలమి కూర్మిఁ
బ్రోవ సత్యచింతామణిపోట్లచెరువు
నందుఁ దెందేవలుగ సిరుల్ గ్రందుకొనఁగఁ
బుడమి వెలసె హుమామియాపుడమిఱేఁడు.

క. కలిమిని బలిమిని విడిముడిఁ
బలుకులపస నీవితీవి బంటుతనమునన్
వెలయుహుమామియ్యా రం
పిలు సొంపులజాడుబీబిఁ బెండిలి యయ్యెన్.

క. ఆమగనయందు నతఁడు జ
డేమియ్యాఁ గనియె సందడింపుచు సిరు లెం
తో మెఱయఁగ వెన్నుఁడు సిరి
చామవలన మరునిఁ గన్నచందము మీఱన్.

* * * *

వ. అతఁడు.

క. కలిమిచెలి వెన్నుఁడుం బలు
కులజవరా (ల్మిన్న) నాలుగు మొగములతఁడుఁ
బలెఁ దగుసిలారుబీబిం
గొల సలరఁగఁ బెండ్లియయ్యెఁ గూరిమి మీఱన్.

* * * *

ఆ. ఆసిలారుబీబియందు ఖడేమియా
పుడమితేఁడు సిరులఁ బొందునట్టి
కడఁకతో నమీనుఖాను వేల్పులరేనిఁ
గనియె మదిని గూర్మి గడలుకొనఁగ.

క. అనువుగ మఱియు నతఁడు పర
భనబీబీఁ బెండిలాడె బలువేడుకతోఁ
గనియెం దగ నాయమయం
దును ఖాబనుమియ్యా నీవితోవచెలికానిన్.

* * * *

సీ. . . . .
యైనతనపేరఁ గల్గునమీనుపురము
నందు మున్నీటి జోకసేయంగఁజాలు
చెఱువు గట్టించె మిగుల నచ్చెరువుగాఁగ
నిందువేడ్క నమీనుఖానుండు మెఱసి.

ఉ. తామరతంపరై సిరులఁ దార్కొను కాసలనాటి సత్యచిం
తామణి పోల్లచర్లను సతంబగుచుండున మీనుఖానుఁ డిం
పామతిలంగ నిల్పెఁ బొడుగై బెడఁగైన మసీదుఁ గాంచి యం
దేమని వెండికొండపయి కేగఁదలంపఁడు బేసికంటియున్.

* * * *

క. గరిత ఖడేబీబిన్ శ
కర్కర బీబిన్ శమ్మ బీబిఁ గనుపట్టెడురా
మరుఁ డగు నమీనుఖానుఁడు
సిరు లొదవఁగఁ బెండ్లియాడెఁ జెలు వలరంగన్.

వ. వారియందు.

* * * *

సీ. . . . .
ఔర తన పుట్టినింటికి నత్తవారి
యింటికిని వన్నెదెచ్చిన తుంటవిల్తు
తల్లివంటి బడే బీబిఁ దరమె పొగడఁ
దమ్మిపూవింట నెలకొన్నదంట నైన.

క. కలిమిపొలఁతిఁ బోలిన యా
చెలువకును నమీనుఖాన సింగంబునకున్
గలిగిరి కతాతఖానుఁడు
బలియుఁడు ఫాజీలుఖాను పట్టపుదొరయున్.

* * *

సీ. నిను బలుక నేరపులనే చాల మెప్పించి
(య) కుబరుచే మెచ్చులందు కొనిరెుఁ
జసి విశ్వనాథదేవునిచేత మస్తున
వెలయ నెగ్గులఁ దెచ్చె వేనవేలు
పూనిక నేదులాఖాను పీటికి నేగి
వలుమలు మించుకప్పములు గొనియె
మాదన మలక బరీ దుని జాంశొహుఁ
దనయేలికకుఁ బన్ను తరుప నడఁచె
మఱియుఁగన్నడరాజులు మెఱసి పొగడి
నెనరుదళు కొత్త క్రొత్తకానికలు వనుప
మనియె మలిక(?)భరాము మన్ననఁ గతాత
ఖానరాయఁడు రెండవ కలువ ఱేఁడు.

సీ. తలిదండ్రు లేమాట తన కానతిచ్చినఁ
దల మోచి నడచుఁ గతాతఖానుఁ
డిభరాము పాదుశా యేలెడి పుడమిలోఁ
దగవులరాజు గతా(త)ఖానుఁ
డల చిన్న ప్రాయంబునందు రాజులచేతఁ
దగు నిమ్మపండు గతాతఖానుఁ
డేప్రొద్దుఁ గూరిమి హెచ్చఁ గర్తారుఁనిఁ
దలఁపులో నిలుపుఁ గతాతఖానుఁ

ఉర్దవి పారసి గుజరాతి యారెమచ్చ.
    తెలుఁగు కన్నోజి మొదలుగాఁ దెలిసివ్రాయ
దారి గన్నట్టివాఁడు గతాతఖానుఁ
    డహవా యతనికి నెవ్వరీ డరసి చూడ.

*   *   *   *

వ. అతని తమ్ముండు.

*   *   *   *

చ. కని తను రాజు వెన్నుకొనఁ గాఁ బెనుపోఁజులతో సిరంగరా
యనికడ కేఁగి మాటలనె యాయనఁ దేరిచి తెచ్చి మలక్కుఱ్
మనుకువ నంటుచేసి యొరిమం గడుమెచ్చులు గొన్నమేటి నే
మని పొగడంగవచ్చు నవు నౌ నిఁక ఫాజిలుఖాను రాయనిన్.

*   *   *   *

సీ. మది లోఁగి యలని దామనమలక్ పెట్టిన
పల్లకీ లోకవంక బాగు మీఱ
నుదిరి యేదులఖానుఁ డొసఁగినపై గోవ
    గుఱ్ఱము ల్బడివాఁగె గొల్చిరాఁగ
వేడుకతో నేఁడు మాడెల దొరలు కా
    నుక లంపినట్టి యేనుఁగులు బెరయఁ
గన్నడరాయండు మన్నించి యంపిన
    ముత్తేలపెట్టెలు హత్తిమెఱయ
వచ్చి తెచ్చిన సొమ్ములు మచ్చి కలర
    నిచ్చి యుభరా ముశాహుచే మెచ్చుఁ గనియె
నట్టి ఫాజీలుఖాన రాయనికి సాటి
    గలరె నేర్పరు లెల్ల జగంబులందుఁ.

క. బఱిపరి శకర్ర బీబీ
తెఱవందు నమీనుఖాను దేవర గనియెన్
నెఱజాణ నబ్బులల్లిని
మఱియును శేకీభరామ మరునిం బెరిమన్.

సీ. . . . .
    ఓసరు నిభరాముపాదుశా హుజురునందుఁ

బొందుగా వ్రాయనేర్చినప్రౌఢ లైన
యబ్దులల్లికి నీ డెవ్వ రరసి చూడ
నహహా గుణముల నతనికి నతఁడె తగును.

క. అరబీ పారసి కన్నడ
మురుమీ కన్నోజి తెనుఁగు మొదలగుబాసల్
పరికించి కుతుపుశా తలఁ
పరయుచుఁ బొలుపొందు నబ్దులల్లీ ఫుడమిన్.

* * * *

క. అతనికిఁ గూరిమి తమ్ముఁడు
నతముగ శేకిభరాము చదురుఁడు పగఱం
దఱిఁ గూడుఁ గోక లరయని
పఠినలు పట్టించి మలలపజ్జల నిలిపెన్.

* * * *

వ. ఇంక నమీనుఖాను మూడవ దేవేరి యెట్టి దనిన.

* * * *

క. తగునట్టి శమ్మె బీబీ
మగువయు (ను) నమీనుఖాన మగసింగము సొం
పుగఁ గాంచి రబ్దులకరీ
ము గొనంబులప్రోకఁ బాగములతోఁ గనెన్.

సీ. . . . .
మించి యిభరాముశాహు మెప్పించి మేలు
తగటు దట్టీలు కబాయీలు పొగరుమిగుల (?)
గుఱ్ఱములు నందలమ్ములు గొడుగుఁ గాంచి
కలిమిఁ బొగడొందెఁ బుడమి నబ్దులకరీము.

* * * *

వ. మఱియు మెఱయు సిరులకు నెలవైతమపే (పీ?) రుండైన అబు రఱి మీఖదుంజి ఖాదిరి యడుగుఁదమ్ములఁ దలంపులో నెలకొల్పు గతాత ఖానుండును ఫాజీలుఖాన యొడయఁడును నబ్దుల కరీము వీరలకుఁ గూరి మితమ్ముండైన తసీరుని వాజరఱి శేఖు బుదురుదిఖాదిరిని మదిం దలంచు శేకిబు (భ)రాముండును దనర్చిరి.

ఉ. ఇట్టి కొమ్మాళ్లు రా సిరుల హెచ్చఁగ మించినప్రోడ యేలికై
పట్టపుటేండ్ల మ్రొక్కఁ గని పాటిలు నాయిభ(?)రామశాహుచే
పట్టి యనుంగుగా నడపఁ బాయక మూఁడుతరాలనుండి క
న్పట్టు నమీనుఖానడు రపంబున మించె నసంబుకల్మిచేఁ.

* * * *

క. గమకమున నెదుఱఁ బగతుఱఁ
గొమరుంబాయముల వేల్పుకొమ్మలఁ గడుచు
ట్టములుగఁ గూర్చెడు నేరుపు
సమకూరిన రాయపక్షిసాల్వంబునకున్.

* * * *

వ. సిరులం గడునమరుకొమరులం గలిగి మనునట్లుగా నాయొన
ర్పంబూనిన యబ్బురం బగునిబ్బలు కబ్బంబునకుఁ బ్రాపె యగు త్రోవ
యెట్టి దనిన:

* * * *

End:

క. పెనకొని యందఱు జగములఁ
గొనియాడఁగఁ గోరినట్టి కోరిక లొదవన్
మనుకుతుహలు (బు ?) కూరిమి (కూర్మిపేరిమి)
గని సిరులొందెడు నమీనుఖానా జాణా.

కలువలచెలి సెగ కనుగలిగినయ
బ్బలియు (ని) బలుకుల పడఁతుకఁ చెలిక్రొ
త్తలిరులవలమురి నస మొగి ననఁగా
బలువు (లఁ) దగువిడుపరితనపు బలీ.

Colophon:

ఇది శ్రీమదన గోపాలమంత్ర ప్రసాదలబ్ధ సారస్వత సుకవిజనహి
తవచో విభవ భావనామాత్యతనూభవ సౌజన్య వినయధుర్య పొన్ని
కంటి తెలగనార్య ప్రణీతంబైన యయాతి చరిత్రం బనునచ్చతెనుంగు
కబ్బంబునందు సర్వమును బంచమాశ్వాసము.

(వి.-వి.)—

ఆశ్వాస పంచక పరిమితము. సంపూర్ణము. వ్రా లందముగ నున్నవి. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఈ శుద్ధాంధ్ర ప్రబంధమునఁ జంద్రవంశ్యుఁ డగు యయాతి మహారాజు దేవయానం బెండ్లియాడుట మున్నగు విషయములు వర్ణింపఁబడినవి. దీనిని పొన్నికంటి తెలగనార్యుఁడు రచియించెను. ఇతఁడు భావనామాత్యుని పుత్రుఁడు. ఇట్టి కేవలాంధ్ర ప్రబంధరచన కితఁడె ముందంజ యిడినవాఁడు. ఈ కృతిని మహమ్మదీయ మతస్థుఁ డగునమీను ఖానుఁడు మరింగంటె యప్పనగారిచే నీతనికిం జెప్పించి తన కంకితముఁ జేయించికొనెను. ఈయఅమీనుఖాను గోల్కొండనవా బగు మలిక్‌భరాముపాదుషా (మలిక్ ఇబ్రాహింకు తుబుషా) అనునాతనివద్ద మంత్రిగనో, ఆంతరంగిక కార్యదర్శిగనో యుండెడివాఁడు. ఇతఁడు విద్యావంతుఁడు, దాత, సప్త సంతానకర్త. ఈతనిపెద్దలు సత్యచింతామణి పోట్లచెర్ల అనుచోట నివసించుచుండెడివారు. అటనొక పెద్దమసీదు నీఖానుఁడు కట్టించెనఁట ; అమీనుపురమున నొక గొప్ప చెరువును త్రవ్వించెనఁట ; పెక్కులు కృతుల నందెనఁట. ఇతని కుమారులు సైతము మాఇ(బ)హింవద్దనే కొలువుండెడివారు. వీరందఱు ననేక భాషలు విద్యలు నెఱుంగుదురఁట. వారలలో ఫాజిలఖా ననునాతఁడు విజయనగ రాధిపతి యగు శ్రీరంగరాయలను గోలకొండకుఁ దోడుకొనివచ్చి పాదుషాతో మైత్రిం గూర్చెనఁట. ఇంకను గల విశేషము లుదాహృత పద్యములవలనఁ దెలియనగు.

గ్రంథముయొక్క ముఖపత్రమున.

"తె. ఇ. ౧౭౦ (నెం. 11-11-30) అనే మాతృక గ్రంథమునకు యిదే పుత్రిక. ‖ అక్టోబరు 1846."

అని వ్రాయఁబడియున్నది.

No. 661. యయాతిచరిత్రము.

YAYĀTICARITRAMU.

Substance, palm-leaf. Size, 16 × 1⅜ inches. Pages, 103. Lines, 8 on a page. Mode of writing, good and seems to be correct. Condition, broken at one corner. Appearance, old.

Complete except a few verses at the end of the 1st Āsvāsa.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమాశ్వాసాంతమునఁ గొన్ని పద్యములు తప్పఁ దక్కినదంతయు సంపూర్ణముగాఁ గలదు. వ్రా లందముగా నున్నవి. తప్పులు లేవన వచ్చును. పత్రము లన్నియు నొక యోరఁ గొంచెము తునిఁగి పోయినవి.

పూర్వ వర్ణిత గ్రంథమే.

No. 662. యయాతిచరిత్రము.

YAYĀTICARITRAMU.

Substance, paper. Size, 11¼ × 7 inches. Pages, 188. Lines, 22 on a page. Mode of writing, good but contains mistakes Condition, much injured and worm-eaten. Appearance, very old.

Complete. Written only on one side of the paper and different readings are interlined here and there.

This is the original from which the MS. described under No. 660 was copied.

Same work as the above.

The following is a note of Mr. C. P. Brown appearing on the fly leaf of the MS. ;—

" This manuscript has been compared twice with other copies and proves very correct."

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగనున్నను తప్పులు లేకపోలేదు. పత్రమున నొక వైపుననే వ్రాయఁబడియున్నది. పాఠభేదములు బంతులనడుమ నక్కడక్కడ నెక్కింపఁబడినవి. పురుగులపాలైనవి. గ్రంథపాతము కాన రాదు.

పూర్వము వోలె.

ఇది యితర మాతృకలతో రెండు మాఱులు సంప్రతింపఁబడినందున శుద్ధమైన ప్రతియఁట. ఈ విషయమునే మె॥ బ్రౌనుదొరవారు ముఖపత్రమున నింగ్లీమున వ్రాసిరి. ఇది నెం 660 దునకు మాతృక.

No. 663. రఘువంశము.

RAGHUVAMŚAMU.

Substance, paper. Size, $9\frac{3}{8} \times 5\frac{1}{4}$ inches. Pages, 376. Lines, 18 on a page. Mode of writing, good but containing mistakes; written only on one side of the paper. Condition, good. Appearance, not old.

Complete in 10 Āśvāsas.

A Telugu rendering of Kālidāsa's Raghuvaṁśa in Sanskrit; by Auḍūri Kiccaya who is also the author of Mādhavābhyudaya described under No. 643. Apparently the work under description was his first literary production. It was dedicated to God Viṣṇu at the instance of Kaṭṭekōla Narasāmātya, son of Dharmaya and Accama of Hārītagōtra, and minister of Kunduru Vīrarāja, a chieftain of Rāyaprōlu. Mr. Brown's statement as regards the authorship of Haṁsaviṁśati is apparently wrong.

Following is a note of Mr. Brown appearing on the fly-leaf of the MS:—

"The Raghuvamsam from the Sanskrit of Kalidāsa, translated by Kitsayya (Kiccaia) author of the Madhavabhyudaya (ancestor of the author of the Hamsavimsati).

This poem like his other work is written in a tough Sanskrit style without any great merit. It is as stupid as need be.

Read through March 1828.

The Pandit's expression is 'This translation is as remarkably tough and crabbed as the original is easy and clear."

Beginning:

శా. శ్రీరామామణి నన్ బయోనిధిసుతన్ శ్రీకంఠ శీర్షస్ఫుర
త్తారాధీశ సహోదరిన్ విడిచి నాథా! నీవు వేళాకరయో
షారత్నంబును జెందినాఁ డవని (న) వక్షః కౌస్తుభోద్యన్నిజా
కారం బారసి యల్లఁ గౌఁగి లిడు శ్రీకాంతుండు నన్ బ్రోవుతన్.

సీ. చెన్న కృష్ణేంద్రు మద్గురు సన్నుతింతు.

వ. అని యిష్టదేవతాది సంప్రార్థనంబుఁ గావించి . . . .
నగు రఘుకులోద్భవుల చరిత్రంబులకుఁ బాత్రం బైన కాళిదాసప్రణీత
కావ్యంబు నే నాంధ్రభాషఁ జంబూ ప్రబంధంబుగా నిర్మింపం బూని
యున్న సమయంబున.

* * * *

చ. . . . .

హరి . . . . . నిండు కొల్వునన్.

వ. . . . . శబరీమం గాంచి . . . . . .
నిన్నటి యేకాదశీ దివసంబు . . తన కమితానందకరం . . .
బయ్యెడుఁ గావున దానికి హరివాసరం బనునామం బిచ్చితి . . .
. . . . . . తదీయ మాహాత్మ్యంబు జగంబులఁ జాటించుమనిన
ముకుళిత పాణి యై తనయంకంబున నెుక హరివాసరంబుఁ బ్రవర్తిల్లం
జేయు మని ప్రార్థించు నయ్యంబరీషు నెడఁ గృపాపారీణుం డై యా
శ్రీమన్నారాయణుండు జ్యేష్ఠమాసబహుళపక్షాంతర్గతైకాదశీదినంబు
కట్టెకోల యేకాదశి య? సకలజన సేవ్యం బౌగాక యని యాజ్ఞా
పించె. నంత . . . . . . తాదృశ వాసరంబు శాస్త్రోక్తంబు
గా నాచరింపుచుఁ గట్టెకోలవా రన జగత్ప్రఖ్యాతిఁ గాంచిన యార్వేల
మంత్రిపుంగవులలోన.

చ. . . . .

హరి తన గోత్ర పావనుఁడు

. . . .

సరసుఁడు కట్టెకోలకుల జాతుఁడు సూరయ మంత్రి భాసిలున్.

క. అతనికి సింగమ యనఁ గా

. . . .

. . . . దనరుసతికిన్

సుతుఁ డై తగు గౌరరాజు సుగుణ ప్రతతిన్.

* * * *

చ. అతని కులాంగనాతిలక మై . . . . .

. . . .

. . . . భాసిల్లు వేంకమాంబ

. . . .

గీ. అట్టి గౌరయార్యుఁ డావేంక మాంబిక
యందుఁ గాంచె సూరయాఖ్యసింగ
యాఖ్యసుతుల . . . . .

. . . .

మ. తన సతీర్తి . . . .

. . . .

దనరన్ సూరయ కట్టైకోలకుల మంరంబునాఁ బొల్పగున్

. . . .

సీ. ఆసూరయామాత్యునను జుఁ డైతగు సింగ
రా జనంతమ యందు రసికవరులఁ
గమలప్ప తిమ్మరాజమణి సూరయ ముకుం
దయు తిరుమలయు యన్ తనయులఁ గనె
నందగ్రభవ కమలప్పకుఁ దతుర్లాం
గన యానసంతాంబకును దనూజుఁ
డగురామయకుఁ బుత్త్రి డైనట్టి నరసన్న
జానకి యని పొల్చు సాధ్వియందు.
మంత్రి మార్తాండు వేంకనామాత్యుఁ గాంచెఁ
గమల యానుజ తిమ్మ యాగ్రణి సమస్త
జనములు నుతింప నరసమన్ సతిని బరిణ
యం బయి కుమారు సింగరాజాఖ్యుఁ గనియె.

క. ఆ సింగరాజు నరసాం
బా సాధ్వి వరించి కాంచెఁ . . .
. . . . . దేవప్పను . .
. . . .

గీ. అట్టి తిమ్మమంత్రి కనుజాతుఁ డగుసూర
మంత్రి పూళి చెన్నమాంబయందు
రామమంత్రి సింగరాజునాఁ జెలువొందు
నందనులను గనె నమందయశుల.

ఉ. . . . . నగ్రపుత్త్రుఁ డా
రామయ మంత్రి లింగ మను రాజముఖిన్ వరియించి కాంచె సు
శ్రీమహిమాఢ్యు లౌ సుతులఁ గృష్ణయమంత్రిని జెన్నయ ప్రధా
నామరనాథు వీరసచివాగ్రణిఁ గీర్తి జితేంద్రు.

గీ. అతని తమ్ముఁడు సింగరాజార్యమౌళి
యచ్చమాం సాధ్విఁ బరిణయంబై తనూజు
. . . .
. . . . . వేంకనామాత్యుఁ గనియె.

సీ. ఆసూరయప్రధానాగ్రణి(సోదరుం)
డగుముకుందయ్య రామక్క యనెడి
సతియందు నరసయ జగ్గయ వరదప్ప
నారాయణాఖ్యనందనులఁ గాంచె
నతనితమ్ముఁడు తిర్మలాభిధానామాత్యు
నాత్మజనిభు శోభనాద్రిఁ గనియె
నీపుత్ర పౌత్రకలాపముల్ సంతతా
మోదంబు ఘటియింపఁ బుడమిలోన.
. . . .
. . . .
. . నుతి కెక్కె సింగప్ప యతనియగ్ర
జాతుఁ డైనట్టిసూరయసచివమౌళి.

గీ. . . . .
. . . . . వేంకనామాత్యమౌళి
నలరమాదమ్మ యనుసాధ్వియందుఁ గాంచె.

సీ. ఆవేంకనామాత్యుఁ డాత్మీయకులకాంత
యైనలక్ష్మాంబికయందుఁ గాంచె
రామయప్రభుఁడు ధర్మాజియుఁ జినరామ
యార్యుఁ డనఁ సుతుల నం దగ్రజుండు
. . . .
. . . .
యగుపెద్దరామన్న కర్ధాంగలక్ష్మి యై
రాజిల్లు రాగమారాజముఖికిఁ
దనయుఁ డైరామయామాత్యుఁ డనఘవృత్తి
నవని భాగీరథీసమాఖ్యను వహించి
పరఁగు సాధ్విని బరిణయస్ఫురణఁ జెంది
వార్త కెక్కెను కీర్తివిస్ఫూర్తితోడ.

ఉ. అరసికాగ్రయాయి సుగుణాకరుఁడై చెలువొందునట్టిభా
గీరథియందుఁ గాంచె . . . .
. . . . రామయ మంత్రివర్యునిన్
. . . .

క. ఏవంవిధసద్గుణమణి
యై వెలసినరామమంత్రి కర్ధాంగి రమా
దేవి యగులక్ష్మమాంబిక
భూవలయమునందుఁ బతులు పొగడఁగ వెలసెన్.

గీ. అట్టి పెదరామమంత్రికి ననుజుఁ డైత
నర్చ్యధర్మాజి జానకినాఁగ దనరు
సతికిఁ బతి యైనపినరామ . . . మౌళి
కగ్రజుం డయి భువనవిఖ్యాతిఁ గాంచె.

ఉ. శ్రీకరకట్టికోలకులసింధుసుధాకరవేంకనార్యర
త్నాకరపారిజాత మన ధర్మయమంత్రి రహించె
. . . . మనోహరాకృతిన్
. . . .

గీ. గౌతమసగోత్రపాత్రుఁ డై ఘనత కెక్కు
నారికేశవు లాత్మకులాంబుజాక్షి
యైనజగ్గమ్మ యనుసతియందుఁ గనిన
యచ్చమన్ సాధ్విని వివాహ మయ్యె నతఁడు.

క. తనయుల సకలకళాంచిత
వినయుల శ్రీవేంకనార్యవిభుఁ గృష్ణప్పన్
ఘనుని నరసప్రధానుని
మనసిజనిభు భాయనాఖ్యమంత్రిన్ గాంచెన్.

క. అందగ్రజుండు సచివపు
రందరుఁ డని విబుధు లెంచ రంజిల్లె సుకీ
ర్తిం దనరువేంకనార్యుఁడు
. . . . . .

గీ. అతనిసతి కోనమాంబ విఖ్యాతిఁ గాంచె
. . . .

మ. . . . . ఆవెంకనామాత్యు సో
దరుఁ డాకృష్ణయమంత్రి . . . .

సీ. . . . .
అతనికులకాంత యన్నపూర్ణాభిధాన
సాధ్వి కెన యైనయచ్చమాంబసతి చెలంగు
నమ్మహామంత్రి కనుజుఁడై యలరు నరస
యార్యు నుతియింప ధీరుల కైన వశమె?

క. ఆసచివమాళి . . . .
. . . . కనుజుండై
. . . . . . నరసమయనుసతి
కీసుండై భాయనార్యుఁ డిలఁ జెలు వొందెన్.

క. ఏవంవిధసచివులలో
. . . .
. . . కట్టైకోలనరసన్న మహిన్
. . . .

వ. . . . . ధురీణాయ్యమయ్యపిన్నమయ్యం
గారు శరణ్యాచార్యవర్యాభిధానార్యగురుసపర్యాతాత్పర్యపుత్రత్రయవా
ధూళసగోత్రపవిత్ర కందాళు . . . .
నగురాయప్రోలునామకపురంబున కధ్యక్షుండును . . . . .
. . . నగుకుందురువీరయాహ్వయక్షోణీపాలకునియాస్థానంబున
సర్వకార్యనిర్వాహుండును . . . స్వాహాస్వధాసదృశరంగమాం
బావేంకమాంబానామకకళత్రద్వితయ . . . ణప్రియుండును నగు
నరసయామాత్య చంద్రుండు . . . . . సంలబ్ధసత్స్వప్నసా
క్షాత్కారానందంబు డెందంబునఁ గందళింప . . . నిజాస్థానదివ్య
మందిరంబున సపరివారంబుగాసుఖాసీనుండై యుండి యప్పుడు.

సీ. శ్రీనందవరవంశ . . . . . .
. . . .
. . . . శ్రీకిచ్చయాభిదాను
నన్నుఁ బిలిపించి యిట్లనివిన్నవించె.

మ. అనఘశ్రీమతిఁ జెన్నకృష్ణగురుపాదార్చా సమారబ్ధశో
భననానావిధసత్కవిత్వరచన(నా)ప్రావీణ్యపూర్ణీకృత
ప్రణుతప్రాకృతివై తదాత్తమణిహైరణ్యాదిసత్కార మం
దినశ్రీయాదురికిచ్చయాఖ్యసుకవీ ధీరుండ వీ వన్నిటన్.

ఉ. కావున నాదుస్వప్నమునఁ గంజదళాక్షుఁ డనంతుఁ డాద్యు

. . . .

డైవిలసిల్లుదేవుఁడు దయామతిఁ బల్కె నిజాంకితంబుగా
నీ వొనరింపఁ బూనినవినిర్మలకావ్య మొనర్పఁ జేయుమీ

. . . .

గీ. ఇహపరసుఖాప్తిహేతురమేశ్వరునకు
సత్కవిస్వామి కాళిదాసప్రణీత
మైనరఘువంశమను కావ్య మంకితముగ
నంధ్రభాషను రచియించు మనఘచరిత.

వ. అని సబహుమానంబుగాఁ బారితోషికం బొసంగిన నేనానంద కందళితహృదయుండనై.

కం. కమలజసంభవగురునకు
కమలాక(రలాలి)తాంఘ్రికమనీయునకున్
కమలార్చితపదపద్మున
కమలాంతకమానిమానసాంతరగతికిన్.

వ. అంకితంబుగా రచియింపంబూనిన రఘువంశం బనుమహాకా వ్యంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End:

వ. ఇవ్విధంబున . . . సుకుమారగర్భంబుఁ దాల్చిన నయ్యగ్నివర్ణకులాం(గ)నాతిలకంబు వినూత్నవరత్నకీలితకాంచనసింహాసన స్థిత యగుచు మూలస్థవిరసచివజనులతోడ నిజరాజ్యంబు నిర్విఘ్నంబుగా శాసింపుచు నుండె.

ము త్తకోకిల. శౌరి నందకపాణి విఘ్వజ శార్ఙ్గి చక్రి దరీ హరీ
ధీర కోసలపుత్రికాత్మజ దేవ దాశరథీ సుధీ
సారసాక్ష సురారిశిక్షక సత్కృపార్ద్రకటాక్ష వీ
క్షారుచిందుగభస్తి వర్ధితకైటికోలకులాంబుధీ.

గద్య. ఇది శ్రీమదప్పుడూరిగురువయామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర చెన్నకృష్ణశాస్త్రిసద్గురువరపాదారవిందవందనసమాసాదితకవితాభినిర్మాణచాతుర్యధౌరేయ కిచ్చయనామధేయప్రణీతం బైన రఘువంశం బను మహాకావ్యంబునందు దశమాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాంత బాగుగా నున్నది. తప్పులు లేకపోలేదు. గ్రంథపాతశైథిల్యములు కానరావు.

ఇది తొల్లిదాసురఘువంశమునకుఁ దెలుఁగు దశాశ్వాసపరిమితము. కవియప్పుడూరికిచ్చయ. ఇతనినిగుఱించినవిశేషములు నెం 643 రు నఁజూచునది. ఇతనికృతులలో నిదియే మొదటిదిగాఁ జూపట్టుచున్నది. కట్టెకోలనగసామాత్యునిప్రోత్సాహమున నితఁ డీకృతిని శ్రీమహావిష్ణువున కంకిత మొసంగెను. ఈనరసామాత్యుఁడు రాయప్రోలునకధిపతియగు కుందురు వీరరాజునకు మంత్రియఁట. ఇతని తండ్రి ధర్మయమంత్రి. తల్లి యచ్చమ. హారితసగోత్రుఁడు. ఆఱువేలనియోగి. తనస్వప్నంబున నారాయణుండు దర్శనం బొసంగి యీకృతిని దన కిప్పింపఁగోరెనని యితఁడు చెప్పికొనియెను. విశేషము లుబాహ్యాతభాగమువలన నెఱుఁగఁదగును.

No. 664. రత్నావళీపరిణయము.

RATNĀVAḶĪPARIṆAYAMU.

Pages, 110. Lines, 19 on a page. Mode of writing, fair but containing plenty of mistakes. Condition, good. Appearance, not old.

Complete in 4 Āśvāsas.

Begins on folio 49 *a* of the MS. described under No. 474.

. This seems to have been restored from the MS. described under No. 665.

A romance describing the incidents leading up to the marriage of Ratnāvaḷi, daughter of a Gandharva chief and Rātnacūḍa, a prince of the Serpent Kingdom. The author is Dhūrjaṭi Venkaṭarāyakavi, son of Liṅgarājakavi and grandson of Vēnkaṭapati Pradhāna of Bhāradvājagōtra. He was a descendant of Kavi Dhūrjaṭi of Kṛṣṇadēvarāyā'scourt. The work was dedicated to Cēkūri Rāmasvāmimantri who resided at Pāṭalapuram (Tirupapuliyur) on the banks of the Southern Pennar and the Garuḍa (Gaḍilam) in the South Arcot district. Besides many

Daṇḍakams and Śatakams which he wrote, he translated the Sanskrit Nāmaliṅgānuśāsana of Amarasiṁha into Telugu verse and dedicated it to God Rāma.

Beginning:

శా. శ్రీవర్ధిష్ణుకటాక్షః క్షణసుధాసింధుప్రవాహైకలీ
లావిభ్రాజితభక్తమానసముల వాలాయంబుఁ బాలించు కా
శీవిశ్వేశుఁడు ప్రోచుఁగావుతను శ్రీచేకూరివంశేంద్రు రా
మాభిఖ్యాతనవీనపంచశరు రామస్వామిమంత్రీశ్వరున్.

* * * *

మ. పటుగంగాలహరీతర(ంగస)మశుంభత్ప్రౌఢతాంచత్కళా
ఘటనున్ బాదవినమ్రకృష్ణ వరదా(రా)డ్గంభీరకోటీరవి
స్ఫుటరత్నద్యుతిపాటలీకృతపదాంభోజాతు సర్వజ్ఞు ధూ
ర్జటినిం గొల్చెద నస్మదీయకులకర్తన్ భక్తి రంజిల్లఁగన్.

మ. ఘనగౌరీశకటాక్షలబ్ధకవితాగాంభీర్యసంతుష్టభూ
జనరాడ్దత్తసువర్ణచేఃమణిభూషాగ్రామప(ల్యంకికా)
ఘు?(ను?)నదంతావళఘోటకాదిబహుసత్కారప్రతిష్ఠాత్ము మ
జ్జనకున్ ధూర్జటిలింగరాజకవిరాజశ్రేష్ఠుఁ గీర్తించెదన్.

* * * *

వ. . . . - ఒక్కప్రబంధంబు రచియింపఁ దలంచియు
న్న సమయంబున.

సీ. . . . .
ధరణిఁ బ్రత్యక్షరామావతార మనఁగఁ
దలఁప సతతప్రప(సే?)న్నచిత్తంబుతోడ
వెలయుచున్నట్టి చేకూరికులపయోరాజ
మహితహేళి రామస్వామిమంత్రిమౌళి.

వ. వెండియు . . . . మాననీయకవిరాజరాజీకృతాన
వద్యతరగద్యపద్యమయప్రబంధబంధురసాహితీచమత్కారపరిజ్ఞానసం (తో
షి) త స్వాంతపద్మండును బద్మాకటాక్షలబ్ధహాటకఘోటకమణిమయకలా
పకలాపపట్టాంబరపల్యంకికాచుప్రచాదు (ఛత్రచామ)? రాందోళికాదిశా
శ్వతైశ్వర్యవిధానుండును దానప్రభావసురక్షితసమస్తదేశాంతరాగతవి

ద్వతరవిజనప్రముఖనిఖిలయాచకప్రకటీకృతధైర్యస్థైర్యగాంభీర్య మహా
దార్యాద్యమితకల్యాణగుణగణవర్ణనోత్సాహప్రయుక్తమానవిస్మితనానావి
ధభూనాథవితానుండును గానమానానూనగానవిద్యావినోదబంధురుండు
ను మంత్రికులసింధురుండును శ్రీరామచరణకమలసేవాధురంధరుండును
భారద్వాజగోత్రుండును శ్రీమదాపస్తంబసూత్రుండును విద్వజ్జనస్తోత్రపా
త్రుండును జేమూరికులజలజమిత్రుండును వినిర్మలచరిత్రుండును శ్రీమద్వేం
కటనారాయణప్రధానబుచ్చమాంబికాగర్భపయఃపారావారసంపూర్ణచం
ద్రుండును నగురామస్వామిమంత్రిదేవేంద్రుం డొకఁడున్నాఁడు.

* * * *

మ. ననుఁ గాశీశకటాక్షలబ్ధవిలసన్మందారమాకందబృం
దనవీనామృతసంస్కృతాంధ్రకవితాధారాసుధాంభోధిసం
జనితామేయకథానిదానఘటనాంచద్వాక్యమాధుర్యగుం
భను నంభోరుహమిత్రకాంతినిధిఁ బిల్వంబంచి పల్కెన్ దయన్.

చ. స్థిరమునఁ గాళహస్తిగిరిజేశవరాగతసంస్కృతాంధ్రసుం
దరకవనంబు వ్యాకరణనాటకకావ్యవిచక్షణత్వమున్
గరిమ వహించి భూవరశిఖామణు లెన్నఁ జెలంగి తౌర బం
ధురతనుకాంతిబాలరవి ధూర్జటివేంకటరాయసత్కవీ.

మ. అమరంబంతయుఁ బద్యకావ్యముగ భవ్యం బైనయయ్యాంధ్రభా
ష మహాపండితసత్కవివ్రజము మెచ్చన్ సాహితీకౌశల
క్రమ మొప్పన్ దృఢభక్తితోడుతను శ్రీరామాంకితం బై తగన్
రమణీయంబుగఁ జేసినాఁడవు భళీ ప్రఖ్యాతి పాటిల్లఁగన్.

చ. ఇదియునుగాక బాల్యమున నే శతకంబులు దండకమ్ములున్
గుదురుగఁ జేసి భూవరులు ఘోటకహాటకభూషణాదులన్
మదికి ముదం బెసంగ బహుమాన మొసంగఁ బ్రసిద్ధి గాంచితౌ
విదితయశస్సుధాంశుకరి వేంకటరాయకవీంద్రశేఖరా.

ఉ. కావున నీవు హర్ష మెసఁగన్ మృదువాక్యనిరూఢితోడ ర
త్నావళికన్యకాపరిణయంబు ప్రియంబున మామకాంకితం
బై వెలయన్ ఘటింపు మని కాయ(హైమ)విభూషణవస్త్రముఖ్యసం
భావన సేయఁ గైకొనుచు మాటికి నెమ్మది వేడ్క మీఱఁగాన్.

వ. ప్రబంధరచనాధురంధరుండ నై కృతిపతివంశావతారం బభివర్ణిం చెద.

శా. . . . .

భారద్వాజమునీంద్రవర్యుఁడు తపోభ్రాజిష్ణుఁ డై వర్థిలున్.

ఉ. ఆమునినాథగోత్రకలశాంబుధి నుద్భవమందె నిత్యల
క్ష్మీమహిమాభిరాముఁ డగు చేకురి వెంగనమంత్రిసోముఁ డు

* * * *

శా. ఆవెంగన్నసుధీవరుం డొకఁడు నెయ్యంబొప్పఁ జెంగాంబికా
తీవిం బెండిలియై కుమారులఁ గనెన్ డెందంబు రంజిల్ల వి
ద్యావైదుష్యనిదాను రాము బుధసుత్రామున్ గుణోద్దాము ల
క్ష్మీవర్ధిష్ణుని ధీరు భాస్కరసుధీశ్రేష్ఠున్ గరిష్ఠప్రభున్.

వ. అందగ్రజుండు.

సీ. . . . . . .

ధరణి నమ్మేటి చెలువొందె గరుడసింధు
దక్షిణపినాకినీనదీతట నిరూఢ
పాటలపురాధివాసి యై ప్రజలు పొగడ
మని[న]పె[సి]జనిభుండు రామయామాత్యవిభుఁడు.

* * * *

మ. అటులన్ రామయమంత్రివల్లభుఁడు నెయ్యం బొప్పఁ గొండాంబికా
స్ఫుటగర్భంబునఁ గాంచె నందనయుగంబున్ భాగ్యధారేయు వేం
కటనారాయణమంత్రిశేఖరుని విఖ్యాతప్రభావాఢ్యు వేం
కటకృష్ణాఖ్యు సుధీకళానిధిని సద్గాంభీర్యపాథోనిధిన్.

* * * *

క. ధీరుం డంతట వేంకట
నారాయణమంత్రి కవిజనస్తుతమతి నె
ల్లూరినరసన్నసుత గుణ
పారీణ బుచ్చమాంబఁ బరిణయమయ్యెన్.

* * * *

క. గుణి యగు వేంకటనారా
యణమంత్రియు బుచ్చమాంబయందుఁ దనూజా

గణుతింపఁ బూర్వఫలకా
రణజన్మునిఁ గాంచె సరసు రామస్వామిన్.

చ. అతనిప్రియానుజన్ముఁడు నయంబున వేంకటకృష్ణమంత్రియున్
హితగుణ లక్ష్మమాంబ యనునిందుముఖీమణిఁ బెండ్లియాడి యం
చితమతి చామలింగబుధశేఖరనామకుమారరత్నమున్
జతురత సుబ్బమాంబ యను చక్కనికన్నియఁ గాంచె వేడుకన్.

* * * *

సీ. . . . . .
పరఁగ నమ్మేటి ధారుణిగరుడసింధు
దక్షిణపినాకినీతటస్థానపూర్వ
శరధిసంగమపాటలపురనివాస
మహితకేళి రామస్వామిమంత్రిమౌళి.

* * * *

శా. రామస్వామి సమస్తసత్కవిశుకారామప్రభావోన్నతిన్
ప్రాముఖ్యస్థితిఅ[న]ంతరాళికులపారావారచంద్రుండు వే
శ్రీమత్త్వాఢ్యుఁడు లింగరాజసచివశ్రేష్ఠుండు గన్నట్టి క
న్యామాణిక్యము సుందరాంబను వివాహంబయ్యెఁ దేజంబునన్.[?]

* * * *

మ. స్మరసౌందర్యవిలాసమూర్తి యగు రామస్వామి యీరీతి సుం
దరసుస్త్రీకకళత్రయుక్తి బహుపుత్రశ్రీప్రభుత్వస్థితిన్
హరిదంతస్థిరదంతిదంతయశుఁడై యాచంద్రతారార్క మి
ద్ధరణిన్ వర్ధిలు నిష్టభోగకలనాధౌరేయుఁడై నిచ్చలున్.

క. ఏవంవిధగుణనిధికిన్
ధీవిలసత్సుకవిరాజదృఢసేవధికిన్
భావాప్తదాశరథికిన్
బావనగంభీరతాప్రభావశరథికిన్.

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా రచియింపంబూనిన రత్నావళీ
పరిణయం బను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

ఉ. శ్రీమతోఁ‌‌‌‌‌మలమూర్తి షడ్వదను గౌరీపుత్రునిం గాంచి లో
పాముద్రారమణుండు పల్కె ముదమొప్పన్ స్వామి రత్నేశ్వర
శ్రీమాహాత్మ్యము రత్నకూటభుజగోర్వీనాథరత్నావళీ
భామారత్నవివాహమున్ నుడువు సర్వంబున్ బ్రమోదంబునన్.

* * * *

చ. విని కడుసంతసించి పృథివీధరరాజతనూజతోడ న
మ్మనసిజవైరి యిట్లనియె మానిని మున్ను మదర్థమై భవ
జ్జనకుఁడు శైలభర్త మణిజాలము లిచ్చుట రాసి పోసినన్
ఘనతరలింగరూపమును గాంచెను సర్వసుపర్వు లెన్నఁగన్.

End:

సీ. అనియిట్టుల నగస్త్యమునికి షడ్వదనుండు
భవ్యరత్నావళీపరిణయంబు
సర్వంబు వినిపించి సంతోషచిత్తుఁడై
పలికె నీదివ్యప్రబంధ మెవడు
చదివిన విన్నను ముదమున వ్రాసిన
బహుపుత్రపౌత్రప్రపౌత్రభోగ
భాగ్యాయురారోగ్యబలసంపదలు గల్గి
క్షితిని నాచంద్రతారకకీర్తిఁ గాంచి
మొనసి ప్రత్యక్షరత్నేశమూర్తి యైన
కాశికావిశ్వనాథునికరుణ జహ్ను
కన్యకాస్నానఫలమును గాంచి జనులు
సిద్ధముగ మోక్షసంసిద్ధిఁ జెందఁగలరు.

* * * *

పం. ధరామరాధనాత్మరాజితాసుధీవశీకరా
కరాకరాసురాపరాజి కక్రుధైర్యసుందరా
ధరాశరాశరిభూంజతారకీర్తిసుస్థిరా
స్థిరావరామకాళవాహా శేముషీధురంధరా.(?)

గద్య. ఇది శ్రీమత్కాళహస్తీశ్వరదాక్షిణ్యనిక్షేపితాక్షయ కటాక్ష వీక్షాసమాలబ్ధ సంస్కృతాంధ్రోభయభాషాచతుర్విధకవితావధాన వేంకటపతిప్రధానపౌత్ర శ్రీమదాపస్తంబసూత్ర (భారద్వాజగోత్రపవిత్ర శుభచరిత్ర) ధూర్జటివంశపయఃపారావారసంపూర్ణపూర్ణిమాచంద్ర లింగరాజ

కవీంద్రతనయ విద్వజ్జనవిధేయ వేంకటరాయనామధేయ ప్రణీతంబైన (రత్నావళీపరిణయం బను) శృంగార ప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

(వి-వి.)—

నాల్గాశ్వాసముల ప్రౌఢప్రబంధము. వ్రాఁతయొకతీరుగా నున్నది. తప్పులు కుప్పలు. పాతములుఁ జాలఁ గలవు. శైథిల్యము లేదు.

నెం 665 రున పేరొకొనఁబడిన మాతృక కిది పుత్రిక గావచ్చును.

ఇందు, వారాణసియందలి రత్నేశ్వరలింగమాహాత్మ్యమును, నాగరాజపుత్త్రుఁ డగురత్నచూడునకు గంధర్వపతిసుత యగురత్నావళికి నైనవివాహాదికమును వర్ణింపఁబడినవి. కృతికర్త ధూర్జటివేంకటరాయకవి. వేంకటపతిప్రధానునిమనుమఁడు. శ్రీకృష్ణరాయల యాస్థానకవులలో నొకఁ డగుకవి ధూర్జటి యీతనికి మూలపురుషుఁడు. ఈ కవి యమరమును బద్యకావ్యముగఁ దెలిఁగించుటయేకాక పెక్కుశతకములను దండకములను రచియించెనఁట. ఇక్కవి కాళహస్తిని వాసికానోపు.

ఇది చేమూరిరామస్వామిమంత్రి కంకితమీఁబడినది. ఇతఁడు దక్షిణారాకడులోని దక్షిణపినాకినీ (పెన్నార్) గరుడనదీ (గడిలం) తీరములయందు వ్యాపించియున్న పాటలపురమున (తిరుపాపులియూర్?) వాసముచేయుచుండెడివాఁడు. ఇతనివంశాదికము నుదాహృతభాగమునుండి యెఱుఁగనగును.

No. 665. రత్నావళీపరిణయము.

RATNĀVAḶĪPARIṆAYAMU.

Substance, paper. Size, 9¾ × 6⅛ inches. Pages, 184. Lines, 18 on a page. Mode of writing, fair but not quite free from errors, and written only on one side of the paper. Condition, much injured. Appearance, very old.

Begins on fol. 71a. The other works herein are :- Sārangadharacaritra 1a, Ratirahasya (Sanskrit) 163a.

This seems to be the original for the MS. described under the last number.

Complete but imperfect on account of injuries.

This is the same work as the above.

The note of Mr. C. P. Brown appearing on the first page of the volume is as follows :—

" This volume contains three poems :

Sarangadhara Padyacavyamu, Ratnavaliparinayamu (in Telugu),

Ratirahasyamu (in Sanskrit).

All these are transcribed from old manuscripts that were very imperfect and the copies were taken only for the sake of comparing the text.

Of the Sarangadhara I have a separate critical edition.

Of the other two books my only copy."

(వి-వి.)—

నాల్గాశ్వాసములు. సంపూర్ణము. వ్రాఁత మంచిది. పత్రమున కొకవైపునమాత్రము గలదు. తప్పులు లేవన వలనుకాకయున్నది. గ్రంథశైథిల్యమువలన నైనపాతములు మెండుగాఁ గలవు. మిక్కిలి ప్రాచీనము. పూర్వోక్తగ్రంథమున కిదిమాతృక కానోపు.

వెనుకటిగ్రంథమే.

No. 666. రసికజనమనోభిరామము.

RASIKAJANAMANŌBHIRĀMAMU.

Substance, paper. Size, 12¼ × 7⅝ inches. Pages, 226. Lines, 26 on a page. Mode of writing, good and not quite correct ; written only on one side of the paper, different readings being written on the blank. Condition, fair. Appearance, not old.

Complete in six Āśvāsas.

This is the same work as the one described under R. No. 273 of the Triennial Catalogue of MSS., vol. 2, part 3.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత సొబగైనది. తప్పులు బొత్తిగా లేకపోలేదు. పత్రమున కొకవైపునమాత్రము వ్రాయఁబడియున్నది. పాఠాంతరము లెదుటివైపున నెక్కింపఁబడియున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇది త్రై- క్యా. రెండవవాల్యూము నెం 273 ఱున వర్ణింపఁబడినదే.

No. 667. రసికజనమనోభిరామము.

RASIKAJANAMANŌBHIRĀMAMU.

Substance, paper. Size, $12 \times 8\frac{3}{8}$ inches. Pages, 281. Lines, 23 on a page. Mode of writing, good but not quite correct; written on one side of the paper and variations in reading are interlined and noted in the margin as well as on the blank side. Condition, injured. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాత బాగుగనేయున్నది. కేవలము నిర్దుష్టము కాదు. గ్రంథమునఁ గొంతవఱకు నొకప్రకారనే వ్రాయఁబడియున్నది. పాఠాంతరములు బంతులనడుమ నిరికింపఁబడినవి. శుద్ధపాఠము లెదుటి పత్రమున వ్రాయఁబడినవి. తక్కినదంతయు రెండువైపుల వ్రాయఁబడియున్నది. పాఠభేదములు బంతులనడుమనే. నిర్ణీతపాఠము లంచుల వ్రాయఁబడినవి. గ్రంథము కొంతవఱకు జీర్ణముగ నున్నది. గ్రంథపాతములంతగాఁ గాన్పింపవు.

పూర్వగ్రంథమే.

No. 668. రసికజనమనోభిరామము.

RASIKAJANAMANŌBHIRĀMAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches, Pages, 231. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, fair. Appearance, old.

Begins on fol. 28*a*. The other work herein is Subhāṣitaratnāvaḷi.

Complete with the Sanskrit text.

Same work as the above.

The name of the scribe and the date of transcription written at the end of the MS. are noted below.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాంత యొకతరబడిగానున్నది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు కాన్పింపవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున

"శేఖుమహంమ్మదుసాహేబుప్రతిక్రమానను (ఈశ్వరనామసంవత్సర ఫాల్గుణబహుళ 3 బుధవారంసరికి ...) బండ్డారు వెంకటరెడ్డి సంపూర్ణముగా వ్రాశెను." అని యున్నది.

No. **669**. రసికజనమనోభిరామము.

RASIKAJANAMANŌBHIRĀMAMU.

Substance, palm-leaf. Size, 12½ × 1¼ inches. Pages, 143. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but not quite incorrect. Condition, good. Appearance, old.

Contains the first three Āśvāsās.

Same work as the above.

(వి-వి.)—

తొలి మూండాశ్వాసము లున్నవి. వ్రాత యొకవైఖరి నున్నది. అంతగా నిర్దుష్టము కాదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. **670**. రసికజనమనోభిరామము.

RASIKAJANAMANŌBHIRĀMAMU.

Pages, 289. Lines, 20 on a page. Mode of writing, good but erroneous. Condition, fair. Appearance, old.

Begins on fol. 1*a* of the MS. described under No. 510. Different readings are interlined and the index of the subject matter up to the end of Āśvāsa I is written marginally.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత మంచిదియైనను దప్పులుగలవు. శైథిల్య మించుక కలదు. గ్రంథపాతము లేదు. ప్రతిపత్రమునఁ గాలువాసి యాంరక వదలిపెట్టఁబడినది. పాఠాంతరములు బంతులనడుమఁ గలవు. విషయసూచి ప్రథమాశ్వాసమునకుమాత్ర మంచుల వ్రాయఁబడి యున్నది.

పూర్వవర్ణితగ్రంథమే.

No. 671. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 124. Lines, 6 on a page. Mode of writing, fair but not free from mistakes. Condition, fair. Appearance, old.

Complete in 4 Āśvāsas.

A Prabandha in which the stanzas and prose passages are so composed as to give two meanings, one of them referring to the story of Rāma and the other to the story of the Pāṇḍavas. The author is Piṅgaḷi Sūrana, son of Abbama and Amaranna of Gautamagōtra. The author's grandfather is said to have been a poet. The work was dedicated to God Virūpākṣēśvara of Ākuvīḍu at the instance of Mīsāla Peda Vēṅkaṭādri, a chieftain of that place who, along with his ancestors was, it is stated, respected by Vijayanagar kings. The author had two brothers. He is spoken of as the first of all those who wrote poems with double meanings; for the work of Bhīmana, the reputed pioneer in this branch of literature, was not extant even in the author's time. Name of the scribe and the date of transcription of the MS. are given in the Telugu extracts.

Beginning:

శా. శ్రీతోఁ బుట్టి సుధామధుద్రవముతోఁ జెన్నొందు పుష్పంబు శో
భాతారుణ్య మెలర్పఁగా మధుచుపంపా హేమకూటాశ్రయ
ఖ్యాతబ్రహ్మము ప్రోచుఁగావుత విరూపాక్షాహ్వయం బాకువీ
టీతిమ్మప్రభువేంకటాద్రిహృదయాటీకంబు లోకంబులన్.

* * * *

ఉ. ఏయెడ నర్థగౌరవసమృద్ధియు శబ్దవిశుద్ధియుం దిర
మ్మై యనవద్యతం బరఁగ నంధ్రవచస్స్థితి భారతంబు రా
మాయణమున్ రచించిన మహాత్ముల నాత్మఁ దలంచెదన్ జగ
న్గేయుల నన్నపార్యుని దికన్సుధీమణి నెఱ్ఱసత్కవిన్.

*   *   *   *

వ. అని . . . యెద్దియేనియు నొక్క భవ్యకావ్యంబు నవ్య
ప్రకారంబున రచియించుటకు సుదంచిత కుతూహలుండ నై యుండు
సమయంబున.

సీ. ఏమహామహుతాత యిమ్మభూపకుఁడు స
  త్కీర్తి గంగాజన్మకృతిమహాద్రి
యెవిభుతండ్రి నానావిధపౌరుష
  స్థిరవృత్తి మీసాలతిమ్మశౌరి
యేనృపోత్తముతల్లి మానితపరమసా
  ధ్వీగుణంబులప్రోక తిరుమలమ్మ
యేధీరునసుజన్ము లిద్ధదానక్షత్ర
  భద్రుండు చినవేంకటాద్రినృపుఁడు
ఘనులు వేంకటరాయ వేంకటవరదులు
నసఁబ్రసిద్ధులు ముగు రట్టియాకువీటి
పురవరాంకుండు త్రిభువనపుణ్యమూర్తి
యతులతేజుండు పెదవేంకటాద్రివిభుఁడు.

క. వడిగలతనాన నీగిని
విడిముడిపసఁ బ్రాభవమున విజయనగరిలోఁ
గడు నెన్న నేర్చఁగలమే
ల్నడకలనెఱమేటి దొర యనన్ వర్తిలుచున్.

వ. నిజాస్థానంబున సంగీతసాహిత్యాది వివిధవిద్యాప్రసంగంబులఁ
బ్రవర్తిల్లు(చు).

సీ. శోభితాపస్తంబసూత్రు గౌతమగోత్రు
  సుచరిత్రుఁ బింగళిసూరసుకవి
పౌత్రు నన్నపరతిభావనదౌహిత్రు
  నమరధీనిధికి నబ్బమకుఁ బుత్రు

ననుజన్ము లైనట్టియమలన యెఱ్ఱనా
ర్యులు భక్తి సేయంగ నలరువాని
సత్కావ్యరచనావిశారదుఁ డగువాని
సూరననామవిశ్రుతుని నన్నుఁ
బ్రియము సంధిలంగఁ బిలిపించి బహువస్త్ర
భూషణాదిదానములఁ గరంబు
సంతసం బొనర్చి యెంతయు గారవ
మెసఁగ మధురఫణితి నిట్టులనియె.

* * * *

ఉ. భీమన దొల్లి చెప్పె ననుపెద్దలమాటయెకాని యందునాం
డేమియు నెయ్యెడ న్నిలుచు టెందునఁగాన రటుండనిమ్ము నా
నామహితప్రబంధరచనాఘనవిశ్రుతి నీకుఁ గల్గుటన్
నామదిఁ దద్ద్వయార్థకృతినైపుణియుం గల దంచు నెంచెదన్.

* * * *

ఉ. దక్షత యింతకల్మివిశదంబుగఁ గాంచియు నీమదిన్ ఫలా
పేక్ష ఘనంబుగామి నిది యిట్లనఁ గొంకెద నీకు నోలలా
పేక్షణభక్తిశీల రచియించుట యిష్టమ గాదె శ్రీవిరూ
పాక్షుని కంకితంబుగ శుభార్థము రాఘవపాండవీయమున్.

వ. అని సవినయభయభక్తిపూర్వకంబు లగుమధురభాషణంబుల నిజాభిలాషంబు తెలియం గెలింగించిన నేనుం దదీయంబు లగునతిమాత్ర గౌరవసంభావనావిశేషంబులచేతం బ్రీతచేతస్కుండనై యునికిం జేసి శక్యాశక్యవిచారంబు లేక యంగీకారభంగీతరంగితం బగునంతరంగంబుతో నతని నభివీక్షించి.

* * * *

సీ. ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేష
యొక్కొక్కచోటన యొక్కచోట
నుచితశబ్దశ్లేష యొక్కొక్కచోట న
ర్థశ్లేష యొక్కొక్కతఱిని ముఖ్య
గౌణవృత్తిశ్లేష ఘటన యొక్కొక్కతఱి
నర్థాన్వయము వేఱయగుచు నునికి
శబ్దాన్వయవిభేదసంగతి యొక్కొక్క
తఱి నివి యొక్కొక్కతఱిని రెండు

మూడుఁగూడుట మఱియు సముజ్జ్వలముగ
నాకుఁ దోఁచినగతిఁ బెక్కుజోకు లమర
రామభారతకథలు పర్యాయదృష్టిఁ
జూచుసుమతుల కేర్పడ నాచరింతు.

*　　*　　*

తే. ప్రభువు సత్కారరఋణ మిందుఁ బాయు ననియు
శ్రీవిరూపాక్షసేవావిశేష మనియు
సుజను లిందు గుణాంశంబ చూతు రనియుఁ
జలిపితి నసాధ్యకృతి కిట్లు సాహసంబు.

వ. అని యిట్లు కృతోత్సాహుండ నగుచు . . . . . .

*　　*　　*　　*

క. దీపితరాగశివాత
స్వీపూర్ణోత్తునకు నాకువీటిపురాంక
శ్రీపెదవేంకటనృపతీ
రూపాంబకలక్షునకు విరూపాక్షునకున్.

వ. సద్భక్తిసమన్వితంబుగా నాయొనర్పంబూనిన రాఘవపాండవీయంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

ఆ. వెలయు నఖిలభువనములలో నవారణ
నగరిపురమతల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్య నాఁ
రాజవినుతిఁ గనినరాజధాని.

End:

సీ. శ్రీధాన్యకటక మై చెలువొందె రాష్ట్రంబు
నెలమూఁడువానలు నిండ్ల కురిసెఁ
బాఁడిని బంటలఁ బ్రజలు విజృంభించి
రరిపదవ్యుత్పత్తి యస్తమించె
రోగాపమృత్యువార్తాగంధ మెడలెను
జారచోరాదుల పేరు లుడిగె
వర్ణాశ్రమాచారవర్తన లఱుదునొప్పె
ధర్మంబు నాల్గుపాదముల నడచె

రామభద్రుండు సన్మార్గరక్షణైక
పరుఁడు దిగవతంసితకీర్తి పాండుసూనుఁ
డుర్విపైఁ జతురాత్మానుజోపచరిత
చరణుఁ డగుచు సామ్రాజ్యంబు సలుపునపుడు.

*　　*　　*　　*

కలహంస. హిమనగేంద్రతనయేక్షణలక్ష్మీ
స్తిమితపుణ్యఫలదేహవిలాసా
విమలభక్తిపెదవేంకటధాత్రీ
రమణమానసనిరంతరవాసా.

Colophon:

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగళి యమరనార్యతనూభవ సౌజన్యజేయ సూరయనామధేయప్రణీతం బైన రాఘవపాండవీయంబునందు మహాకావ్యంబునందుఁ బ్రబంధపరిపూర్తి యగుచతుర్థాశ్వాసము.

(వి-వి.)——

సంపూర్ణము. నాల్గాశ్వాసములు. వ్రాఁత మంచిదే యైనను తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతము లంతఁగాఁ గానరావు.

ఈరాఘవపాండవీయమును గౌతమగోత్రుఁడగుపింగళిసూరన్న రచియించెను. ఇందు రామాయణభారతకథలు శ్లేషించి చెప్పఁబడినవి. ఈతని తలిదండ్రుదు లబ్బమ యమరనలు. తాతయును కవియఁట. ఇట్టి యపూర్వద్వ్యర్థికావ్యకరణమునకు సమకట్టినవారిలోనీసూరనయే యగ్రగణ్యుఁడు. ఇంతకుఁబూర్వము భీమన యీసుప్రసిద్ధ కథాంశములనే శ్లేషించి చెప్పెనఁట. ఆమాట యీకవినాఁటివారికే నానుడికత యైనది. ఈగ్రంథ మాకువీటియందు నెలకొన్నవిరూపాక్షేశ్వరున కంకిత మీఁబడినది. ఆకువీటిసంస్థానాధిపతియగు మీసాల పెద వేంకటాద్రి ప్రేరణచే నిట్లుఁ జేయబడినది. ఆకువీటిసంస్థానాధిపతియగు నితఁడును, నితనిపూర్వులును విజయనగరమునఁ బేరువడసి తదధిపతులచే గౌరవింపఁబడుచుండెడి వారు. తక్కిన యంశము లుదాహృతభాగమువలన నెఱుఁగునది.

గ్రంథముయొక్క ద్వితీయాశ్వాసాంతమున:——

"పింగ్గళీవెంకన్నకొమారుడు శీతారాముడు రెండోఆశ్వాసము కొదవవ్రాశినప్రతినున్నక్రమానను పోతాప్రగడలక్ష్మీపతి వ్రాశెను."

తృతీయాశ్వాసాంతమున :—

"తారణనామ సం॥ భాద్రపద బ౬ మంగళవారం వరకు పింగలి వెంకటాద్రికొమారుడు శీతారాముడు వ్రాశినప్రతినున్న క్రమానను పోతా ప్రగ్గబల్లయ్యకొమారుడు"

తుదను :—

"తారణనామ సం॥ ఆశ్వీజ శు ౭ శు సాయంత్రంవరకు పోతా ప్రగడ లక్ష్మీపతి వ్రాశెను."

No. 672. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, palm-leaf. Size, 16⅜ × 1¼ inches. Pages, 142. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. Condition, much injured. Appearance, very old.

Many leaves are torn, many missing and all the existing leaves are in disorder. It is apparently incomplete.

Same work as the above.

(వి-వి.)—

పత్రములు చాలవఱకుఁ దునుకలైనవి. కొన్ని కాన్పింపవు. ఉండెడి పత్రములన్నియుఁ దాఱుమాఱుగా నున్నవి. వ్రాఁతయంతయందమైనది కాదు. దుష్టము. ప్రతి యతిప్రాచీనము.

తక్కిన విషయములన్నియుఁ బూర్వమువలెనే.

No. 673. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, palm-leaf. Size, 18¼ × 1½ inches. Pages, 63. Lines, 9 on a page. Mode of writing, fair but erroneous. Condition, much injured. Appearance, old.

Complete but imperfect.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులు కలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువలెనే.

No. 674. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, paper. Size, 12 × 9 inches. Pages, 73. Lines, 25 on a page. Mode of writing, fair but containing plenty of mistakes. Condition, much injured. Appearance, old.

Complete but imperfect.

Same work as the above.

On the fly-leaf of the MS. the following information is found probably in Mr. Brown's own hand:—

"527 Sec., Wilson Catalogue, vol. I, p. 335."

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాంత యొకతీరున నున్నది కాని దోషము లధికము. శైథిల్యగ్రంథపాతములు మెండు. కీటదష్టము.

మున్పటియదియ.

No. 675. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, paper. Size, $9\frac{1}{8} \times 7\frac{1}{8}$ inches. Pages, 99. Lines, 21 on a page. Mode of writing, fair but not free from mistakes. Condition, much injured. Appearance, very old.

Begins on fol. 1*a*. The other works herein are Siddhēśvaradaṇḍakamu 52*a*, Siddhēśvaravasantavilāsamu 58*b*.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాంత యంతమేలైనదికాదు. తప్పులును గలవు. శైథిల్యమధికము పురుగులపాలయినది. అతిప్రాచీనము. గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 676. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 139. Lines, 6 on a page. Mode of writing, fair but quite incorrect. Condition, injured. Appearance, very old.

Complete.

Same work as the above.

(ఐ-ఐ.)—

సమగ్రము. వ్రాంత యంతతిన్నగ నైనది కాదు. తప్పులు పెక్కులు గలవు. శైథిల్య మధికము. గ్రంథపాతములు కాన్పింపవు. ప్రాచీనము.

పూర్వము వోలె.

No. 677. రాఘవపాండవీయము.

RĀGHAVAPĀṆḌAVĪYAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 100. Lines, 6 or 7 on a page. Mode of writing, good but not quite correct. Condition, much injured. Appearance, very old.

Complete but imperfect.

Same work as the above.

(ఐ-ఐ.)—

సమగ్రమే. వ్రాంత యందముగా నున్నది. కేవలము నిర్దుష్టము కాదు. శైథిల్యమధికము.

పూర్వము వోలె.

No. 678. రాఘవపాండవీయాదర్శము (సమూలము).

RĀGHAVAPĀṆḌAVĪYĀDARŚAMU (WITH TEXT).

Substance, palm-leaf. Size, $17\frac{1}{4} \times 1\frac{1}{3}$ inches. Pages, 137. Lines, 7 on a page. Mode of writing, not bad but quite erroneous. Condition, injured. Appearance, old.

Contains 1 and 2 Āśvāsas complete, and 3 or 4 stanzas in the 3rd Āśvāsa.

The text here is the same as the work described above. The commentary herein added was written in a colloquial style by Muddarāju Peda Rāmanna, son of Gaṇapaya of Nandavara sect. The commentary quotes authorities, illustrations and parallels from older works and is considered to be the best among the commentaries to this work. The introduction is not commented upon.

Beginning:

శా. శ్రీలీలా . . . . స్మేరాస్యుఁడై గోపికా
జాలం బద్భుతవార్ధిఁ దేలఁగ నిజేచ్ఛ న్నెజసౌందర్యధు
ర్యాలోకద్యుతిధారఁ దన్మకుళనవ్యాకోచత ల్సేయుగో
పాలస్వామి మనోహరాకృతి మదిన్ భావించి సేవించెదన్.

చ. అమరనసూరనార్యరచితాంచితరాఘవపాండవీయకా
వ్యమహితమాధురీమదుభయార్థవిబోధికఁ డీకఁ జేసెదన్
గమలజకామినీచరణకాంచననూపురశింజితార్భటిన్
సమమతి సంస్కృతాంధ్రకృతిసాధనలక్షణలక్షితంబుగన్.

మూలము:—

తే. వెలయు నఖిలభువనములలో

యీ పద్యానకు రామాయణార్థం.

అఖిలభువనములలోను సకలజగత్తులలోపలనున్న "విష్టపంభువనం జగదిత్యమరః" అవారణ అనర్గళమైన నగరిపు ఇంద్రునియొక్క రమ సంపదకు (అవారణపదము రమావిశేషణము) మతల్లి పోషించేది నా అసం గాను "శ్రీయనగౌరినాబరఁగు చెల్వల" అనుసోమయాజిప్రయోగము తనర్చి ప్రకాశించినదై రాజ్యలక్ష్మి మిగులప్రబలగాను అత్యుక్తి ఇందుకులక్షణం చంద్రాలోకమంను "అత్యుక్తిరద్భుతాతథ్యశౌర్యౌదార్యాదివర్ణనం త్వయిదాతరి రాజేంద్రయాచకాఃకల్పశాఖినః" భువనములలోనుఅవారణఅనేదికున్నసంధికి ఆంధ్రభాషాభూషణమందు "మానుగ విభక్తులందున్ పూనిన (ను)రులులకు నచ్చు బోయినబోవున్" అనేలక్షణంవల్లను ఉకారలోపము. రమతల్లి అనేదికున్న "తమ నకారాంతప్రకాశితంబులైనపుల్లింగములుదక్క నన్నిటికిని, పరఁగ సంబంధషష్ఠిపై ప్రథమ యగును దంతికొమ్ములు గమపల్కు తరువుకొమ్మ" అనేలక్షణంకషష్ఠ్యర్థ మందు షష్ఠమాంతరూపం అయోధ్యనా అయోధ్యనేపేరుకలదై రాజవినుతిగనిన రాజధాని వెలయును సర్వోత్కృష్టమై వర్తించును. "కృతిముఖమున దైవనమస్కృతి యొండె నభీష్టవస్తుకీర్తన మొండెన్ హితతాశీఃపద మొండెను ప్రతిపాదింపంగవలయు భద్రాపేక్షన్". అనేన్యాయానవస్తునిర్దేశరూపమంగళము "శుభసుఖరుక్షుయధనకనకభయైశ్వర్యముఁజేయుకవులిడఁ గావ్యప్రభులకుగనుగ్రుతుల మొదలన్ మభజసనయరత

గణాళీ మల్లయ రేచా". అనిభీముని ఛందమందు జెప్పినదిగనక ఆదియందు నగణప్రయోగము వెలయుఅనేది శుభపదము వకారం అమృతబీజమున్ను.

భావార్థం.

అఖిలభువనములలోన వారణనగరి హస్తినగరము పురమతల్లి పుర శ్రేష్ఠమైనది నా అనగాను మతల్లికామచర్చికాప్రకాండముద్ఘతల్లజౌ ప్రశస్తవాచకాన్యమూని" వారణనగరిపురమతల్లి అనేదికుఱన "పా సగం బలెఱడునెడ పా ల్పొసగినప్రథమాంతములపయిం గదిసి కడుం బస నారుకచటతపలను గసడదవల్ ద్రోచివచ్చు కవిజనమిత్రా". అని ఆంధ్రభాషాభూషణమందును, ప్రథమాంతవిభక్తులపైఁ గథితము లగుకచట తపలు గసడదవలగున్ పృథివి నలిగజడదబ లగు ప్రథమపుసున్నలుగ నాంతపదములమీదఁ". అనిఅనంతునిఛందమందున్ను చెప్పినలక్షణం వల్లనుపకారమునకువకారంరావలశినందుకు తాతంభట్లుగారుకవిలోకచిం తామణియందు "భిన్నపదప్రథమల పై నున్నపకారంబు వత్వమొందును వళులన్ మున్నిజరూపముప్రాసము నన్నవరూపంబు దాల్చు నాళీకాక్షా" అనివిశేషవిధులుగా జెప్పి "ఆవాలుంగనుదోయి యానగుమొగం బాగుబ్బ పాలిండ్లపెం పావేణీ భరమావయో విలసనం బాయొప్పులం జెప్పి నన్ గైవారం బగుగాని యయ్యేడ శిరఃకంపంబుతో గూడ వాహవా పుట్టిం పవె పుష్పధన్వునకు నయ్యబ్జాక్షి నీక్షించినన్" అనిపిల్లలమర్రివీరమరాజు గారిప్రయోగమున్ను "భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టఁగ తోడనె పుట్టును త్తమ జ్ఞానము" అనియిదిమొదలైనకవిత్రయంవారిప్రయోగా లున్ను వ్రాసినందువల్లను ప్రథమాంతవిభక్తిమీదిపకారానకువకారాదేశ ము ప్రాసస్థానమందునిత్యముగావచ్చును యతిస్థానమందు రాదు యితర త్రయెందైనం జెప్పవచ్చునంనట్టాయగనక వారణపురమతల్లిఅనిచెప్పవచ్చు ను నాంగానేసూరపరాజుగారుయీమీదటిపద్యమందున్ను "విముఖిత నమదా టోపారిపంక్తిరథుడు" అనిరామాయణార్థమందుచెప్పినారు. ప్రకృతము తనర్చి ప్రకాశించినదై అయోధ్య యుద్ధంచాయశక్యంకానిది యోద్ధుమశక్యాఅయోధ్యా అనెఅర్థమందు "ఋహలోర్ణ్యత్" అనే సూత్రాణ్ణ్యత్ ప్రత్యయాంతము "నిడుపులుడుప తెనుగగు" నా అనగాను రాజ దిగ్దేశ రాజులచేతను వినుతిగనిన రాజధాని సింహాసస్థలమైనది వెలయునుక్రియ.

End:

Sec. No. 679 of the Des. Cat. of the Tel. MSS.

గ్రంథాంతవిషయము నె 679 రు నచూడనగును.

(వి-వి.)—

తొలి రెండాశ్వాసములకు సంపూర్ణముగను మూఁడవయాశ్వాసమున 3, ౪ పద్యములకును గలదు. వ్రా లంతతిన్ననివి కావు. తప్పులు మెండు. శైథిల్య గ్రంథపాతములు హెచ్చు.

ఇందుఁ రాఘవపాండవీయమును ముద్దరాజు పెదరామన్నచే రచియింపఁబడిన టీకయును గలవు. ఈ వ్యాఖ్యాత తండ్రి గణపయ; నందవరవంశీయుఁడు. ఈ వ్యాఖ్యాన మన్నిటివలె వ్యావహారిక భాషయందే వ్రాయఁబడియున్నది. ఇందుఁ బెక్కులక్షణగ్రంథములనుండియు, నితరప్రాచీనగ్రంథములనుండియు నిఘంటువులనుండియు దఱచుగా వ్యాఖ్యానసమర్థనార్థము ప్రమాణములు కైకొనఁబడినవి. ఈ గ్రంథమునకుఁగలయెల్ల ప్రాచీనవ్యాఖ్యానములలో నిదియ మేలైనది. దీనిని "రాఘవపాండవీయాదర్శ" మని వ్యాఖ్యాత స్వీయగద్యములందుఁ జెప్పికొన్నాఁడు (చూ.డి. క్యా నె 679 రు). అర్థద్వయముకలపట్టులకే కాక యితరకఠినభాగములకు సైతమర్థము వ్రాసియున్నాఁడు. ఈ వ్యాఖ్యాత కృత్యాదిపద్యములకుఁ డీక రచింపలేదు.

No. 679. రాఘవపాండవీయాదర్శము.

RĀGHAVAPĀṆḌAVĪYĀDARŚAMU.

Substance, palm-leaf. Size, 16 × 1½ inches. Pages, 166. Lines, 8 or 9 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, fair. Appearance, old.

Contains the third and the fourth Āśvāsas.

This and the above described MS. (No. 678) form a complete copy of the commentary by Muddarāju Pedarāmanna on the Rāghavapāṇḍavīya.

Same work as the above.

Beginning:

See No. 678 of the Des. Cat. of Tel. MSS.

గ్రంథాదిభాగము పై నె 678 రునఁ జూడుఁడు.

End:

సీ. . . .

రామభద్రుండు సన్మార్గరక్షణైక
పరుఁడు దిగవతంసితకీర్తి పాండుసూనుఁ
డు ర్విపైఁ జతురాత్మానుజోపచరిత
చరణుఁ డగుచు సామ్రాజ్యంబు సలుపునపుడు.

రా. దిక్ దిక్కులకు అవతంసిత అలంకారము గా చేయబడిన కీర్తియనెడి పాండుసూనుడు తెల్లనిపుష్పాలుగలవాడు రామభద్రుండు చతుర మనోహరమైన ఆత్మ హృదయముగల అనుజ తమ్ములచాతను వుపచరిత శేవింపబడిన చరణుడగుచు పదములుగలవాడై సామ్రాజ్యం సలుపునప్పుడు భూమిపైయీలాగు సంతోషానవుండెను.

భా. రామ వొప్పుచున్న భద్రముగలవాడు దిగవతంసితమైన కీర్తిగలవాడు పాండుసూనుడు ధర్మరాజు చతుః నలుగురైన ఆత్మ తనయొక్క అనుజులచేతను ఉపచరిత సేవింపబడ్డ చరణాలుగలవాడౌచు సామ్రాజ్యము సలుపునపుడు.

శ్రీధాన్యకటకమై చెలువొందెరాష్ట్రింబు ౧౮౭.

* * * *

Colophon:

టీకాకారుల గద్య. ఇది శ్రీమన్మదనగోపాలకృపాకటాక్షసంప్రాప్త సారసారస్వత సంపదానందనందవరకుల పారావార రాకాసుధాధామ ముద్దరాజు గణపయామాత్య పెదరామధీమణిప్రదర్శితంబైన రాఘవపాండవీయాదర్శంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

(బి-బి.)—

వెనుకటి రెండాశ్వాసములు (3, ౪) గలవు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతము లంతగాఁ జూపట్టవు.

ఇందలి వ్యాఖ్యానముగూడ ముద్దరాజు పెదరామన్నదే. పూర్వవర్ణితగ్రంథము (నె 678 రు) నిదియుఁగలసి యొకసంపూర్ణవ్యాఖ్యాన మగును.

తక్కువిషయము పూర్వమువలె.

No. 680. రాఘవపాండవీయాదర్శము (సమూలము).

RĀGHAVAPĀṆḌAVĪYĀDARŚAMU (WITH TEXT).

Substance, palm-leaf. Size, 14⅝ × 1½ inches. Pages, 215. Lines, 6 on a page. Mode of writing, bad and incorrect. Condition, injured. Appearance, old.

Contains the first two Āśvāsās.

Same work as the above.

(వి-వి.)—

రెండాశ్వాసములవఱకు సంపూర్ణముగాఁ గలదు. వ్రాఁత తిన్ననిది కాదు. తప్పులును గలవు. శైథిల్యగ్రంథపాతభూయిష్ఠము.

వ్యాఖ్యాతృవిషయాదికము పూర్వమువలెనే తెలియనగును.

No. 681. రాఘవపాండవీయాదర్శము (సమూలము).

RĀGHAVAPĀṆḌAVĪYĀDARŚAMU (WITH TEXT).

Substance, palm-leaf. Size, 13¾ × 1⅝ inches. Pages, 224. Lines, 6 on a page. Mode of writing, fair but incorrect. Condition, much injured. Appearance, very old.

Complete but the leaves are all torn and worm-eaten while some of them in the beginning and in the end are missing; hence quite imperfect.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణమే. తొలియాకులు కొన్నియు, కడపటియాకులు కొన్నియుఁ గాన్పింపవు. వ్రాఁత యొకతీరుగా నున్నది. తప్పులుకలవు. శైథిల్య మత్యధికము.

పూర్వమువోలె.

No. 682. రాఘవపాండవీయము (సటీకము).

RĀGHAVAPĀṆḌAVĪYAMU (WITH COMMENTARY).

Substance, palm-leaf. Size, 17¾ × 1⅝ inches. Pages, 88. Lines, 5 and 6 on a page. Mode of writing, fair but not free from errors. Condition, fair. Appearance, old.

Contains the first Āśvāsa only.

Same text and commentary as the above.

The commentary in some places here is found in a briefer form than in the MS. referred to above. It has also to be noted that the invocatory stanzas of the commentator are omitted and the colophon at the end of the first Āśvāsa is in the form of a verse.

(వి-వి.)—

ప్రథమాశ్వాసముమాత్రము. వ్రాంత బాగుగనేయున్నది. తప్పులు లేవన వలనుకాకయున్నది. శైథిల్య గ్రంథపాతములు లేవు

ఆశ్వాసాంతమున

"శ్రీముద్దరాజుగణపతి
ప్రేమతనూభవుఁడు నేలమి పెదరాముఁ డనఁ
ధీమణి టీక నొనర్చ్నను
రామాయణభారతంబు ప్రథమాశ్వాసం"

అని యున్నది.

ఈ టీకయుఁ బూర్వోక్తమైనదానివంటిదేయైనను కొన్నియెడల నంతకన్న సంకుచితముగా నున్నది. పై వ్యాఖ్యానము (నె 678 రు)న వ్యాఖ్యాతృకృత దేవతాస్తుత్యాదిక మగు రెండుపద్యము లున్నవి. ఇం దవి కాన్పింపవు. కాన నిది యదే వ్యాఖ్యయనుట విచారణీయము.

No. 683. రాఘవపాండవీయము (సటీకము).

RĀGHAVAPĀṆḌAVĪYAMU (WITH COMMENTARY).

Substance, paper. Size, $11\frac{5}{8} \times 7\frac{1}{2}$ inches. Pages, 210. Lines, 23 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, good. Appearance, old.

Complete.

Same text as the above but the commentary is different from and much briefer than that described above. The commentator's name is not given and the commentary is in colloquial style.

Beginning:

శా. శ్రీతోఁ బుట్టి సుధామధుద్రవముతోఁ జెన్నొందుపుష్పంబు శో
భాతారుణ్యమెలర్పఁగా ముడుచుపంపాహేమకూటాశ్రయ
ఖ్యాతబ్రహ్మము ప్రోచుఁ గావుత విరూపాక్షాహ్వయం బాకుబీ
టీలిప్సుప్రభువేంకటాద్రివ్యాదయాటీకంబు లోకంబులన్.

* * * *

ఆ. వెలయు నఖిలభువనములలో నవారణ
నగరిపురమతల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్య నా
రాజవినుతిగనిన రాజధాని.

టీ. నగరిపురమతల్లినాదనర్చి దేవేంద్రలక్ష్మితల్లియనఁగా తనర్చి రాజ్యలక్ష్మిమిగులఁబ్రబలగాను అయోధ్య అనగాను రాజవినుతిగనినరాజధాని అఖిలభువనములలోనను అవారణను వెలయును.

భా. వారణనగరి గజపురము పురమతల్లినాదనర్చి పురశ్రేష్ఠమనగా దనర్చి రాజ్యలక్ష్మి మిగులబ్రబల అయోధ్యనా యోద్ధుమశక్యాఅయోధ్యా అన్న వ్యుత్పత్తిని పోట్లాడశక్యంగాదనగాను రాజవినుతిగనినరాజధాని అఖిలభువనములలోనా వెలయునూ.

End :

సీ. . . . .
రామభద్రుఁడు సన్మార్గరతుఁడైక
పరుఁడు దిగవతంసితకీర్తిపాండుసూనుఁ
డు ర్విపైఁ జతురాత్మానుజోపచరిత
చరణుఁ డగుచు సామ్రాజ్యంబు సలుపునపుడు.

రా. శ్రీధాన్య॥ స్వకీర్తి పాండుసూనుండు కీర్తిఅనెటి పాండు తెల్లనైన సూనపుష్పాలంగలవాడు చతురులైన ఆత్మానుజులచాతను.

పా. శ్రీధాన్య॥ రామభద్రుండు రామ వొప్పెటి భద్రముగలవాడు నలుగురైన ఆత్మతనయొక్క అనుజులచేతను ఉపచరితచరణుండు.

• • • •

Colophon :

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ పింగలి సూరయాఖ్యతనూభవనీజన్యజేయసూరయనామధేయప్రణీతంబైన రాఘవపాండవీయము సటీకము చతుర్థాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకవిధముగానున్నను తప్పులు పెకుర్కలు కలవు. శైథిల్యగ్రంథపాతములు కాన్పింపవు.

ఇది పూర్వోక్తవ్యాఖ్యానమువలెఁ గాక మిగులసంకుచితముగా వ్రాయఁబడినది. అవతారికపద్యములుమున్నగువానికిఁ డీక లేదు. కథాభాగమునందలివానికిఁ గూడఁ గొన్నింటికిఁ గానరాదు. రచయితయెవ్వఁడో తెలియరాదు. టీక వాడుకభాషయందే వ్రాయఁబడియున్నది.

No. 684. రాఘవపాండవీయము (సటీకము).

RĀGHAVAPĀṆḌAVĪYAMU (WITH COMMENTARY).

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 338. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but containing mistakes. Condition, fair. Appearance, old.

Complete.

Similar to the above. The commentary is very meagre and as usual in colloquial style.

The date of transcription and the name of the scribe given at the end of the MS are extracted below.

Beginning:

* * * *

తే. వెలయు నఖిలభువనములలో నవారణ
నగరిపురమతల్లి నాఁ దనర్చి
రాజ్యలక్ష్మి మిగులఁ బ్రబల నయోధ్య నా
రాజవినుతి గనినరాజధాని.

టీ. నగరిపురమతల్లినాందనర్చి నగరిపు దేవేంద్రుని యొక్క గమాస్వర్గానకు తల్లి యనంగ్గా దనర్చి రాజ్యలక్ష్మి మిగుల బ్రబలంగ్గాను అయోధ్యయనంగ్గాను రాజవినుతిగనిన రాజధాన అఖిలభువనములలోనను అవారణ వెలయు.

భారతానుకూ.

టీ. వారణనగరి గజపురము పురమతల్లి నాంద్దనర్చి పురశ్రేష్ఠమనంగ్గాదనర్చి రాజ్య లక్ష్మి మిగుల బ్రబలనయోధ్యనా యోద్ధుమశక్యా అయోధ్యా యన్నవిత్పత్తిని పోల్లాడ శక్యముగా దనగాను రాజవినుతి గనిన రాజధాని అఖిల భువనముల వెలయును.

End:

. . . .

రామభద్రుండు సన్మార్గ రతైక
వరుఁడు దిగవతంసిత కీర్తి పాండు సూనుఁ
డుర్విపైఁ జతురాత్మాను జోపచరిత
చరణుఁ డగుచు సామ్రాజ్యంబు సల్పునపుడు.

రా. శ్రీధాన్య కీర్తి పాండుసూను కీర్తియనెడి పాండ్డు తెల్లనై సూను పువ్వులు గలిగినవాఁడు చతురాత్మానుజ చతుర దేహాలుగల తమ్ములు.

భా. రామభద్ర రమణీయ్య మంగ్గళ ప్రసంగల పాండ్డుసూనుండు ధర్మరాజు చతురాత్మానుజ నలుగురుఁ తమ్ములు ఉపచరిత సేవింప్పబడ్డ.

* * * *

గద్య. ఇదినిఖిల సూరిలోకాంగీకార తరంగిత కవిత్వ వైభవ పింగళి యమరనార్యతనూభవ సౌజన్య జేయ సూరయ నామధేయ ప్రణీతంబైన రాఘవపాండవీయంబునందు మహా ప్రబంధంబునందు సర్వంబునందుఁ జతుర్థాశ్వాసము.

(వి-వి).—

సంపూర్ణము. వ్రాఁత సామాన్యముగా నున్నది. నిర్దుష్టము కాదు. శైథిల్య గ్రంథపాతము లల్పముగాఁ గలవు.

ఈ వ్యాఖ్యానకర్త పేరు తెలియరాదు. వ్యాఖ్యాన మత్యల్పము అవతారిక మున్నగువానికిఁ బొత్తిగా వదలి వేయఁబడి యున్నది. కథా భాగమున సైతము కొన్నింటి విడిచి పెట్టఁబడినది. వాడుక భాషయందే కలదు.

గ్రంథాంతమున

“ శ్రీ భావనామ సంవత్సర శ్రావణ శు ౧ సోమవారంవరకు . . . . దామరాజు వెంకట్రాయుడు . . . వ్రాసుకొనెను.”

అని విలేఖకుని నామమును గ్రంథ లేఖనము ముగిసిన కాలమును గలవు.

No. 685. రాఘవపాండవీయము (సటీకము).

RĀGHAVAPĀṆḌAVĪYAMU (WITH COMMENTARY).

Substance, palm-leaf. Size, $14\frac{7}{8} \times 1\frac{1}{8}$ inches. Pages, 142. Lines, 6 on a page. Mode of writing, fair but erroneous. Condition, much injured and all leaves are broken, torn and irregularly arranged Appearance, old.

As the MS. is in a very much injured condition neither the extent of the work nor the name of the author could be found out.

Similar to the above.

(వి-వి.)—

గ్రంథ మెంతవఱ కున్నదో ? వ్రాఁత యొక తరబడిగా నున్నది. తప్పులు కుప్పలు. శైథిల్యము చెప్పనలవి కాదు. పత్రము లన్నియు తునిఁగి తునకలయినవి. వ్యాఖ్యాత యెవ్వరో ?

No. 686. రాఘవపాండవీయము (సటీకము).

RĀGHAVAPĀṆḌAVĪYAMU (WITH ṬĪKĀ).

Substance, paper. Size, $12 \times 8\frac{1}{4}$ inches. Pages, 682. Lines, 32 on a page. Mode of writing, fair but not free from mistakes and written only on one side of paper. Condition, good. Appearance, not new.

Breaks off in the 4th Āśvāsa.

The commentary herein found is different from those described above. The language is not so colloquial as that of the above-mentioned commentaries.

The following note of Mr. Brown found at the beginning of the MS. gives further information about the commentary :—

"This verbal commentary was composed at my request by the very learned Narasima Chari. This volume is in his own handwriting. The poem is one of extraordinary refinement and singularly difficult, every stanza bearing two separate meanings–one giving the story of the Pandavas according to the Mahabharat and the other the adventures of Rama.

Thus the commentary on each stanza is bipartite."

Beginning:

శా. శ్రీలో . . . . . . లోకంబులన్

. . . .

. . . . . .

. . . . . .

టీ. శ్రీతో బుట్టి లక్ష్మీదేవితోకూడా జన్మించి సుధా . . . పుష్పంబు సుధా అమృతమనెడు మధుద్రవముతో మకరందరసముతో డను చెంనొందు పుష్పంబు ప్రకాశిస్తునటువంటి కుసుమమును శోభా తారు . . . హము శోభా కాంతియొక్క తారుణ్యము తరుణభావము అనగా కాంతికోమలత ఎలర్పగా అతిశయముగునట్టుగాను ముడుచు ధరిస్తునటువంటి పంపా పంపాసరోవర ప్రాంతమందలి హేమకూట హేమకూటమనే పేరు గలిగినటువంటి పర్వతమే ఆశ్రయ స్థానముగా గలదనేటట్టుగాను ఖ్యాత ప్రసిద్ధమైనటువంటి బ్రహ్మము బ్రహ్మ స్వరూపమయినటువంటిన్ని ఆకువీటి . . బు అకువీటి వంశజుడైనటువంటి తింమప్రభు వేంకటాద్రి తిమ్మరాజు కొమారుడైన వెంకటరాజుయొక్క హృదయాటీకంబు మనోవిహారము కలిగినటువంటి విరూపాక్షాహ్వయంబు విరూపాక్షుడనే పేరు కలిగినటువంటి దైవము లోకంబుల జగములను బ్రోచుగావుత రక్షించుగాక.

* * * *

ఆ. వెలయు నఖిలభువనములలోన వారణ
నగరిపురమతల్లి నా దనర్చి
రాజ్య లక్ష్మి మిగుల బ్రబల నయోధ్య నా
రాజవినుతి గనిన జధాని.

రా. అవారణ అనివార్యమైన వంటి నగరిపురమతల్లి నాదనర్చి నగరిపు పర్వత విరోధైనటువంటి ఇంద్రునియొక్క రమ లక్ష్మియొక్క అనగా భాగ్యముయొక్క అనుట తల్లినాదనర్చి జననో అంనట్టుగా నొప్పినదై రాజ్యలక్ష్మి మిగులబ్రబల రాజ్యలక్ష్మి రాజ్య వైభవము మిగుల విస్తరించి ప్రబలను వృద్ధిపొందగాను అయోధ్యనా అయోధ్య అనేపేరు గలదిగాను రాజవినుతి గనినరాజధాని రాజ రాజులచేతను వినుతిగనిన పొగడ్తను పొందినటువంటి రాజధాని నగరము అఖిలభువనములలోనను అఖిల సమస్తమయినటువంటి భువనములలోనను లోకముల లోపలనున్న వెలయును ప్రకాశించును.

పా. వారణనగరి హస్తినాపురము పురమతల్లి నాదనర్చిపుర నగరములలోపలను మతల్లినాదనర్చి శ్రేష్ఠమైనదనగా నొప్పిన దానున్న

రాజ్య లక్ష్మి మిగుల బ్రబలను రాజ్యవిభవము విస్తరించి వృద్ధి పొందగాను అయోధ్యనా యోద్ధుమశక్యా అయోధ్యా అనే వ్యుత్పత్తిచేతను శత్రురాజులు యుద్ధముచేయడమునకు తగినదిగా దనేటట్టుగాను రాజవినుతిగనిన రాజధాని రాజులచేతను పొగడ్తను పొందినటువంటి నగరమైనదౌకుంటున్న అఖిలభువనములలోన సకలలోకముల లోపలనున్న వెలయును ప్రకాశించును.

End:

చ. ఘనముగ నాత్మనాటి తనకాంత పరాభవ మల్క బెంపఁగా
ననయము బేర్చు రాజమణియాశుగ సంతతి నీదు పెద్దత
మ్ముని నడురొమ్ము నెత్తురు సముద్ధతిఁ గ్రోల నినుం గృతోరుభం
గుని నొనరింపఁ జూచెదిదిగో కలహాంబె యభీష్ట మేనియున్.

టీ. రా. ఘనముగ బలిష్ఠముగాను ఆత్మనాటి ఆత్మయందు గ్రుచ్చుకొని తనకాంత పరాభవమల్క బెంపగాను తనకాంత తన భార్యఅయిన సీతాదేవియొక్క పరాభవము తిరస్కారము చేతనైనటువంటి అల్క బెంపగాను కోపమును విస్తరింప్ప జేయగాను అనయము బేర్చు రాజమణి యాశుగ సంతతి అనయము నిరంతరమున్ను పేర్చు మండుతూనుండేటివంటి రాజమణి యాశుగసంతతి రాజశ్రేష్ఠుడైన రాములయొక్క బాణపరంపర నీదు పెద్దతమ్ముని నడురొంము నెత్తురు నీ పెద్ద తమ్ముడైన కుంభకర్ణునియొక్క హృదయమునందలి రక్తమును సముద్ధతిగ్రోల అతి తీవ్రముగా పానముసేయగాను నిను నిన్నున్ను కృతోరుభంగుని కృత చేయపడినటువంటి ఉరు అధికమైనటువంటి భంగుని భంగము కలవానిగాను ఒనరింప చేయగాను కలహాంబెయుద్ధమె అభీష్టమేనియున్ హితమైతేను చూచెదు చూడగలవు ఇదిగో అనగా ప్రత్యక్షముగా నగుపడుతున్నదనుట.

పా. తన కాంత పరాభవము సభయందు చేయపడినటువంటి తన భార్య అయిన ద్రౌపదియొక్క అవమానము ఘనముగ నాత్మనాటి బలముగాను హృదయమందు లగ్నమై అల్క బెంపగాను కోపమును వృద్ధిపొందించగాను అనయము బేర్చు రాజమణి నిరంతరమున్ను ఉగ్రుడౌతూ నున్నటువంటి రాజశ్రేష్ఠుడైనటువంటి ఆశుగసంతతి వాయుసూనుఁడైన భీముడు నీద పెద్దతమ్ముని నీ పెద్దతమ్ముడైన దుశ్శాసనునియొక్క నడురొంము నెత్తురు హృదయమందలి రక్తము సముద్ధతిగ్రోల అత్యంతౌద్ధత్యము

చేతను పానము సేయగాను బినున్ నిన్నును కృతోరుభంగుని నానరింప చేయపడినటువంటి తొడలయొక్క భంగముగల వానిగాను చేయగాను కలహంబె యభీష్టమేనియున్ యుద్ధమె ఇష్టమైతేను చూచెదు చూడగలవు. ఇదిగో ప్రత్యక్షముగా నగుపడుతున్నదనుట.

Colophon:

గద్య. ఇది . . . . తృతీయాశ్వాసము.

"టీ. ఇది యీ చెప్ప (బ) డినది నిఖిల . . . . బైన నిఖిల సమస్తమయినటువంటి సూరిలోక విద్వజ్జనముల చేతనైనటువంటి అంగీకార పరిగ్రహముచేతను తరంగిత సంజాతతరంగములు గలిగినటువంటి కవిత్వ కవనముయొక్క వైభవ భాగ్యము కలిగినటువంటి అనగా అతిశయమైనకవిత గలిగినటువంటి యనుట పింగళియమరనామాత్య పింగళి వంశజాతుండైనటువంటి యమరనమంత్రియొక్క తనూభవ పుత్రుండైనటువంటి సౌజన్యజేయ సౌజన్య సుజనభావముచేతను జేయ జయశీలుడైనటువంటి సూరయ నామధేయ సూరయ అనే పేరుకలటువంటి పురుషునిచేతను ప్రణీతంబైన రచింప పడినటువంటి రాఘవపాండవీయంబునందు రాఘవ పాండవకథా సమ్మిళితమై రాఘవపాండవీయమనే పేరుగల గ్రంథమందు ప్రథమాశ్వాసము మొదటి ఆశ్వాసము" అని ప్రథమాశ్వాసాంత గద్యయొక్క వ్యాఖ్యానము తక్కినవానికి నిట్లే యొయుంగునది.

(బి-బి).—

నాలవ యాశ్వాసమున సగమునకు బైంపడి గలదు. వ్రాంత సామాన్యము. వ్యాఖ్యాతచేతనే వ్రాయంబడినది. తప్పు లల్పముగాం గలవు. పత్రమున కొక వైపునమాత్రము వ్రాయంబడియున్నది. శైథిల్య గ్రంథపాతములు కానరావు.

ఇందు రాఘవపాండవీయ మూలమును బ్రౌను దొరవారి ప్రార్థనపై నరసింహాచారి యను పండితునిచే రచియింపంబడిన టీకయుం గలదు. ఇది యింతకు ముందున్న వ్యాఖ్యానముల నన్నిటినిం జూచి రచియింపంబడినటులం దోంచుచున్నది.

No. 687. రాఘవయాదవపాండవీయము.

RĀGHAVAYĀDAVAPĀṆḌAVĪYAMU.

Pages, 61. Lines, 23 on a page. Mode of writing, good but not quite correct.

Begins on fol. 276*b* of the MS. described under No. 351 of the D.C.Tel. MSS., Part I, Vol. I.

Complete in four Āśvāsas.

This is a poem in four Āśvāsas consisting of stanzas each of which is capable of being interpreted to convey three meanings referring respectively to the stories of Rāma, Kṛṣṇa and the Pāṇḍavas. The author of the work is Elakūci Bālasarasvatī, son of Kṛṣṇadēva and grandson of Bhairavārya of Kauṇḍinya gōtra. He bore the titles Bhaṭṭāraka and Mahōpādhyāya. It is herein stated that his other works are Raṅgakaumudīnāṭaka, Candrikāpariṇaya, Āndhracintāmaṇīvyākhyā, Bhāṣāvivaraṇa, etc.

Beginning:

శా. శ్రీమద్వేంకటశైలమాళిక(?)శిఖాసీమన్ సుఖాసీనుఁడై
వ్యామోహప్రవికారసంభవభవవ్యాళాళిఁ బోఁ దోలుచున్
భూమిం గల్గుప్రసన్నసస్యనికరంబుం బ్రోఁచి తత్సంభృతా
సామాన్యేష్టఫలౌఘుఁడై యలరువిశ్వశ్రేష్ఠుఁ గీర్తించెదన్.

* * * *

సీ. కవిసమీహితరంగకౌముదీనామనా
టకవిధానప్రతిష్ఠాఘనుండ
సారసారస్యసచ్చంద్రికాపరిణయ
ప్రముఖశతాగ్రప్రబంధకర్త
నంధ్రచింతామణీవ్యాఖ్యానభాషావి
వరణాదిబహుతంత్రకరణచణుఁడ

వేదశాస్త్రపురాణవివిధసంగీతసా
హిత్యాదివిద్యోపబృంహణుండ

ననఘకౌండిన్యగోత్రుఁడ హరిపదాబ్జ
భక్తిశీలుఁడ నేఁకూచిభైరవార్య
కృష్ణదేవుతనూజుఁడ నే విచిత్ర
కావ్య మొకఁటి నిర్మింపఁగాఁ దొడంగి.

తే. ప్రజ్ఞకును సాక్షి యరయఁ గబ్బంబ కాన
నద్భుతంబైన నాప్రజ్ఞ కనుగుణంబు
గా నిరర్దుపక్రమం బైనకబ్బ మెద్ది
సేయువాఁడనో యంచు యోజించి మదిని.

శా. మెం డైనట్టివిచిత్రవైఖరులచే మీఁదౌ మహాకావ్యముల్
దండిం దొల్లియు చేసి రాదిములు తత్కావ్యాధికశ్లాఘమై
నుండన్ రాఘవకృష్ణపాండవకథాయుక్తప్రబంధంబు వా
క్పాండిత్యం బలరార శ్లేషరచనైకప్రౌఢి నేఁ జేసెదన్.

గీ. ఖ్యాతికై కొంద ఱేమేమొ త్ర్యర్థికృతులు
చేసితి మటందు రది కల్ల సేయ నేల
సరసులకుఁ బ్రతిపద్యవిస్మయ మొసంగు
నాదుకబ్బంబునకు సాటి లేదు గాన.

క. ప్రకృతకథాత్రితయశ్లే
షకావ్యమిదియిందునిజముశబ్దశ్లేషా
ధికవిరచనయర్థశ్లే
షక్లిష్టియొకొంకకయెడలజతనై మెఱయున్.

క. అంగజగురునకు మణిఖచి
తాంగదధరునకు భవారిహరునకు నలమే
ల్మంగావరునకు నవయా
పాంగప్రవరునకు సర్వభావపరునకున్.

* * * *

ఆ. వినుతి గాంచు భూరివీర కుంజరపురి
మధురసప్రసూనమహితవనస
మగ్రగంకణయుత మణిశిలోచ్చయ యోధ్య
గణ్య కనకసౌధకలిత మహిని.

End:

క. నాదావధానయోగా
హ్లాదిత్రాటకవిలోకలక్ష్యప్రపంచో
పాదానకారణాత్మక
వైదికతాంత్రికమనీషివరదహరచరా.

సుగంధి. పంకజాక్ష మోక్షదప్రవృత్తియోగమందహా
సాంకురాభిశోభితాననాబ్జయబ్జసంభవా
తంకకృత్పురాణదైత్యదండనైతవజ్జ్రశ్రీ
వేంకటాద్ర్యధిత్యకానివిష్టశిష్టరక్షణా

Colophon:

గద్య. ఇది సకలకవితాస్వతంత్రభట్టారబాలసరస్వతికవిమహో పాధ్యాయ ప్రణీతం బైన రాఘవయాదవపాండవీయం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. నాలుగాశ్వాసములు. వ్రాంత బాగుగనేయున్నవి. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు

రామాయణభాగవతభారతకథలు మూఁడును వచ్చునట్లు శ్లేషించి చెప్పబడిన యీ ప్రబంధమునకుఁ గర్త యెలకూచి బాలసరస్వతికవి. ఇతఁడు భైరవార్యుని పౌత్త్రుఁడు. కృష్ణదేవుని పుత్త్రుడు. కౌండిన్య గోత్రుఁడు. ఇతనికి భట్టారమహోపాధ్యాయ బిరుదములు గలవు. ఇతని యితరకృతులు:—రంగకౌముదీనాటకము, చంద్రికాపరిణయము, ఆంధ్రచింతామణీవ్యాఖ్యానము, భాషావివరణము మొదలయినవి.

No. 688. రాఘవవాసుదేవీయము.

RĀGHAVAVĀSUDĒVĪYAMU.

Pages, 136. Lines, 21 on a page. Mode of writing, good and fairly correct. Condition, good.

Begins on fol. 1 of the MS. described under No. 596 of the D.C. Tel. MSS., Part I, Vol. 1.

Complete in five Āśvāsas.

This Prabandha consists of stanzas conveying two meanings and narrating succinctly the stories of Rāma and Kṛṣṇa. It was composed by Śiṅgarārya, son of Kōnamāmba and Krottapalli Raṅgayācārya of Ātrēyagōtra, and was dedicated to Kāminēni Raṅgā Raṅkabhūpāla of Hanumatsvāmigōtra, who was a chief of Candikāpura and disciple of Vīranapaṇḍi ārādhya, a descendant of Mallikārjunapaṇḍitārādhya of Śrīśaila. The author states that his other work is Bilhaṇīya which is described under R. No. 158 (*b*).

Beginning:

శా. శ్రీమాసాధ్వియుఁ దా నిజేశ్వరశిరశ్శ్రీమత్కిరీటంబుపైఁ
ప్రేమ న్మాతెపుబెండ్లిప్రాలొసఁగుచో ప్రీడ న్విలోకించి వ
క్షోమధ్యస్థితకౌస్తుభంబున లసచ్ఛాయాకృతిం జిత్ర మం
చామోదించక మాఘసింగభిభుం డంకేంద్రునిం బ్రోవుతన్.

* * * *

సీ. గీ. అక్షివక్త్రీకభవునకు వ్యాసమునికిఁ
గాళిదాసునకును నన్నఘునున కెలమి
నేను రచియించునీరఘుణీయకావ్య
మునకు శుభతరశక్తిగా వినుతిసేతు.

వ. అని . . . పురాతనభగవత్కథాద్వయరచనానిబంధం బగు నొకప్రబంధంబు శ్లేషయంబూని మదీయం బగు వంశావతారం బభివర్ణించెద.

* * * *

సీ. గీ. అజహరీశారదావర్ణనీయాతిలబ్ధ
యోగమహిమల వాణిరమాగభూతి
సంజ్ఞలుగణింపద్విజరాజసన్నుతాంకుఁ
డత్రి మహిత్రానసూయాను మైత్రి నలరు.

క. ఆమునివంశపరంపర
శ్రీమన్నారాయణాఖ్యశేఖరుఁ డెలమిన్
భూమిని జనించి భాగవ
తామోదవిధాయి యనఁగ నభినుతిఁ గాంచెన్.

వ. ఆమునివంశంబందు న్న్యాయానుసంధానధురీణుం డగు నారాయణదేశికుం డుదయించె; అప్పురుషునకు భాష్యభగవద్విషయవిశారదుం డనఁగ నభినవనారాయణదేశికుం డుద్భవిల్లె; ఆ ఘనునకు నఖిలవిద్యావిచక్షణచక్షుం డగు నప్పకొండాచార్యులు జనించె; అమ్మహాభాగునకు ననర్ఘపాండిత్యప్రవీణుం డగు నోబళాచార్యుం డుద్భవిల్లె; ఆ దేశికాగ్రణికిఁ దిరుమలాంబకు విమతగజసింహు లగు నారసింహులును, నృపులచే మెప్పుగాంచిన యప్పలాచార్యులును, నాటకాలంకారనయవిశారదుం డగు నోబళదేశికుండును జన్మించిరి; వారలు మద్దికర యను పట్టణమందు శ్రీమంతులై ప్రవర్తిల్లుదురు. ఆ నృసింహాచార్యులకు అభినవరామానుజులగు రామానుజులును, ప్రబంధకవితాబంధురుం డగు నప్పలాచార్యులును పుట్టిరి. ఆయహోబలపతికి శేషాంబయందు విష్ణుదేవునకుఁ బంచాయుధంబులట్లు రంగప్ప, తాతయ్య, నారసింహులు, వెంకటప్ప, అప్పలాచార్యులను దేశికాగ్రేసరు లైదుగురు సముద్భవులైరి. వారల కనుజరాలై యచ్చమ్మ జన్మించె. అట్టిదేశికోత్తములలో రంగాచార్యులకుఁ గోనమాంబకు సింగరాచార్యసమాఖ్యుండ నగు నే నాదిగా నలుగురము ద్భవించితిమి.

* * * *

తే. అనెడు నన్ను బుధు ల్గొనియాడి బిల్హ
ణంబు మొదలైన కృతులు విన్నాము తెలుఁగు
నిపుడు భగవత్కథాప్తి నూహించునట్టి
కావ్యము రచింపు శ్లేషోక్తిఁ గవులు మెచ్చ.

వ. అనిన మహాప్రసాదం బని కావ్యంబు రచన గావింపుచుండు సమయంబున.

* * * *

వ. . . . . శ్రీమచ్ఛ్రీశైలమల్లికార్జున పండితారాధ్యకులప్రదీపక వీరనపండితారాధ్య సుందరచరణారవిందమరందాస్వాదనతుంది

శేందిందిరాయమానమానసుండును, హనుమత్స్వామిగోత్రేంద్రుండు ను. కామినేనికులపయఃపారావారపూర్ణచంద్రుండును నగు బంగారంక భూపాలచంద్రుండు . . . సామంతమంత్రిపురోహితామాత్య భృత్యవర్గంబుతోఁ జెలువు దీపించి.

మ. ననునారాయణమానుపాదవిలసన్మాళీకసేవామరం
దనితాంతాంచితపానలోకవితాధారాసుపర్వాంధ్రవా
గ్జనితానేకవిచిత్రకావ్యఘటనాశ్లాఘ్యుఁ డ మహాశ్లిష్టక
ల్పను శ్రీవైష్ణవవంశవార్ధిశశిఁ బిల్వం బంచి పల్కెం గృపన్.

చ. వరసుకవిస్తుతంబు లయినవ్రతిలు సత్కృతుల న్నృపాళిచే
నరుసఁగఁ గాంచునట్టిసముదారబహూకృతు లేమిచెప్ప శ్రీ
కర మగునీకవిత్వగతిఁ గాంచిన వింతయె మెచ్చు సేయుటల్
స్థిరమతి నీవు సేయుకృతి సేయుము మా కిపు డంకితంబుగల్.

వ. అని సబహుమానంబుగాఁ బసిఁడి జాంబూనదాంబరాభరణ పల్యంకికాశ్వ సమస్తవస్తుప్రదానంబుల నగ్రహారాదిప్రదానంబుల సంతుష్టుం గావించిన నేనును నానందకందళితాంతఃకరణుండనై కృతిపతి వంశావతారం బభివర్ణించెద.

సీ. గీ. ఘనతరద్విజరాజాంకుఁ డనఁగ నచల
ధర్ముఁ డన విశ్రుతాగమధర్త యనఁగఁ
గావ్యరాగి యనంగ యోగప్రభావ
మునను జెలువొందె వాల్మీకిమునివరుండు.

క. ఆమునివంశపరంపర
భూమిం జనియించె విబుధపుంగవవినుతిన్
శ్రీమహితకామినాయక
ధీమణి భోగముల వాసుదేవనిభుండై.

క. ధారుణి నాఘను పేరన్
ధీరులు దతుకులజు లెల్ల దీపితయశులై
యారయ యనఁ గామినాయని
వా రనఁగా వెలసి రతులవైభవయుక్తిన్.

క. ఆకామినేనికులర
త్నాకరపూర్ణకువలయాప్తునికరణిన్

లోకతమోహారణుం డై
నాకౌకస్తుతుల దాదినాయఁడు పుట్టెన్.

* * *

క. అలదాదిభూమిభృద్వర
విలసన్మహితోరుకుక్షి వెడలి తదంక
స్థలిఁ బెరిగి వీరహరియై
కలిచెన్ రిపుసరుల శేఖునాయఁడు పేర్మిన్.

క. వరశేఖుభూతలేశున
కరవిందసభాస్య లచ్చమాంబిక సతియై
కర మొప్పఁ బుట్టె వారికి
నరసన్నుతకీర్తి పోలినాయఁడు వేడ్కన్.

* * * *

క. ఆజగతీశుఁడు సుగుణస
మాజముగం దనరు లచ్చమాంబికయందున్
రాజీవరాజసన్నిభ
రాజితహితతేజు ముత్తరాజున్ గాంచెన్.

* * * *

క. ఆరమణుఁడు తిమ్మాంబా
వారిజముఖియందుఁ గాంచె వరు వీరన్నన్
శ్రీరామలింగనృపతిన్
శ్రీరంజితకాంతవిభునిఁ జెలువు దలిర్పన్.

క. ఆముత్తరాజు రెండవ
కామిని యగు వేంగమాంబికామణియందున్
ధామాకరధామాకర
ధీమానితగుణు నబాబుధీరుని గాంచెన్.

* * * *

గీ. అల నబాబునిసతులు లచ్చమ్మ కొండ
మాంబ నరసాంబ మఱి యక్క-మాంబ భ్రమర
మాంబ యనఁ నైదుగురు చెల్వ లలరుదు రిల
ధన్య లగుచుఁ బతివ్రతల్ దమ్ముఁ బొగడ.

* * * *

సీ. గీ. రహిఁ జెలంగుచు శ్రీముత్తరాజవిభుఁడు
కలితశౌర్యాస్మిఁ దేకునాంఖానుఁ డతుల
సుప్రభావుండు వేంకటాద్రిప్రభుండు
విశ్వపతిమూర్తి క్రమముగా వెలసె రెలమి.

క. అందగ్రజుండు సుమనో
బృందస్తుతి ముత్తరాజు పృథివీంద్రుం డై
మందీకృతపరభూభృ
త్సందోహుం డగుచు వెలసె సన్మార్గమునన్.

* * * *

గీ. అనఘుండగు కొండమ్మ సుతుల
గురుమూర్తు లనంగ సమ్మోదవీలఁ
జెలఁగు పెదజన్న శేఖరుఁ జిన్నజన్న
విభునిఁ గల్యాణపతిఁ గాంచె విబుధనుతుల.

క. అవ ముతునిమూఁడవసతి
యై దగునరసాంబ సుతు మహోమహుఁ గనియెన్
శ్రీదోర్బలసమవక్రున్
పాదాంబుజనతవిపక్షు భ్రమరాధ్యక్షున్.

క. ఆరథికుని నాలవనా
రీరత్నము గాంచె సుతుల మృత్యుంజయునిన్
వీరేశుఁ జంద్రశేఖరు
నాగయ శ్రీసర్వమంగళాహితకరులన్.

క. అమానఘునిదైవ
లేమయు భ్రమరాంబ రామలింగప్రభునిన్
శ్రీమహిళ కుసుమబాణుని
శ్రీమెఱయఁగఁ గాంచినట్లు చెలువుగఁ గాంచెన్.

క. పన్నిద్దఱుసూర్యులవలెఁ
బన్నిద్దఱుసుతులు శ్రీనబాబున కెలమిన్
జెన్నొందఁగ జన్మించిరి
మున్నిలయులు ముత్తరాజముఖ్యులు పేర్మిన్.

* * *

సీ. శ్రీముత్తరాజభార్యామణి యోబమ్మ
కళలచేఁ జంద్రరేఖను హసించె
పకునాంఖానునియింతి యయ్యమసాధ్వి
లలి దానమునఁ గల్పలతను గెరె
వేంకటాద్రిఁగ్రునివెలఁది శ్రీనరసమ్మ
సిరులచేఁ గలుములచెలువ నెంచె
భ్రమరప్పనాయనిపడఁతి వేంకటమాంబ
సత్యవాగ్భూతి భావను జయించె
ననుచుదాజేంద్రభర్తృక లభినుతింప
వరుస సర్వజ్ఞుఁ డగుదివ్యధరణిజ మగు
హారి యగుఁ జతురాననుం డగు విభుఁను
జెంది యెంతయు నొప్పదు గంద పలర.

మ. అరయఁ మంగకుదీటువచ్చుశరసాంబాంభోజపత్రాక్షికిఁ
హరతేజం డగువేంకటాద్రిపతికిఁ హాలాహలాహారదు
స్తరఘాలాకువిశిర్జతాంగభవుఁ డుద్యన్మూర్తి యై నుంచి యి
ద్ధరఁగొండప్రభుఁ డై జనించెఁ బ్రమదాధారాత్ముఁ డై యెంతయుఁ.

మ. ప్రమదాంవక్షని యైనవిశ్వపతిభూపాలావతంసాగ్రణీ
కమనారత్నము లార్యసన్నుతలు బంగారమ్మ యచ్చమ్మ ల
చ్చమ సాధ్వీతిలకంబు మూర్తిజలజాతస్యత్రయీభావము
త్రమ మై కిన్పడునాథునందు సవిభేదప్రోక్త లై రెంతయుఁ.

* * * *

క. శ్రీవల్లభుఁ డన నెసఁగుచు
నావిశ్వపతిక్షితీశుఁ డల లచ్చమసా
ధ్వీవల్లభియడ నెలమిగ
భావజనిభు ముత్తరాజప్రభువరుఁ గాంచెఁ.

మ. నృపవర్యుం డగుముత్తరాజు సతియానేగంటమాసాధ్వి శ్రీ
విపులాంకుం డగునంకభూవరునిఁ బృథ్వీనాథసంస్తుత్యశౌ
ర్యపరుం డై తగుశీకుమారబభుఁ రాజప్రభఁ మించు వి
శ్వపతిక్ష్మాపతి లచ్చమాంబ నతిమించం గాంచె సత్పుత్రులఁ.

* * * *

క. శ్రీధరుఁ డగుబంగారం
కాధీశ్వరుకాంత లచ్చమాంబిక విబుధా
రాధిత యయి రుక్మిణిక్రియ
సాధర్మ్యముతోఁ గుమారచంద్రునిఁ గాంచెన్.

* * * *

శా. ఆలచ్చమ్మకు నంకభూపతికిఁ జైత్రైవ్య మించి జన్మించి రో
ప్పాలకుప్పల్ రహి ముత్తభూపతి నబాబున్ వేంకటాద్రీశుఁడు
జవ్వలుఁ దేగంటిమహీశుఁ డార్యులు గణింపన్ పకునాంఖానుఁడున్
బలభిద్వైభవకొండభూవరుఁడు భూపాలాఢ్యుఁ డంకేంద్రుఁడున్.

* * * *

సీ. గీ. అతఁడు చెలువొందుఁ దారకాహితసమాఖ్య
నీలకంఠాశ్రయుం డయి నిరుపమాన
శక్తిధరుఁ డయి సేనానపక్తియుక్త
మతికుమారుఁ డనంగఁ గుమారవిభుఁడు.

క. ఆరమణునిభార్యామణి
ధీరంజిత యగుచుభూమిదివిజవధూటీ
వారోదితశుభభాషిత
యై రాజిలుఁ జెన్నమాంబ యతులవిభూతిన్.

* * * *

శా. ఆచెన్నాంబ మనోవిభుం డగుకుమారాధీశునం దింపుమైఁ
బ్రాచీభర్త కుమారుఁ బోలుతనయున్ ప్రఖ్యాతసత్కీర్తిస
త్యాచారవ్రతశీలభద్రు ననుజన్మాకాంక్షు శ్రేయఃకళా
ప్రాచుర్యున్ ఘను ముత్తరాజుఁ గనియెన్ భాస్వన్మనోజ్ఞాతమై.

* * * *

వ. ఇట్టివంశంబున కధీశ్వరుం డగుబంగారంకభూపాలునకు షష్ఠ్యంతంబులు రచియించెద.

* * * *

క. ఘృణిగురుసర్వజ్ఞశిఖా
మణికిని బరిపంథివీరమదగజసృణికిన్
ఫణిహారకలితదామర
మణికిని శ్రీబంగరంకమనుజాగ్రణికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన రాఘవసువా దేవీయం బను మహాప్రబంధమునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

End:

లయగ్రాహి. దిండరికి పైయొదవుదండిరిపువరులఁ గడి
కండలుగ బాహుతలమండితసముద్య
చ్చండతరఖడ్గమున మెండుకొని చూపరుల
గుండె బెదరంగఁ దలగెండు వెగమీటి (?)
పండితులఁ గూడి వెస నిండుకొలువుండి క్షితి
మండలమునందుఁ దగుదండనముతోడఁ
దండగను భూజనుల దండిగను బ్రోవఁగను
పండువుమీజితివి చం(చుం?)డిపురవర్యా.

• • • •

ఆ. ఇతరకథలుగా విదేమని మదిరోయ
రమ్యభాగవతము రామకృష్ణ
చరిత మెవ్వఁడేనిఁ జదువ నాకర్ణింప
వ్రాయఁ గలుగు సకలవైభవములు.

• • • •

క. గురువిజ్ఞానవృషాంకా
వరహనుమత్స్వామిగోత్రవార్ధిశశాంకా
నరసన్నుతబిరుదాంకా
స్ఫురదంచిత మోహనాంకభూపాలాంకా

Colophon:

గద్య. ఇది శ్రీమదళఘుసింగరిస్వరూపశ్రీమన్నారాయణమునిగురు చరణయుగళసేవాసంలబ్ధసంస్కృతాంధ్రకవితాధారేయాత్రేయగోత్రపవిత్రక్రొత్తపల్లిరంగయాచార్యసత్పుత్రచిత్రకవిసింగరార్యప్రణీతంబైనరాఘవవాసుదేవీయంబనుమహాప్రబంధంబునందు . . . . .
పంచమాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.).—

సంపూర్ణము. అయిదాశ్వాసములు. వ్రాఁతబాగుగానున్నది. తప్పులంతఁగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు రామకృష్ణకథలు శ్లేషించి చెప్పఁబడినవి. కర్త చిత్రకవి సింగరార్యుఁడు. క్రొత్తపల్లి రంగయాచార్యుని పుత్త్రుఁడు. ఆత్రేయ సగోత్రుఁడు. ఇతని తల్లి కోనమాంబ. ఇది చండికా(చుండి)పురాధిపతియగు కామినేనిబంగారంకభూపాలునకంకితముసేయఁబడినది. ఈ యంకభూపాలుఁడు శ్రీశైలమల్లికార్జునపండితారాధ్యుని వంశజుఁడైన వీరనపండితారాధ్యుని శిష్యుఁడు. ఇతనిది హనుమత్స్వామి గోత్రము. బిల్హణీయమీకవియితరకృతి (చూ. ఆర్ నెం. 1586). ఇదియే పండిపెద్ది కృష్ణస్వామికృతమని ప్రసిద్ధిఁ జెందినది. అది సింగరార్యకృతమగుట నందుండుచక్రబంధము చెప్పుచున్నది. ఉదాహృతభాగముం గాంచునది. చుండిపురము నెల్లూరు మండలమందున్నది.

No. 689. రాఘవవాసుదేవీయము.

RÁGHAVAVÁSUDĒVĪYAMU.

Substance, palm-leaf. Size, 18 × $1\frac{3}{8}$ inches. Pages, 104. Lines, 7 or 8 on a page. Mode of writing, fair and fairly correct. Condition, fair. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులును గలవు. శైథిల్యమంతగా లేదు. గ్రంథపాతములు లేవు. పూర్వమువోలె.

No. 690. రాజవాహనవిజయము.

RĀJAVĀHANAVIJAYAMU.

Pages, 127. Lines, 24 on a page. Mode of writing, good but faulty.

Begins on fol. 106*a* of the MS. described under No. 455 of the D.C. Tel. MSS., Vol. II.

Complete in five Āśvāsas.

A Prabandha narrating the incidents leading to the marriage of Rājahaṁsa, the king of Kusumapura with Avantisundarī, the daughter of Mānasāra, king of Avantipura. This was composed by Kākamāni Mūrtikavi, son of Timmāmba and Rāmaliṅgabudha of Kauṇḍinyagōtra. The author's great grandfather Rāmabudha and grandfather Prabōdhasudhī are spoken of as paṇḍits possessing good knowledge of both

Sanskrit and Telugu. For other particulars, reference may be made to the extracts given below.

Beginning:

ఉ. శ్రీయధరోపరిన్ కుచగిరిన్ గబరిన్ దరహాసవీటికా
చ్ఛాయలఁ గెంపుసొంపు లయి చందనకుంకుమపత్రరేఖ లై
యాయతకుందచంపకము లై తగఁ గన్గొను వేంకటేశ్వరుం
డాయిరుగంటిమాడ్కి భజనార్థితమంబు నదల్పఁ గావుతన్.

* * * *

ఉ. శ్రీరఘురామకావ్యకృతిశిష్టవిధిజ్ఞుఁ బరాశరాత్మజున్
భారవిఁ గాళిదాసు శివభద్రు మురారి మయూరు బిల్హణున్
జోయుని వల్హణాదిసురసూక్తికవీంద్రులఁ గొల్చి యెంచెదన్
భారతకర్తృతాచణుల నన్నయతిక్కనయజ్వనార్యులన్.

చ. ప్రబలమతిన్ నుతింతుఁ బ్రతిభా(శు)(కృ)తిభాషితభారతీంద్రులన్
గబళితసర్వశాస్త్రులఁ గావ్యచమత్కృతికాళిదాసులన్
నిబిడతపోవిలాసులఁ దృణీకృతవాదులఁ గాకమానిరా
మబుధవిధున్ ప్రబోధసుధి మత్ప్రపితామహునిం బితామహున్.

* * * *

సీ. . . . .

చల్లచూపులకాంతామతల్లి నాదు
తల్లి నలమేలుమంగఁ గైదండగొనుచుఁ
బన్నగనగాధ్యుఁ డే నింతకన్ను మోడ్చు
తఱిని గలలోన నెదుటఁ బ్రత్యక్షమయ్యె.

క. . . . .

సీ. గుణధన్య కౌండిన్యగోత్రు నాపస్తంబ
సూత్రుని వెలనాటిశుభచరిత్రుఁ
గాకమానిమహాగ్రామాబ్జమిత్రు వే(పె)
న్నాకలశాబ్ధితారాకళత్రు
సరసవిద్వత్కవిసార్వభౌమత రామ
బుధసంభవునకుఁ బ్రబోధసుధికిఁ
బౌత్రుఁడఁబిన రామభట్టాగ్రజన్ముఁడై
నట్టి శ్రీరామలింగసకుఁ దిమ్మ

మ్మాంబికకుఁబుత్రుసూర్యనారాయణాఖ్యు
నైక మహాజన్ము నుభయభాషాకవిత్వ
తత్త్వనిధి నన్ను మూర్తివిద్వత్కవీంద్రు
హర్షమునఁ జూచియిట్లనియానతిచ్చె.

తే. అనఘమణి కాకమాంబిరామాహ్వయుండు
నీకు ముత్తాత యుభయభాషాకవిత్వ
తత్త్వనిత్యప్రబోధ పితామహుండు
నీవు కవిపట్టభద్రుఁడ వెవ్వ రీడు.

క. కృతిలోఁ బ్రతిపద్యచమ
త్కృతి గులుకఁగఁ బలుక నేర్చు కృతి వీవు మహా
కృతి మాకొనరుచు భాషా
కృతి భారవి కాకమాంబ శ్రీమూర్తికవీ.

క. అనిశం బరమానందం
బనుపంపఁగ శ్రీనిధాన మబ్బె నటంచుం
గనుదెఱచి యితరులకు ప్రమొ
కట్టను వెలచి మురారిచరణఘటితాత్ముఁడ నై.

* * * *

క. ప్రతిపద్యప్రతివాక్యో
న్నతి కావ్యము రాజవాహనవిజయ మంట యీ
కృతికిం బతి శేషాచల
పతి యఁట యెంతెంతకంటె భాగ్యము గలదే.

క. జటిఘూర్జటిభరణవిశం
కటమతికిఁ ద్రుటితజటిలకరటీశ్వరసం
కటగతికిఁ మాతిరువేం
కటపతికిఁ దళితదైత్యకంటకతతికిఁ.

వ. అంకితంబుగానాపొంకింపం బూనినరాజవాహనవిజయం బను ప్రబంధంబునకు. గథానిబంధనం బెట్టి దనిన.

End:

శా. అంభోధిప్రియసంభవాన్వయుఁ డతం డత్యుగ్రుఁ డంతన్ జయ
స్తంభం బుత్తరవార్ధి నిల్పి నిజకాంతాసైన్యసంయుక్తుఁడై

జంభారిక్రియఁ జేసె యాత్మపురి నిచ్చల్ తల్లిదండ్రుల్ ప్రజల్
సంభాషింప సమస్తరాజ్యపదవీ సౌఖ్యంబుఁ జెందెన్ దగన్.

* * * *

పృథ్వీ. ధరాధరధనుర్ధనుర్ధ్వజనలబ్ధసీతారుణా
ధరాధరధరాఘురాధరణధన్యబాహాత్యదా (?)
పరాధరహితాఖిలప్రబలభూసురాగ్రేసరా
సరాధరవినందనాంచలవిహారపారాయణా (?)

Colophon:

గద్య. ఇది శ్రీరామభద్రభజనాసముద్ర కవిపట్టభద్ర శారదనేయాధిపవరసమాగతసరసకవితాలహరీపరిపాక కాకమానిమూర్తి ప్రబోధబుధకవిసార్వభౌమపౌత్ర రామలింగాభట్టపుత్ర కౌండిన్యసగోత్ర భాగధేయమూర్తినామధేయప్రణీతం బైన రాజవాహనవిజయం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. ఐదాశ్వాసములు. ప్రాంత తిన్ననిది. తప్పులు మెండుగాఁ గలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు రాజహంసుఁడను కుసుమపురాధీశుఁ డవంతిపురాధిపతిపుత్రికయగు నవంతిసుందరిని వివాహమాడుట లోనగు గాథ వర్ణింపఁబడినది. కర్త కాకమానిమూర్తి. ఈతని తాత ముత్తాతలు పండితోత్తము లగు ప్రబోధసుధీరామబుధులు. వీరింటిపేరు పెన్నావారు. కౌండిన్యగోత్రులు. వెలనాటితెగవారు. కవితల్లితండ్రులు తిమ్మమాంబా రామలింగబుధులు. ఈకృతి వేంకటేశ్వరస్వామి కంకితము సేయఁబడినది. విశేషములను దాహృతపద్యములనుండి తెలియునది.

No. **691.** రాజశేఖరవిలాసము.

RĀJAŚĒKHARAVILĀSAMU.

Pages, 86. Lines, 23 on a page. Mode of writing, good, but faulty. Condition, fair. Appearance, old. Variations in reading are interlined.

Begins on fol. 1*a* of the MS. described under No. 499 ante.

Complete.

This is the same work as the one described under R. No. 59 of the Triennial Catalogue, Vol. I, Part 3. By Kūcimañci Timmakavi.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతిన్నదిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు. పాఠాంతరములు బంతులనడుమ నెక్కింపఁబడినవి.

ఇది ఆర్. నె 59 రున వర్ణింపఁబడినగ్రంథమే.

No. 692. రాజశేఖరవిలాసము.

RĀJAŚĒKHARAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 16 × 1⅜ inches. Pages, 121. Lines, 6 on a page. Mode of writing fair but contains mistakes. Condition, fair. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకతీరుగానున్నది. తప్పులు కలవు. శైథిల్య మంతగాలేదు. గ్రంథపాతము లేదు.

పూర్వమువలె.

No. 693. రాజశేఖరవిలాసము.

RĀJAŚĒKHARAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 17 × 1½ inches. Pages, 75. Lines, 7 on a page. Mode of writing, not good and not correct. Condition, slightly injured. Appearance, very old.

Complete.

Same work as the above.

A stanza, containing the name of the scribe and the date of transcription which is found at the end of the MS is extracted below.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంతతిన్నదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు. ప్రాచీనము.

పూర్వమువలె.

ఈ గ్రంథము చివర వ్రాయసకానిపేరును, గ్రంథ లేఖనకాలమును తెలుపఁగల పద్యమొకటికలదు.

సీ. శరవితో నక్షయసంవత్సరనిజన
భోమాసశుద్ధపక్షామలదశ
మీసూర్యసంజాతవాసరంబునకు శృం
గారకవికులసాగరశశాంకుఁ
డనఁదగు శ్రీవేంకటావనీగీర్వాణ
వరతనూభవుఁడు పవనజసత్కృ
పాలబ్ధకవితావిభవుఁడు సద్రాజశే
ఖరవిలాసం బనుకావ్య మాత్మ

గీ. నెఁమితో వేంకటాఖ్యుండు సలలితముగ
వ్రాసెఁ బూర్వపుపద్ధతిఁ జేసి దీని
వ్రాసి చదివిన వినిన విరాజితముగఁ
బాలనము సేయుచుండుఁ బార్వతివిభుండు.

No. **694.** రాజశేఖరవిలాసము.

RĀJASĒKHARAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $18 \times 1\frac{3}{8}$ inches. Pages, 76. Lines, 7 or 8 on a page. Mode of writing, fair but incorrect. Condition, fair. Appearance, fair.

Complete.

Same work as the above.

This seems to be the original of the M.S. described under No. 691 ante.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులున్నవి. శైథిల్యమంతగా లేదు. గ్రంథపాతము లేదు.

పూర్వ వర్ణిత గ్రంథమే.

No. **695.** రాధాకృష్ణవిలాసము.

RĀDHĀKṚṢṆAVILĀSAMU.

Pages, 68. Lines, 21 on a page. Mode of writing, good but quite faulty. Condition, good. Appearance, old. Contains omissions here and there.

Begins on fol. 273*b* of the MS. described under No. 608 of the D.C. Tel. MSS.

Begins in the course of the first Āśvāsa and breaks off in the third Āśvāsa.

This is a Prabhandha wherein the love incidents relating to Śrīkṛṣṇa and Rādha are described. The author of the work is Kṛṣṇadāsa, son of Vēṅkaṭadāsa of Kṛṣṇadāsa's family.

Beginning:

సీ. . . . . లు సడల్చి
విఫలబలయుక(త)మగుచున్న విల్లు విఱిచి
పొరుఁ గునెల్ల నత్తిసాథ . . . .
. . . . కదైత్య
హరణరణశౌర్యధుర్యుఁడయ్యెడ మెలంగె.

క. కువలయభారోత్తారుఁడు
కువల . . . . . .
. వఁయనాగేంద్రజనా
కువలయ దానవులకుండె గుబులు మనంగా.

Colophon:— At the end of the Second Āśvāsa.

ఇది శ్రీనీలాద్రినాథచరణారవిందవందనానంద కృష్ణదాసవంశనందన వనమందార వేంకటదాసకుమార శుకశ్యామలాకరుణావలోకనామృత జనిత వివిధభాషాసంగీతసాహిత్యకవిత్వశారదావిలాసకృష్ణదాసప్రణీతంబైన గీతగోవింద రసాలంకృత రాధాకృష్ణవిలాసంబను మహాప్రబంధంబున ను ద్వితీయాశ్వాసము.

End:

చ. అని యమునాతటీపులినహారికుంజములోన నందనం
దనుఁడునరచ్ఛదంబున తల్పమొనర్చి వసించి రాధికన్
గనుఁగొనఁగోరుచుణ్ జెలియఁగన్నులఁజూ . . .
. . . .

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసమునందుఁ బ్రారంభించి మూఁడవయాశ్వాసమునఁ నిలిచినది. వ్రాఁత యందముగానున్నది. తప్పులు మెండు. గ్రంథపాతములు కలవు. శైథిల్యము లేదు.

ఇందు రాధాకృష్ణుల శృంగారవిహారము వర్ణితము. కర్త, కృష్ణదాస కవి. వెంకటదాసుని పుత్త్రుఁడు.

No. 696. రాధాకృష్ణవిలాసము.

RĀDHĀKṚṢṆAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 15 × 1⅛ inches. Lines, 5 on a page. Mode of writing, not good and not correct. Condition, injured. Appearance, old.

Incomplete.

This is the original of the MS. described above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత చక్కనిదికాదు. తప్పులు గలవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది పూర్వవర్ణిత గ్రంథపు మాతృక.

No. 697. రాధామాధవసమాగమము.

RĀDHĀMĀDHAVASAMĀGAMAMU.

Substance, paper. Size, 12¼ × 8¾ inches. Pages, 111. Lines, 18 on a page. Mode of writing, good but contains mistakes. Condition, good. Appearance, old.

Begins on fol. 1*a*; the other works herein are Bobbilikatha 60*a*, Kumārarāmunikatha 122*a*, Kāmammakatha 198*a*, Śītānta-grāmadēvālaya Pūrvōttaramu 226*a*, Erragaddapāṭi pōṭlāṭa 236.

Complete in three Āśvāsas.

This Prabandha describes the amorous sports of Śrī Kṛṣṇa and Rādhā. The author is Eḍavalli Veṅkaṭapati, son of Veṅgamāmba and Kiccamantri of Haritasagōtra.

A note, probably of Mr. Brown, which appears on the frontispiece of the MS., is as follows :—

"This is copied from a manuscript in the Mackenzie Library. The poem is extremely rare."

Beginning :

ఉ. శ్రీ మహిమ న్నిజాంకమునఁ జేర్చి సమున్నతసింహపీఠిపైఁ
దామరసాప్తకోటినిభధామమునన్ గొలువునాధరించియున్
వేమఱుఁ దగ్గఱఁ బొటనవ్రేలను గూర్చి నకేలుఁ జాపు మా
రాముఁడు ప్రోచుఁగావుత నిరంతరమైనకృపన్ జగంబులన్.

క. హరితుఁడు శాంతగుణంబుల
హారితులితుఁడు భవ్యతరమహత్త్వముచేతన్

హారతులితుండు వాక్యమనో
హారతులితుండు సృష్టినిర్ణయము గావింపన్.

* * * *

క. ఇమ్మగునయ్యార్వేలకు
లక్ష్మన నెడవల్లికులకళానిధి యగుచున్
దమ్మనమంత్రి జనించె ది
రమ్మగ నాకరమునందు రత్నముకరణిన్.

క. ఆమంత్రికిఁ దనయుం డగు
ధీమంతుఁడు వేంకటప్ప తిమ్మాజమ్మన్
సేమమ్మున వరియించెను
ప్రేమ న్స్మరవైరి సిరి వరించినకరణిన్.

సీ. ఆదంపతులకు మహానుభావుఁడు నాగ
రాజు జనించి యవ్యాజభవ్య
లక్షణ యైనకామాక్షమ్మను వరించి
ముచ్చటతోఁ గాంచెఁ గిచ్చనార్య
నాకిద మంత్రి ధర్మాత్ముఁడై వెంగమాం
బిక ధర్మపత్నిఁ గాఁ బెండ్లియాడె
నాయమ్మగర్భమునందుఁ బుట్టినవాఁడ
మాననీయులకు లో నైనవాఁడ
తల్లిఁ బరదైవతంబుగాఁ దలఁచువాఁడ
కోరి సద్గురుకరుణఁ జైకొన్నవాఁడ
ఆర్యజనులకు సమ్మత మైనవాఁడ
నాత్మతత్పరుఁడను వేంకటాహ్వయుండను.

* * * *

క. భూతేశదత్తచాపక
ఘాతతభృగురామదోర్బలవిరామునకున్
శ్రీతాగకనామునకున్
సీతారామునకు వదనజితసోమునకున్.

వ. సమగ్రంబుగా నాయొనర్పం బూనినరాధామాధవసమాగమం
బునకుఁ గథారంభక్రమం బెట్టి దనిన,

క. శ్రీలలితఫలితచూతర
సాలాదిమహామహీరుహాశ్రమవాసా
లోలద్రవ్యాన్వికథా
జాలాహార్నిశము నైమిశము మహి నలరున్ !

End:

క. అని సూతుఁడు వినిపించిన
విని శౌనకముఖ్యమునులు విమలాత్మకులై
అనిశముఁ గృష్ణపూజా
ర్చనులైరి పరమసంతోషమునన్.(?)

క. కల్యాణాంబరధారా
కల్యాణాహార్యధీర కంధిగభీరా
కల్యాణమయాకారా
కల్యాణాకాంక్షమాణకవిమందారా.

Colophon:

ఇతిశ్రీహయగ్రీవదేవప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రమాధురీధురీణభాషావిచిత్రకిచ్చనామాత్యపుత్ర సిశ్యాంక నిజాంక వేంకటపతిప్రణీతంబైనరాధామాధవసమాగమం బనుమహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. మూఁడాశ్వాసములు. వ్రాఁతయందమైనది. తప్పులు కలవు. గ్రంథపాతమును గలదు. శైథిల్యము కానరాదు.

ఇందు రాధాకృష్ణుల శృంగారవిహారాదికమగుగాథవర్ణింపఁబడినది. కర్త ఎడపల్లి వేంకటపతి. కిచ్చమంత్రికిని వేంగమాంబకును బుత్రుఁడు. హారితసగోత్రుఁడు. ఇది రామాంకితము.

No. 698. రాధామాధవసమాగమము.

RĀDHĀMĀDHAVASAMĀGAMAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1½ inches. Pages, 148. Lines, 5 on a page. Mode of writing, good but not correct. Condition, injured. Appearance, old.

Complete.

This is the same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిది. తప్పులు కలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతము కాన్పింపదు.

ఇది పూర్వ వర్ణితగ్రంథమే.

No. 699. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, paper. Size, $9\frac{3}{4} \times 6\frac{1}{2}$ inches. Pages, 178. Lines, 22 on a page. Mode of writing, fair but faulty. Condition, good. Appearance, old. Written on one side of paper. Variations in reading are noted on the blank pages.

Begins on fol. 1*a*. The other work herein is Surabhāṇḍēśvaramu 97*a*.

Complete but without the introductory portion.

This is the same work as the one described under R. No. 339 (*b*).

(వి-వి.)—

కృత్యవతరణిక లేదు. వ్రాత యంతయందమైనది కాదు. తప్పులున్నవి. పాఠాంతరము లెదుటి పత్రములపై నెక్కింపబడినవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం. 339(బి) గను వర్ణింపబడిన గ్రంథమే.

No. 700. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, $16\frac{7}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 62. Lines, 7 on a page. Mode of writing, bad and incorrect. Condition fair. Appearance, old.

Wants the prefatory portion.

Same work as the above.

The date of transcription and the name of the scribe are given below as found at the end of the MS.

(వి-వి.)—

అవతారిక తప్ప తక్కినదంతయుఁ గలదు. వ్రాత మంచిది కాదు. తప్పులు మెండు. శైథిల్య మించుక గలదు. గంథపాతము లేదు.

పూర్వము వలె.

గ్రంథాంతమున " యీశ్వరనామ సంవత్సరమార్గశిరశు. ౩గురు వారాన భట్టిప్రోలు వెంకటనరుసరాధామాధవ సంవ్వాదంసంపూర్ణంగా వ్రాశెను" అని యున్నది.

No. 701. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 1' $\frac{1}{4}$ × 1$\frac{1}{8}$ inches. Pages, 88 on a page. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but quite erroneous. Condition, fair. Appearance, old.

Complete except the prefatory portion.

Same work as the above.

The date of transcription as found at the end of the MS. is given below.

(వి-వి.)—

గ్రంథావతరణిక లేదు. వ్రాంత యంతతిన్నదిది. తప్పులు మెండు. శైథిల్య గ్రంథపాతము లంత గాంచాపట్టవు.

ఇదియుం బూర్వ్వకన్నిత గ్రంథ మే.

" విరోధికృతినామ సం॥ చైత్రశు ౨లు ఫరుగు యీ రాధామాధవ విలాసం సంపూర్ణం . . ."

అని గ్రంథాంతమునసున్నది.

No. 702. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 14 × 1$\frac{3}{8}$ inches. Pages, 144. Lines, 7 on a page. Mode of writing, bad and mostly incorrect. Condition, much injured. Appearance, old. Many leaves are broken here and there.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత కొద్దది. తప్పులు చాలంగలవు. శైథిల్య ము మెండు. గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె.

No. 703. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, palm-leaf. Size, 18 × 1¾ inches. Pages, 89. Lines, 5 on a page. Mode of writing, illegibly written in the mode of Kanarese characters and incorrect. Condition, fair. Appearance, old.

Begins on fol. 66*a*. The other works herein are Āndhranighaṇṭu 1*a*, Dvirūpakōśamu 31*a*, Alaṅkārādilakṣaṇasaṅkaramu 49*a*, Kāvyālaṅkāracūḍāmaṇi 55*a*, Chandōvyākaraṇādisaṅkaramu 111*a*, Śṛṅgāranaiṣadhamu 132*a*.

Incomplete; contains from the beginning of the story.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below in Telugu, as found at the end of the MS.

(వి.-వి.)—

కథా ప్రారంభమునుండి కొంతవఱకుఁగలదు. వ్రాఁత కన్నడపుఁ దీరుగానున్నది. తప్పులత్యధికముగా నున్నవి. శైథిల్య గ్రంథపాతములంతగా లేవు.

గ్రంథాంతమున

"ప్రభవ సం॥ చైత్రశుద్ధ ౧౧ . . . ధారాపురం . సీతారామయ్య మనుమడు, సుబ్బయ్య కుమారుడు సీతారామయ్య వ్రాసిన . రాధామాధవము . . . " అనియున్నది.

No. 704. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Pages, 135. Lines, 16 on a page. Mode of writing, fair but incorrect. Condition, good. Appearance, old.

Begins on fol. 72*a* of the MS. described under No. 461 of the D.C. Tel. MSS.

Complete but without the prefatory portion.

Same work as the above.

(వి.-వి.)—

కృత్యవతరణిక తక్కఁ దక్కిన గ్రంథమంతయుఁ గలదు. వ్రాఁత యందమయినది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము నాఁటి.

No. 705. రాధామాధవసంవాదము.

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU.

Substance, paper. Size, $8\frac{1}{8} \times 6\frac{7}{8}$ inches. Pages, 15. Lines, 39. Mode of writing, good but not free from mistakes. Condition, fair. Appearance, old.

Begins on fol. 1*a*. The other work herein is Vēdāntasāramu 8*b*.

The story breaks off in the beginning of the third Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

కృత్యవతరణిక లేదు. మూఁడవ యాశ్వాసము మొదట నంతరించినది. వ్రాఁత యందమయినది. తప్పులు లేక పోలేదు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 706. రాధామాధవసంవాదము (సటీకము).

RĀDHĀMĀDHAVASAṀVĀDAMU (WITH MEANING).

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8$ inches. Pages, 100. Lines, 22 on a page. Mode of writing, good but faulty. Condition, good. Appearance, old. Foll. 54*b* to 62 and 96 are left blank.

Complete but without the preface.

The text is the same as the one described above. This poem was dedicated to Mugadala Rāmadāsāmātya, a chieftain of Pralayakāvēri Paṭṭaṇa (Pulicat) and son of Lakṣmāmba and Kṛṣṇamantri. This MS. contains also brief notes on the text in colloquial Telugu. From the following English note written apparently by Mr. C. P. Brown at the beginning of the MS., it is seen that this commentary was prepared under his direction by Pamiḍipāṭi Vēṅkaṭnarasayya.

"The Rádhá Mádhava Samvádam
or
The Loves of Radha and Crishna
an original Telugu Poem
by వెలిదండి తిరువేంగళయ్య Velidaṇḍa Tiruvēnga'ayya *

---

* It is not by Tiruvengalayya but by his son Venkatapati.

a critical edition
illustrated with an ample commentary
prepared under the direction of
Charles Philip Brown
by
P. Venkat Narasu పమిడిపాటి వెంకట నరసయ్య
1829"

Beginning:

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నేరచియించు బూనినరాధామా
ధవసంవాదం బను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

చ. అనవరతప్రబోధకర మాగు మిథిలాపురమందు నొక్క నాఁ
డనఘుఁడు ధర్మఁ దజ్ఞుఁడు ప్తాప్తులతో సుఖగోష్ఠి నుండి ప్రేమం
బున సకలావతారములపుణ్యకథ ల్వివరింప వించుఁ దాఁ
జనపున వేఁడెఁ గృష్ణుకథ సత్యగుణిఁ శుకయోగిరాయనిన్.

టీక. నిత్యమైనపువంటి జ్ఞానవంతులుగలిగినపువంటి మిథిలఅనేపట్ట
ణమందు ఒకదినమందు పాపరహితుడున్ను సమర్థుడు నైనటువంటి
జనకమహారాజు విద్వాంసులతోకూడా సుఖకరమైనటువంటి సంతోష
మైనసభయందు కూర్చుండి విలాసముగా శుకయోగీంద్రుడు సమస్త
మైన అవతారములయొక్క కథలను జెప్పగా వినుచున్నవాడై ఆ జనక
మహారాజు సత్యసంధుడైనటువంటి శుకయోగీంద్రునిగూర్చి స్నేహంచేతను
కృష్ణస్వామివారిచర్యలను వేడుకొనెను అనగా చెప్పమనుట.

* * * *

ప్రథమాశ్వాసాంతపద్యము :—

శా. శిక్షామాత్రఫలప్రద ప్రళయకావేరీమహాపట్టణా
ధ్యక్షా శంకరపద్మనాభరఘునాథామాత్యగోపాలకా
దిక్షేమంకర సోదరాదరపదాత్మీయాభ్యవాక్పూజరీ
సాక్షానందకుమారపాదయుగపూజాలబ్ధభాగ్యోదయా.

* * * *

ద్వితీయాశ్వాసాంతపద్యము :—

మాలిని. సులభనవమనోజా సూర్యసంకాశతేజా
ఫలితహరిసుపూజా బంధుమందారభూజా
కలితసుకవిభోజా కాంతిసత్కాంతిరాజా
లలితహితసమాజా లక్ష్మమాంబాతనూజా.

* * * *

తృతీయాశ్వాసాదిపద్యము

క. శ్రీకరవరవైభవని
త్యాకమలానాథమృదుపదాంబుజభృత్యా
యాకారవిజితనాస
త్యా కృష్ణాపత్య రామదాసామాత్యా.

End:

మాలిని. మగదలకులధీరా మానినీచిత్తచోరా
యగణితగుణహారా యరిరాధాకుమారా
నిగమవిధివిహారా నిత్యసౌఖ్యానుసారా
సగరభవగభీరా చారుశృంగారవీరా.

టీక. మగదలకులమందుధీరుడైనవాడా స్త్రీలయొక్క మనస్సుకు దొంగవంటివాడా లెక్కకు మిక్కిలియైనటువంటిసుగుణములే భూషణములుగా గలవాడా యాచకులకు రాధకుసాకుడుకుమారుడైనటువంటి కర్ణుడివంటివాడా వేదములయొక్క విధానమందు సంచరించేవాడా శాశ్వతమైనటువంటిసౌఖ్యముయొక్క అనుసరణముగలవాడా అనగా మోక్షమందుఆసక్తికలవాడని భావము। సముద్రమువంటిగంభీరముగలవాడా అనగా తనమనస్సుయొక్క లోతును తెలియనియ్యనివాడనిభావము మనోహరమైనటువంటిశృంగారముగలవాడా వీరాఅనగా పరాక్రమముగలవాడా.

Colophon:

గద్య. ఇది శ్రీవేణుగోపాలవరప్రసాదలబ్ధశృంగారకవిత్వవైభవవెలిదండతిరువేంగళార్య తనూభవవిద్వజ్జనవిధేయవేంకటపతినామధేయప్రణీతంబైన రాధామాధవసంవాదంబును మహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-వి.)—

కృత్యవతరణికతప్పించి కక్కినదంతయు సంపూర్ణముగఁగలదు. వ్రాఁత బాగుగానున్నది. తప్పులు కలవు. శైథిల్య గ్రంథపాతము లంతగా లేవు.

ఇందలిమూలము పూర్వోక్తగ్రంథమే. ఈ మూలగ్రంథము మగదలరామదాసామాత్యునికిఁ గృతియీయఁబడినది. ఇతఁడు ప్రళయకావేరీపట్టణాధిపతి. లక్ష్మమాంబాకృష్ణమంత్రు లీతనితలిదండ్రులు. టీక ప్రతిపదమునకు లేదు. దండాన్వయముతీరున నున్నది. పమిడిపాటి వెంకటనరసయ యనునాతఁడు వే॥ బ్రౌ॥ దొరవారియుత్తరువుననుస

రించి 1829 వ స్వంవత్సరమున నీ టీకను వ్రాసిన ట్లీగ్రంథముఖపత్రమున నాంగ్లభాషయందు మే॥ దొరవారిచేత వ్రాయఁబడియున్నది. ఈ టీక వాడుకభాష నున్నది.

No. 707. రాధికాసాంత్వనము.
RĀDHIKĀSĀNTVANAMU.

Substance, paper. Size, $11\frac{5}{8} \times 7\frac{3}{4}$ inches. Pages, 143. Lines, 26 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old.

Complete in four Āśvāsas.

An amorous poem describing the troubles of Śrī Kṛṣṇa in pacifying the indignant Rādha and his amorous sports with her as well as with her adopted daughter Iḷa. The work is also known as Iḷādēvīyamu. The author of the work is Muddupaḷani, daughter of Mutyālu (father and Pōṭi and a disciple of Vīrarāghavadēśika of Tirumala Tātārya family. She was also presented with many jewels, valuable sarees, etc. by Pratāpasimha, son of Tulajēndra of the Bhōsala family and king of the Chola kingdom. She is also the author of Saptapadulu–vide R. No. 221(c) of the Triennial Catalogue of MSS., Vol. II, Part 3.

Beginning:

ఉ. శ్రీలఁ జెలంగురాధికను జేవ్వరో యిన్నిల రూపురేఖలం
బోలుదురే పడంతు లన మోహపుటాలిని యిష్టు డెన్నెదో
హేళిని నన్నుఁ గూర్చి యని యల్గిన యచ్చెలిఁ గొంకలించుగో
పాలునిఁ జిన్నికృష్ణునిఁ గృపాళునిఁ గొల్తు నభీష్టసిద్ధికై.

* * * *

వ అని యిష్టదేవతానమస్కారంబును సుకవిసత్కారంబును కుకవితిరస్కారంబునుం గావించి యేద్దియేని యొకమహాప్రబంధంబు నిబంధింపం దలంచి హరివాసరంబున శ్రీహరిం బ్రార్థించి మన్నిశాంతంబున నిదురింపుచున్న నన్నిశాంతంబున.

సీ. . . . .
ప్రతి యొంటంగనిదివ్యరూపంబుతోడ
సొగసు గనుపించు మవ్వపుసొంపుతోడ
రాధికామణి కైదండ నిమణఁ బూని
చిన్నికృష్ణుఁడు కలను బ్రసన్నుఁ డయ్యె.

* * * *

తే. చిన్నికృష్ణుఁడ నే నాదుచిత్తమునకు
సమ్మతం బైనరాధికాసాంత్వనంబు
తగ నొనర్పు మదీయాంకితముగ నీవు
లలితగుణపేటి శ్రీముద్దుపళని బోటి.

వ. అని యానతిచ్చి యంతర్ధానం బగుటయు నేను నిదురమేలాంచి యీశుభస్వప్నం బెవ్వరితోడ విన్నవించెద నని యూహించి యుభయవేదాంతప్రతిష్ఠాపనాచార్యుండును నిరుపమౌదార్యగాంభీర్యధుర్యుండును పాషండషండగిరిత దంభోళిఖండలుండును పాలితభక్తమండలుండును తిరుమలతాతాచార్యవర్యకులకలశపారావారతారాధారుండును మదీయపూర్వజన్మతపఃఫలసారుండును సుగుణాభిరాముండును నగు వీరరాఘవదేశికసార్వభౌముసన్నిధానంబున కరిగి సాష్టాంగదండప్రణామంబు లాచరించి తత్కటాక్షంబును గాంచి యాశుభస్వప్నంబు విన్నవించిన దత్సన్నిధానంబునం గల సకలకళావల్లభు లగువిద్వజ్జనంబులు నన్నవలోకించి సాక్షాచ్ఛ్రీమన్నారాయణాపరావతారుం డగువీరరాఘవశ్రీచరణారవిందంబు లాశ్రయించినదాన వగుటం జేసి దేవదేవుం డగు శ్రీకృష్ణదేవుండు సాక్షాత్కరించె దీన నీకు నధికశ్రేయఃప్రాప్తి యగు నదియునుం గాక.

సీ. ఏరాజు కువలయంబెల్ల రంజిలఁ జేసి
జైవాతృకాఖ్య నిచ్చలుఁ దలిర్చు
నేలోకబాంధవుం డిలఁ దమంబు లడంచి
చక్రప్రమోదంబు సంఘటించు
నేఘనుండు శరంబు నేవేళ గురియించి
పరవాహినుల నెల్ల భంగపఱచు
నేయీశుఁ డార్యావనాయత్తమతిఁ గాంచి
కీర్తింప సర్వజ్ఞమూర్తి యౌను

వాఁడు నృపమాత్రుఁడే రఘూద్వహదయాప్ర
వాహవర్ధితభోసలాన్వయపయోధి
సోమ తుళజేంద్రవరతనూజుండు శ్రీప్ర
తాపసింహక్ష్మాపాలతల్లజుండు.

తే. ఆమహారాజుకృపఁ జెందినట్టి నీకు
నిట్టి భాగ్యంబు లద్భుతం బేమి తెల్ప
సార మగు నీదు విస్తారచర్య లెల్ల
వినుము వినుపింతు ముని యిట్టు లనిరి కరుణ.

తే. ఆమహీనాథుపదపద్మమందుఁ బుట్టి
సుర చిరఖ్యాతిఁ గనె నీతి శూద్రజాతి
దాన నయ్యాన్వయ చెలంగె దానకర్ణుఁ
డితఁడె యం చని జను లెన్నఁ జతురుఁ డగుచు.

తే. ఆతఁ డెంతయుఁ గాంచెఁ జెంగాలివంన
సతుల యుగము ముద్దుతంజినాయకినిఁ బ్రేమ
నాడిబొంకనివాస ముత్యాలుఘనునిఁ
దండినాయకి వారల దత్తుగొనియె.

క. ఆముద్దుతంజినాయకి
ప్రేమను గొను కనయెఁ దీవె శిరిఁ జడసె సకల
భూమీశు లెంచ దగునఖి
రామాద్భుతసుగుణమణిని రామామణినిన్.

సీ. పరామ గట్టించె నిదె యగ్రహారంబు
పుడమి రామాంబాఖ్యపుర మనంగ
నపర సేధస్య డవ్యాలయం బొనరించి
తికముగాఁగ శిఃప్రతిష్ఠ జేసె
నెంచియేపుణ్య పెట్టించె నందనవని
కొఆలేఁవిరు లెత్తి కొమరు మిగుల
నేమాన్య జీవనం బెసఁగఁ దటాకంబు
ఘటియించె సేతుమార్గంబునందు
వేటి యెన్వతె గండరకోటలోన
మఱియు నిత్యాన్నదానాదిమహిమలంది
పార్వతీశుల నిత్యోత్సవము లొనర్చె
నట్టి రామామణి ధాటి నలవె పొగడ.

సీ-గీ. . . . .

అనఘ ననువొందు బ్రహ్మవిద్యాప్రవీణ
సరసతిరుమలతాతయాచార్యపాద
తోయరుహమత్తచంచరీకాయతాత్మ
పాలితాశ్రితజనుఁడు ముత్యాలుఘనుఁడు.

తే. అట్టిముత్యాలుఘనుఁడు తాఁ జెట్టఁబట్టెఁ
దనకు ననుకూల మగునట్టిధర్మపత్ని
యానలంచును మానితానూనసుగుణ
పేటి మేటివఘాటి శ్రీపోటిబోటి.

* * * *

సీ. సాహిత్యవిద్యావిశారదశారద
యౌ ముద్దుపళని నానమరు నిన్ను
గురుతరంబై తగ్గు గుణగణప్రౌఢి వే
లాయుతుం డైన వేలాయుధాఖ్య
భరతభావాభావభావజగురుఁడు నాఁ
గొమరు చెందెడుముద్దు కొమరవరుని
రూపవిభ్రమకళారూఢి నెంతయు రతీ
దేవి యనాముద్దులక్ష్మికఘాటి
బుద్ధి నల్గారు ముద్దైనముద్దయాఖ్య
దీటు లేనట్టిపద్మాక్షిలలామ
చెలిమిమీఱురామస్వామి నెనిమిఁ గాంచె
మేటిముత్యాలుపోటి వఘాటివిపలన.

సీ. చెన్నొందుమరంభ గానన్నచోనుబ్రతాప
సింహేంద్రుఁ బెంపునఁ జెందనేల

* * * *

సీ. . . . .

నీదె మఱి యుక్తి పరికింప నీదె శక్తి
నీదె నెఱపద్దు సరయఁగా నీదె ముద్దు
సరసముగఁ జేసి రాధికాసాంత్వనంబు
భక్తి హరి కిమ్ము శ్రీముద్దుపళనిబోటి.

వ. అని నియోగించిన నేనునుం బ్రబంధనిబంధనోద్యుక్తనై.

క. శ్రీకృష్ణదేవునకుఁ గరు
ణాకరచారిత్రవిలసదనుభావునకున్
గోకులజప్రియభావున
కాకృతిజితశంబరార్యహంభావునకున్.

* * * •

సీ. మునినాథ హరికథ ల్మీను నేను బొందుగా
నీనులవిందుగా వింటినందు
నందుతోఁ బుట్టి గోవిందున కత్తయై
వరగుణాకర యన వఱలు రాధ
తా నెత్తి పెంచఁగాఁ దగుఁ బ్రాపతి మీఁద
వడి నేఁట బలుకారుబారు చేసి
గోపాలదేవుతోఁ గోపించె నపు డెట్లు
దక్షిణనాయకాధ్యక్షుఁ డైన

దే. కీసూనుఁ డానారితీరు తీర
తీరుగా నేలె నని యింపు దేఱనటుల
నాసతీవర్య బహుసావధానమతిని
విని కృతార్థుఁడ నయ్యెద విమలహృదయ.

End:

శా. శ్రీలక్ష్మీముఖపద్మషట్పద తనుశ్రీరమ్యనీలాంబుదా
లీలామానుషవిగ్రహ ప్రమద లేలీహానశయ్యాస్పదా
కాళిందీతటకేళికోవిద మహాకంసాదిదుష్టాంతదా
కాళీయోరగరత్నరంజితపదా కౌంతేయధైర్యప్రదా.

క. సారగదాధారసదా
చారసదాతనవినూత్న చారుతరోద్య
న్నారకదాకారయుతా
ధీరనుతాపారచరిత ధిక్కృతదురితా.

మత్తకోకిల.——నాగషాంకననాగదాలకనాగఫాలకవాహనా
వాగధీశ్వరవాగహీశ్వరవాగనశ్వరగాహనా
యోగచారణయోగధారణయోగకారణసాహనా
భోగిశోషణభోగినీషణభోగిభూషణమోహనా.

Colophon:

గద్య. ఇది శ్రీచిన్నికృష్ణకరుణాకటాక్షవీక్షణక్షణ ప్రవర్ధమానానూన శృంగారరసప్రధాన సంగీతసాహిత్య భరతశాస్త్రాదివిద్యాపారంగ శ్రీమత్తిరుమలతాతయాచార్యపదారవిందమిళిందాయమాన చోళసింహాసనాధ్యక్ష ప్రతాపసింహ మహారాజబహూకృతానేక చామీకరాంబరాభరణ ముత్యాలుగర్భశుక్తిముక్తాయమాన ముద్దుపళనిప్రణీతం బైనరాధికాసాంత్వనం బను మహాప్రబంధంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

సమగ్రము. నాల్గాశ్వాసములు. వ్రాత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఈ శృంగార ప్రబంధమున శ్రీకృష్ణుడు కుపిత యగు రాధికాదేవిననునయించి శృంగారవిహారములం దేలుకథ వర్ణింపఁబడినది. కర్త "ముత్యాలు" అను నామాంతరముగల ముద్దుపళని. వేశ్య. తిరుమల తాతాచార్యవంశజుం డగు వీరరాఘవదేశికుని శిష్యురాలు. చోళదేశాధీశుం డగు ప్రతాపసింహమహారాజుచే ననేకవస్త్రభూషణాదులను బహుమతిగాఁ బడసెనట. ఈ గ్రంథకర్త్రిని గుఱించి ఆర్. నె 221-C చూడనగును.

No. 708. రాధికాసాంత్వనము.

RĀDHIKĀSĀNTVANAMU.

Pages, 2?5. Lines, 17 on a page. Mode of writing, good but faulty.

Variations in reading are noted. English notes written by Mr. C. P. Brown are found here and there throughout the MS.

Begins on fol. 156*a* of the MS. described under No. 351 ante.

Complete.

Same work as the above.

The following is the note of Mr. C. P. Brown written at the beginning of the work:—

* "The Radhica Swantanam"
or
The melting Soul of Radhica (or Ila)
Adopted Daughter of Radha,
favourite mistress of Crishna.

An amatory poem written by Palani; a dancing girl, mistress to the Raja of [Tanjore] named , Vira, Pratāpa Simha.

* The name of the work is "Radhikasantvanamu" and not "Radhikasvantanamu." The title adopted by Mr. Brown is wrong.

This poem is exbessively rare. I at last obtained three manuscripts all imperfect but luckily deficient in different places; and from third Vencat Narsu under my directions formed this complete edition.

It does not seem probable that the lady herself composed the whole poem; parts of which display much learning. Her name and the other names she introduces as her relations appear to be Mahratta; utterly different from Telugu appellations. Her tutor, Viraraghavachari, probably assisted her; but the composition in other parts evinces a female hand; and it may be observed that she uses only the changing metres those being the easiest to compose in. She also uses the easiest and loosest rhymes such as అఖండయతి and వబయోరభేదయతి, etc."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పు లున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు. పాఠాంతరము లెక్కింపఁబడినవి. బ్రౌనుదొరవారాంగ్లటిప్పణి నందందుఁ బంతులనడుమ వ్రాసియున్నారు.

పూర్వము వోలె.

బ్రౌనుదొరవారు గ్రంథముఖపత్రమున నాంగ్లభాషయందుఁ జిన్న యుపోద్ఘాతమును వ్రాసియున్నారు.

No. 709. రాధికాసాంత్వనము.

RĀDHIKĀSĀNTVANAMU.

Substance, paper. Size, 8 × 6¼ inches. Pages, 236. Lines, 17 on a page. Mode of writing, good but contains mistakes. Condition, good. Appearance, old. Variations in reading and Brown's English remarks are noted throughout.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. పాఠాంతరములు బంతులనడుమ నెక్కింపఁబడినవి. మే॥ బ్రౌనుదొరవారి యాంగ్లటిప్పణి యక్కడక్కడ చూపట్టుచున్నది.

పూర్వము వోలె.

No. 710. రాధికాసాంత్వనము.

RĀDHIKĀSĀNTVANAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1¼ inches. Pages, 30. Lines, 7 on a page. Mode of writing, fair but faulty. Condition, much injured. Appearance, very old.

Contains the first three Āśvāsas without the preface.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక తప్పఁదక్కిన తొలిమూఁడాశ్వాసములు గలవు. వ్రాఁత యొకతరబడిగానున్నది. తప్పు లున్నవి. శైథిల్యమత్యధికము. గ్రంథపాతము కలదు. ప్రాచీనము.

పూర్వము వోలె.

No. 711. రాధికాసాంత్వనము, సటీకము.

RĀDHIKĀSĀNTVANAMU WITH COMMENTARY.

Substance, paper. Size, 12⅜ × 8 inches. Pages, 386. Lines, 23 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old. This was copied from the MS. described under the next two numbers.

Complete.

The text is the same as that described above. The name of the author of this brief commentary which is written in colloquial Telugu is not given.

Beginning:

ఉ॥ శ్రీలఁ జెలంగురాధికను జెల్వరో నిన్నిల రూపురేఖలన్
బోలుదురే పడంతు లన మోహపుటాలిని నిప్పుడన్నెదో
వాళిని నన్నుఁగూర్చి యనియన్గినయచ్చెలిఁ గౌఁగిలించుగో
పాలునిఁ జిన్నికృష్ణునిఁ గృపాళునిఁ గొల్తు నభీష్టసిద్ధికిన్.

టీక. ఇళాఅనఁగా । ఓయిళాదేవి - సంపత్తులచేతను ప్రకాశిస్తూవుండే । అటువంటిరాధికనున్నూ । నిన్నున్నూ । చక్రాదిసముయొక్క రేఖలచేతను । యేపడంతులు - అనఁగా యెటువంటిస్త్రీలయినా । సమానము అవుదురే - పోలరు అనిభావము । అన - అనఁగా । యీ ప్రకారము కృష్ణస్వామిపలికితే । యిప్పుడువాళిని - అనఁగా - కేళీవిలాసము

చేతను । నన్నుగురించి - మోహపుటాలిని - అనఁగా నీవు మోహించినషువంటి - రాధను స్తోత్రం చేస్తూవున్నావో అని । అలిగిన అచ్చెలి - అనఁగా - కోపం చేసినటువంటి ఆయిళను । ఆలింగనము చేసుకొన్నషువంటిన్నీ । గోవులను కాసినషువంటిన్ని । దయగలిగినటువంటిన్ని చిన్ని కృష్ణుని । అనఁగా । బాలకృష్ణస్వామిని । మిక్కిలి కోరికలయొక్క ప్రాప్తికొరకు సేవిస్తూవున్నాను.

End:

మత్తకోకిల॥ నాగపాలక నాగదాలక నాగఫాలకవాహనా
వాగధీశ్వర వాగహీశ్వర వాగనశ్వరగాహనా
యోగచారణ యోగధారణ యోగకారణసాహనా
భోగిశోషణ భోగినీషణ భోగిభూషణమోహనా.

టీక. గజేంద్రునిరక్షించినవాఁడా । నాగదాలక - అ. సర్పరూపముగానున్న అఘాసురుని భేదించినవాఁడా । పాములనుగోస్తే గరుత్మంతుండే వాహనముగా గలవాఁడా సరస్వతికి అధిపతి అయినబ్రహ్మయొక్కానున్నూ సరస్వతియొక్కానున్నూ । సర్పములకుదొరయయిన శేషునిఁయొక్కానున్నూ । వాక్కులయందు । అక్షయమైన । ప్రవేశముగలవాఁడా । యోగమునందు సంచారముగలవాఁడా । భోగిశోషణ। అ॥ కాళియాహినికృశింప జేసినవాఁడా । భోగినీషణ । అ॥ మోహించిన స్త్రీలయందు । ఇచ్ఛగలవాఁడా । పాములుసొమ్ములుగా గలిగిన । శివుని మోహింపఁజేసినవాఁడా.

Colophon:

ఇది శ్రీ చిన్నికృష్ణ . . . . . రాధికాసాంత్వనంబను మహా ప్రబంధంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము సంపూర్ణము.

ప్రథమాశ్వాసాంతమున నుండు పైగద్యయొక్క టీక.

టీక. ఇది । శ్రీబాలకృష్ణునియొక్క । దయాసంబంధమైనషువంటి। క్రేగంటిచూపులచేతను । ప్రతిక్షణమందున్నూ । వృద్ధినిబొందుతూనుండే అషువంటిన్నీ । శృంగారరసమే ముఖ్యముగా గలిగినషువంటి । సంగీతమనేటిన్నీ । సాహిత్యమనేటిన్నీ । భరతమనేటిన్నీ । శాస్త్రములు మొదలైనషువంటి । చదువులయొక్క । తుదనుపొందినషువంటిన్నీ । శ్రీతిరుమలతాతయాచార్యులయొక్క పాదములనే తామరలకు । తుమ్మెదవంటి మనస్సుగలిగినషువంటిన్ని । చోళసింహాసనాధ్యక్ష । అ । చోళదే

శముయొక్క సామ్రాజ్యసింహాసనమునకు । అధిపతి । అయినటువంటి ప్రతాపసింహుఁడనే । మహారాజుచేతను బహుమానముచేయఁబడినటువంటి । అమితమైనటువంటి బంగారు వికారములైనటువంటి వస్త్రములున్నూ । సొమ్ములున్నూ । కలిగినటువంటిన్నీ ముత్యాలు అనే నర్తకునియొక్క కడుపు । అనే । స్వాతిచిప్పకు । ముత్యమువంటి ముద్దుపళనిచేతను చెప్పఁబడినటువంటి । రాధికాసాంత్వన మనే । మహాగ్రంథమునందు . . . ఆశ్వాసము.

(వి-వి).—

సమగ్రము. వ్రాఁత యందముగానున్నది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

మూలము పూర్వోక్తమయినదే. ఇందలివ్యాఖ్యానమును రచియించినవారెవరో తెలియదు. ఈ వ్యాఖ్య విరివియైనది కాదు. వాడుక భాషను వ్రాయఁబడినది.

No. **712.** రాధికాసాంత్వనము, సటీకము.

RĀDHIKĀSĀNTVANAMU WITH MEANING.

Substance, paper. Size, 12 × 7⅜ inches. Pages, 321. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect, written only on one side of the paper. Condition, much injured and worm-eaten. Appearance, old. Mr. Brown's remarks in English are noted here and there on blank pages.

Contains the first and the second Āśvāsas.

Same work as the above. The following note, apparently in Mr. Brown's hand, is found on the fly-leaf of the MS.

The Ila Deviyam or
Rādhica sāntwanam
With commentary.

"This is the rough copy from which a fair copy has been taken."

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమ ద్వితీయాశ్వాసములు మాత్రము. వ్రాఁత యంత యందమయినది కాదు. తప్పులున్నవి. శైథిల్యమత్యధికము గ్రంథపాతము లేదు.

ఇది పూర్వవర్ణితగ్రంథముయొక్క మాతృక.

No. 713. రాధికాసాంత్వనము సటీకము.

RĀDHIKĀSĀNTAVNAMU WITH MEANING.

Substance, paper. Size, $11\frac{1}{4} \times 7$ inches. Pages, 297. Lines, 20 on a page. Mode of writing, fair but incorrect, written only on one side of the paper. Condition, much injured and worm-eaten. Appearance, old.

Mr. Brown's remarks in English are found here and there on the blank sides. Contains the third and the fourth Āśvāsas.

The MSS. described under this and the previous number (712 and 713) form one complete edition.

Same work as that described under No. 711 ante.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయ చతుర్థాశ్వాసములు మాత్రము. వ్రాఁత యొక తరఁబడిగా నున్నది. తప్పులుగలవు. శైథిల్య మనల్పము. గ్రంథపాతము లేదు.

ఇదియుఁ బూర్వోక్తగ్రంథమునుగలసి యొక సమగ్రగ్రంథమగును. నె 711 రున వర్ణించిన గ్రంథమున కీ రెండును మాతృకలు.

No. 714. రామాభ్యుదయము.

RĀMĀBHYUDAYAMU.

Substance, paper. Size, $12\frac{3}{4} \times 7\frac{7}{8}$ inches. Pages, 397. Lines, 21 or 22 on a page. Mode of writing, good but not quite correct. Appearance, old. A list of contents of the work is found in 14 pages at the end of the MS.

Complete in eight Āśvāsas.

This is a classical Prabandha describing the story of the Rāmāyaṇa composed by Ayyalurāju Rāmabhadra Kavi, son of Akkāyāmatya, grandson of Parvata and the great grand son of Tippayamantri, who is said to be the author of the Oṇṭimiṭṭaraghuvīra śataka. The author is a disciple of Mummaḍi Varadācārya. This work was dedicated to Gobbūri Narasarāja, who was a ruler of Kandanōlu, Cinakotla, Dharmavaramu, etc., and who was the son of Obamāmba and Timmarāja and a nephew and son-in-law of Aḷiya Rāmarāja (the son-in-law of Kṛṣṇadēvarāya). This Gobbūri family is said to have belonged to the dynasty of Kalikālacōḍa. The following Brown's note appears at the end of the work:—

"This new edition was completed in September 1850. C. P. Brown.

Beginning :

శా॥ శ్రీరామాకుచహారనాయకమణిశ్రీఁ జేయుసాకారశ్యం
గాగం బైతగుమచ్చ వక్షమున భూకాంత (తా) స్థితిం దెల్ప సౌ
ఖ్యారూఢి న్విలసిల్లువేంకటనగాధ్యక్షుండు శిక్షించు గో
బ్బూరిలిక్ష్మనృపాలసింహు నరసింహార్యాశచూడామణిన్.

*　*　*　*

తే. శబ్దశాసనసుకవి కంజలి యొనర్చి
యభయకవిమిత్రునకు హస్తయుగళి మోడ్చి
శంభుదాస హుళక్కి భాస్కరులఁ దలఁచి
యాంధ్రవాల్మీకి గవతికర్త నభినుతించి.

క. పరవస్తువంశరత్నా
కరకౌస్తుభసుప్రభావఖని నయనారుం
బరమగురుఁ దలఁతు మమ్మడి
వరదాచార్యాంఘ్రివనజవందారుఁడ నై.

వ. ఇట్లు . . . ఏ నొకరామహా ప్రబంధ నిర్మాణంబునకుఁ బ్రా
రంభించియున్న సమయంబున . . హత్తుమువ్వరగండండును
. . . కాశ్యపగోత్ర పవిత్రుండును . . . సరస
సభాజన కృతసభాజనభోజనపల్లి నారాయణాచార్య కైంకర్యపరా
యణుండును తాటకా నారాయణుం డును . . . అగు
గోబ్బురి నృసింహుం డొకరానాఁడు . . . పేరోలగంబుండి
. . . యిట్లనియె.

చ. క్షితిపతి యెవ్వఁ డైన నగుఁ గీర్తిప్రతాపుల (బు) పుణ్యకోటికిం
గృతిపతి యైనవాఁడె కృతకృత్యుఁడు గాన నొనర్పు సప్తసం
తతులకు నెక్కుడంద్రు కృతి దాశరథీకథాసుధాచమ
త్కృతకృతి రామభద్ర చెలికింజలికొల్పు భవత్కవిత్వముల్.

వ. అని బహూకరించి కర్పూరతాంబూల జాంబూనదాభరణ ప్రత్యగ్ర
చీనిచీనాంబరంబు లొసంగిన నేనును . . . . .
రచియింపంబూనితి తదీయ వంశావతారం బెట్టిదనిన.

*　*　*　*

క. ఆరఘుపతివంశసుధా
నీరధిక(గరికాలచోళనృపచంద్రుఁడు దు
ర్వారశరధిన్నవిమతా
కారుఁ డుదారుఁడు జనించెఁ గలియుగవేళన్.

ఉ. ఆకరికాలచోళవిభు నన్వయసంభవు లైరి యాత్మర
క్షాకుశలుండు భూపతిశిఖామణి భూపతిరాజు గంగరా
జాకృతపుణ్యశేఖరుల కాశ్రితలోకశరణ్యతేజముల్
గైకొన ధర్మమూర్తులకుఁ గల్గగ నేర్తురె సాటివారిలోన్.

* * * *

క. ఆభూపతిరాజేంద్రుఁడు
ప్రాభవవిభవేంద్రుఁ గొండపార్థివచంద్రున్
భూభరణరక్షనిజబా
హాభాసురబలపరాక్రమాఢ్యులఁ గనియెన్.

* * * *

క. అవ్విభుఁడు గాంచె రూపునఁ
గ్రొవ్విరివిలుకాని ధన్యుఁగులమూర్ధన్యున్
జివ్వలను గెల్పుసిరిఁ గను
కవ్వడి నగుకొబ్బ(?)వేంద్రుఁ గరుణోపేంద్రున్.

తే. అతనితనయుండు నిత్యపాలితరయ(నయు?)ండు
వైభవము గాంచె సకలగుణాభిరాముఁ
డౌబళా యని తను రాజు లభినుతింప
నౌబళాధిపుఁ డలరె విఖ్యాతమహిమ.

* * * *

ఉ. ఆరమణీయకీర్తి యగునౌబళరాజకుమారుఁ డోబరా
జౌర విలాసబోధ ధనురాగమసత్త్వసమృద్ధి బల్మి న
మ్మారు సనత్కుమారునిఁ గుమారు సమీరుని మీఱుఁ గేరు వే
మాఱు నదల్చుఁగోల్చునృపమాత్రుఁ డెయాసుచరిత్రుఁ డెన్నఁగన్.

ఉ. ఆనయశాలి గొబ్బురికులాగ్రణి యోబమహీవిభుండు ధా
త్రీనుతరామరాజు పెదతిమ్మనృపాలుని ముద్దుపట్టి యం(నం)
భోనిధిరాజకన్య సరిఁబోలినపుణ్యచరిత్ర భూమరు
ద్దీనకుటుంబపోషణవిధేయను గొండమదేవిఁ బెండ్లి యై.

ఉ. ఆసతియందు నోబవసుధాధిపచంద్రుఁడు గాంచెఁ బుత్రులన్
భూసురపాలనద్రవిణపుణ్యచరిత్రుల నోబపార్థివా
గ్రేసరు సర్వదిగ్విశదకీర్తినిధి న్నరసక్షితీశ్వరున్
భాసురనీతిభూషణుల బాంధవపోషణులం గృతార్థులన్.

క. వెండియు నోబళక్షితిపతి
కొండదేవేరియందు రిపుభయదబలో
ద్దండభుజదండుఁగనియెం
గొండనృపా. . . . . .

* * * *

మ. అలయోబక్షితిభర్తకో నేటిసిరంగాధీశపుత్రీమణిన్
గులశీలంబును సత్యమున్ సుకృతమున్ గోత్రా సురత్రాణని
ర్మలధర్మంబును గల్గుశ్రీతిరుమలాంబం బెండ్లియై కాంచెఁ బు
త్రుల వర్ధిష్ణుచరిత్రులన్ సమరశత్రుక్షోణిభృజ్జైత్రులన్.

సీ. శ్రీపరాంకుశగురుశ్రీమత్కృపాలబ్ధ
శాశ్వతైశ్వర్యుఁడే జనవిభుండు
వేంకటగిరిసత్యవీటికాముఖదుర్గ
రాజ్యధౌరేయుఁడే రాజమౌళి
జారచోరవ్యథావారకాజ్ఞాచక్ర
పాలనాప్రౌఢుఁడే పార్థివుండు
సంతతభగవదాచార్యభాగవతాంఘ్రి
కైంకర్యశాలి యేకలుషహర్త
యతఁడు నిరవధికధ్యానసతతభజన
నామకీర్తనహర్షితరామచంద్రుఁ
డొప్పుసౌభ్రాత్రమైత్రిసముజ్జ్వలాత్ముఁ
డోబభూమండలేశ్వరుం డురుబలుండు.

. . . .

ఉ. ఆనరసక్షితీంద్రుఁడుమహామహుఁడాకులశేఖరాఖ్యుఁడా
కోనేటికొండరాజమణికూతురు తిమ్మమదేవిఁ బెండ్లియై
దానపరాక్రమోన్నతుల ధన్యులఁ బుత్రులఁ గాంచె విష్ణుసే
వానయధైర్యశౌర్యముల వర్ధిలువంశపవిత్రులన్ మహిన్.

* * * *

ఉ॥ ఆకులశైలకీర్తి యగునాతనిసోదరుఁ డైనదానదీ
క్షాకలనారకనందనుఁ డఖండితశౌర్యుఁడు మించె గంగరా
జాకరుణాధురంధరున కాత్మజుఁడై పొగడొందె దిమ్మరా
జాకులకర్తకుం దనయుఁ డయ్యెను గొండనృపాలుఁ డున్నతిన్.

శా. ఆగోజన్యునియందు నేవు రుదయంబై రిద్ధసత్యవ్రతో
దారు ల్తిమ్మవిభుండు వెంగళధరాధారాగ్రగణ్యుండు గో
బ్బూరిక్ష్మావరచంద్రుఁడున్ దిరుమలాఖ్యుండౌబళేశుండుమం
దారక్ష్మారుహపంచకంబు గలశోదన్వంతునందు న్వలెన్.

*　　*　　*　　*

చ. అలయనఘుండు వెంగళధరాధిపచంద్రుఁ డుదాత్తధీరతా
కులగిరి రామరాజు పెదకొండనృపాలునికన్యకామణిం
గులసతిగా వరించెఁ దగ గోపమదేవిని దత్కుమారుఁ డు
జ్జ్వలజయశాలి చిన్ననరసక్షితిపాలకమౌళి రాజిలున్.

*　　*　　*　　*

క. వెంగళవిభుసంతతి యి
భ్భంగిన్ భాసిల్లె నానృపతితమ్ముఁడు భ
వ్యాంగుఁడు గోబ్బూరయ్యప
తంగకులోత్తంస మతినిఁ దరమే పొగడన్.

*　　*　　*　　*

ఉ. భావుకకీర్తి గోబ్బురినృపాలకుమారులుధన్యులామర
గ్రావనిభుండు గొండయ ధరావరశేఖరుఁడున్ సముల్లస
ద్ధీవిజితాహినాయకుఁడు తిమ్మమహీపతి చిన్నరంగపృ
థ్వీవరుఁ డోబపార్థివుఁడు వేంకటరాజును దిమ్మధీరుఁడున్.

తే. ధరణి గోబ్బూరిరాజుసంతాన మిట్లు
చిగురుఁగొమ్మకుఁ జేవ యై చెలఁగె నతని
యనుజమణి యైనతిరుమలమనుజవిభుని
శుభచరిత్రంబుఁ బొగడ శేషునకుఁ దరమె.

*　　*　　*　　*

తే. ధీరుఁ డమ్మేటి గోబ్బూరితిరుమలయ్య
రమణఁ గోనేటిపినకొండరాజతనయ
రంగమాంబ వరించె వారాశితనయ
నబ్జనాభుండువలె హర్ష మావహిల్ల.

క. ఆరంగాంబకుఁ దిరుమల
శౌరికి సుతు లైరి కొండజనపతిరంగ
క్ష్మారమణగ్రామణి క
స్తూరీరంగక్షితీశచూడామణియున్.

*　　*　　*　　*

వ. తదనుజుండు.

* * * *

ఉ. కోనేటిచిన్నతిమ్మనృపకుంజరునాత్మజ వెంగళాంబికం
బ్రాననఁ బెండ్లి యై కనియె నౌబళభూవిభుఁ డౌబళేశ్వరున్
ధీనిధిఁ గొండభూవిభునిఁ దిమ్మనృపు న్నరసేంద్రు ఖడ్గధా
రానిహతాహితప్రకరు రామధరావరు లక్ష్మణాధిపున్.

వ. ఏతత్కుమారాగ్రజుండు.

ఉ. అల్లుఁడు రామరాజునకుఁ గుటల్లుడు గొబ్బురియౌబళేశుఁ డా
హల్లకవైరిఁ గన్నఘనునల్లుఁడు పోషణబుద్ధి గట్టురా
జల్లుఁడు వింటినేర్పున సమంచితరూపమునందుఁ జందమా
మల్లుఁడు దేవకీరమణునల్లుడు శత్రుసమిజ్జయంబులన్.

క. ఈరీతి నౌబళేశమ
హీరమణునివంశ మడరె నిందఱిలోనన్
ధీరుఁడు సర్వజ్యేష్ఠుఁడు
దారుఁడు గొబ్బూరితిమ్మధరణిపుఁ డలరున్.

* * * *

క. ఆతిమ్మవిభునకును బ్ర
ఖ్యాతశ్రీ సోమ(యోబ)మాంబ యాత్మేశ్వరి యై
సీతాశాతోదరికిం
బాతి వ్రత్యప్రసిద్ధిఁ బ్రతి యై మించెన్.

వ. తన్మందగమనా మందారవల్లీ జననంబునకు రత్నాకరస్థానం బగు సోమవంశంబునకు మేటి యగునారవీటి బుక్కభూపాల సుత్రామ రామ రాజన్య మూర్ధన్య శ్రీరంగరాజప్రభావం బెట్టి దనిన.

క. శ్రీరంగరాజసుతులు ధ
రారంగకీర్తు లలియరామాధిపుఁడున్
ధీరుఁడు తిరుమలరాయఁ డు
దారుఁడు శ్రీవేంకటాద్రి ధరణీవిభుఁడున్.

* * * *

ఉ. ఆపటుకీర్తి రామవసుధాధిపచంద్రుఁడు కృష్ణరాయధా
త్రీపతిసార్వభౌమదుహితృప్రియుఁ డై వితతప్రతాపసం
తాపితశత్రుఁ డై యలసదాశివరాయనిరంతరాయ వి
ద్యాపురరాజ్యలక్ష్మికినిదానము తా నయి మించె నెంతయున్.

శా. రామక్షోణివిభుండు కృష్ణమనుజేంద్రగ్రామణిన్ భీమసం
గ్రామేంద్రాత్మజుఁ బెద్దతిమ్మవిభునిన్ రామారితిమ్మాధిపున్
శ్రీమంతుం జినకొండభూవరవరున్ శ్రీరంగరాజన్యసు
త్రాముం గాంచెఁ గుమారరత్నములమందారోపమోదారులన్.

వ. అందు.

సీ. . . . .

కప్పము ల్గొనియె నేఘనుఁడు కేరళచోళ
పాండ్యలాటాంగభూపతులచేత

. . . .

అతఁ డభయదానసంరక్షితాజిరంగ
భీతభూతలనేత వాగ్ధాతధాత
యసమసమరప్రచండబాహార్గళుండు
రమ్యగుణశాలి పెదతిమ్మరాజమౌళి.

* * * *

మ. పినకొండక్షితినాథుఁ డెన్నఁదగుగాంభీర్యాంబురాశిం గరా
సినికృత్తప్రతివీరబాహుజవమున్ శీతాంశుబింబాననా
జనపుంద్రేక్షుశరాసనున్ యవనపాంచాలాంగనేపాళభూ
పనికాయార్పితదర్పితద్విపమదాంభఃపంకిలప్రాంగణున్.

* * * *

వ. ఏతాదృశకుమారజనకుండై రామరాజశేఖరుం డలరుఁ దదను
(జా?)ండు.

* * * *

క. కృపగలతిరుమలరాయా
ధిపుఁ డలరఘునాథభూపతిన్ శ్రీరంగా
ధిపుఁ రామధరణిపు రిపు
ద్విపకేసరి వేంకటాఖ్యవిభునిం గనియెన్.

* * * *

వ. ఇట్టి పుత్రసంతానంబు గాంచి తిరుమలరాయశేఖరుండు రా
జిల్లుఁదదవరజుండు.

* * * *

క. ఆవేంకటాద్రివిభునకు
గ్రావాధిపధైర్యనిధికిఁ గలిగిరి రంగ

త్స్నావరమణియును దురితత
మోవిధుఁడగు రామరాజు మొదలగుతనయుల్.

* * * *

వ. ఏతాదృశతనూజరత్నంబులం గాంచి వేంకటాద్రిరాజమూర్ధన్యుం డుమించెనంత.

క. ఆరామరాజు తిరుమల
శౌరియు శ్రీవేంకటాద్రిజనపతి ముగురున్
గారాపుం దోఁబుట్టువు
లై రాజిల సాధ్వి యోబమాంబ దనర్చున్.

మ. ప్రభురత్నం బగుతిమ్మభూవిభుతపఃప్రారబ్ధపుణ్యోదయం
బభిరామాకృతి నొందెనాకొఱ యనఁగా నాయోబమాబ్జాననా
శుభగర్భాబ్ధిజనించి రానరసరాజున్ జగ్గభూభర్త కౌ
స్తుభచింతామణులున్న లెన్ సహజతేజోదానధౌరేయులై.

చ. ఇరవుగ వేంకటాద్రిమనుజేంద్రుభుజంబులప్రాపుదాపునన్
నరసవసుంధరావలయనాథుఁడు జగ్గనృపాలచంద్రుఁడున్
హరి కిరుగేలుదామరలయందును జక్రముఁ పాంచజన్యమున్
దొరయుగతిం బ్రతాపవరదుర్జయకీర్తులు గాంచిరున్నతిన్.

* * * *

చ. సమరకిరీటి జగ్గనృపచంద్రుఁడు సాంద్రతరప్రభావమం
జిమఁ దగునోర్వకంటినరసింహనృపాలవరేణ్యపుత్రి నో
బమను వరించి యందుఁ గులపావనులన్ గిరియప్పఁ బాపభూ
రమణునిఁ గాంచెఁ బుత్రులఁ నిరంతరకీర్తిరమాకళత్రులన్.

వ. ఆజగ్గరాజాగ్రజుండునుం గృతినాయకుండును నోబమాంబాగర్భ శుక్తిముక్తాఫలంబును నగు గొబ్బూరి నారసింహరాజసింహుని ప్రభావం బెట్టిదనిన.

* * * *

చ. కోనేటి తిమ్మభూవిభునికూతురి రంగమఁ బుణ్యగొబ్బూరి
శ్రీనరసింహుఁ డాహరి సిరిన్ వలెఁ బ్రేమ వరించి కాంచె స
త్సూనులఁ బెద్దతిమ్మవిభు శూరమణిం బినతిమ్మరాజు సం
ధానిధి కృష్ణధీరు రఘునాథునిఁ బాపనృపాలు రంగపున్.

* * * *

ఉ. ఆపెదతిమ్మభూవరకులాగ్రణి కంద(న?)వోలిభర్త సం
తాపితశాత్రవుం డతనితమ్ముఁడు ధర్మయుతుండు కొండపి

టీపురదుర్గరక్షణపటిష్ఠమతిం జినతిమ్మశౌరి యా
జ్ఞాపరిపాలనప్రతిభ సంధిల రాజ్యము సేయ రంజిలున్.

* * * *

క. ఇట్టి కుమారులఁ గని చే
పట్టి జమేందిర నృసింహపార్థివుఁ డాజిన్
మట్టించె వైరిశిరములు
ఘొట్టాణకశోర ఘోరఖురపుటపటలిన్.

* * * *

సీ. ఉప్పుతోఁదొమ్మిదియును బెట్టి కృపణర
క్షణముగావించు నేగుణసముద్రుఁ
డడుగుమాత్రనె పెక్కువడుగులకిచ్చికీ
ర్తనమొందు నేపుణ్యజనవరుండు
నెలకట్టడలు చేసినిఖిలబుధత్రాణ
మొనరించు నేపురుషోత్తముండు
వర్షాశనంబులవ్వారిగా నొసఁగుయో
గ్యద్విజశ్రేణి కేఘనుఁడు కరుణ
నరుణకిరణప్రతాపుఁడే ధరణివిభుఁడు
సనయవినయప్రచారుఁడే యనఘమూర్తి
యతఁడుగొబ్బూరి తిమ్మరాజాగ్రసుతుఁడు
సరసగుణశాలి గొబ్బూరి నరసశౌరి.

* * * *

ఉ. సంగరభూమిశత్రునృపసంఘముఁగొల్చి ధృతిందదీయ స
ప్తాంగములన్ హరించి సరసాగ్రణియై నరసక్షమావిభుం
డంగమనోజ్ఞకుంతలసమన్విత మంజులలాటభూమియో
షం గదియించెఁ దాభుజభుజంగనిరంతరభోగకేళికిన్.

సీ. . . . .
పుత్రకులఁ గాంచె నిధు లుంచె బుధుల నిండ్ల
నిలిపె నల్లిండ్లు దేవళంబులు నమర్చెఁ
గావ్యపతి యయ్యె వనతటాకము లొనర్చె
నెనయెగొబ్బూరి నారసింహునకు నృపులు.

* * * *

క. ఏతాదృశగుణమణికిన్
శాతాసినివారితారిజనవరఘృణికిన్

సీతాపతిసేవాకృతి
కాతతనయవినయశుభగుణాలంకృతికిన్.

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొర్పం బూనిన రామాభ్యుదయం బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

* * * *

మ. మనువంశోత్తమమత్తవారణఘటామాద్యద్ఘటానీకని
స్వనహేలాబధిరీకృతాఖిలదిశాస్తంబేరమోదీర్ణక
ర్ణనయజ్ఞా చినకోట్లధర్మవరనానారాజ్యధౌరేయ కం
దనవోలీముఖదుర్గరక్షణచణోదగ్రప్రభావోదయా.

ప్ర. ఆ. చివర.

* * * *

క. గోబ్బూరివంశమణిహ
న్నిబ్బరగండాంక మేదినీశ్వరతిలకా
బిబ్బోకవతీమదనక
కుబ్బంధురసురభికీర్తికుసుమోత్తంసా.

* * * *

క. సతతసపాద (బరీదా) ద్వి.ఆ. చివర.
దితురుషాద్ధిపశరణ్యదివ్యాంఘ్రిసము
న్నతకర్ణాటస్థాపన
చతురాళియరామరాజ (జామాతృమణీ).

సప్తమాశ్వాసము చివర.

End:

క. గండరగండ వారిద్వే
దండకులాచలకిటీంద్రదర్వీకరరా
డ్డండనపాండిత్యసము
ద్దండమహీమండలాస్పదభుజాదండా.

Colophon:

గద్య. ఇది శ్రీమదొంటిమిట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలురాజతిప్పయమనీషిపర్వతాభిధానపౌత్రాకరయామాత్యపుత్ర పరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాంతమర్మ ముమ్మిడివరదాచార్యకటాక్షవీక్షాపాత్రహృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతం బైనరామాభ్యుదయం బనుమహాప్రబంధంబునందు సర్వంబునష్టమాశ్వాసము.

(బి-బి.)—

సమగ్రము. ఎనిమిదాశ్వాసములు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేక పోలేదు. శైథిల్య గ్రంథపాతములు లేవు. చివఱ 14 పేజీలలో నీగ్రంథము యొక్క విషయవివరణసూచిక కలదు.

ఇందు రామాయణకథ ప్రౌఢప్రబంధరూపమున వర్ణింపఁబడినది. కర్త అయ్యలరాజు రామభద్రకవి. ఒంటిమెట్ట రఘువీరశతక కర్త యగు తిప్పయమనీషి. యీతనికి ముత్తాతయో పెత్తాతయో యగును. ఈతఁడు పర్వతుని మనుమఁడు. అక్కయామాత్యుని పుత్త్రుఁడు. ముమ్మిడి వరదాచార్యుల శిష్యుఁడు. ఈగ్రంథమావిటి యళ్ళియ రామ రాజు మేనల్లుఁడును జామాతయును నగు గొబ్బూరి నరసరాజునకుఁ గృతియీఁబడినది. ఇతఁడోబమాంబా తిమ్మరాజులకుఁ బుత్త్రుఁడు. కందనోలు చినకోట్లధర్మవరము మున్నగు రాజ్యమునకధీశ్వరుఁడట. గొబ్బూరివారు కరికాలచోళనివంశమువారు.

ఈ ప్రతిని బ్రౌనుదొరవారు 1850 వ సంవత్సరము సెప్టెంబరు మాసమున వ్రాయించి ముగించినట్లు గ్రంథాంతమున నాంగ్లభాషను వ్రాసి యున్నారు.

No. 715. రామాభ్యుదయము.

RĀMĀBHYUDAYAMU.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{8}$ inches. Pages, 266. Lines, 23 on a page. Mode of writing, good but contains mistakes. Condition, good. Appearance, old. Written only on one side of the paper. Variations in reading are interlined.

Complete.

Same work as the above.

About 25 stanzas left in the prefatory portion are found at the end of the MS.

Mr. C. P. Brown's note found on the fly-leaf of the MS. is as follows:—

"This poem is much celebrated but extremely rare: for many years I never met with but one manuscript. Subsequently I procured one from the Mackenzie collection: but that is deficient—the first book is wanting as far as the end of the introduction.

గ్రంథాంతమున—

"దుంధుభినామ సం॥ జ్యేష్ఠ బ॥3॥ శు॥సరికిమాధిరాజుజగ్గరాజు రుక్మాంగదచరిత్ర సంపూర్ణంగా వ్రాసెను."

అనియున్నది.

No. **722.** రుక్మాంగదచరిత్ర.

RUKMĀṄGADACARITRA.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 230. Lines, 5 or 6 on a page. Mode of writing, fair but faulty with many omissions here and there. Condition, injured. Appearance, old.

Complete, but wants a few stanzas in the middle and end.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రమే. కాని కడపటను, నడుమకొన్నిచోట్లను లోపములు కలవు. వ్రాఁత యొక తరబడిగానున్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములున్నవి.

పూర్వము వలె.

No. **723.** రుక్మాంగదచరిత్ర.

RUKMĀṄGADACARITRA.

Substance, palm-leaf. Size, $15 \times 1\frac{1}{4}$ inches. Pages, 124. Lines, 5 on a page. Mode of writing, fair but faulty. Condition, fair. Appearance, old.

Contains the first two Āśvāsas only.

Same work as the above.

(వి-వి.)—

రెండాశ్వాసములు మాత్రము గలవు. వ్రాఁత యొకతరబడిగా నున్నది. తప్పులు గలవు శైథిల్యమించుకగలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వలె.

No. **724.** రుక్మాంగదచరిత్ర.

RUKMĀṄGADACARITRA.

Substance, palm-leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 142. Lines, 7 on a page. Mode of writing, fair but faulty. Condition, slightly injured. Appearance, old.

Contains the first four Āśvāsas only.

Same work as the above.

(వి-వి.)—

తొలి నాల్గాశ్వాసములున్నవి. వ్రాఁత యొకతరబడిగానున్నది. తప్పులున్నవి. శైథిల్యమించుకగలదు. గ్రంథపాతముగలదు.

పూర్వమువోలె.

No. 725. రుక్మాంగదచరిత్రము.

RUKMĀṄGADACARITRAMU.

Substance, palm-leaf. Size, 16½ × 7¼ inches. Pages, 255. Lines, 4 or 5 on a page. Mode of writing, fair but erroneous. Condition, fair. Appearance, old.

Complete, but without the prefatory portions.

Same work as the above. Date of transcription is given below as found at the end of the MS.

(వి-వి.)—

కృత్యవతరణిక తర్వాఁ దక్కిన దంతయుగలదు. వ్రాఁతయొకతరబడిగానున్నది. తప్పులున్నవి. శైథిల్యమంతగాఁ లేదు. గ్రంథపాతమును కానరాదు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున—

"చిత్రభానునామసంవత్సర మాఘ బహుళ ౧౦ భానువారంవరకు శ్రీరుక్మాంగద చరిత్ర సంపూర్ణంగా వ్రాసినారు." అనియున్నది.

No. 726. రుక్మాంగదచరిత్ర.

RUKMĀṄGADACARITRA.

Substance, paper. Size, 9¾ × 6½ inches. Pages, 30. Lines, 24 on a page. Mode of writing, fair and faulty. Condition, good. Appearance, old.

Contains the first Āśvāsa alone without a few stanzas in the beginning.

Same work as the above.

(వి-వి.)—

తొలియాశ్వాసము మాత్రమున్నది. అందును దొలిపద్యములు గొన్ని లేవు. వ్రాఁత తిన్ననిది. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 727. రుక్మిణీపరిణయము.

RUKMIṆĪPARIṆAYAMU.

Substance, palm-leaf. Size, 15 × 1½ inches. Pages, 142. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Condition, fair. Appearance, old.

Complete, but a few leaves are missing here and there.

A Prabandha describing the story of Śrī-Kṛṣṇa's marriage with Rukmiṇī. The author is Kūcimañci Timmakavi, who is said to have composed many other poems, such as Nīlāsundarīpariṇaya, Rasikajanamanōbhirāmamu, etc. Reference may be made to R. Nos. 59, 60 and 273(*a*) of the Triennial Catalogue of MSS., Vols. I and II, regarding the author. This work was dedicated to God Kukkuṭēśvara worshipped in the shrine at Pithapur. The author gives the date of composition of the work as Śaka 1637.

Just in the beginning of the work, there is a stanza having no connection with the work and it is also given in the Telugu extracts below.

Beginning;

ఉ. శ్రీనగజాగజాననులు చేరి నెఱిం దనమస్తకంబుపై
జానగుచందమామఁ గని చయ్యన నద్దము వెన్నముద్దయుఁ
గా నెలమిం దలంచి యది కైకొనఁ బూని కరంబు లెత్తుచో
మానక వారిముగ్ధతకు మాటికి మ్రొక్కు శివున్ భజించెదన్.

* * * *

సీ. చిన్నివెన్నెలరేఁడు చెన్నైననసికపూవు
పసిమించుపులితోలు పట్టుసాలు

* * * *

నగుచుఁ జెలువొంద భువనంబు లనుదినంబు
రమణఁ బాలించు నిన్ను నేఁ బ్రస్తుతింతు
బుధనుతవిలాస పీఠికాపురనివాస
కుముదహితకోటిసంకాశ కుక్కుటేశ!

* * * *

క. చిరతరముగ నాకేర్చిన
కరణిన్ రచియించి నీకుఁ గావ్య మొసఁగెదన్
సరగున దోషము లెల్లను
బరిహార మొనర్చి దయను బాలింపు మజా!

* * * *

End:

ఉ. ఆరయ శాలివాహనశకాబ్దము లద్రిగుణాంగచంద్రులన్
బేరగు మన్మథాబ్దమునఁ బ్రేమఁ బ్రబంధ మొనర్చి మీ కిటుల్
చేరికతో సమర్పణము చేసితి నీకృతి యాతమిస్రను
త్రైరవమిత్ర తారకముగా భువిఁ జెల్వుగఁగాత శంకరా!

* * * *

మాలిని. కలుషఘనసమీరా! కామగర్వాపహారా!
విలసితగుణసారా! వేదమార్గప్రచారా!
బలవదహితదూరా! పన్నగాధీశహారా!
వలయితమునివారా! వంచితాశేషశూరా!

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వరవరప్రసాదలబ్ధ విద్యాసామ్రాజ్యధురంధర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయప్రణీతంబైన రుక్మిణీపరిణయం బను శృంగారప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. అయిదాశ్వాసములు. వ్రాఁతయంత మంచిది కాదు. తప్పులు లేక పోలేదు. శైథిల్యగ్రంథపాతము లించుక కలవు. అచ్చటచ్చట కొన్ని పత్రములు కానరావు.

ఇందు శ్రీకృష్ణమూర్తి రుక్మిణీవివాహ మనుకథ వర్ణింపఁబడినది. కర్త కూచిమంచితిమ్మకవి. దీని నీతఁడు పీఠికాపురియందలికుక్కుటేశ్వరస్వామి కంకితమిచ్చెను. ఈకవినిగూర్చి ఆర్. నె 59, 60, 273 (a) రులు చూచునది. నీలాసుందరీపరిణయ, రసికజనమనోభిరామాదులు నె కృతు లీతనియితరకృతులు. ఈగ్రంథము శా.శ. 1637 న రచియింపఁబడినట్లు కవి చెప్పికొనియెను. గ్రంథాది నీక్రింది పద్య మెందును గలియని దొకటికలదు.

" ఉ. శ్రీదేవీపతిమూర్తినిర్జరగణశ్రేణీకిరీటాగ్రర
త్నోద్దీర్ణాంశుపచారవిందునిగమస్తోమార్థసంసేవ్యవి
చ్ఛేదుం గౌరవవంశవర్ధనునుతజీమూతవర్ణాంగున
వ్వేదవ్యాసమునీంద్రుఁ గొల్తునుజగద్విద్వజ్జనశ్రేష్ఠునిన్ " ?

No. 28. రుక్మిణీపరిణయము.

RUKMIṆĪPARIṆAYAMU.

Substance, palm-leaf. Size, 17½ × 1½ inches. Pages, 58. Lines, 7 on a page. Mode of writing, bad and incorrect. Condition, much injured. Appearance, old. Many leaves are broken.

Contains the first two Āśvāsas, but without the beginning.

Same work as the above.

(వి-వి.)—

మొదటియాశ్వాసము మొదటఁ గొన్నిపద్యములుగాక తక్కిన భాగమును, రెండవయాశ్వాసమంతయును గలదు. వ్రాఁత మంచిదికాదు. తప్పులు పెక్కులు. శైథిల్య మత్యధికము. గ్రంథపాతముఁ గలదు.

పూర్వమువోలె.

No. 729. లంకావిజయము.

LAṄKĀVIJAYAMU.

Substance, paper. Size, 11¾ × 7 inches. Pages, 54. Lines, 22 on a page. Mode of writing, fair but full of mistakes. Written only on one side of the paper. Condition, injured. Appearance, old. Variations in reading are interlined.

Begins on fol. 303(*b*). The other works herin are Sukumarīpariṇayamu 1(*b*), Sunandāpariṇayamu 170(*a*).

Complete.

This is the same work as the one described under R. No. 79(*a*) of the Tri. Cat. of MSS., Vol I. The work was dedicated to God Gōpāla worshipped in the shrine at Kuyyeru. Fuller extracts are given below.

Beginning :

శా. శ్రీలక్ష్మీస్తనకుంకుమాంక మొకొ నాఁ జెల్వై యెదం గౌస్తుభం
బోలింగాల దయారసంబు రిలిపై కుప్పొంగె నా నెమ్మెయిన్
మేలౌ గంధపుఁబూఁత యొప్పఁ దగు లక్ష్మీజాని కుయ్యేటిగో
పాలుం డైహికసౌఖ్యముం బరము. శుంభల్లీల మాకీవుతన్.

*　　*　　*　　*

సీ. ఆర్యవర్యుని నన్నపార్యుని రమ్యయ
శోరాజిఁ దిక్కనసోమయాజి
రమణీయసుగుణాభిరాము నాచనసోము
రసికత్వసాంద్రు నెఱ్ఱనకవీంద్రు

సకలకవినుతయశస్కరు భాస్కరు
గీతగుణసమాజుఁ బోతరాజు
భూనుతవాక్యభాషానాథు శ్రీనాథుఁ
బృథుకుకవిస్వాంతభీము భీము
సూక్తిచాతుర్యుఁ బింగళిసూరనార్యుఁ
శ్రీత బుధముఖ్యు నలసాని పెద్దనాఖ్యు
నాంధ్రభాషావిశారదు లైనయట్టి
సకలసత్కవివర్యులసన్నుతింతు.

వ. అని . . . యేనొక్క ప్రబంధంబు నవరస భావార్థలక్షణానుబంధంబుగా రచియింప నుద్యోగించియున్న సమయంబున.

సీ. పాత్రభారద్వాజగోత్రుఁ డాపస్తంబ
మునిసూత్రుఁ డగుపిండిప్రోలు రామ
కృష్ణమంత్రికి శాంకరీసాధ్వికిని బెద్ద
పట్టి శ్రీతిమ్మయ పద్మనాభ
వేంకటాచలరామవిభుల కగ్రభ్రాత
కీర్తి సీతారామకృతికి లక్ష్మీ
యను సతికిఁ దనూజ యగురాజమకుఁ బతి
ప్రథితుఁ డౌతిరుపన్న రామకృష్ణ
నాము లక్ష్మణాఖ్యుని నను రాముఁ గన్న
తండ్రి గోపాలమంత్రి సన్మతివిశేష
దేవతామంత్రి ద్యుతిభాసి త్రిదివవాసి
కరుణ నొకనాఁడు నాకలఁ గాననయ్యె.

క. అటు గనుపించిన నేను
త్కటసంతోషమున లేచి తత్పదములకున్
బటుభక్తి మ్రొక్కుచు నిటల
ఘటితాంజలి నైన నన్నుఁ గని యిట్లనియెన్.

సీ. అరె వట్టం బన్న యూర నందెడురావు
బుచ్చయ్య నరసమా పుత్రకుండు
దిమ్మన్నరావన ధర్మరాయం డన
నిరుపేళ్లతోడుత నెసఁగువెలమ

యరయ భద్రయ్యా జగ్గయ్యా తమ్మయ్యా బా
పయ్యా లన్నలుగురి కగ్రజుండు
పుత్రాదిసంపత్తిఁ బొసఁగునతఁడు మన
కుమ్మేరు ప్రీతితో గుత్తచేసి
నీదులంకమాన్యము బల్మినిన్ హరించెఁ
గానఁ దత్ప్రాప్తికై రామకథయును మన
కథయు జతగాఁగ నర్థంబు ఘటనపఱచి
కృతిరచించి గోపాలున కిమ్ము తనయ.

క. మనకుమ్మేరున నెలమిన్
బెనఁగొనుగోపాలమూర్తిపేరనె సుమ్మీ
మును నాపేరిడియెను మ
జ్జనకుం డటుగాన నతఁడు దైవము మనకున్.

* * * *

క. అనిపలికి యమ్మహాత్ముఁడు
చన నేమేలుకొని సంతసము నాశ్చర్యం
బును బటుభక్తియు ముప్పిరి
గొనుమదితో మ్రొక్కు లిడితి గోపాలునకున్.

ఆ. అట్లు మ్రొక్కి హితులకందఱ కీవార్త
చెప్పి యర్థయుగము చేరఁ గబ్బ
మేరచింపవలఁతినే మున్ను పింగళి
సూరనాదు లైనసుకవులట్లు.

వ. అనిన వార లిట్లనిరి.

చ. గణుతికి నెక్కు నట్టిఘనకావ్యము లొప్పుగఁ జేయ శాస్త్రవి
ద్గణములు మెచ్చ భావములు కల్పన సేయ రసంబు లొప్ప భా
షణముల కర్థగుంభనము సమ్మతి సేయఁగఁ బిండిప్రోలి ల
క్ష్మణకవివర్య నీవె తగుజాణఁడ వన్యులు నీసమానులే.

మ. అనిన న్వారలప్రేరణంబునను మున్నత్యంతసంప్రీతిమ
జ్జనకుం డానతియిచ్చుటం దుదిని మోక్షం బిచ్చు డిష్టార్థముల్
గొనసాగంగ నొసర్చు శ్రీవిభునకుం గుమ్మేటిగోపాలదే
వున కీఁగోరుటఁ జెప్పఁ బూనితి సుకావ్యుల్ మెచ్చ నీకావ్యమున్.

* * * *

వ. కావున.

క. ఒప్పని తోఁచిన మెచ్చఁడు
తప్పని తోఁచినను జాలఁ దరచుం డొప్పున్
దప్పని యుపేక్ష సేయకుఁ
డెప్పుడు నోసుమతులార యేఁ బ్రార్థింతున్.

క. అనిబుధుల వేడుకొని. . . .

*   *   *   *

క. సురుచిరసద్గుణజాలున
కురుతరమృగనాభితిలకయుతఫాలునకున్
శరధిసుతాలోలునకున్
గురుకీర్తివిశాలునకును గోపాలునకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన లంకావిజయం బను ద్వ్యర్థిప్రబంధంబునకుం గథాప్రారంభం బెట్టిదనిన.

ఆ. అమరు సకలలోకసమితిఁ గు య్యే రీతి
రహితముగను సిరి కిరవును విబుధ
విలసితంబు నగుచు విపులం బయోధ్య య
నునగరము సురపురి ననుకరించు.

End

క. ఈలంకావిజయంబును
హాళిఁ జదివిన వినిన జను లలఘుచిరాయు
శ్శ్రీలాభసమన్వితు లై
శ్రీలక్ష్మీశ్వరునికడ వసింతు రంట తుదిన్.

*   *   *   *

ఉభయభాషాకందము.

రామము దేవర కావవ
యా మాజేజే య య మయా మున్నలజే
జే మదిని నారదేమయి
తేజద్దామోదర యది తేల న్వాలిన్.

Colophon:

గద్య. ఇది శ్రీమత్కుర్యేటిగోపాల లీలాకటాక్ష వీక్షణసంప్రాప్త దీప్తసాహిత్యసుకవిజనస్తుత్యశుభాపస్తంబసూత్ర భారద్వాజగోత్రపవిత్ర పిండిప్రోలు గోపాలామాత్యపుత్త్ర సరసకవితా లక్షణవిచక్షణ లక్ష్మణకవి ప్రణీతం బైన లంకావిజయం బను ద్వ్యర్థిప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతరఁబడిగానున్నది. తప్పులు కుప్పలు. శైథిల్యగ్రంథపాతములు మిక్కిలి కాన్పింపవు. పాఠాంతరములు కుండలముల నడుమ నెక్కింపఁబడినవి.

ఈగ్రంథము ఆర్. నె 79 (a) రున వర్ణింపఁబడినదే. ఏతత్కావ్యకర్తయగు పిండిప్రోలి లక్ష్మణకవి తన తండ్రియగు గోపాలామాత్యుఁడు స్వప్నమునఁగాన్పించి తమకుయ్యేరున గుత్తకుఁదీసికొనినపుడా గ్రామముననుండిన లంకమాన్యము నపహరించిన యారేవట్టు గ్రామ నివాసియగు రావుదమ్మన్నయను ధర్మారాయని రావణునిగాను, లక్ష్మణకవిని రాముని గనుగూర్చి యంతటను రెండర్థములు వచ్చు లాగున రచియింపఁగోరఁగా దీనినిరచియించి తమ కులదైవమగు కుయ్యేటిగోపాలస్వామి కంకిత మొసఁగినాఁడు. దమ్మన్న వెలమ. రావుబుచ్చయ్యకును నరసమ్మకును బుత్త్రుఁడు. విశేషముల కుదాహృతభాగము గాంచునది.

No. 730. లంకావిజయవ్యాఖ్య.

LAṄKĀVIJAYAVYĀKHYA

Substance, palm-leaf. Size, 15¾ × 1⅜ inches. Pages, 112. Lines, 7 or 8 on a page. Mode of writing, fair but not free from mistakes. Condition, fair. Appearance, old.

Incomplete. Wants the commentary for the introduction and for a portion at the end of the second Āśvāsa.

A commentary written in colloquial language on the Laṅkāvijaya described above. From the colophon given by the scribe it is understood that Kōsuri Kṛṣṇamācārya of Ātrēyagōtra and Vaikhānasasūtra and a resident of Pekeru, near Dākṣārāma and Kuyyeru, is the author of the commentary.

Beginning:

గీ. రాఘవార్థము. సకలలోకసమితికున్ను సకలజనసముదాయము యొక్క మొత్త లోకస్తుభువనేజనఇత్యమరః యేలి యే ప్రాకారముచేతను రహితముగను లేనట్టుగానున్న యిక్కడకున్ను శబ్దములోనియికారము నకు కిమాదికస్త్వేతః అనేసూత్రముచేతలోపము సిరికి సంపత్తికి యిరవును స్థానమున్ను విబుధవిలసితంబును పండితులచేత ప్రకాశింపచెయ్య

బద్ధదిన్ని అగుచున్న విపులంబు విశాలమైన అయోధ్యయను అయోధ్యఅనె యిక్కడ అనుశబ్దము అకారమునకు యశ్రుతిమార్యాలఘుయం అనే సూత్రముచేత యకారమువచ్చినది నగరము పురము సురపురి అమరావతిని అనుకరించి పోలినదౌకుంచున్న అమరును.

లక్ష్మణకవీశ్వరుని అర్థము. సకలలోకసమితి సకల విద్యలతో కూడుకున్న లోక జనముకు సమితి సభాస్థానమనుట సంఘేసభాయాం సమితిరిత్యమరః కుయ్యేరు కేయ్యేరుఅనేగ్రామము యీతిరహితముగను సిరికి అన్యత్రలక్ష్మికి యిరవైను విబుధవిలసితంబును పండితులచేతప్రకాశింపచెయ్యబడ్డది అన్యత్ర దేవతలచేతను అగుచు విపుల భూమియందు విపులాగహ్వరీధాత్రీత్యమరః యిక్కడవిపులాశబ్దమునకు దీర్ఘాణాంహ్రస్వస్యాత్ అనెసూత్రముచేత హ్రస్వమైనప్రథమమీదను కూర్చిలనునయో అని ద్వితియకు నుకారమురాంగా బిందుంప్రవదంతితం క్వచిత్క్వచిత్ అనిబిందువునిలిచి యితరత్రనద్వితియ్యాఅని సప్తమ్యర్థమువచ్చినది పయోధ్యయును పయోధి సముద్రము అయను స్థానముగాగల విష్ణువుయొక్క ఇకోయణచి అనిపాణినియ్యసూత్రము యిక్కడ పరుషాద్రుతప్రకృతికాత్సరళాస్యుః అనిబత్వమువచ్చినది పయోధ్యయను అనేద్వితియ్యాకు షష్టిభవే ద్వితీయతుల్యాః అనిషష్ఠ్యర్థమువచ్చినది. నగరము వైకుంఠమును యిక్కడ నిరమహతాంలుక్చఅనెసూత్రముచేత నుకారలోపము సురపురిని అనుకరించిఅమరును.

End :

క. రా. కనుగొంటినిసీతారమణిని చూస్తినిసీతాదేవిని భవిశద కీర్తి నక్షత్రములభంగిని . . . .

Colophon :

గద్య. ఇది శ్రీమద్ద్రాక్షారామప్రాగ్భాగగవ్యూతి మాత్రధూరస్థిత కుయ్యేరు నామధేయ పురవరదక్షిణపార్శ్వ శ్రీకరక్షీరాబ్ధితుల్యావలయిత ప్రాదమధ్యశ్వేత ద్వీపోపమసమున్నత పేకేరు నామగ్రామ లలామాభిరామ గోపాలనామ శ్రీమన్నారాయణ నిత్యపూజావిధాన వైఖానసశాఖాశ్లాఘ్యాత్రేయ గోత్రపవిత్ర కోమూరివేంకటాచార్యపుత్ర పిండిప్రో లక్ష్మణకవి వాక్యార్థపరిజ్ఞాన పాత్రవిబుధజన వినుతచర్య కృష్ణమాచార్యలిఖితంబగు లంకావిజయ వ్యాఖ్యానంబునందు ప్రథమాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణికయు ద్వితీయాశ్వాసాంత భాగమును లేవు. వ్రాఁత యొకతరఁబడిగానున్నది. శైథిల్యము విశేషము లేదు. గ్రంథపాతము లేదు.

ఇది పైనుదాహరింపఁబడిన లంకావిజయమునకుఁ బ్రతిపదాంధ్ర వ్యాఖ్యానము. దీనికర్త విలేఖకుఁడనియున్న కోసూరి కృష్ణమాచార్యుఁడు కాఁబోలును. అతఁడు పేకేరు గ్రామవాస్తవ్యుఁడు. ఈ గ్రామము దాక్షారామమునకుఁ దూర్పు రెండుక్రోసుల దూరమునందు కుయ్యేటికి దక్షిణముననున్నదట. వాడుకభాషయందే వ్యాఖ్యానము రచియింపఁబడినది.

No. 739. లక్ష్మీనారాయణసంవాదము.

LAKṢMĪNĀRĀYAṆASAṀVĀDAMU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6\frac{3}{8}$ inches. pages, 24. Lines, 16 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, fair. Appearance, old.

Contains the first Āśvāsa of which a few stanzas are wanting in the beginning.

Begins on fol. 300(*a*). The other works herein are Saṅgamēśvaraśatakamu 1(*a*), Yaduvaṁśabhūṣaṇaśatakamu 25, Rāmapancādas kandamulu 39*a*, Śrīnivāsatārāvaḷi 47*a*, Kālahastiliṅgaśatakamu 61*a*, Śvētakubhṛnnṛkēsariśatakamu 97*a*, Lāvaṇyasīmaśatakamu 121*a*, Cauḍappaśatakamu 158*a*, Bhalirakarivēlpuśatakamu 193*a*, Kaluvāyiśatakamu 229*a*, Bhaṇḍanārātibhīma Kōdaṇḍarāmaśatakamu 287*a*.

Same work as that described under R. No. 431(*b*) of the Triennial Catalogue of MSS

This poem is said to have been reduced to writing by Adurti-Hariharadāsa while it was being composed.

(వి-వి.)—

ప్రథమాశ్వాసమునఁ గొంతభాగముగలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ట్రై౯ క్యా - ఆగ్ నె 431 (*b*) రున వర్ణింపఁబడినగ్రంథమే. దీనినిదో'లుదో ల్లు నాదు ర్తి హరిహరదాసుఁడు లిఖించినట్లు క్రిందిపద్యము వలనఁ దెలియవచ్చుచున్నది :—

" క. హరిలక్ష్మీసంవాద మ
మర గోఁగులపాటికూర్మమంత్రి రచింపఁ
ధగ నాదు ర్తి కులజుఁ డగు
హరిహరదాసుఁడు లిఖించె నానందముగఁ. "

ఈపద్యము గద్యమునకుఁబూర్వమేకలదు.

No. 732. లక్ష్మీనారాయణసంవాదము.

LAKṢMĪNĀRĀYAṆASAṀVĀDAMU.

Pages, 12. Lines, 15 on a page. Mode of writing, fair but full of mistakes. Condition, much injured. Appearance, very old

Begins on fol. 138*a* of the MS. described under No. 90 of the Des. Cat. of Telugu MSS., Vol. I.

Incomplete. Contains a small portion in the first Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తొలియాశ్వాసమునఁ గొంచెము కలదు. వ్రాఁత యొక తీరుగా నున్నది. తప్పులు పెక్కులు గలవు. శైథిల్యము మిక్కిలి మెండు. గ్రంథపాతములు గలవు. అతిప్రాచీనము.

పూర్వము వలె.

No. 733. లక్ష్మీనృసింహవిలాసము.

LAKṢMĪNṚSIṀHAVILĀSAMU.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7\frac{5}{8}$ inches. Pages, 133. Lines, 20 on a page. Mode of writing, not good and not correct. Condition, fair Appearance, old.

Begins on fol. 100*a*. The other work herein is Kuvalayānanda-prakāśika 1*a*.

Complete in three Āśvāsas.

This Prabandha describes how God Nṛsiṁha, worshipped at Ahōbila, fell in love with a Chenchu girl, while out on a hunting expedition, how the goddess Lakṣmī became indignant thereby and how they were all reconciled. The author is Paidipāṭi Veṅkaṭanṛsiṁhakavi, son of Veṅkamāṁba and Lakṣmīpatikavi of Śaṭhamarṣaṇagōtra and Āpastaṁbasūtra. His ancestors are said to have received a gift of lands in the villages of Paiḍipāḍu, Jatukupāḍu, Vempāḍu, and Ilavara which were given to Gōparāju Rāmanna by a chief of Golkonda. It is also stated that the author composed a Śataka in the Sīsa metre dedicated to God Kṛṣṇa and a Śataka in the Vṛtta metre dedicated to God Rāma.

Beginning:

శా. శ్రీకంజాక్షి వివాహవేది మణు లర్థిం దోయిటం బూని సు
శ్లోకుం దన్నుఁ జతుర్భుజుం డని మదిం జూడ న్వరాభీతిదా
స్తోకశ్రీకరము ల్గన న్నిలుపుచుం దుల్యాక్షతారోపణం
బై కూర్మిం దగుమాల్యశైలనరసింహస్వామి నర్చించెదన్.

* * * *

సీ. వాగ్వరశాసనత్వంబు వాగ్వరశాస
నత్వంబు వాల్మీకినన్నపలకు
ధర్మకథాస్తుతిత్వంబు ధర్మకథాస్తు
తిత్వంబు శుకతాతతిక్కనలకు
వరకవితావిభుత్వము వరకవితావి
భుత్వము భోజరాట్పోతనలకు
గోత్రాత్మజానుతి గోత్రాత్మజానుతి
ప్రబలకాళీదాసభాస్కరులకుఁ
గృతుల నిక్లిత రేతరహితము గల్గి
మృదుపదోక్తప్రబంధార్థమిహిరకిరణ
గణవిధూతజనౌఘాంధకారులైన
సంస్కృతాంధ్రకవీంద్రుల సన్నుతింతు.

* * * *

వ. ఇట్లు . . శ్రీనివాసదేవునియనంతావతారంబులం
దవతారత్రయంబు చిరకాలాభ్యుదయంబు గావున రామకృష్ణదైవంబుల
కు వృత్తసీసశతకద్వయంబు చెప్పి యర్పించి నృసింహదేవునకు భవ్యం
బగు కావ్యంబుఁ జెప్పి యర్పింపందలంచి . . . మదీయవంశ
క్రమంబు వివరించెద.

సీ. క్షితితలంబున నొప్పు కృష్ణాపినాకినీ
దివ్యనదీమధ్యదేశభూమిఁ
గడుఁ బూర్వవార్ధికిఁ బడుమట యోజన
దూర మైతగు కందుకూరు మఱియు
నదియ సీమానామ మై యొప్పు నాకందు
కూరికిఁ దనరు వాయువ్యదిశను
బాలేరు దానికిఁ బౌలస్త్యదిశఁ బైడి
పాడొప్పు దానికిఁ బశ్చిమమున
నెగడుఁ జతుకుపాడు నిరృతిని వెంపాడు
చెలఁగు గాడ్పుమూల నిలవరయన
నమరు పురచతుష్టయం బిది తృణకాష్ఠ
జలసమృద్ధిసిరుల నలరుచుండు.

గీ. గ్రహణవేళ గోపరాజు రామన గోల
కొండప్రభువు చేతఁ గొనినదాన
మహిమ దుష్టమతుల మడియించి స్థావర
జీవనంబు ద్విజులఁ జేర్చె మున్ను.

వ. తదీయానుగ్రహలబ్ధంబైన యేతద్గ్రామచతుష్టయ స్థావరజీవన జీవితు లైనమదీయవంశజుల జననక్రమంబు వర్ణించెద.

* * * *

క. ఘన మైనయజుర్వేదం
బున కాపస్తంబసూత్రము ఘటించె మహా
జనసమ్మతి నామానీ
శునిశాసనమునఁ దదీయసూత్రమునందున్.

చ. ప్రవిమలపుణ్యకీర్తి హరిభక్తిఁ గవిత్వలకోక్తిఁ గల్గి యీ
భువిఁ దగి పైడిపాటికులభూషణు లొప్పుదు రట్టివంశసం
భవు లగువారి కెల్ల శఠమర్షణభద్రిణబాదరాయణ
ప్రవరసమేత మై యవనిపై శఠమర్షణగోత్ర మొప్పెడిన్.

క. ఆగోత్రంబున విద్యా
వాగీశుఁడు పైడిపాటివంశంబున నా

త్యాగమవేది నిరంతర
భోగి యనఁగ నోబళప్ప పుట్టె ఘనుండై.

*　　　*　　　*　　　*

ఆ. ఘనుఁ డతండు ప్రేమఁ గాంచె లక్ష్మీదేవి
వలనఁ గేశవాఖ్యు నలఘుకీర్తి
కలితుఁ జెంచులక్ష్మివలన గోపాలాఖ్యు
విష్ణుభక్తు సుగుణవినుతచరితు.

క. ఆ కేశవాఖ్యుఁ డమల
శ్లోకుఁడు తిమ్మాంబ నధిక శుభలగ్నమునన్
గైకొని యాసతివలనన్
నాకధునీయశుల సుతుల నలువురఁ గాంచెన్.

క. అనఘు జగన్నాథు మహా
జనసన్నుతుఁ బర్ణశాల సద్గుణకలితుం
డనఁదగు బుచ్చనను బుధా
వనచేతోవిమలు నయ్యవారిఁ గ్రమగతిన్.

క. గోపాలాఖ్యుఁడు పరమకృ
పాపార్వతి యనఁగఁ బరగుపార్వతి నతులో
ద్దీపితలక్షణరేఖా
శ్రీపాణిగ్రహణ మాచరించె ముదమునన్.

*　　　*　　　*　　　*

మ. న్మృగభృత్కీర్తి వహించినట్టిగురుమూర్తిన్ నామపారాయణుం
డగునారాయణుఁ బ్రేమఁ బెద్దనరసింహాఖ్యు న్సుధీసఖ్యు వ్యా
ద్విగతాంహుం జిననారసింహు విలసద్విద్యాఢ్యుఁ డౌ నోబళున్
సుగుణౌఘక్షుణు లక్ష్మణుం గని తి తేజోమూర్తు లాదంపతుల్.

క. ఆరుగురిలోనఁ గడగొ
ట్టైరంజిలు లక్ష్మణాఖ్యుఁ డసమానగుణో
దార యగునట్టిమంగమ
నారూఢగతిం గరగ్రహణ మొనరించెన్.

మ. ఉరువిద్యాప్రకటీకృతాంహు నరసింహు నృత్యవాక్యజ్ఞనో
ద్ధరణస్ఫూర్తిని గృష్ణమూర్తి నతిభోగాఖండలుం గొండలున్
నగసమ్యక్కవితాచమత్కృతమతిన్ లక్ష్మీపతిం గాంచె ని
ద్ధర మంగాంబికయందు లక్ష్మణసుధీధౌరేయుఁ డింపొందుచున్.

తే. అందు లక్ష్మీపతికవీంద్రుఁ డమలసుగుణ
సహితశ్రీవత్సగోత్రసంజాతశుభచ
రిత్ర వెంకాంబఁ గౌశికగోత్రజనిత
ఘనపతివ్రత లక్ష్మాంబికను వరించె.

* * * *

శా. ఆవెంకాంబికయందు వేంకటనృసింహాఖ్యున్ననున్ గీతలీ
లావిద్యానిధి బుచ్చనాఖ్యుఁ బిదపన్ లక్ష్మాంబయందుం గళా
శ్రీవర్ధిష్ణు విభూతిజిష్ణుఁ బరదేశిం గాంచె లక్ష్మీపతి
ప్రావీణ్యాఖ్యకవీంద్రుఁ డుత్తమకళాప్రత్యక్షచంద్రుం డిలన్.

* * * *

సీ. అవనిసురలముశఘమర్షణాఖ్యగోత్ర
సంజ్ఞ గలపైడిపాటివంశజుల మాఱు
వేలకృతిని యజుశ్శాఖ వెలసి వాక్య
సిద్ధిగలిగినమావృత్తి శిష్టహితము.

వ. మదీయజనకాద్యనేక దేశికోపదేశలబ్ధ కవిత్వోపయోగవిద్య
సంవేద్యమానమానసుండనై.

క. శ్రీజతురాగాత్మద్విజ
రాజచ్ఛదచుం బితాంబురాశితనూజాం
భోజ కుల్లోపమావ
క్ష్మాజయుగోపరికి మాల్యశ్రీధరనృహరికిన్.

* * * *

వ. సమర్పణంబుగా నాయొనర్పం బూనినలక్ష్మీనృసింహవిలాసంబు
నకుఁ గథాక్రమం బెట్టిదనిన.

End :

క. అని శుకయోగి పరీక్షి
జ్జనపతి కెఱిఁగించె ననుచు సమ్మతి సూతుం

డును శౌనకాదిమునులకు
మనమున నరహరి నుతించి మఱి యిట్లనియెన్.

* * * *

మా. ఇహపరఫలదాఖ్యా యిందుసంపత్సమాఖ్యా
ద్రుహిణమదనతాతా శ్రీధరిత్రీసమేతా
యహికులపతితల్పా హవ్యవాహానకల్పా
మహితజగదధీశా మాల్యభూభృన్నివేశా.

Colophon:

గద్య. ఇది శ్రీమదుభయవ్యాకరణ త్రికరణాచరణాభరణ వాగర్థజ్ఞానసమర్థ విద్వజ్జనవిశిష్ట సముత్కృష్టపితభయభూతదయాలబ్ధసమారబ్ధకవితామితచమత్కారకారణ చణాష్టభాషా సంస్కార పరిష్కారమనీషా విశేష మహాతాపసాపస్తంబ సూత్రశఠమర్షణ గోత్రపవిత్ర రత్నగర్భకర్బురపేటీపరిపాటిధాటి పైడిపాటివంశక్షీర వారాశిరాకాసుధాకరోదయాభ్యుదయ లక్ష్మీపతికవీంద్రనందన వేంకటనృసింహకవిప్రణీతం బైనశ్రీలక్ష్మీనృసింహ విలాసంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. మూఁడా శ్వాసములు. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్యగ్రంథ పాతములు లేవు.

అహోబాబల నృసింహస్వామి వేఁటపోయి యచ్చట వసుంధరయను నొక చెంచుకన్నెంగని మోహించి దానిని బెండ్లాడి దానితో మాల్యపర్వతమునకుం బోయి యచ్చటనుండ లక్ష్మీదేవిస్వామిపైఁ గోపించి యచ్చటికిఁ బోవ స్వామి యామెకోపముఁ బోఁగొట్టి యిరువురు భార్యలతో సుఖంబుగ నుండుగాథ యిట్లు ప్రబంధరూపమునఁ బైఁడిపాటి వేంకటనృసింహకవిచే రచియింపఁబడినది. ఈ కవి వేంకమాంబకును లక్ష్మీపతి కవికిని బుత్త్రుఁడు. ఇతనికిఁ గందుకూరు సీమలోని వైఁడిపాడు జతుకుపాడు, వెంపాడు, ఇలవర యనునీ నాలుగు గ్రామములలోను భూమి గలదట. తొలుత గోలకొండ ప్రభువువలన గోపరాజురామన యీ గ్రామములను దానపూర్వకముగఁ బడసి వాని యందీతని పూర్వులకు భూమి నొసఁగెనట. ఈ కవి యింతకుఁ బూర్వము కృష్ణాంకితముగా నొక సీసశతకమును, రామాంకితముగ నొక వృత్తశతకమును రచియించెను,

No. 734. లక్ష్మీవిలాసము.

LAKṢMĪVILĀSAMU.

Substance, paper. Size, $11\frac{7}{8} \times 8$ inches. Pages, 125. Lines, 19 on a page. Mode of writing, fair but faulty. Condition, fair. Appearance, old.

Begins on fol. 100*a*. The other work herein is Bhartṛhari Subhāṣitaratnāvali 1*a*.

Complete in five Āśvāsas.

A poem describing the incidents leading to the churning of the milk ocean, the birth of Goddess Lakṣmī and Her marriage with God Nārāyaṇa. The author is Rāyasamu Vēṅkaṭapati, son of Akkayāmātya of Vasiṣṭhagōtra and belongs to Āruvēla Niyōgi sect. He received many presents, such as villages, ornaments, etc., from the King Śrīraṅgarāya under whom he served as a clerk. This work was dedicated to God Veṅkaṭēśa.

Beginning:

శా. శ్రీల న్మించురమావిలాస మతిమైత్రిం జిత్తకంజంబునం
దాలేఖ్యస్థితిఁ గాంచి చొకుకరుచి బాహ్యంబందెనాఁ బేరెదన్
లాలిత్యంబులు చూపిసింధుజ నవేల ప్రేమలం దన్పునా
లీలాకారుఁడు శేషశైలపతి బాళిం బ్రోచు మమ్మెప్పుడున్.

* * * *

వ. అని . . . యొకర మహాప్రబంధంబు రచియింపం బూని కృతినాయకు నన్వేషించునెడ.

శా. శ్రీమద్వైభవభవ్య పంకజభవ శ్రీకంధరేంద్రామరుల్
స్తోమాంచాన్వితగాత్రులై యెదుట బారులీరి సేవింపఁ ద
త్క్షేమానుగ్రహయుక్తి లెమ్మనుగతిన్ శ్రీహస్తముం జూపు శ్రీ
భామాసక్తుఁడు వేంకటేశ్వరుఁడు స్వప్నస్థాయి యై యిట్లనెన్.

క. వరమతినుదయించితి మ
ద్వరమున నటుగాన నీవు వర్ణించుకృతీ
శ్వరుఁడ నయి వరము లొసఁగెద
గరిమన్ లక్ష్మీవిలాసకథ చెప్పఁదగున్.

క. మేలుకని స్వప్నలబ్ధపు
మేలు సుధీజనులతో నమృతసారరుచుల్

జాలుకొనఁ జెల్ప నెన్నఁగఁ
జాలుఁగృతార్థుండ వనుచు సంభ్రమపరు లై.

* * * *

మ. చతురోక్తి న్ననుఁ జూచి యిట్లనిరి పత్నా నీవు గావించు న
త్కృతి శ్రీవేంకటభర్త కిఁ గనుట యెంతే బూర్వజన్మాంతరా
ర్జితపుణ్యంబునఁ గాక కల్గునె యశశ్శ్రీ లైహికాముష్మిక
స్థితికర్తం గృతికర్తఁ జేసి కను సుక్షేమాయురారోగ్యముల్.

క. సకలాధిపత్యనిరవ
హకుఁ డని జను లెన్న వెలసితౌ ధరఁ గర్ణా
టకరాయసభల నిపుణుం
టకమతి రాయసము వేంకటపతీ సుకృతీ.

మ. అలఘుప్రాభవ గర్వభాక్కటుతపశ్శౌర్యామేయసైన్యంబు న
గ్గలికం బంపులచేత గల్చి బిరుదు ల్గైకొన్న శ్రీరంగరా
యలచిత్తం బిగురింప రాయసము ప్రాయఁ జాలి తౌనా సుధీ
తిలకా యకఱయమంత్రి వేంకటపతీదివ్యతఱ్ఞావాక్పతీ.

* * * *

వ. అని . . . పెద్దలాదేశించిన . . . ఏతత్ప్రబంధనిబంధనప్రారంభధురంధరుండ నై తనరు నస్మదీయవర్తనం బెట్టి దనిన.

శా. శ్రీల న్మించి సమస్తధీకలనచేఁ జెన్నందునా ర్వేలవం
శాలంకారకరు ల్వసిష్ఠమునిగోత్రాంకుల్ బుధుల్ దీనర
క్షాలీలం బొగడొంది రందు వెలసెన్ సన్మాయి భానప్ప ది
గ్జాలోద్వేలవిశాలకీర్తుల సుధీసందోహమందార మై.

చ. అతనికి నుద్భవించె సుగుణాంబుధి తిమ్మయమంత్రిపుంగవుం
డతఁడతివైభవు న్నరసయప్రభుఁ గాంచె నతం డుదారతా
యతమతి విట్టలార్యుఁ గనె నాఘనుఁ డకఱయమంత్రిశేఖరున్
సుతునిఁగఁ గాంచె నావరయశోనిధికిన్ మహి నేను గల్గితిన్.

క. మఱి శ్రీనివాసమంత్రియు
సిరులన్ రామప్రధానశేఖరుఁ డుదయిం

చిర్థి వారి కగ్రజుఁడ నై
ధరఁ దనరుచు నత్యుదారతాధీగరిమన్.

ఉ. వ్రాయుదు రాజ్యవైభవధురంధరభూతి దలిర్పఁ గీర్తిధా
రేయసిరంగరాయ మహీభృన్మణిరాయస మగ్రహారహై
మాయతరత్నభూషలు నృపాధ్యులు వర్తన లియ్య నుబ్బుచున్
వే యననేమి రాయసమువేంకటమంత్రి య నన్యశస్వి నై.

* * * *

క. శ్రీవనితాజీవనతా
భావనతారుణ్యనిధికిఁ బదధాటీసం
జీవితదృషదాకృతికిన్
శ్రీవేంకటపతికి ఫలితసేవకకృతికిన్.

వ. అంకితంబుగాఁ బొంకింపంబూనిన రమావిలాసంబనురసవత్ప్రబంధంబునకుఁ గథానిబంధనం బెట్టిదనిన.

సీ. అనఘభారతమునం దాదిపర్వంబున
దివిజు లంభోధి మథించుటయును
సగిసిజాలయయందు జనియించుటయుఁ జక్రి
వరియించుటయును మీవలనవింటి
ము న్నది సంకోచముగఁ బల్కితిరి మీరు
గావునఁ దత్కథాక్రమము వినఁగ
వేడుకయ్యెడి నాకు విబుధు లేరీతి నం
బుధి ద్రచ్చి రందు శ్రీమధురవాణి
జనన మేరీతి నడచె నాశౌరి యెటులఁ
బరిణయం బయ్యె నది సవిస్తరముగాఁగ
నానతీవలె నన్ను హర్షాదరమతి
జనపతికిఁ దెల్పఁ దొణఁగె నామునివరుండు.

End:

సీ. . . . .
ప్రౌఢి నందాఁక నమృతసారరుచి నెసఁగి
మిగుల తేజస్వి యై తావిమించఁ గీర్తిఁ
దనరి యాచంద్రరవిమరుత్తారకముగ
వసుధ లక్ష్మీవిలాస మింపెసఁగుఁ గాత.

* * * *

వనమయూరము. అధ్వగతదుర్భరశిలాకృతివధూటీ
సాధ్వసభిదోద్యమవిసారిపదధాటీ
యధ్వరవిదూషకఖలాద్రి శతకోటీ
మధ్వము నివ్వృత్క్రమలమధ్యనిజవాటీ

Colophon;

ఇది శ్రీమద్వేంకటరమణకరుణాకటాక్ష సంప్రాప్త సారస్వతవైభవ యకరియామాత్యతనూభవరసికజనహృదయంగమసంగీతసాహిత్యకళా ధౌరంధర్యరాయసవేంకటపతిమంత్రి వర్యప్రణీతంబైన లక్ష్మీవిలాసంబు నుమహాప్రబంధంబునందుసర్వంబునుబంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. ఐదాశ్వాసములు. వ్రాంత చిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు సముద్రమథనమును, లక్ష్మీదేవిజననము, లక్ష్మీనారాయణుల వివాహమును వర్ణింపఁబడినవి. కర్తరాయసము వేంకటపతి. తండ్రి అకరియామాత్యుఁడు. ఆఱువేలనియోగి. వసిష్ఠగోత్రము. శ్రీరంగరాయల వ్రాయసకుఁడుగనుండి యాతనిచేతనగ్రహారాదికములను బహుమానముగానీకవిపడసెనట. విశేషములకుదాహృతభాగముగాంచునది. ఇది వేంకటేశాంకితము.

No. 735. లక్ష్మీవిలాసము.

LAKṢMĪVILĀSAMU.

Substance, palm-leaf. Size, 18¼ × 1¼ inches. Pages, 105. Lines, 7 on a page. Mode of writing, not good but fairly correct. Condition, injured. Appearance, old.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదికాదు. తప్పులంతగా లేవు. శైథిల్యమించుకకలదు. గ్రంథపాతము లేదు.

ఇది పూర్వవర్ణితమైనగ్రంథమే.

No. 736. వల్లభాంబాపరిణయము.

VALLABHĀMBĀPARIṆAYAMU.

Substance, paper. Size, $8\frac{7}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 131 Lines, 21 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old.

Begins on fol. 97*a*. The other works herein are Hariścandracaritra 1*a*, Paramabhāgavatavilāsamu 165*a*, Paramabhāgavatavilāsakathāsūci 181*a*, Naukācaritra 185*a*, Vallabhāmbāpariṇayasūci 211*a*, Rādhāmādhavavilāsamu 222*a*, Śrī-Kāḷahastiśatakamu 246*a*, Kāñcīpuṣpamañjari 267*a*, Aruṇācalamañjari 278*a*, Dāśarathiśatakamu 292*a*.

Complete in three Āśvāsas.

A poem by Akkenapalli Narasiṁhakavi, narrating the story leading to the marriage of Vallabhāṁbā, daughter of Maināka (the mountain chief), with Vighnēśvara. The work was dedicated to Pulipāka Rāmayamantri, son of Sītayamantri. No. 388 of the Des. Cat. of Telugu MSS., may be referred to for particulars regarding the author.

Beginning:

శా. శ్రీరామామణి జానకీరమణి యై శ్రీమీఱి సేవింప భూ
భారంబంతయుఁ బూని సర్వజనులన్ బాలించుచున్ సంతత
శ్రీ గంజిల్లెడురామ మూర్తికరుణన్ జెన్నొందఁగాఁ బ్రోవుతన్
శ్రీరమ్యుం బులిపాకసీతమసుతున్ శ్రీరామమంత్రీశ్వరున్.

* * * *

సీ. నలువవిష్ణుమహేశ్వరులు నన్నపార్యతి
క్కయపోతాఖ్యు లై ఖ్యాతి గాంచి
నీరజభాంధవేందీవరాప్తులు ధాత్రి
భాస్కరసోము లై పరిఢవిల్లి
గురుబుధులిరువురు గరిమ మీఱఁగ మల్లి
కార్జునశ్రీనాథు లై తనర్చి
పాకారిముఖ్యదిక్పాలకు లలసాని
పెద్దనాదికవు లై పెంపు మిగిలి
భారతాదిప్రబంధముల్ వరగఁ దెనుఁగు
పొనరఁ గావించి రయ్యుత్తమోత్తములను

భక్తివిశ్వాసములఁ జిత్తపద్మమునను
నిలిపి కొలిచెదఁ గబ్బంబు నెగడుటకును

* * * *

వ. అని యిష్టదేవతలకు నమస్కరించి సుకవుల సేవించి కుకవులం దృణీకరించి యెద్దియైన నేనొక శృంగారబంధుర ప్రబంధంబు రచియింపం దలంచియున్న యవసరంబున.

* * * *

సీ. . . . .
సుకవిపోషకుండు శోభిలుఁ బులిపాక
ఘనకులాంబుజాతదినకరుండు
రాజమాన్యకీర్తిగాజితుం డగురామ
సచివ పుంగవుండు సంతసమున.

* * * *

మ. నను గోపీశ్వరపాదసంస్థితమనోనాళీకు మాధుర్యపా
కనిరూఢాశుకవిత్వశోభితు లసత్కారుణ్యా మేపార నిం
పున రావించి ప్రియోక్తి నిట్లనియె నీపుణ్యంబు పెంపై జగ
ద్వినుతిన్ భాసిలు నారసింహసుకవీ ధీరుండ వీ వారయన్.

సీ. . . . . . .

గీ. వెలయు హేజీబుసత్కులకలశజలధి
పర్వచంద్రుండు సద్గుణభాసురుండు
వైభవేంద్రుండు శేషాచలాభిధేయ
మంత్రివర్యుండు మతి దేవమంత్రి యగుచు.

క. తనయునిఁ బెంచినయట్టుల
నను బెంచి వివాహ మొగి నొనర్చెను గరుణా
వననిధి గావున మీ రి
య్యనువునఁ గృతిఁ జలుప నేఁ గృతార్థుఁడ నగుదున్.

గీ. వితతముగ మిచుసప్తసంతతులయందుఁ
గృతియె సత్కీర్తి నిలను బ్రాకించుటకును
మూల మని తెల్పుదురు గాన ముఖ్యముగను
దంతిముఖు పెండ్లికథఁ బ్రబంధముగఁ గూర్చి.

* * * *

క. జలజజభవమౌనులచే
నెలరెడిగోత్రములలోన హరితసగోత్రం
బిలఁ దనరు దాన వెలయున్
బులిపాకకులంబు కల్పభూరుహ మగుచున్.

సీ. ఆంచెన్న జగ్గరా జావిర్భవించె నా
సాధుమతికి రఘునాథుఁ డొదవె
నామహాత్ముండు సొంపమరఁ గృష్ణమ్మను
వెంకును బోషితవిబుధుఁ డైన
రామయాఖ్యుని గంగరాజుఁ బాపన్న న
చ్చన్నను గోనప్ప నలరఁ గాంచె
గోత్రసప్తక మట్టు కొడుకుల నాకోన
యామాత్యుఁడు సరమ్మయందు నెలమిఁ
బేరరాజును సుబ్బన్న బెంపుమీఱ
సుబ్బయాధిపు నతులయశోవిశాల
కల్పతరు లగు మువ్వురఁ గనియె సుతుల
వారు మూర్తిత్రయముభంగి వరలి రవని.

క. అందగ్రసంభవుం డిల
మందారవిభుండు పేరమంత్రి తనరెభూ
బృందారకబృందావన
తుందిలగుణవల్లికాప్రదోహలుఁ డగుచున్.

గీ. అయ్యనఘమూర్తినయవర్తి యమలగుణక
దంబ రైయొప్పు శ్రీపేరమాంబయందుఁ
గాంచె సీతయమంత్రిపుంగవునిఁ బ్రేమ
మించ సురనాథుఁడు జయంతుఁ గాంచినట్లు.

* * * *

సీ. వసుమతి నగ్నివైశ్వసగోత్రకలితుండు
రేపుకులాబ్ధితారావరుండు
వేంకటనరుసు శ్రీవీరమాంబికయందు
సుబ్బమ్మ ననుపమసుగుణవల్లి
యైనజోగమ్మ వెంకయ్య విఙ్యమ్మను
వెంకాంబ నమరేంద్రవిభవుఁ డైన

రామయ్యను నృసింహు రహిఁ గాంచె సుబ్బాంబ
హరితసగోత్రజుం డైనయట్టి
మహితుఁ బాలూరికామయామాత్యునిఁ గయి
కొనియె జోగాంబ కణ్వసగోత్రసంభ
వుండు గురిమెళ్లయచ్చనాఖ్యుండు సతిగ
నేలె నిందిర నబ్జాక్షుఁ డేలినట్లు.

క. ఇల హరితసగోత్రజుఁ డై
యలరినపులిపాకచలమయామాత్యవరుం
డెలమిఁ బియ్యాంబను దా
విలసిల్ల వరించె నింద్రవిభవం బెసఁగన్.

గీ. పాలితబుధాళి సద్గుణపాలి రాజ
మాన్యనయకేళి రామయమంత్రిమౌళి
పరగునాచంబ చెలమయ్య పట్టియైన
సీతమాంబికవలన విఖ్యాతి మీఱ.

గీ. కనియె వేంకటసుబ్బరాయనిఁ గళాభి
వర్ధమానసుధాకరు వన్నెమీఱ
నతనిమేనత్త యైనవెంకాంబ నెలమిఁ
జేకొనియె సీతయామాత్యశేఖరుండు.

* * * *

గీ. వేడ్క నాసీతయాఖ్యుఁ డావేంకమాంబ
యం దెసఁగఁ బేరరాజు సుబ్బాభిధేయుఁ
దతవిభాసూర్యు రామప్రధానవర్యుఁ
గనియె మువ్వురుతనయుల ఘనవినయుల.

గీ. అందుఁ గన నగ్రజుండు బేహాభిధాన
శౌరి విలసిల్లు సద్గుణశాలి యగుచు
నుప్పలూరికనకమంత్రి మెప్పు లొనరఁ
గనిన శ్రీరామలక్ష్మి త న్నెనసికొలువ.

క. ఆమహితాత్మునితమ్ముఁడు
రామయమంత్రీంద్రుఁ డలరు రాజితకీర్తి

స్తోమజ్యోత్స్నావృతది
గ్ఘామాకుచతారహారపటలుం డగుచున్.

*   *   *   *

గీ. ప్రబలు శ్రీవత్సగోత్రుండు భాసమాన
యశుఁడు నందూరినారసింహాఖ్యుఁ డెలమి
వెంకమాంబిక గనినట్టివియ్యామాంబ
రాణి యై కొల్వ గురుతంత్రి రామమంత్రి.

*   *   *   *

క. విలసితధర్మజ్ఞునకున్
సలలితలిపిఁజిత్రగుప్తసమునకు విభవో
జ్జ్వలునకుఁ బులిపాకాన్వయ
జలనిధిసచివునకురామసచివేంద్రునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినవల్లభాంబా పరిణయం బనుశృంగారప్రబంధంబునకుం గథాభిధానం బెట్టి దనిన.

*   *   *   *

గీ. అందు సూతునితో సనకాదిమునులు
గణపతివివాహకథ వినఁ గౌతుకంబుఁ
బొడమె మా కది ప్రేమఁ దెల్పు మన వారి
నెలమి నకర్థకుఁడు గని యిట్లు లనియె.

End:

దేవదేవేంద్రముఖ్యులు దేవమాని
వారములు వారివారినివాసములకుఁ
బోవ విన్నప మొనరింపఁ బూని కొంకు
భావముల నుండి రన వామదేవుఁ డెలమి.

*   *   *   *

మాలిని. ప్రకటితనయవర్తీ భాసురానందపూర్తీ
సుకవివినుతశీలా సూరిలోకానుకూలా
వికటవిజయజన్యా విప్రరాజన్యమాన్యా
సకలశుభవిచారా చారుకీర్తిప్రచారా !

Colophon:

ఇది శ్రీవెల్లమందకోటీశ్వరమహాదార కృపాకలశపారావారల బ్ధకవితామృతధారావిజృంభణా కొనపల్లికులార్ణవపూర్ణోత్పలమిత్ర కాం

డిన్యగోత్ర పవిత్ర **వెంకటపతినారసింహపౌత్ర** **జోగయామాత్యపుత్ర** సుకవివిధేయ **నరసింహాభిధేయ**ప్రణీతం **బైనవల్లభాంబాపరిణయం** బనుశృంగారమహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

(వి-పి.)—

సమగ్రము. మూఁడాశ్వాసములు. వ్రాఁత తిన్ననిది. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

ఇందు మైనాకునికూఁతు రగువల్లభాంబకును విఘ్నేశ్వరునకును నైన వివాహవృత్తాంతము ప్రతిపాదింపఁబడినది. గ్రంథకర్త అకోనపల్లినరసింహకవి జోగయామాత్యునిపుత్రుఁడు దీనిని బులిపాకరామయమంత్రి కంకితముచేసెను. విశేషముల కుదాహృతభాగముఁ గాంచునది. డి. క్యా. నె 383 రున నీకవినిగుఱించి వర్ణింపఁబడినవిషయముం గాంచునది.

No. 737. వల్లభాంబాపరిణయసూచి.
VALLABHĀṀBĀPARIṆAYASŪCI.

Pages, 10. Lines, 19 on a page. Mode of writing, good and correct.

Begins on fol. 211*a* of the MS described under the previous number.

Complete.

This is a table of contents of the Vallabhāṁbāpariṇayamu, described under the previous number. The figures denote the number of stanzas in the work.

Beginning:

ఇష్టదేవతాప్రార్థన, ఆ౧. కృతిపతివంశానువర్ణనకవివంశవర్ణన మొదలైన యవతారికపద్యములు.

End:

వారిక్రీడసల్పు ౫౪. ౨౧౬ పరమేశ్వరుడు సకల దేవతలకును్న బహుమానములుయిచ్చి వారివారి యిండ్లకుపంపించడము.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁతతిన్ననిది. వల్లభాంబాపరిణయకథాసూచి. ఇందుఁబద్యసంఖ్య యీఁబడినది.

No. 738. వసుచరిత్ర.

VASUCARITRA.

Substance, paper. Size, 8 × 6¼ inches. Pages, 380. Lines, 14 on a page. Mode of writing, good but not free from mistakes. Written on only one side of the paper. Condition, fair. Appearance, old.

Complete.

Same work as that described under R. No. 34 of the Tri. Cat. of MSS., Vol. I, Part 3.

This well-known classical poem narrates the story of the birth of Girikā, daughter of Śuktimati (river), and Kōlāhala (mountain) and her marriage with Vasu, king of Cēdi country. The author is Rāmarājabhūṣaṇa. The work was dedicated to Tirumaladēvarāya, brother of Rāmarāya, the son-in-law of Kṛṣṇadēvarāya. The author is said to have received gifts of villages and other presents from the patron and his brother, in appreciation of his works in Sanskrit and Telugu. The patron's titles are given as Vīrapratāpa, Cālukyanārāyaṇa, etc. For particulars regarding the patron see the Telugu extracts below.

Beginning:

శా. శ్రీభూపుత్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్థలీ
లాభివ్యక్తి వరాంఘ్రిరేణుభవకన్యాలీల యంచున్ మదిన్
దా భావింప శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పు సీ
తాభామాపతి ప్రోవుతన్ దిరుమలేంద్రశ్రీమహారాయనిన్.

*　　　*　　　*　　　*

మ. మహి మ న్వాగనుశాసనుండు సృజియింపం గుండలీంద్రుండు త
న్మహనీయస్థితిమూల మై నిలుప శ్రీనాథుండు ప్రోవన్ మహా
మహు లై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపు వాటించు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్ప్రాగల్భ్యమూహించెదన్.

*　　　*　　　*　　　*

వ. అని యిష్టదేవతావందనంబును సుకవికవితాభినందనంబును గుకవినిందనంబును గావించి సనాతనాధునాతనమహాకవిజనానుగ్రహంబునం బురాతనపుణ్యశ్లోకరాజర్షివర్ణనాకర్ణనోత్కంఠితసకలజనసేవ్యం బగు నొక్క మహాకావ్యంబు రసోచితచమత్క్రియాకల్పనాకల్పభవ్యంబుగా నొనరింపం బూనియున్నసమయంబున.

సీ. వసుమతీభారధూర్వహత నెవ్వనియుర్వ
 రావరాహాంక మర్థము వహించుఁ
గరగతచక్రవిక్రమశక్తి నెవ్వాని
 రామానుజత్వంబు రమణ కెక్కు
జీర్ణకర్ణాటలక్ష్మీపునస్సృష్టి నె
 వ్వానిలోకేశ్వరత్వము పొసంగుఁ
జటులశౌర్యరమగ్నసర్వవర్ణోద్ధార
 పటిమ నెవ్వనిరాజభావ మెసఁగు
నతఁడు వీరప్రతాపరాజాధిరాజ
రాజపరమేశ్వరాష్టదిగ్రాజకులమ
నోభయంకరబిరుదసన్నుతజయాభి
రామగుణహారి తిరుమలరాయశౌరి.

వ. . . . . త్రైలోక్య
వినుతచాళుక్యనారాయణాంకసంకల్పితాశేషపోషణప్రాభవుండును, కృ
పాణకృష్ణనిర్మథ్యమానరణార్ణవసముత్పన్నవిజయలక్ష్మీనిక్షిప్తనిరీక్షణనర్మక
రమకరపతాకాలోకనమాత్రసంపాదితకంపస్వేదభీరూ భవన్నానావజీర
సేనామానభేదనుండును, శ్రీరామచంద్రచరణకమలయుగళాభివాదనుండు
ను, ఆత్రేయగోత్రపావనుండును శ్రీరంగరాజరత్నరత్నాకరపూర్ణచం
ద్రుండును, అగు శ్రీతిరుమలరాయదేవేంద్రుండు నిస్తంద్రవిభవసాంద్రుం
డై యొకనాఁడు . . . . ఆదినారా
యణుకరణి సిరుల నిరవొందుచు.

సీ. కటకేంద్రుఁ డనిపినగంధసింధురము లా
 త్మస్వామిమాఱు హస్తములఁ మొగుప
హయనాథుఁ డనిపినహరులు కైజా-మోర
 లార్పుచుఁ బతికి జోహారు సేయ
నావాడపతి పంపినయమూల్యకటకముల్
 కర్తపేరుగఁ బదాగ్రములఁ బెనఁగఁ
బాండ్యేశుఁ డనిపినభర్మంబు లధిపతి
 ప్రతిగా నిజాంకముద్రలు వహింప
శౌర్యకీర్తులతో వచ్చుసకలదిఙ్న
రేంద్రరాజ్యేందిరలమాడ్కి నిగురుబోండ్లు

చటులమాణిక్యమయదండచారుచామ
రములు వీవంగఁ బేరోలగమున నుండి.

మ. నను శ్రీరామపదారవిందభజనానందుఁ జగత్ప్రాణనం
దనకారుణ్యకటాక్షలబ్ధకవితాధారాసుధారాశిసం
జనితైకైకదినప్రబంధఘటికాసద్యశ్శతగ్రంథక
ల్పను సంగీతకళారహస్యనిధిఁ బిల్వంబంచి పల్కెన్ గృపన్.

శా. శ్రీరామక్షితిపుల్ మదగ్రజు జయశ్రీలోలు నానాకళా
పారీణుల్ బహుసంస్కృతాంధ్రకృతులన్ బల్మారు మెప్పించి త
త్కారుణ్యంబున రత్నహారహయవేదండాగ్రహారాదిస
త్కారం బందితి రామభూషణకవీ ధన్యుండ వీ వన్నిటన్.

తే. తరుతటాకాదిసంతతుల్ ధరణి నెచట
నిలిపి రచటనె యుండు వానికిని గృతిము
ఖంబుననె విశ్వవిఖ్యాతి గాన కృతియె
సంతతివతంస మది మాకు సంఘటింపు.

ఉ. కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము లాద్యసత్కథల్
వావిరిఁ బుట్టురత్నము లవారితసత్కవికల్పనావిభూ
షావహపూర్వవృత్తములు సానలఁ దీరినజాతిరత్నముల్
గావున నిట్టిమిశ్రకథగా నొనరింపుము నేర్పు పెంపునన్.

వ. అని బహుమానంబుగాఁ దాంబూలజాంబూనదాగ్రహారాదిప్ర
దానంబుల నాదరించుటయు నేనును నానందకందళితాంతరంగుండనై
కృతిపతివంశావతారం బభివర్ణించెద.

సీ. . . . .
అంబుజాసనుఁ డన విధుఁ డనఁగ సోముఁ
డన నెగడి హంసస్సంగతిఁ దనర సురలఁ
బ్రోవ దాక్షాయణీప్రేమఁ బూననేర్చు
జాణ చంద్రుండు కాంతినిస్తంద్రుఁ డలరు.

చ. అతనికిఁ గల్గె సౌమ్యుఁడు గుణాగ్రవరమ్యుఁ డతం డవార్యదో
ర్యుతదివిజారిభైరవుఁ బురూరవుఁ గాంచెఁ జిరాయు వాయు వా
కృతికి జనించె నాసుకృతికిం గలిగె న్నహుషుం డకల్మషుం
డతనికిఁ బుట్టె శౌమ్యదభియాతి యయాతి తదన్వయంబునన్.

శా. ద్వీపప్రాద్భవసూ క్తపంచమమహావేదంబు దీపించె నే
భూపాలోత్తము పేర భారతియు నేపుణ్యాత్మువంశ ప్రస్తవం
బాపాదించి కృతార్థ యయ్యె నతఁ డాశాంతక్షమాపాలన
వ్యాపారాధిరతుండు పొల్చు భరతుం డాత్రేయగోత్రేయుఁ డై.

ఉ. ఆభరతాన్వయంబున రణాధ్వరయూపమహాభుజుల్ ధరి
త్రీభుజు లుద్భవించిరి యుధిష్ఠిరముఖ్యులు విశ్రుతాఖ్యు లు
ర్వీభరణప్రవీణులు వివేకధురీణులు దాననీతిశా
స్త్రాభిహితుల్ సుధీయుతులు దారదయావ్యుదయుల్ శుభోదయుల్.

క. ఆసంతతి వైభవజిత
వాసవుఁ డగుతాతపిన్నవసుధాధవుఁ డు
ద్భాసిల్లెఁ గీర్తిమయము
క్తాసాధసువర్ణకలశితవిభావసుఁ డై.

ఉ. ఆసుగుణాధికిం బ్రశమితాఖిలదోషుఁడు చక్రపాలనా
భ్యాసుఁడు సోమదేవుఁ డనునద్భుతశీలుఁడు గల్గె నాకళా
భ్యాసికి నుద్భవించె దురహంకృతిమత్పరవాహినీశసం
త్రాసదబాణలాఘవుఁడు రాఘవుఁ డాజికృతప్రమోదుఁ డై.

క. ఆవిభునకు నర్జునపరి
భావకుఁ డై పిన్నశౌరి పగిదిఁబొడమె వం
శావహుఁడు పిన్నశౌరి ర
మావల్లభుఁ డతఁడు బుక్కమహీధవుఁ గాంచెన్.

* * * *

క. ఆబుక్కన్నృపతి కతులభు
జాబందీకృతమదాంధశత్రుసమావే
ణీబంధవిలసదసిధా
రాబంధురుఁ డైనరామ ॰ జు జనించెన్.

సీ. . . . .

అతఁడు మతిమంతుఁ డతిశాంతుఁ డరికృతాంతుఁ
డనుపమస్వాంతుఁ డాశ్రితవనవసంతుఁ
డనఘుతరకంచనోలిమహాపురీని
శాంతుఁ డగురామమేదినీకాంతుఁ డలరు.

శా. ఆరామక్షితిభర్తకుం బ్రథితసత్యాలాపధర్మోద్భవ
శ్రీరమ్యుం డగుతిమ్మరాజు బలలక్ష్మీధామభీమప్రథా
పారీణుం డగుకొండశౌరి విజయప్రఖ్యాతచారిత్రుఁ డా
శ్రీరంగేంద్రుఁడుఁ గల్గి రైందవకులక్షేమంకరాకారు లై.

శా. ఆరాజత్రితయంబులో నసమబాణారాతివిజ్ఞాతదో
స్సారుం డాప్తసుభద్రుఁ డర్జునగుణశ్లాఘ్యుండు నై పొల్చినా
శ్రీరంగేంద్రుఁ డశేషరాజ్యపదవీసింహాసనాక్షీణల
క్ష్మీరాజన్నిజసంతతిప్రథితుఁ డై మించెన్ ధరామండలిన్.

* * * *

క. ఆమనుజేంద్రునకుఁ బురం
ధ్రీమణి యై తిమ్మమాంబ శ్రీరామునకున్
భూమిజ సుత్రామునకుఁ బు
లోమజయును బోలె జగములో నుతికెక్కెన్.

* * *

శా. చేతోజాతసమానమూర్తి యగునాశ్రీరంగధాత్రీధవుం
డాతిమ్మాంబికయందుఁ గోనవిభుఁ దిమ్మాధీశు రామప్రభున్
ధూతాశేషవిపక్షు శ్రీతిరుమలేంద్రు న్వేంకటాఖ్యానవి
ఖ్యాతుం గాంచె సురద్రుపంచకము నయ్యంభోధిరాజుం బలెన్.

క. అందగ్రజుండు రాజపు
రందరుఁ డన వెలసెఁ గోనరాజు నిజభుజా
సందీపితాసిఛిదుర
స్పందనిపాతితమహావిపక్షోత్కరుఁ డై.

* * * *

క. ఆతనితమ్ముఁడు తిమ్మ
క్ష్మాతలపతి పొగడు గనియె ఘనుఁ డనఁ గీర్తి
వ్రాతవినూతనకైతక
జాతద్యోతనకృపాణచపలాన్వితుఁ డై.

సీ. . . . .
జగతి నీమేటి కని నృపు ల్పొగడ నెగడె
వేబిరుదరాయరాహుత్తాహితవధూఘు

జంగబిరుదాంకపుంఖితసమరవిజయ
కాహళుఁడు దిమ్మవిభుఁ డాజిదోహళుండు.

*　　　*　　　*　　　*

సి. పట్టాభిషేకవిపర్యయంబునఁ బ్రోలు
　　వెడలి ప్రియానుజుల్వెంటఁగొలువఁ
జిత్రకూటాభిఖ్యఁ జెలఁగుపెన్గొండసాం
　　ద్రహరిద్విపేంద్రనాదవనిఁ జెంది
ఖలజనస్థానవాసులఁ బల్వుర వధించి
　　మహిమసలకఖరస్మయ మడంచి
హరిహీరభటమహోద్ధతి నబ్ధి కంపింప
　　దురమునఁ గదిసి తద్ద్రోహిఁ దునిమి

యనఘుతరపార్థివేందిర నధిగమించి
సాధుకర్ణాటవిభవసంస్థాపనంబు
పూని శరణాగతుల నెల్లఁ బ్రోచె రాముఁ
డతఁడు నిజచరితంబు రామాయణముగ.

ఉ. హరిశౌర్యం డగురామభూవిభునితీవ్రాటోపవద్వాహినీ
శరవేగంబున నాత్మమూలబలముల్ జాఱఁ దళాడంబరం
బరుగం గొమ్ములు వోవ లావటి నిజామాదు ల్వజీరుల్ భజిం
తురు నమ్రత్వము గానలో మసలిమాను ల్గా వితరించవఁగన్.

సీ. ఎదలపైఁ బొదలుపయ్యెదలు జాఱఁగఁ బాలు
　　విబ్బీలకు మసుంగు లబ్బఁ జేసె
ఘనభేరికాధ్వను ల్విని గుండియలు ప్రీల
　　వ్రాలుమలకలకు గోలీలు చేసె
నుడుగనివిభ్రాంతిఁ దడగాళ్లు వడ నిల్చు
　　ఖానులు డాగఁ జీఁకటులు చేసెఁ
గడలేనికాందిశీకత నేఁగుతమ కుర్వి
　　జడధు లెల్లను గాలినడలు సేసె

ననుచు శిరములఁ దాల్తు రెవ్వనిసమగ్ర
సైన్యధుతధూళిచకితు లై చనుసపాద

కుత్బుపశాహినిజామాదికుతలపతు ల
తండు నృపమాత్రుఁడే రామధరణివిభుఁడు.

*   *   *   *

సీ. ప్రబలావలేపవిగ్రహజాయామానాగ్ర
  హము డించి బహుధావనాప్తిఁ గాంచుఁ
బురమెల్లఁ బ్రత్యగ్రభూతిపాలుగఁ జేసి
  యచలాసనాభ్యాసి యై కృశించు
రతినిభరామానుగతమైత్రిపై రోసి
  కలనైనఁ గళ్యాణకాంక్ష యుడఁడు
సరవిఁ బ్రాణాయామసంసిద్ధికై సారె
  సారెకుఁ గుండలిస్థాన మంటు
మానక నిజాముఁ డపవర్గమార్గవృత్తిఁ
బెరయుపరబుద్ధి నెవ్వానిపేరు దలఁచి
యతఁడు శ్రీరాముఁ డఖిలసన్నుతికిఁ దగఁడె
సేతుకాశీతలాంతరఖ్యాతయశుఁడు.

చ. అరిజయకీర్తిసాంద్రుఁ డగునయ్యభిరామనరేంద్రసోదరుం
దిరుమలదేవరాయల నుతింపఁ దరంబె తదీయహేతిశాం
కరి యతిలోహితావయవగాఁ దను నాత్మహృదంతరంబులన్
దరలక దాల్చువారలకుఁ దార్చు సురీవరణీయవైఖరుల్.

క. ఆరాయమణికి జగతీ
హారాయితకీర్తిఘృణికి ననుసంభవుఁ డై
నారాయణాంశభవుఁ డితఁ
డౌరా యన వేంకటక్షమాధిపుఁ డలరున్.

సీ. నిరతంబు దుర్మార్గనిగతు లౌతురకల
  నతులసన్మార్గసంగతులఁ జేసె
ననియతమోహాంధు లౌపాగసీకుల
  స్వస్త్రీసుఖైకనిశ్చలులఁ జేసె
నతినిర్దయాత్ములౌ యవనుల భూతసం
  తానతృప్తిప్రదాత్మకులఁ జేసె
ద్విజపక్షపాతంబు దెగడు పాశ్చాత్యుల
  ద్విజపక్షపాతభావితులఁ జేసె

ననుచుఁ గడు మెచ్చి జయలక్ష్మి యాజిరంగ
స్థాతరబరీద కేతనఘటితభద్ర
కలశ మెదురుగఁ బూని యేఘనునిఁ జెంచె
నతఁడు సామాన్యుఁడే వేంకటాద్రివిభుఁడు.

మ. కడిమి న్వేంకటరాయశౌరి కెదురంగా లేక యత్యాహితం
బడరన్ గౌతమి దాఁటువేళ నిజకాంతాశ్రుప్రవాహోప్తిఁ గా
ల్నడ దప్పన్ జడుఁడై నిజాంఘ్రముఁ దుదుపాలంబంబునన్ దాఁటి యె
క్కుడుఁగన్నన్ భజియించు నయ్యుడుపరేఖ న్నామ మోహంబునన్.

ఉ. ఏకసపాదలక్షమిత మింద్రజవోచ్చరితప్రబంధ మ
స్తోకమె యంచుఁ జాపజితధూర్జటి వేంకటశౌరి శౌర్యదీ
ప్త్యాకృతికర్ణభీష్మజయశక్తి ననేకసపాదలక్షసం
ఖ్యాకమనీయభూరివిభవాప్తి వహించు నుదంచితోన్నతిన్.

ఉ. ఆయనుజుల్ విశుద్ధహరిదంతిమహాకరిదంతకాంతిరే
ఖాయతకీర్తులై కొలువ గౌతమినీటనరాతిఘాతికా
శ్రేయకరక్తము ల్గడిగి శ్రీరమణీవరమూర్తి రామభూ
నాయకుఁ డుర్వియేలె భువనస్తవనీయ జయాభిరాముఁడై.

క. ఆరామ రి పిమ్మట
ధీరామరశాఖి వీరతిరుమలరాయం
డారామసేతుహిమవ
త్సారమణీరమణుఁడై జగంబు భరించెన్.

* * * *

సీ. ఖహామహీధరకూటపటలి పాలుగఁ జేసె
గంధాంధసింధురఘటల నెల్ల
శాఖిశాఖాశిఖాచయములఁ దగిలించె
నమితకోదండదండముల నెల్ల
శరధికుటుంబినీఝరుల వెంబడిఁ బంచె
రామాకుచాగ్రహారముల నెల్ల
మర్దమకర్దమస్తోమంబులో వైచె
విజయమంగళశంఖవితతి నెల్లఁ

దగవరి గదా ని ఘాముఁ డుద్దండజయప
టిష్ఠతిరుమలరాగాఢాటిని జలించి
ప ఱచు నెడ శక్తిమఱిచియు మఱవఁ డయ్యెఁ
దత్తదుచితప్రవేశసంధానయుక్తి.

చ. తిరుమలరాయశేఖరుని ధీరచమూభటరాజి యాజిభీ
కరయవనేశ్వరప్రహితఖానబలంబులఁ జక్కుసేయ ని
ర్ధరఁ బెనుగొండకొండలు మదద్విపచర్మకపాలమాలికా
పరికరభూషితంబు లయిబల్విడిఁ గాంచె గిరీశభావమున్.

* * * *

మ. ధర నెవ్వానికి వ్రాయఁ బ్రహ్మజుఁడు వ్రాఁతల్వానితో నేగు న
స్థిరముల్ శాశ్వతకీర్తి యాతిరుమలశ్రీరాయనారాయణుం
డు రహిన్ వ్రాసినశాసనాక్షరము లుండుం బుత్రపౌత్రాన్వయ
స్థిరవృత్తిన్ బృథుకాక్షరంబులు గురుశ్రీవర్ణతుల్యంబు లే.

* * *

తే. ఆవిభుని దేవి శ్రీవేంగళాంబపుట్టి
నిల్లు మెట్టినయిల్లు వర్థిల్లఁ జేసెఁ
బుట్టినింటికి మథనంబు మెట్టినింటి
కమితదోషాహతియుఁ గూర్చుకమలఁ దెగడి.

ఉ. ఉంచినయగ్రహారముల నున్నతవైఖరి విద్యలెల్ల ర
ప్పించినవిప్రవక్త్రములఁ బెంచిననవ్యవనోత్కరంబులన్
నించినబల్తటాకముల నెమ్మిఁ గనందగు వెంగళాంబ య
భ్యంచితకీర్తిసౌధవిశదాక్షరసూనమరాళరాజ మై.

* * *

శా. ర:రాజద్గుణశాలి తిర్మలమహారాయుండు శ్రీవేంగళాం
బారామామణియందుఁ గాంచె సుతులం బ్రఖ్యాతసత్కీర్తిల
క్ష్మీరామున్ రఘునాథభూమిరమణున్, శ్రీరంగరాయాగ్రణిన్,
శ్రీరామావనినాథుఁ బ్రాభవనిధిన్ శ్రీవేంకటక్ష్మావరున్.

క. ఆజగదభినుతసుగుణాస
మాజులలో నగ్రజుండు మహనీయయశో
రాజీవాసనుఁడు సుధీ
రాజీవాసనుఁడు వెలసె రఘునాథుఁ డిలన్.

సీ. . . . .
అవనినసహాయశూరత నధిగమించు
ననఘతిరుమలరాయనందనసమిద్ధ
ధీరరఘునాథభుజపీఠిఁ బీటపెట్టు
సాహసోదగ్రబిరుదవరాహమూర్తి.

శా. యాదోరాశిగభీరమూర్తి రఘునాథాధీశుఁ డుద్దండబా
హాదర్పాంధసపాదమల్లికనిజామానీకముం ద్రుంప జ
న్యాదూరక్షితిఁ బారుకృష్ణకును గృష్ణాంకంబు నాఁ డబ్బె బి
ల్బీదీవ్యన్నయనాబ్జకజ్జలజలాభీలప్రవాహంబునన్.

* * * *

చ. హరిపదభక్తిశీలుఁ డగునారఘునాథనృపాలుమూర్తిసో
దరుఁడు సిరంగరాయవసుధావరుఁ డాత్మగుణప్రమోదవ
త్తిరుమలరాయశేఖరవితీర్ణమహాయువరాజపట్టబం
ధురుఁ డయి సర్వభూభువనధూర్వహశక్తి వహించు నెంతయున్.

* * * *

సీ. కుంతలస్థలికి నేగుణగరిష్ఠునిచీటి
కమనీయకేతకీగర్భదళము
మంజులలాటసీమకు నేమహాభాగు
తేజంబు కాశ్మీరతిలకరేఖ
వక్షభాగమున కేవైభవాధికునియ
పారకీర్తిమతల్లి హారవల్లి
కాంచిదేశమున కేఘనునిసంతతదాన
వారినిర్ఝరధార హీరరశన
యంగమున కెవ్వనిచమూతురంగకోటి
ధాటికాధుతధూళి మాందాళి పట్టు
సమధికాకల్పరుచిపూను జగతి కతఁడు
రాజమాత్రుండె శ్రీరంగరాయశౌరి.

మ. జలధిన్ దానపయోధునీఝురులచేఁ జంద్రున్ యశోలక్ష్మిచే
జలదవ్రాతము నాత్మకారితమహాసత్త్రాగ్నిధూమంబుచేఁ
జెలువొప్ప న్వెలయింపజాలు భళిరే శ్రీరంగరాయక్షమా
లలనావల్లభుఁ డెల్లదాతలకు నెల్లన్ దాత యూహింపఁగన్.

* * * *

మ. ఘనశౌర్యుండు సిరంగరాయ నరలోకస్వామితోఁ బుట్టు రా
మనృపాలాగ్రణి సహ్యజాంబుధిపయోమధ్యోర్వి శ్రీరంగప
ట్టణలంకానగరంబు పుణ్యజనపీడావార్త లేకుండఁ గై
కొనియె న్మిత్రభవోపకారనిరపేక్షుండై విచిత్రంబుగన్.

* * * *

క. ఆరఘునాథప్రభృతిధ
రారమణేంద్రులకు ముప్వురకు సోదరుఁడై
సారమతి వెంకటపతి
క్ష్మారమణీప్రియుఁడు వెలయు శత్రుఘ్నుఁ డనన్.

* * * *

మ. హరుఁ డాతారకశైలదుర్గమున నధ్యాసీనుఁడై రాజశే
ఖరవిఖ్యాతి రహించుఁ జంద్రగిరిదుర్గంబందు శ్రీవేంకటే
శ్వరుఁ డొప్పన్ బహురాజశేఖరసదాసంసేవ్యుఁడై యారయఁ
ద్ధర బంటేలికవాసి తద్గిరులకుం దద్వల్లభశ్రీలకున్.

* * * *

క. ఆతనయులు జగతీ వి
ఖ్యాతనయులు గొలువ శాశ్వతైశ్వర్యకళా
న్వీతుఁడు తిర్మలరాయో
ర్వీతలనాయకుఁడు వెలయు విభవోన్నతుఁడై.

సీ. ఎంతకాలము మహాశాంతసంగతి దివ్య
దంతావళంబులు దరలకుండు
నెంతకాలము వరాహేంద్రుఁ డద్వంద్వుఁడై
కల్పము ల్వనరాశి గడపుచుండు
నెంతకాలముభుజంగేశుఁ డాదిమభిక్షు
పదనిక్షేపణనిష్ఠఁ బాయకుండు
నెంతకాలముగిరు ల్పంతతాభ్యున్నతి
నలహంసపద్ధతి నంటియుండు
నంతకాలముఁ దనయంద యచలయై య
నంతయై రత్నగర్భయై యవని యలర
నలరుఁ గర్ణాటరాజ్యసింహాసనాధి
రాజ్యశుభశాలి తిరుమలరాయమౌళి..

* * *

క. ఉన్నతజయజన్యబిరుద
మన్నెవిభాళాదిబిరుదమాన్యునకు మహా
ద్యన్నిబిడజన్యపటహజ
ధ్వాన్నినదత్కరదరిచ్ఛటాసైన్యునకున్.

* * * *

క. ధీగవివిధారిగిరిపవి
ధారికిఁ గర్ణాటకాంధ్రధరణీపునరు
ద్ధారికి దిరుమలదేవమ
హారాయాగ్రణికి వితరణామరమణికిన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినవసుచరిత్రం బనుమహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

శా. శ్రీరమ్యంబగు నైమిశంబునఁ దపశ్శ్రీరాజితావ్యాజతే
జోరాజుల్ శుకశౌనకాదిమునిరాజుల్ సూతజుం జూచి ము
న్నేరాజేంద్రుఁడు దివ్యచిహ్నధరుఁడై యేలె న్మహీమండలం
బారాజేంద్రునిఁ దెల్పు మా కన నతం డత్యంతహర్షంబునన్.

* * * *

End:

మ. దృఢబాహాబలభీమ భీమసమరప్రేంఖజ్జయశ్రీపరి
వ్రఢిమాఢౌకితభూమ భూమహితతూర్యధ్వానదత్తేశధా
కట్టడమతారిరవినామ నామకథనక్లామ్యన్మహాఢిల్లికా
గఢరాడాద్యరిధామ ధామగరిమగ్రస్తగ్రహాధీశ్వరా.

Colophon:

గద్య. ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాద సమాసాదితసంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకషచతుర్విధకవితాని ర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ ప్రణీతం బైనవసుచరి త్రం బనుమహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

సమగ్రము. ఆఱాశ్వాసములు. వ్రాఁతతిన్నగది. పత్రమున నొకట్టవైపున నేవ్రాయఁబడినది. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతము లంతగా లేవు.

(వి.వి.)—

ఇది చేదిదేశాధిపతి యగువసుమహారాజుచరిత్రము శుక్తిమతీనది కిని కోలాహలపర్వతమునకును గిరిక యనుకన్యక జన్మించుట వసురాజు

నకును గిరికకును నైనవివాహము మున్నగుగాథలను ప్రతిపాదించునొక రసవత్తరశృంగారప్రబంధము. కర్త రామరాజభూషణుఁడు. కృతిపతి తిరుమలదేవరాయలు. ఈతఁడు కృష్ణదేవరాయల కల్లుఁడగు నళియరామరాయలకు సోదరుఁడు. చాళుక్యనారాయణ, వీరప్రతాపేత్యాదిబిరుదములు గలవాఁడు. ఈ కవి యీ కృతిభర్త వలన నగ్రహారా ద్యనేకబహుమతులను బడసె నట. ఇతనియన్నయగుశ్రీరామదేవరాయలను సంస్కృతాంధ్రకవిత్వపటిమచే మెప్పించి యాతనివలనను నగ్రహారాదికములగు పెక్కు పారితోషికములఁ జెందెనట. విశేషములు దాహృతభాగమువలనఁ దెలియునది.

No. 739. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, 18⅛ × 1½ inches. Pages, 140. Lines, 9 on a page. Mode of writing, good but quite incorrect. Condition, good. Appearance, old.

Complete.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the manuscript.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతయందమైనది. తప్పులు పెక్కుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున "దుర్మతినామసంవత్సర భాద్రపద బ x శనివారంనాటికి సంపూర్ణమాయెను. వింజ్జమూరి సుబ్బారాయుడి దస్తూరి" అనియున్నది.

No. 740. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1⅜ inches. Pages, 18. Lines, 7 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, fair. Appearance, old.

Contains about 100 stanzas from the beginning of the second Āśvāsa.

(వి-వి.)—

కొంచెముకొఱగా రెండవయాశ్వాసముతొలినుండికలదు వ్రాఁతయందమయినది. తప్పులున్నవి. శైథిల్యమించుకలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 741. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{7}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 50. Lines, 8 on a page. Mode of writing, not good and not correct. Condition, injured. Many leaves are broken and many missing. Appearance, very old.

Contains the first two Āśvāsas.

Same work as the above.

The date of transcription as found at the end of the manuscript is given below.

(వి-వి.)—

తొలిరెండాశ్వాసములుమాత్రముగలవు. వ్రాఁత యంతమంచిది కాదు. తప్పులుకలవు. శైథిల్యమువిశేషించికలదు. కొన్నిపత్రములు తునిఁగిపోయినవి. కొన్నికానరావు. గ్రంథపాతములునుగలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున "వికారినిజ శ్రావణ ౩౦ లు వ్రాశినాము" అనియున్నది.

No. 742. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 343. Lines, 5 on a page. Mode of writing, fair but quite erroneous. Condition, much injured. Appearance, very old.

Complete, but some leaves are missing.

Same work as the above.

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతరబడిగానున్నది. తప్పులు మెండు. శైథిల్యముచాలకలదు. గ్రంథపాతములు కలవు. పత్రములుకొన్ని లేవు.

పూర్వము వోలె.

No. **743.** వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{1}{4}$. Pages, 271. Line, 1 on a page. Mode of writing, fair but not correct. Condition, good. Appearance, old.

Complete.

Same work as the above.

(ఖి-ఖి.)—

సమగ్రము. వ్రాంతయొకతరఖడిగానున్నది. తప్పులుమెండు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వమువ్రాలే.

No. **744.** వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 10. Lines, 7 on a page. Mode of writing, fair but incorrect. Condition, injured. Appearance, very old.

A fragmentary portion in the second Āśvāsa.

Same work as the above.

(ఖి-ఖి.)—

రెండవ యాశ్వాసమునందలి కొన్ని పద్యములున్నవి. వ్రాంత యొక తీరుగా నున్నది. తప్పులున్నవి. అతిశిథిలము.

పూర్వము వ్రాలే.

No. **745.** వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 163. Lines, 9 on a page. Mode of writing, good but not quite incorrect. Condition, much injured. Appearance, very old.

Complete.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS. in the form of a Sanskrit stanza.

(ఖి-ఖి.)—

సమగ్రము. వ్రాంత యందమునయినది. తప్పు లంతగా లేవు. శైథిల్యము మెండు గ్రంథ పాతము లేదు.

పూర్వము వ్రాలే.

గ్రంథాంతమున—

"ఆకీలకశరత్పుష్యద్వాదశ్యాంలిఖితంమయా । ఏతత్కల్యాణ చారిత్రం కల్యాణాహార్యశర్మణా." అని కలదు.

No. 746. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 130. Lines, 8 on a page. Mode of writing, fair and apparently correct. Condition, slightly injured Appearance, old.

Complete.

Same work as the above.

The date of transcription is given below in Telugu as found at the end of the MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొక తరబడిగానున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము స్వల్పముగాఁ గలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున—

మన్మథనామ సంవత్సర పుష్యశుద్ధ ఆదివారం రోజ్న . . . . . . వసు చరిత్ర లిఖితం సంపూర్ణమయినది" అని యున్నది.

No. 747. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{2} \times 1\frac{1}{2}$ inches. Pages, 214. Lines, 6 on a page. Mode of writing, good but not quite correct. Condition, much injured. Appearance, old. Many leaves are broken and many are not found.

Complete, but contains many omissions.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below in Telugu as found at the end of the MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులును గలవు. శైథిల్య మధికము. పెక్కుపత్రములు కానరావు. గ్రంథపాతములు చాల గలవు.

పూర్వము వోలె.

గ్రంథాంతమున—

"విక్రమనామ సంవత్సర భాద్రపద బహుళత్రయోదశి బుధవారం

నాఁడు . . . మద్దాలి నరసన్న వ్రాశియిచ్చిన వసుచరిత్ర . . ."

అని యున్నది.

No. 748. వసుచరిత్రము.

VASUCARITRAMU.

Substance, palm-leaf. Size, 16 × $1\frac{1}{4}$ inches. Pages, 8. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Condition, injured. Appearance, very old. Many leaves are broken.

Contains the Āśvāsas one and two complete.

Same work as the above.

(వి-వి.)—

తొలి రెండాశ్వాసములు మాత్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులు కలవు. శైథిల్య మధికము. గ్రంథపాతములు కలవు.

పూర్వము వలె.

No. 749. వసుచరిత్రము, సవ్యాఖ్యానము.

VASUCARITRAMU, SAVYĀKHYĀNAMU.

Substance, paper. Size, $12\frac{5}{8}$ × 8 inches. Pages, 608. Lines, 26 on a page. Mode of writing, good but not quite correct. Condition, fair. Appearance, old.

Complete, but without a few stanzas in the end.

This contains the same text as that described under the previous number and an exhaustive and also an elaborate commentary on it by Sōmamantri, son of Siddhamantri of Ātrēyagōtra. This commentary is called Vidvajjanamanōrañjani and is the same as that described under R. No. 245(*a*) of the Tri. Cat. of MSS., Vol. II, Part 3. It was dedicated to God Rājēśvara worshipped in the shrine at Lēmulavāḍa. The commentator also composed Caturbhujābhiṣēkamu, Dhruvacaritramu, Marutsandēśamu, Gaṅgāgaurīsaṁvādamu and some other Telugu works as well as a few Sanskrit works. The following note, apparently of Mr. C. P. Brown, found on the fly-leaf of the MS., indicates the antiquity of the commentary :—

Commentary on the Vasucharitra.

This is the older commentary, composed about 1750 A.D.

Beginning:

శ్లో. శ్రీమత్కాశీపతిశ్శంభు
శ్శ్రితసాగర చంద్రమాః
సర్వమంగళ యాయుక్త
స్సర్వదా పరిపాతు నః.

శ్లో. శ్రీమల్లేములవాడపుణ్యసరసీ శ్రీపార్వతీ సంతతా
శ్లేషానందరసానుభూతినిరతం సర్వార్థసంధాయినమ్
రాజశ్రీ రితి రాజపూజిత ఇతి స్తోత్రైకపాత్రం ప్రభుం
రారాజద్గుణశాలినం సురగురుం రాజేశ్వరం భావయే.

* * * *

ఉ. ఎవ్వనికన్నుల న్బొడము నిందునిచే జగమెల్లఁ జల్లనై
నివ్వటిలెన్ ద్రిమూర్తులను నిర్మలధాములలోకరక్షకై
య (యె)వ్వడు గాంచె నట్టిజగదిష్టఫలప్రదుఁ డత్రిమౌని తా
నెవ్వనివంశకర్త యతఁ డిమ్మహి రాజిలె సోమనాఖ్యుఁడై.

ఉ. సద్గుణచంద్రికన్ జగము చల్లనఁజేయుట శీతభానుఁడై
సద్గు(ద్గ?)ణపాలనైకమతి సంధిలుటన్ భువి సోమనామధే
యోద్గతి నుల్లసిల్లునతఁ డొయ్యన మాదనమంత్రివర్యును
ద్యద్గురు కీర్తిధుర్య తనయామణిఁ జేకొనెఁ బెంపు సొంపుగన్.

ఉ. ఆయువతీలలామకు సుమాతతకీర్తినిశాకరప్రకా
శాయతనీభవద్గగదహారివిహారచకోరహర్షబా
ష్పాయితతారకోత్కరుఁడు చారువిచారపరుండు శాశ్వత
శ్రీయుతుఁ డార్యసన్నుతుఁడు సిద్ధసమాఖ్యుఁడు పుట్టెనొప్పుగన్.

* * * *

చ. క్షితిభరణైకదక్షున కశేషవిశేషవిధాయికిన్ మహో
న్నతునకు దేవమాన్యున కనమ్రశిరస్కున కింపుమీఱఁగా
నతనికిఁ గల్గిరిద్ద ఱుదయాద్రికి భాస్కరచంద్రులో యనన్
వితతసమిద్ధతేజులు వినిర్మలచిత్ర చరిత్రపాత్రముల్.

క. అందగ్రజుండు వెలసె న
మందతరౌదార్యధైర్యమహితుఁడు భువనా
నందప్రతాపకీర్తిర
వీందుపరిష్కారమూర్తి హేమాద్రి యనన్.

క. ఆతనికను జన్ముఁడ నై
శీతాంశుకిరీటపాదసేవాలబ్ధ
శ్రీతో వెలయుచు నుండుదు
నాతతసోమాభిధాన మలరన్ జగతిన్.

*   *   *   *

ఉ. అంబులు వ్రావు మీశ్వరదయాకలితంబులు వేదమంత్రపూ
తంబు లటంచు నిద్ర కనుదమ్ములఁ బైకొను వేళఁ బఱుఫు
ల్లాంబుజనేత్రు బ్రాహ్మణకులాభరణం బొక విప్రపుత్రుఁ గా
లాంబుదనీలగాత్రు హృదయంబున నిల్పి నమస్కరించెదన్.

మ. గురువాగ్గుంభనవార్థకల్పనల సంకోచస్థితిం జెందఁ ద
త్కరపద్మార్పితతోయపానమహిమం గల్పించితిం బ్రీతి ని
ర్జరభాషాంధ్రవచఃప్రబంధవితతుల్ సత్కోటిహృత్కోటరాం
తర మాహ్లాదవిశుద్ధరత్నరుచులన్ సంధిల్లఁగా నెంతయున్.

ఉ. సాంబశివాంఘ్రిపద్మములు సమ్మతి మ్రొక్కి చతుర్భుజాభిషే
కం బను సత్ప్రబంధము జగద్విదితంబుగఁ జెప్పితిన్ మురా
రిం బసఁ గొల్చి యాధ్రువచరిత్ర రచించితి నీప్రబంధముల్
సాంబ మురారి హృద్యబహుళార్థచమత్కృతి శబ్దచిత్రముల్.

క. పేశలగంభీరపదా
వేశమనోహరముగాఁగ వెలసె మరుత్సం
దేశము ముద్రాలాభం
బీశార్పణబుద్ధిచే మదీరిత మగుచున్.

ఉ. గంగయు గౌరి యిద్ద ఱనఘక్రమ మొప్పఁగ సేయువాదముల్
రంగులు మీఱఁ జెప్పితి నిలాతలవాసికలాకలాపులె
ల్లంగడు మెచ్చ నీశ్వరవరంబున నన్ను భజించు నట్టి వి
ద్యాంగన హావభావములు దారగతిం గనుపట్టుచుండఁగన్.

శా. ఈరీతిం గవితావితానవృతగౌరీశానమౌళిస్థలో
దారోద్దేశుఁడ నైన నాకు వెస విద్యావంతు లెల్లన్ మనో
హారి ప్రక్రియ మూర్తిచేత రచితం బై విశ్రుతం బౌవసు
స్వారాట్పుత్రచరిత్రటీకకయి యుత్సాహంబు పుట్టించినన్.

ఉ. కారణజన్ములై కవినికాయము మెచ్చఁగఁ గావ్యకర్తలై
భూరికళాకలాపుఁడయి పొల్పువహించెడు భట్టుమూర్తిచే
నీరిత మైఘనార్థపదహీనపదాస్పద మైనయావసు
త్మారమణప్రవృత్తము సుసాధ్యముగాదు తలంచి చూడఁగన్.

శా. నానాసూనరసాళినేగు(నాగ?)తలమై నానార్థసౌరభ్యవ
న్నానావ్లానపదప్రసూనములకు న్నాకేశ్వరావాస మై
నానాశాస్త్రరహస్యరత్నములకున్ రత్నాద్రియై యొప్పు నీ
నానాలంకృతిపేటి టీకకయి పూనన్ శక్యమే యేరికిన్.

* * * *

ఉ. శ్రీ మెఱయన్ సమస్తమునిసేవిత మై విలసిల్లు చున్నయా
లేములవాడలో వివిధలీలలు చూపి జగంబుఁ బ్రోచునా
సామికి రాజలింగ మనుచక్కనినామము గల్గువానికిన్
గామితదాయి కర్పితముగా నొనగించెద నీనిబంధమున్.

Text.

శా. శ్రీభూపుత్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్వలీ
లాభివ్యక్తి వరాంఘ్రిరేణుభవకన్యాలీల యంచున్ మదిన్
దా భావింప శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పునీ
తాభామాపతిపోవుతన్ దిరుమలేంద్రశ్రీమహారాయనిన్.

Comment:

టీ. ఓంకారనిలయం దేవం గజవక్త్రం చతుర్భుజం పిచండిలమహం వందే సర్వవిఘ్నోపశాంతయె। శ్రీభూపుత్రి శ్రీరూపాభూపుత్రీశ్రీభూపుత్రీ రాఘవత్వే భవత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని అన్యేషు చావతారేషు విష్ణో రేషా నపాయినీ। శ్రీకారప్రభావము వేదములకెల్ల నోంకార మాది యైన కరణిఁ గృతులకు నెల్ల శ్రీకార మాది। గానఁ గవివరులెల్లను దానిఁ దక్క నితరవర్ణంబు లిడరు సత్కృతుల మొదల, వివాహవేళయనగా వివాహవేళవరుడు తాను నొకచోట గూర్చున్నసమయమునం దనుట, నిజమంజీరాగ్రరత్న స్వలీలాభివ్యక్తి, మంజీర మనగా నందెకు బేరు "పాదాంగదం తులా కోటి ర్మంజీరో నూపురో స్త్రియామ్, హంసకః పాదకటక" ఇత్యమరః. అగ్రరత్న మనగా శ్రేష్ఠరత్నము "పరార్థ్యాగ్రప్రాగ్రహార ప్రాగ్ర్యాగ్ర్యాగ్రిమ మగ్రియ మిత్యమరః. తన మంజీరాగ్రరత్నము నందు ప్రతిబింబించిన తన స్వరూప మని యర్థము. ఇక్కడ లీలా

శబ్ద మూకారపరము, వరాంఘ్రిరేణు భవకన్యాలీల యంచున్, అనగా వరునిపాదరేణువువలన బుట్టిన కన్యక యంచు నని యర్థము. ఇక్కడ లీలాశబ్దము విలాసపరము "లీలావిలాసక్రియయో" రిత్యమరః. శ్రీ రామపాదరేణువువలన నహల్యాదేవి పాషాణరూపము విడిచి స్వస్వ రూపము వహించినది గనుక దత్పాదస్పర్శచేత నుపలజాతిగనుక నంఘ్రి నూపురరత్నమున్ను స్త్రీరూపము వహించె నని యాశయము. మదిం దా భావింప శుభక్రమాకలనచే ననగా శుభలీలచేతననుట, తద్రత్న ముం గప్పు సీతాభామాపతి బ్రోవుతన్ దిరుమలేంద్ర శ్రీ మహారాయ నిన్ ఇక్కడ వివాహవేళ యనగా సన్నికల్లు ద్రొక్కించువేళ, క్రమ మనగా పాదవిక్షేపము "క్రముపాదవిక్షేప" ఇతిధాతుః, సన్నికల్లు ద్రొక్కించువేళ పాదవిక్షేపము సేయింపుచు రత్నము గప్పెనని ప్రకా రాంతరముచేత నర్థము చెప్పుచున్నారు. సన్నికల్లు ద్రొక్కించువేళ నిలిచియుండవలసినది. నిలిచియున్నప్పుడు నిజమంజీర రత్ననిజాకార ప్రతి ఫలనము లెస్సగా సంభవింపదు, శుభక్రమాకలన యనగా శుభపాద విక్షేపణాకలన మని చెప్పితే క్లిష్టనామకదోషము ప్రాప్తమగుచున్నది. "శ్లో॥ క్లిష్టం తదర్థావగతిర్దూర దూరాయతోభవేత్ । శుభక్రమాకలన యనెడు పదమునకు పాదవిక్షేపణాకలన రూపార్థమే కవిహృదయ మైతే పదక్రమాకలన యని రచించును, అటుగనక ప్రకారాంతర ముపే క్షణీయము. ఇక్కడ సీతాదేవికి స్వాధీనపతికాత్వమున్ను శ్రీరాము లకు అనుకూలనాయకత్వమున్ను తెలియంబడుచున్నది. "శ్లో॥ ప్రియో పలాలితానిత్యం స్వాధీనపతికా మతా, ఏకాయ త్తోనుకూల స్స్యా" దితి తల్లక్షణం, ఈ పద్యము మొదటిచరణమందు మంజీరశబ్దమునకు "మంజురుచ్యమీర యతీతిమంజీరః" అని వ్యుత్పత్తి విచారించవలయును "మంజు-ఈరయతి" అన్నచోట "ఇకోయణచి" అనే పాణినీయ సూత్రముచేత మంజుశబ్దముకొన నున్న ఉకారమునకు వకారము ప్రాప్త ముకాగా మంజీరశబ్దము శకంధ్వాదిపదములతోడిది గనుక "శకంధ్వా దిషుటేః పరరూపంవాచ్యం" అనెడు వరరుచివాక్యముచేత వకారము రాక పరమందు నున్న ఈకారము వచ్చినది. "విరమము స్వరప్రధా నము ధరఁ బ్రాసము వ్యంజనప్రధానము అని లక్షణకారులు విశ్రమ మంచు స్వరమే ప్రధాన మని చెప్పినారు గనుక మంజీరశబ్దమునందలి జకారముమీఁద నదికినస్వర మైన ఈకారమునకు విశ్రమముచెప్పక వ్యం జనమైన జకారమునకు విశ్రమముచెప్పుటచేత విశ్రమభంగ మాయె నని

శంక సేయంగూడదు. "శ్లో॥ శకంధురథ కర్కంధూః కుద్దాలోలక్తపర్కటీ । లాంగలీషా హలీషాచ మనీషాచపతంజలిః, కుతీర్కలోక్షీష మంజీరమస్తిషఃకులటాదయః తథావృకంధు సీమంతౌ శకంధ్వాదిగణ స్మృతః" ఇవి మొదలైనపదములందు హల్లునకున్ను హల్లుమీద నదికిన అచ్చునకున్ను విశ్రమము చెల్లు గనక మంజీరశబ్దమునందు హల్లైన జకారమునకు విశ్రమము జెప్పినాడు, ఇందుకు లక్షణము. "క. విరతికి వ్యాకరణమునన్ । వరరుచిచేఁ జెప్పబడినవాక్యమువలనం । బరరూపము నిత్యంబై । పరగు శకంధ్వాదులకు నుభయముం జెల్లున్" అటుగనక నిది పరరూపయతి యని యనిపించుకొనును.

Text Colophon:

గద్య. ఇది శ్రీమద్రామచంద్ర చరణారవింద వందనపవననందన ప్రసాదాసాదిత సంస్కృతాంధ్రభాషా సామ్రాజ్యసర్వంకష చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ ప్రణీతంబైన వసుచరిత్రంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

Commentary Colophon:

గద్య. శ్రీమదాత్రేయకుల కలశాంభోనిధి సంపూర్ణసోమ సోమాభిధాన మంత్రివరపౌత్రేణ సోమసిద్ధేశ్వరస్య పుత్రేణ శ్రీమత్పార్వతీ రాజేశ్వరప్రసాద సమాసాదిత హృద్యానవద్య నిఖిల విద్యావిశారదేన సోమనామ్నా విరచితాయాం వసుచరిత్ర వ్యాఖ్యాయాం విద్వజ్జనరంజనీ సమాఖ్యాయాం పంచమాశ్వాసః.

End:

సీ. వరపద్మమకరము లర్కరగతంబులు నీకు
సతినీవి యింత చేసడలరాదె
బహుశతచ్ఛదరాశి భవగతశ్రీయుగళంబు
నేత్రాంచలం బింత నెఱపరాదె
ఘనఘుదివ్యాహారఖని నీదు కెమ్మోవి
లేమ ము ద్దింతపాలింపరాదె
తావిగంబూరంపుదీవి నీమొగ మొకర్
పలు కింత నాపైని జిలుకరాదె.

చక్రవిజయం బొనర్చె నీచన్నుదోయి
కంచుకంబెల యింక జాలించరాదె
నిర్మలామూల్య గుణరత్ననిధికి నీకు
వనజముఖి త్రాస మిదియేల వదలరాదె.

Comment:

టీ. వరపద్మ . . . రాదె = వరనిధి పద్మనిధి మకరనిధులు నీకు చేత గలదానవు మూలధన మింత చేవిడువరాదె యని యర్థము, శ్రేష్ఠము లైన పద్మమకర రేఖ లున్నవనిన్ని నీవియసంగా వస్త్రగ్రంథి యనిన్ని భావము, రెండవచరణమందు బహుశతచ్ఛదరాశి యనంగా అనేక శతవస్త్రరాసులు గలదని యర్థము, అనేకమైన శతపత్రరాసులు గలదని యర్థాంతరము, శతపత్రం కుశేశయం నేత్రాంచల మనంగా వస్త్రాంచలమున్ను నయనాంచలమున్ను దివ్యాహారఖని యనంగా "దివ్యానాం శ్లాఘ్యానాం ఆహారాణాం భోజ్యవస్తూనాంఖనిః" ఉత్పత్తి స్థానమిత్యర్థః, దివిభవాఃదివ్యాః అమరాః తేషామాహారోమృతం తస్య ఖనిరితిభావః, ముద్దింతపాలించరాదె అనంగా ముద్దయింత భాగించరాదే యని యర్థము, ముద్దుయింతే యివ్వరాదేయని భావము, ముద్దయనంగా కబళము, ముద్దనగా చుంబనము, నాలవచరణమందు కర్పూరస్థాన మని యర్థము, కర్పూరసౌరభ స్థానమని భావము, పలుకనంగా పలుకున్ను వాక్యమున్ను ఎత్తుగీతియందు చక్రమనగా రాష్ట్రమున్ను చక్రవాక మున్ను కంచుక మనంగా జోడున్ను రవికయున్ను, గుణములనంగా రత్నగుణములున్ను సద్గుణములున్ను, త్రాస మనంగా రత్నదోషమున్ను లజ్జాకార్యమైన భయమున్ను. "త్రాసోభీషణదోషయోః".

(వి-వి.)—

తుదను కొంతకొఱగా గ్రంథమంతయుగలదు. వ్రాంత బాగుగా నున్నది. తప్పులును గలవు. శైథిల్య మించుక గలదు. గ్రంథపాతము లేదు.

ఇందలిమూలము పూర్వవర్ణితమయినదే. ఇం దామూలమునకు వ్యాఖ్యానము గలదు. వ్యాఖ్యానముపేరు విద్వజ్జనరంజని. మూలమునందలి కఠినతరమగు పట్టులకును, విశేషార్థములు గల పట్టులకును విపులమగు వ్యాఖ్యానము గలదు. వ్యాఖ్యాత సోమమంత్రి, సిద్ధ

మంత్రిపుత్త్రుఁడు, ఆత్రేయసగోత్రుఁడు, దీని నీతఁడు లేములవాడయందు నెలకొన్న రాజేశ్వరస్వామికిఁ గృతియిచ్చెను. ఈతఁడు చతుర్భుజాభిషేకము, ధ్రువచరిత్రము, మరుత్సందేశము, గంగా గౌరీసంవాదము మొదలగు పెక్కు సంస్కృతాంధ్రగ్రంథములకుఁ గర్త. "ఇదియ క్రీ. శ. 1750 ప్రాంతమున రచియింపఁబడిన ప్రాచీనవ్యాఖ్యాన" మను విషయమును దెలుపగల యొక యాంగ్లవాక్యము ప్రబంధముఖపత్రమున మే॥ బ్రౌన్‌దొరవారిచేఁ గాఁబోలు వ్రాయఁబడియున్నది.

No. 750. వసుచరిత్ర, సవ్యాఖ్యానము.

VASUCARITRA, SAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches. Pages, 112. Lines, 8 on a page. Mode of writing, not good and not correct. Condition, much injured. Appearance, very old.

Many leaves are not found.

Contains the first and the second Āśvāsa incomplete.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమ ద్వితీయాశ్వాసములు సమగ్రములుగా గలవు. వ్రాఁత యందమయినది గాదు. తప్పులు గలవు. శైథిల్య మధికము. గ్రంథపాతములు గలవు.

పూర్వము వోలె. ఇందు మూల పద్యములు సైతము కలవు.

No. 751. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 18 × 1⅜ inches. Lines, 10 on a page. Mode of writing, good but not quite correct. Condition, fair. Appearance, old.

Complete, but without a small portion in the end and the prefatory portion of the commentary.

Same commentary as that described under the last number.

(వి-వి.)—

చివఱఁ గొన్ని పద్యములును, వ్యాఖ్యానావతరణికయుఁ దప్ప తక్కిన దంతయుఁ గలదు. వ్రాఁత యందమైనది. తప్పులును గలవు. శైథిల్యమంతగా లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది పూర్వోక్తవ్యాఖ్యానమే. ఇందు మూలపద్యములు లేవు.

No. **752.** వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 13. Lines, 6 on a page. Mode of writing, good but not quite correct. Condition, injured. Appearance, old.

Contains commentary only for the first ten stanzas.

Same work as the above.

(వి-వి.)—

తొలి పదిపద్యములకు మాత్రము కలదు. వ్రాఁత బాగుగానున్నది. తప్పులున్నవి. శైథిల్యమించుక కలదు. గ్రంథపాతము లేదు.

పూర్వమువోలె. వ్యాఖ్యానము మాత్రమే కలదు.

No. **753.** వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $17\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 101. Lines, 7 on a page. Mode of writing, good but contains mistakes. Condition, fair. Appearance, old.

Contains the second Āśvāsa incomplete.

Same work as the above.

(వి-వి.)—

చివరను గొంతకొఱఁగా ద్వితీయాశ్వాసమునకు మాత్రము కలదు. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె. వ్యాఖ్యానము మాత్రమే.

No. 754. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{3} \times 1\frac{1}{3}$ inches. Pages, 133. Lines, 9 on page. Mode of writing, fair but incorrect. Condition, injured. Appearance, very old.

Contains the fourth and fifth Āśvāsas complete and the sixth Āśvāsa incomplete.

Same work as the above.

(వి-వి.)—

నాలుగైదా శ్వాసములు సమగ్రముగను ఆఱవయాశ్వాస సమగ్రముగను గలదు. వ్రాఁత యొకతరబడిగా నున్నది తప్పులు పెక్కులు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు

పూర్వము వోలె. మూలము లేదు.

No. 755. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $18\frac{5}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 233. Lines, 9 on a page. Mode of writing, good but contains mistakes. Condition, fair. Appearance, old.

Contains only three Āśvāsas from the beginning.

Same work as the above.

(వి-వి.)—

తొలినుండి మూఁడాశ్వాసములున్నవి. వ్రాఁతతిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య మంతగా లేదు. గ్రంథపాతము లుండవచ్చును.

పూర్వమువోలె. వాఖ్యమాత్రమే.

No. 756. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 359. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but not quite correct. Condition, injured. Appearance, old.

Contains the first and the third Āśvāsas incomplete and the second complete.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమ తృతీయాశ్వాసము లసమగ్రములుగను, ద్వితీయాశ్వాసము సమగ్రముగను గలదు. వ్రాంతయొక తరబడిగానున్నది. తప్పులు లేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతములున్నవి.

పూర్వమువోలె. వ్యాఖ్యమాత్రమే.

No. 757. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 13⅛ × 8⅜ inches. Pages, 104. Lines, 25 on a page. Mode of writing, good and apparently correct. Condition, fair. Appearance, old.

The first 32 pages of the MS. are placed at the end in binding. Contains the fifth and the sixth Āśvāsas complete.

Same work as the above.

(వి.వి.)—

ఐదాఱాశ్వాసములు సమగ్రములుగా గలవు. వ్రాంత చక్కనిది. తప్పులంతిగా లేవనవచ్చును. శైథిల్య గ్రంథప్రాతము లంతగా లేవు. తొలి 32 పత్రములు కడపటనుంచి బైండు కట్టబడినవి.

పూర్వమువోలె. వ్యాఖ్యానము మాత్రమే.

No. 758. వసుచరిత్రవ్యాఖ్యానము.

VASUCARITRAVYĀKHYĀNAMU.

Substance, palm-leaf. Size, 17½ × 1⅓ inches. Pages, 228. Lines, 7 on a page. Mode of writing, good and apparently correct. Condition, injured. Appearance, old. Many leaves are broken.

Contains the first three Āśvāsas only.

Same work as the above.

(వి-వి.)—

తొలి మూఁడా శ్వాసములకు మాత్రమేకలదు. వ్రాఁత యంద మైనది. తప్పులంతగా లేవు. శైథిల్య మధికము. గ్రంథపాతము లును గలవు.

పూర్వమువలె. వ్యాఖ్యానము మాత్రమే.

No. 759. వసుచరిత్ర, సటీకము.

VASUCARITRA, SAṬĪKAMU.

Substance, palm-leaf. Size, 12⅛ × 7¾ inches. Pages, 629. Lines, 32 on a page. Mode of writing, fair and apparently correct. Condition, good. Appearance, old.

Complete in two volumes.

Contains the text with a commentary, which was written at the instance of Mr. C. P. Brown, by Zuluri Appaya and which was printed in 1839, as may be learnt from the note extracted below.

Date of the completion of the commentary and the name of the commentator are given in a note (Telugu) at the end of the MS. (2nd Vol.).

A note, apparently of Mr. C. P. Brown appearing on the fly-leaf of the 1st Vol., is as follows:—

The Vasu Charitra
a celebrated Telugu Poem
with an ample verbal commentary
composed by the very learned
Zuluri Appaya
at the suggestion of C. P. Brown
who paid him for the work.

(వి-వి.)—

సమగ్రము (రెండు సంపుటములు). వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇందు వసుచరిత్రమును, దానికిఁ డీకయునుగలవు. ఈ టీక మే॥ బ్రౌన్ దొరవారి యనుమతిపైని జూలూరు అప్పయ్యగారిచే రచియింపఁ బడినది. ప్రతి పదమునకు నర్థముగలదు. ఈ గ్రంథము 1839 వ సంవత్సరమున మే॥ బ్రౌన్ దొరవారిచే ముద్రింపఁబడినట్లు ఆంగ్లమున వారిచేతనే కాబోలు నీ గ్రంథాంతమున నీ క్రింది తీరున వ్రాయఁబడినది:

"అన ౧౮౩౮ సం॥ యేప్రల్ నెల ౫ వ తేది వఱకు మ-రా-శ్రీ చా॥ పి॥ బ్రౌన్ దొరగారి సెలవు ప్రకారం యీ వసుచరిత్ర ఆరు ఆశ్వాసములకున్ను జూలూరి అప్పయ్య ప్రతిపద టీక చెయ్యడమయినది"

This book is in the handwriting of the learned critic himself, while the original text is in the handwriting of his son.

Zuluri Appaya has for more than twenty years enjoyed the reputation of being the most learned of Telugu scholars. His patience, humility and his good sense always commanded great respect.

In 1839, I printed the work verbatim from this volume; but in a few places filled up an omission.

At the end of the second volume, a copy of the letter, addressed to Mr. C. P. Brown by the agent, American Mission Press, is found in regard to the estimation of charges for printing this MS. (two Vols.).

Beginning:

Text.

శా. శ్రీభూపుత్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్వలీ
లాభివ్యక్తి వరాంఘ్రిరేణుభవకన్యాలీల యంచున్మదిన్
దా భావింప శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పుసీ
తాభామాపతి ప్రోవుతం దిరుమలేంద్ర శ్రీమహారాయనిన్.

Comment:

టీక. శ్రీ భూపుత్రి = శ్రీలక్ష్మీస్వరూపురాలైన, భూపుత్రి = భూమికి కొమార్తెయైన సీతాదేవి, వివాహవేళ = పెండ్లికాలమందు, అనగా వరుడున్ను తానున్ను ఒకచోట గూర్చున్నసమయమందనుట, నిజ...వ్యక్తి = నిజతనయొక్క, మంజీర = కాలి అందెయొక్క, అగ్రరత్న = శ్రేష్ఠమైన నాయకరత్నమందలి, స్వలీలా = స్వకీయమైన విలాసాకృతియొక్క, అభివ్యక్తి = ప్రతిబింబమును, వరాంఘ్రి...యంచున్ వర = పెనిమిటియైన రామస్వామియొక్క, అంఘ్రిరేణుభవ = పాదరేణువువలన బుట్టినటువంటి, కన్యాలీలయంచున్ = కన్యకయొక్క విలాసమని, మదిందాభావింప = మనస్సుయందు తాను ఊహించుతూనుండగాను, ఇక్కడ శ్రీరామపాదరేణువువలన నహల్యాదేవి పాషాణరూపమువిడిచి స్త్రీరూపమువహించినందున మంజీరాగ్రరత్నమున్ను పాషాణజాతే గనక తత్పాదరేణు స్ప

ర్మ చేతను యీరత్నమున్ను స్త్రీరూపము వహించెనా యేమి అనేటట్టుగా నూహించెనని ఆశయము. శుభక్రమాకలనచే = శుభలీలచేతను, తద్రత్నమంగప్య = ఆరత్నమును కప్పిపెట్టునటువంటి, సీతాభామాపతి = సీతాంగనకు నాథుడైన శ్రీరామస్వామి, తిరుమలేంద్ర శ్రీమహారాయనిశం = తిరుమలదేవరాయ శ్రేష్ఠునిని, ప్రోపుతాత్ = రక్షించుగాక అని కృతిపతి కాశీర్వచనము. ఇందులో శుభక్రమాకలనచే అన్నచోట క్రమ పాద విక్షేపే అనెడి ధాతువువలన సన్నికల్లు త్రొక్కించడ మనే వ్యాజముచేతను రత్నము గప్పినని ప్రకారాంతరముచేత నర్థము చెప్పుచున్నారుగాని, సన్నికల్లు త్రొక్కించువేళ సీతాదేవి నిలిచియుండవలసినది. ఆలాగున నిలిచియున్నప్పుడు నిజమంజీరాగ్రరత్నమందు నిజాకార ప్రతిఫలనము లెస్సగా సంభవించదు. ఇంతేకాకుండా శుభక్రమాకలన యనగా శుభపాదవిక్షేపణాకలనమని చెప్పితే క్లిష్టనామక దోషమున్ను ప్రాప్తమగుచున్నది. శుభక్రమాకలన యనెడు పదమునకు పాదవిక్షేపణాకలనరూపార్థమే కవి హృదయమైనట్టయితే పదక్రమాకలన యని రచించును. ఆలాగున లేదు గనక ప్రకారాంతర మంగీకరించదగినది కాదు. ఇక్కడ సీతాదేవికి స్వాధీనపతికాత్వమున్ను, శ్రీరాములకు అనుకూలనాయకత్వమున్ను తెలియబడుచున్నది. "ప్రియోపలాలితా నిత్యం స్వాధీనపతికామతా, ఏకాయత్తోనుకూలస్స్యా దితితల్లక్షణమ్". అనగా వివాహసమయమందు సీతాదేవి సిగ్గుచేత తలవంచుకొని పాదముల వంకనే చూచుతున్నయెడల కాలి అందెయొక్క నాయకమణియందు ప్రతిఫలించిన తన రూపమును తానే చూచి అదివరకు పాషాణమును స్త్రీనిగా జేసినటువంటి శ్రీరాములవారి పాదరేణువువలని యీరత్నమున్ను పాషాణమే గనక స్త్రీ అయినాదా యేమి అనేటట్టుగా భ్రాంతిని పొందుచూనుండగాను ఆ భావము తెలిసి విలాసగతిగాను ఆ రత్నముమీద చెయివేసి కప్పినవాడై ఆమెయొక్క భ్రాంతిని పోగొట్టెనని తాత్పర్యము.

End:

Text.

సుగంధి.—సారసాహితీసదధ్వచారిభూరిధీరసా
ధీరసాహసోరుదోరతిస్ఫురన్మహారసా
హారసానుమత్తటీసురాషగాసుధారసా
ధారసారకీర్తిహంసధారిసూరిసారసా.

Comment:

టీక. సార…ధీరసా-సార = శ్రేష్ఠమైనటువంటి, సాహితీ = సాహిత్యమనెడు, సదధ్వ = సన్మార్గమందు, చార = సంచరించుతున్నటువంటిన్ని, భూరి = అధికమైనటువంటి, ధీరసా = బుద్ధిగుణముగలవాఁడా, ధీర…హారసా - ధీరసాహస = మహాత్తీరమైన సాహసముగలిగినటువంటిన్ని, ఉరు = అధికమైనటువంటి, దోః = బాహువుయందు, అతి = అత్యంతమానట్టుగాను, స్ఫురత్ = ప్రకాశించుతున్నటువంటి, మహాగసా = మహా భూమిగలవాఁడా, హారసాను…సారసా-హార = హారసంబంధమైన, సానుమత్ = పర్వతముయొక్క, అనగా కైలాసపర్వతముయొక్క, తటీ = దరులకున్ను, సురాపగా = దేవనదికిన్ని, అనగా నాకాశగంగకున్ను, సుధారస = అమృతరసమునకున్ను, ఆధార = ఆధారమైనటువంటిన్ని, సాధు = లెస్సైనటువంటిన్ని, కీర్తి = కీర్తి యనెడు, హంస = హంసను, ధారి = ధరించుచున్నటువంటి, సూరి = విద్వాంసులనెడు, సారసా = కమలములుగలవాఁడా.

Colophon of the text:

గద్య. ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందన ప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకష చతుర్విధకవితానిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణప్రణీతంబైన వసుచరిత్రంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

The commentator adds:

"ఆన ౧ వ ౩౮ సం॥ ఏప్రిల్ నెల ౫ వ తేదివరకు మహారాజశ్రీ చా॥ పి॥ బ్రౌణ్‌దొరగారి సెలవుప్రకారం యీ వసుచరిత్ర ఆరు ఆశ్వాసములకున్ను జూలూరి అప్పయ్య ప్రతిపదటీక చెయ్యడమైనది."

No. **760.** వసుచరిత్ర, సటీకము.

VASUCARITRA, SAṬĪKAMU.

Substance, paper. Size, $9\frac{7}{8} \times 6$ inches. Pages, 725. Lines, 25 on a page. Mode of writing, fair, by different scribes and full of mistakes. Condition, fair. Appearance, old.

Leaves are misplaced in binding. The volume contains the first three Āśvāsas only. The remaining portion of the work is found in the MS. described under the next number.

The commentary contained herein was written at the instance of Mr. C. P. Brown, by Mulupāka Buccaya. It is stated that this commentary was based on the commentary of Sōmanātha (described under No. 749) and was intended to be in an easy style The name of the commentary is Pratipadārthaprakāśa and the commentator's other works are Māghamāhātamyamu, etc.

Beginning:

(The Introduction of the commentator.)

క. శ్రీరమ్య కంఠకంఠ
స్ఫారశ్రీ (వి) జితశరద శరదరగిరిభి
త్పారదవారనిభోజ్వల
గౌరాకారద్యుకేశ కాశిపురీశా.

సీ. శ్రీమించువైభవ శ్రీయుతశ్రీదులు
పరమభోగాప్తి సుపర్వవరులు
సత్యభాషాహరిశ్చంద్రులు సాహస
విక్రమార్కులురణ విజయులఖిల
విద్యలభోజులు వితరణకర్ణులు
నీతికావ్యులుమతి నిర్జరేజ్యు
లవనిపాలనరాము లతిధైర్యహేమాద్రు
లతులప్రతాపాగ్ను లన్యకామి
నీధనైకపరాఙ్ముఖు లఖిలధర్మ
పరులునైకుంపిణీసార్వభౌములలఘు
భరతఖండంబునే కాతపత్రముగను
సరవిఁబాలింపుచుండునా సమయమందు.

తే. వారిలోనింగిలీషు సద్వంశవార్ధిఁ
బుట్టె డేవిడ్డు విద్యాభిభూతగీష్ప
తిప్రభావుఁడు సకలదిగ్దేశవిదిత
విమలచరితుఁడు సతతసద్వృత్తిపరుఁడు.

సీ. అతనికిబుట్టె సన్నుతదివ్యశుభమూర్తి
సకలలక్షణశాస్త్రి చక్రవర్తి
పారిసీముఖమహాభాషాపరిష్కార
కరవాక్యవిస్ఫూర్తి సరసవృత్తి

సర్వతంత్రార్థ ప్రసంగసంగతబుద్ధి
శబ్దశాసనసూత్ర సహితవృత్తి
లక్ష్యలక్షణగురు లఘువర్ణగణవార్తి
కావృత్తివిద్వన్మతానువర్తి

తే. కల్పకాబ్దేందు దుగ్ధసాగరదధీచి
కర్ణబలికామధుక్కల్పఘనవితీర్ణి
కలితకరపంకరుహాహృత ఘనజనార్తి
వృజినకర్మనివృత్తి సద్వినుతకీర్తి.

క. నూర్లార్లు లెక్కసేయక
పేర్లందిన విబుధజనులఁ బిలిపించుచు వే
మార్లర్థమిచ్చు వితరణి
చార్లీసు పిలుప్సు బ్రౌనుసాహెబు కరుణన్.

క. ననుఁ బిలిచి పలికె విద్వ
జ్జనములు నుతియింప నీవు సరళోక్తులచే
ఘనమైన వసుచరిత్రకు
మనమారఁగఁ టీకఁ జేయు మామహి వెలయన్.

సీ. అదిశారదామూర్తి యగుమూర్తి చెప్పిన
కావ్యరత్నముజగ తెక్కల్మషఘ్న
మఖిలలక్షణలక్ష్య మతిభావగర్భిత
మలఘువాచ్యార్థలక్ష్యార్థమయము
శబ్దార్థచిత్ర తచ్ఛక్తిప్రశస్తమ
లంకారవృత్త్యనుప్రాసపాక
శయ్యాదికల్పనాశ్లాఘ్యమనేకకో
శజేయశబ్దార్థసంయుతంబు

తే. వ్యంగ్యమూలంబు నవరసవ్యంజకంబు
గానసులభంబు గాదట్టి కావ్యమునకు
సులభముగ టీక చేసి భూతలమునందు
ఖ్యాతిగైకొమ్ము విబుధులందంద మెచ్చ.

తే. కాశికావిశ్వపతి కృపాకలితసూక్తి
మాఘమాహాత్మ్య ముఖ్యసమ్యక్ప్రబంధ

కల్పనానల్పమతివియకాం-వ్యటీక
సరవిఁజేయుము బుచ్చయశాస్త్రివర్య.

క. అనిసెలవిచ్చిన విద్వ
జ్జనములనుతియించి జన్మసాఫల్యముగాఁ
గనినట్టుతోఁచినట్టును
ఘనకృతికొనరింపఁడీకఁ గడఁగితినాత్మన్.

తే. వసుచరిత్రపదార్థమివ్వసుధలోనఁ
గనిపరిగ్రహా మొనరింతుననుపమాన
పండితానుగ్రహాంజన ప్రతిభ చేత
దానఁగనరాని యర్థమెందేనిఁగలదె.

క. సోమామాత్యుఁడుచేసిన
శ్రీమద్వ్యాఖ్యానమిలన శేషకళావి
ద్ధీమంతుల కేకాకే
సామాన్యులకర్థమియ్యఁ జాలదుగానన్.

క. అందరికర్థంబైయా
నందంబొనఁగూర్పఁగా జనంబులు మెచ్చన్
మందారకుసుమమాధ్వీ
కందళితోక్తులనుడీక గావింతుఁదగన్.

వ. అని యిట్లు ప్రతిపదార్థప్రకాశిక యనుటీక నేకాయత్తచిత్తంబున
నొనరింపనిశ్చయించి.

టీక. .. నిజబింబంబు-నిజ = స్వకీయమైన, బింబంబు = ప్రతిబింబంబు, వప్పు = వుండగా, అచ్ఛామృతత్వము = నిర్మలోదకభావము, బ్రహ్మస్వరూపమున్ను, ఆత్మప్రతిపాదకత్వము, బ్రహ్మప్రతిపాదకత్వము, బింబప్రతిపాదకత్వము, తద్వల్లాళీయఁదెల్ల = అయత్నరపంక్తియందంతట, పూర్ణముగావించినవాణి-పూర్ణముగా వించిన = సంపూర్ణముజేసిన, వాణి = సరస్వతి, తిర్మలమహారాయోక్తి-తిర్మలమహారాయ = తిర్మలరాయల యొక్క, ఉక్తి = వాక్కు-యందు, కృపన్ = దయచాతను, పొల్చు = నిల్చుగాక. స్ఫటికాక్షమాలికారూపమైన అక్షరపంక్తిని వీణారావంచాత నీరుజేసి ఆ నీటిలో తన నీడనున్ను బ్రహ్మస్వరూపమునున్ను, బ్రహ్మ ప్రతిపాదకత్వమునున్ను పరిపూర్ణముజేసిన సరస్వతీ అని భావము.

Text:

(మూ).—

శా. ఆమందాకిని మౌళిఁ బూని నను నర్ధాంగీకృతం జేసితౌ
నౌ మేల్మే లని యార్య యల్ల ప్రణతుం డై తత్పదాంభోజరో
గామర్షంబున గంగయుణ్ మొరయఁ జూడాభోగసమ్యక్స్థ్రియా
సామర్థ్యంబున వేఁడు శంభుఁడు కృతిస్వామిం గృపం బ్రోవుతణ్.

(వి-వి.)—

తొలి మూఁడాశ్వాసములు మాత్రము కలవు. పత్రములు తారు మారుగా బైండు కట్టబడినవి. వ్రాఁత యంతబాగైనదికాదు. పెక్కురు వ్రాసిరి. తప్పులు పెక్కుగలవు. శైథిల్య గ్రంథపాతములు కలవు.

ఇందు వసుచరిత్రమూలమును, ప్రతిపదార్థ టీకయును గలవు. టీకా కారులు ములుపాక బుచ్చయ శాస్త్రిగారు. సోమనాథకృతమగు విద్వజ్జన మనోరంజనీవ్యాఖ్యానము ననుసరించి వీరు దీనిని సుబోధముగ దేవిడు దొరవారి పుత్త్రుఁడగు మే॥ ఛారల్సు ఫిలిప్సు బ్రవునుదొరవారి యాజ్ఞను రచియించిరట. మాఘమాహాత్మ్యముమున్నగు ప్రబంధములీవ్యాఖ్యాత యితరకృతులు. ఈ వ్యాఖ్యానమునకు "ప్రతిపదార్థ ప్రకాశిక" యని పేరు.

No. **761.** వసుచరిత్ర సటీక.

VASUCARITRA SAṬĪKA.

Substance, paper. Size, 9 × 7 inches. Pages, 514. Lines, 18 on a page. Mode of writing, not good and not correct. Condition, fair. Appearance, old.

Contains the last three Āśvāsas but wants a small portion at the end of the 6th Āśvāsa.

This and the MS. described under the above number seem to form one complete copy. This is the same work as the above.

The date of transcription of the 5th Āśvāsa is given in Telugu.

Beginning:

Text:

క. నవలానవలావణ్యా
ర్ణవలాలిత కాంతిరమకు నయనద్యుతులణ్
నవనీరాజన మొసఁగుచు
నవనీరాజాగ్రగణ్యుఁ డనియెం బ్రేమణ్.

Comment:

టీక. నవలాగిరికాదేవి యొక్క-నవ = నూతనమైన, లావణ్యార్ణవ = సౌందర్యార్ణవమందు, లాలిత = పుట్టినటువంటి, కాంతి = కాంతియ నెడి, రమకు = లక్ష్మీదేవికి, సంపదకు, నయనద్యుతులన్ = నేత్రకాంతుల చేతను, నవనీరాజన మొసగుచు = నూతనమంగళహారతియిచ్చుచున్న, అవనీరాజాగ్రగణ్యుండు = భూపాలశ్రేష్ఠుండైన వసురాజు, ప్రేమన్ = ప్రీతిచేతను, అనియెన్ = పలికెను.

Text:

సీ. వరరత్న (పద్మ) మకరములకు-రగతంబులునీకు
సతినీవియింతి (త) చేసడలరాదె
బహుశతచ్ఛదరాశి భవదత్తవిభవంబు
నేత్రాంచలంబింత నెర (అ) పరాదె
అనఘదివ్యాహార ఖగ నీదు కెమ్మోవి
లెమముద్దింత పాలించరాదె

* * * *

ఇది శ్రీమద్రామచంద్ర వసుచరిత్రంబను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

Colophon:

గద్య. ఇది శ్రీమన్నవఖండమండితధరామండలాఖండలకుంపినీసార్వభౌమసమన్విత సామ్రాజ్యరాజాధిరాజపూజ్య ఇంగిలీషువంశపయఃపయోధిరాకాసుధాకర వినయాదిసుగుణరత్నాకర దేవిడ్డువసుంధరారమణహృదయకమలదివాకర సకలభాషావిశేషాభిభాషణ విద్యావినయనయవితరణాభరణపోషణ సకలకళానాథ చార్లీసు పిలిపుబ్రౌన్విభులాధినాథ కరుణాకటాక్షలబ్ధసమస్తవిభవాతిశయ విద్వజ్జనవిధేయ ములుపాకబుచ్చయనామధేయప్రణీతంబైన వసుచరిత్రప్రతిపదార్థప్రకాశిక యను టీకయందుఁ బంచమాశ్వాసము.

(వి-వి.)—

తుది మూఁడాశ్వాసములున్నవి. కడపట కొన్ని పద్యములు వ్యాఖ్యానము లేదు. వ్రాఁత బాగయినదికాదు. శైథిల్య గ్రంథపాతములు కలవు. ఈ ప్రతియు, పూర్వవర్ణితప్రతియుఁగలసి యొకసంపూర్ణప్రతియగును

పూర్వోక్తమైనది.

అవశాసంతమున " విధినామసంత్స మార్గశీర్ష శుద్ధపంచమీ అంగారకవారము " అని యున్నది.

No. 762. వాణీవిలాసవనమాలిక.

VĀṆĪVILĀSAVANAMĀLIKA.

Substance, paper. Size, 12½ × 7⅝ inches. Pages, 520. Lines, 19 or 20 on a page. Mode of writing, good but not incorrect. Condition, fair. Appearance, old.

Contains the first four Āśvāsas with omissions here and there.

Pages 521 to 534 are blank and 535 to 580 contain a running summary of the work in English by Mr. Brown.

This is a work of a miscellaneous nature dealing with a variety of subjects and based on Śāstras, Purāṇas, Itihāsas, etc. The author Raṅgaśāyikavi of Tēkumaḷḷa family was the son of Timmāṁbika and Kappyāmātya of Śrīvatsagōtra and was a disciple of Rāmabhadrārya. In composing the work, the author had the assistance of Mahaṅkāḷi Vēṅkaṭapati (Veṅgaya). This work has been dedicated to God Vēṅkaṭēśvara. Author's other works are—1. Tiruvaḷḷūru Vīrarāghavaśatakamu, 2. Kṛṣṇadaṇḍakamu, 3. Jānakīpariṇayamu (Yakṣagāna), 4. Dvipadabhāgavatamu.

Beginning:

శా. శ్రీవిశ్వంభర లాత్మపాదసమరస్సీ మేరుపీఠంబులన్
ఠీవు ల్మీఱఁగ శంభుశక్రముని వాణీనాథముఖ్యు ల్నుతుల్
గావింపన్ శుభబాధికప్రభలచేఁ గల్యాణవద్వేంకట
గ్రావాధ్యక్షుతఁ బొల్చు వేల్పుఁ గొలుతుం గైవల్యసంసిద్ధికిన్.

* * * *

చ. గురుకులవర్యుఁ గణ్వమునిగోత్రుని వామనదేవుపుత్రుని(న్)
స్థిరశుభచర్యు ధర్మపురి శ్రీనరసింహవరప్రసాది ని
ర్ధరఁ దగు నారదప్రకటితస్థితభాగవతక్రమాఢ్యునిన్
జిరమతి రామభద్రగురుశేఖరునిన్ భజియింతు నిత్యమున్.

సీ. . . . . . .
భీము సూరయఁ దిక్కప్రెగడ నన్నయఁ బోత
నార్యు నెఱ్ఱన సోము నమరు రంగ
నాథు శ్రీనాథు గౌరన నవ్యకావ్య
భాసురాంధ్రకవిత్వప్రబంధబంధు

రార్థసార్వజ్ఞ్యనిధుల మహాకవీంద్ర
వరుల నభినుతి గావింతు గరిమ నెఱయ

* * * *

ఆ. అనుచు నిష్టదేవతాభివందనమును
వరకవీంద్రనుతియు నెఱయఁ గుకవి
నిరసనంబుఁ జేసి నెమ్మితో నాకకృతి
యమరఁ బూనియున్న యవసరమున.

వ. ఉరగరాడ్గిరిపతి యుషఃకాలంబున మదీయదృగ్గోచరుం డై ప్రణామప్రణతులు గయికొని నీతలంచినకృతి వాణీవిలాసమాలికయన మద్వనమాలికభాతి మెఱయుచు మామకాలంకారంబగు; నగణితసుగుణుండును ప్రబంధకల్పనాధురంధరుండును, నగు మద్దాసుం డొకరుండు సహాయుండుగా నేతత్కృతి మత్సమర్పణంబు సేయు మని మన్మానసనివాసుం డయ్యె నంత నివ్విధంబు మద్గురుబాంధవజనంబుల కెఱింగించిన రోమాంచకంచుకితగాత్రులై మత్పుణ్యపరిపాకం బభివర్ణించి యిటనిరి.

సీ. . . . . . .
మహిమఁ జెన్నగు శ్రీవత్సమానిగోత్రుఁ
డనఘతర తేకుమళ్ళాన్వయైకధర్మ
పురనృసింహాంఘ్రిభజనాత్తనిరత రామ
భద్రగురుభక్తియుతుఁడు తిప్పప్రభుండు.

క. ఆ మంత్రి రామమాంబా
సీమంతినియందుఁ గనియె శ్రితసుకవిజన
స్తోమక్షేమంకరవి
ద్యామహిమాన్నత్యు నప్పయామాత్యుఁ దగన్.

ఉ. ఆయతకీర్తిశాలి యగు నప్పన యొప్పగు కృష్ణరీతి రు
క్మాయి శుభప్రదాయిని బుధాఢ్యవిధేయిని భార్యగాఁగఁ దాఁ
గాయజువంటి సద్గుణనికాయుఁ దనూభవుఁ గాంచె వైభవ
శ్రీయుతు రామనార్యు మతిశిక్షితదేవగణార్యు నయ్యెడన్.

సీ. ఆ రామమంత్రి సీతారమణీనిభ
సద్గుణనికురుంబ జనకదంబ

నుత కచరోలంబ సతి లక్ష్మమాంబ స
తుహినకాంతిఁ సముజ్జ్వలనిరూఢి
నరసింహవరజాతు నిరుపమవిఖ్యాతు
మతినిత్యు కప్పరామాత్యు సత్యుఁ
బ్రాకటసద్గుణస్తోకవిఖ్యాతాహ్వ
స్థిరకార్యరంహు నృసింహు నాన
నాబ్జరిపుబింబ యగునరసాంబఁ గనియె
నందు ననవరతాన్నదానాతిశయమ
హాప్రభావసదాచారవిప్రభజన
కప్పరామాత్యుఁ డమరు లోకప్రసిద్ధి.

* * * *

సీ. ఆ కప్పరార్యతిమ్మాంబల కవనిజ
నావనకల్పవృక్షాలిఁ బోలి
యింగితకీర్తుల హెచ్చినయచ్చన
ధర్మతత్పరుఁడైనధర్మనయును
రాజితసుకవిసభాజరామాజయు
ధీయుక్తు లొప్ప నారాయణప్ప
రమ్యవిద్యావిశారదబుధజనగేయు
రంగద్గుణస్థాయి రంగశాయి
యనఁగ నీవును జనియించి తంచితమతి
వారికరాంబుజదీప్తపంచాయుధముల
కరణి గౌరీశపంచవక్త్రములరీతి
నమితకీర్తిప్రభల ధర నతిశయిల్లి.

సీ. అన్వర్థనామపుణ్యాస్పద లైనభా
గీరథికృష్ణమ్మ ధీరకొండ
మాంబయు సైదోడులై వెలయ జనించి
యధికసత్కీర్తుల ననుపమధృతి
గజవెల్లిజనపదగతినైదిపురిబాంధ
వాధారవిద్యానిబోధసింధు
సన్నుతసుకృతైకసత్తసంతానసం
పన్నప్రసన్నత వన్నె కెక్కి

చెలఁగితివి రామభద్రార్య శిష్యవర్య
వేంకటాధిపపాదారవిందమాక
రందసుమలిట్ప్రధానందకందహృదయ
కృతి యొనర్పుము నీదుకోర్కెలు ఘటిల్లు.

చ. ఉరుశుభసన్మతిన్ దిరువలూరిపురాధిపవీరరాఘవ
స్థిరశతకంబు కృష్ణగుణదీపితదండక మొప్పుజానకీ
పరిణయయక్షగానమును భాగవతద్విపదప్రబంధమున్
విరచన చేసినట్లు యిది వేడ్క నొనర్పుము రంగధీనిధీ.

సీ. ధర ములురన్వయామరతరుఫలలీల
మంతు కెక్కెననంతమంత్రిపత్ని
యగులక్ష్మమాంబయం దను వొందఁగలశాబ్ధి
ఘనవీచి శ్రీకాంతకరణిఁ బొడమి
యన్వర్థనామ్ని యానట్టిలక్ష్మాంబ శ్రీ
రంగశాయి ప్రభ రంగుమీఱు
వరునిన్ను వరియించి నిరుపమశుభగుణో
దారసద్బాంధవాధారగరిమ
నమరివేంకటపతి సచ్చనాఖ్యు నయ్యు
నంతు వేంకటపతి జగన్నాథుఁ బద్మ
నాభు బాహులునాఁగ నందనులఁ గాంచి
ధరణివర్థిలునీకు సీధర్మమమరె.

తే. వరకవిబహుశ్రుతుఁడు శేషగిరినివాస
భక్తుఁడు వివేకియు బహుప్రబంధకర్త
విశదమతి శ్రీమహంకాళి వేంకటపతి
చెలిమి కాఁ డౌటఁ దగుఁ గార్యసిద్ధి నీకు.

సీ. అతఁడలకుత్సగోత్రాన్వయక్షీరపా
రావారతుహినాంశుఁ డై వెలుంగు
నన్నపార్యాన్నమాంబాత్మజుం డగుకోన
యాఖ్యుఁడు లింగమయందుఁ గనిన
గుణనిధి ఘనుఁ డప్పకొండాఖ్యుఁ డచ్చమాం
బికయందుఁ గనినసంప్రీతమతులు

లింగాఖ్యుఁ డలమేలుమంగాకృపార్ద్రుండు
విశ్రుతసుకృతి యగా వేంకటపతి
ప్రచురలీలఁ జతుర్విధరచన లెఱుఁగు
నెమ్మి నాతఁడు నీకృతి నిర్వహించు
నింపుదళుకొత్త శ్రీవేంకటేశు పేర
నంకితమొనర్పు మనుఁడు నే హర్షమొంది.

ఉ. ఏకకథాప్రసంగతి రహిన్ గవు లాద్యులు సత్ప్రబంధముల్
ప్రాకటమాధురీరసశుభస్థితిఁ జేసిరి వారి సత్కృపన్
శ్రీకరసత్పురాణము లశేషతరాగమసంహితైకబో
ధాకలితార్థము ల్వినినయంతయుఁ గూర్తుఁ బ్రబంధసంగతిన్.

* * * *

క. చేతోభవకోటివిలా
సాతతసౌందర్యదీపితాకృతికిం గం
జాతభవభవనుతప్ర
ఖ్యాతికిఁ గళ్యాణవేంకటాచలపతికిన్.

వ. సమర్పితంబుగా నేరచయింపంబూనిన వాణీవిలాసవనమాలిక యనుమహాప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన.

End:

క. ఓడళ్ల బండ్లున్ దీవెల
జాడలు నవియూర్ధ్వములఁ బ్రశస్తము సస్య
క్రీడారామగృహక్రియ
లోడక యిమ్మాడిట సేయ నురుశుభము లగున్.

* * * *

పం. మురామరారివీర ఘోరమూర్ధపంక్తిఖండనా
హారాజరాజమౌనిశేఖరార్చనప్రతోషణా
చిరంతనప్రసిద్ధశుద్ధసేవకాఘపోషణా
సరోజరోపకోటిరూపసారరమ్యభాషణా.

Colophon:

గద్య. ఇది శ్రీమదలమేల్మంగా వేంకటేశ్వరవరప్రసాదాశుకవివిచిత్ర మహాంకాళ్యప్పకొండార్యపుత్రపవిత్రగాత్రవినయగుణానునయవెంగయక

విసహాయ తేకుమెళ్లాన్వయపయఃపాథోధిపూర్ణసుధాకర తిమ్మమాంబాక
ప్పంగామాత్యకుమార సకలవిద్వజ్జనాధార శ్రీవత్సగోత్రపవిత్ర యాప
స్తంబసూత్రసత్కవిప్రమోదానుసంధాయి రంగశాయిప్రణీతంబైన శ్రీవా
ణీవిలాసవనమాలికయను మహాప్రబంధంబునందు . . . చతు
ర్థాశ్వాసము.

(వి-వి.)—

నాలుగాశ్వాసములు గలవు. వ్రాంతమంచిదే. తప్పులున్నవి.
శైథిల్యము లేదు. గ్రంథపాతము లించించుకగలవు.

ఇందు శాస్త్రపురాణాగమేతిహాసోక్తములగువివిధవిషయముల స్వ
రూపమును సూక్ష్మముగవర్ణింపఁబడినది. కర్త తేకుమళ్ల రంగశాయికవి
తిమ్మాంబిక కప్పరామాత్యులకుఁబుత్రుడు శ్రీవత్ససగోత్రుఁడు. రామ
భద్రార్యునిశిష్యుఁడు. మహాంకాళివేంకటపతి(వేంగయ)కవి యనునా
తఁడీగ్రంథకరణమున నీరంగశాయికవికిఁదోడ్పడెనట. ఇది శ్రీవేంకటే
శ్వరునకుఁగృతి యీఁబడినది. గ్రంథకర్త యితరకృతులు—(1) తిరువ
ళ్లూరు వీరరాఘవశతకము, (2) కృష్ణదండకము, (3) జానకీపరిణయ
ము, (4) ద్విపదభాగవతము.

గ్రంథము తుదను 45 పత్రములమేర బ్రౌనుదొరవారిచే నింగ్లీషున
నీగ్రంథవిషయవివరణము వ్రాయఁబడియున్నవి.

No. 763. వాణీవిలాసవనమాలిక.

VĀṆĪVILĀSAVANAMĀLIKA.

Substance, paper. Size, $12\frac{1}{2} \times 9\frac{3}{4}$ inches. Pages, 72. Lines, 16 on a page. Mode of writing, good but contains mistakes. Condition, fair. Appearance, old.

Breaks off in the second Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమాశ్వాసము, ద్వితీయాశ్వాసాదినిగొంతవఱకునున్నది. వ్రాఁ
తయందమైనది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లేదు.

పూర్వముహోలె.

No. 764. వాణీవిలాసవనమాలిక.

VĀṆĪVILĀSAVANAMĀLIKA.

Substance, paper. Size, $13\frac{5}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 133. Lines, 20 or 21 on a page. Mode of writing, good but faulty. Condition, fair. Appearance, old.

Breaks off in the latter portion of the second Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

మొదటినుండి రెండవ యాశ్వాసమునఁజాలవఱకునుగలదు. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 765. వాణీవిలాసవనమాలిక.

VĀṆĪVILĀSAVANAMĀLIKA.

Substance, paper. Size, $9\frac{7}{8} \times 1\frac{1}{2}$ inches. Pages, 41. Lines, 23 on a page. Mode of writing, good but not correct. Condition, fair. Appearance, old.

Begins on fol. 112*a* of the MS. described under No. 402 *ante*.

Contains a portion of the first Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

తొలియాశ్వాసమునఁగొంతవఱకున్నది. వ్రాఁతబాగయినది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 766. వాణీవిలాసవనమాలిక.

VĀṆĪVILĀSAVANAMĀLIKA.

Substance, palm-leaf. Size, $20\frac{1}{2} \times 1\frac{7}{8}$ inches. Pages, 346. Lines, 8 or 9 on a page. Mode of writing, fair but incorrect. Condition, injured. Appearance, very old.

Contains Āśvāsas one to four only.

Same work as the above.

(వి-వి.)—

నాల్గాశ్వాసములు. వ్రాఁత యొకతరబడిగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము కలదు. మిక్కిలి ప్రాచీనము.

పూర్వముపోలె.

No. 767. వికచోత్పలమాల.

VIKACŌTPALAMĀLA.

Substance, palm-leaf. Size, $17\frac{3}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 249. Lines, 5 on a page. Mode of writing, illegible and not correct. Condition, injured. Appearance, old. Omissions are found here and there on account of the injured condition of the MS.

Complete.

This is the same work as the one described under R. No. 43 of Vol. I, Part 3, Triennial Catalogue, which is only a copy made from this one.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁతజిలుగు. తప్పులున్నవి. గ్రంథము శిథిలమగుటచే నక్కడక్కడ గ్రంథపాతములు గలవు.

ఇది ఆర్. నె 43 రున వర్ణింపఁబడినదియే. ఆ ప్రతి కిది మాతృక యగును.

No. 768. విక్రమార్కచరిత్ర.

VIKRAMĀRKACARITRA.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7\frac{1}{2}$ inches. Pages, 459. Lines, 16 on a page. Mode of writing, good, written on 2/3 of each page and not correct. Condition, good. Appearance, old.

Contains eight Āśvāsas.

By Jakkana. This is the same work as that described under R. No. 153 of Triennial Catalogue of MSS., Vol. II, Part 3, but contains also the beginning. Janna the father of Siddhana to whom the work is dedicated, and Mantribhāskara, the uncle of Siddhana, were brought up by Dēvarāja Mahārāja and were rewarded by him often. Sūranna of Vennalaganṭi family, the uncle of Siddhanamantri, was one of the ancestors of another Sūranna who is said to be the author of Viṣṇupurāṇa in Telugu and who was rewarded by Reḍḍi Vēmādhīśwara.

A few line in Englis on the fly-leaf of the MS. by Mr. C. P. Brown deal with the composition of this work. Contents are noted on the margin throughout the MS.

The following notes apparently of Mr. Brown appear :—

I.—On the fly-leaf of the MS.

కవి జక్కయ్య చెప్పిన విక్రమార్కచరిత్ర.

This book, being of late date, and written at a period when Telugu literature was fallen into great neglect,—is rarely to be met with. I have procured only two manuscripts, which are in fact the same, as they have correspondent defects and probably were transcribed from the same original. Since writing this, I have procured two more copies, and in these also the defects and omissions correspond. Hence it is to be concluded that in these parts the work was left incomplete by the author. I have caused a summary of the story to be written in the margin throughout.

II.—Just at the beginning of the work.

N.B.—This manuscript being in some places imperfect I have cited it in the Dictionary by the numbers of the pages. If therefore it is again transcribed, those numbers must be noted on the margin.

III.—At the close of the MS.

N.B.—This word, సర్వం finis, is not in the other copy, and was, I imagine, inserted by the transcriber. The book not being complete . .

The other copy terminates thus :

మహాకావ్యంబునందు అష్టమాశ్వాసం మంగళ మహా శ్రీశ్రీశ్రీ జయనమః.

క. వ్రాలాశభ్రిలు తప్పులు
చాలంగా గలవుశబ్ద సంగతులెరుగఁ
గేలింబెట్టక నవ్వక
పోలంగాదిద్దరయ్య బుధజనులారా.

ఆ. వ్రాతతప్పువలన వాచకులలుగక
తప్పుగలిగినేని తగినయెడల
వలయునక్షరములు వర్ణించిదిద్దుడీ
సుకవులైనవారు సురుచిరముగ.

It is very possible that this poem was left only so far finished by the author. Being similar in structure to the Arabian Nights it is quite complete as far as it goes.

Beginning:

శా. శ్రీగౌరీకుచలీనమౌక్తికమణిశ్రేణీవిభూషామణి
ప్రాగల్భ్యంబులు కృష్ణపాండురతనుప్రౌఢిం బ్రతిష్ఠింపఁ దే
జోగణ్యుం డయి యొప్పు శ్రీహరివారేశుం డెప్డు రక్షించు వి
ద్యాగంభీరుని జన్నమంత్రిసుతు సిద్ధామాత్యచూడామణిన్.

*　　*　　*　　*

ఉ. ఘుత్రయిఁ దాఁ బ్రబంధపరమేశ్వరుఁ డై విరచించె శబ్దవై
చిత్రి నరణ్యపర్వమున శేషము శ్రీనరసింహరామచా
చిత్రములున్ బుధవ్రజగరిష్ఠత నెఱ్ఱయ శంభుదాసుఁ డా
చిత్రకవిత్వవాగ్విభవజృంభితుఁ గొల్చెద భక్తియుక్తితోన్.

* * * *

సీ. . . . .
మహిమఁ గొలువంగ నాస్థానమంటపమున
జనితసాహిత్యసౌహిత్యసరసగోష్ఠిఁ
జిత్త మిగురొత్త జన్నయసిద్ధమంత్రి
కొలువుగూర్చుండి నను వేడ్కఁ బిలువఁబంచి

సీ. సంస్కృతప్రాకృతశౌరసేన్యాదుల
గడియలో నొకశతకంబుఁ జెప్పఁ
బ్రహసనప్రకరణభాణాదిబహువిధ
రూపకంబులయందు రూఢి మెఱయఁ
జక్రచతుర్భద్రచతురుత్తరాధిక
క్షుద్రకావ్యములు పెక్కులు రచింప
నాంధ్రకవిత్వంబునందుఁ బ్రబంధంబు
మేలుగాఁ దజ్జ్ఞులు మెచ్చఁ జెప్ప
నిమ్ముల నేరీతి నేధాతువున నేమి
నవరసములను వర్ణనలు సేయ
సర నేకసంధాద్విసంధాత్రిసంధలఁ
దొడరినఁ బొరిఁబొరిఁ గడవఁ జదువ
నెవ్వఁ డేయవధాన మెఱుఁగు నయ్యవధాన
మున వాని కించుక ముల్లు సూప
వృత్తకందము కందవృత్తంబులునుజతు
ష్కందంబు మొదలుగాఁ గలుగుగర్భ
కావ్యవర్గము చెప్పఁగ్రమప్రబంధముల్
క్రొత్తలుపుట్టించుకొని లిఖింపఁ
గా నక్షరచ్యుతకంబు బంధచ్యుత
కంబు నామ . . . .
గోప్యంబులును క్రియాగోప్యంబులును భావ
గోప్యంబులును జెప్ప గోష్ఠియందుఁ

బద్యంబు గీతి నార్భటమునఁ జదువంగ
నెల్లవిద్యలనించు కెఱుఁగనేర్తు
వనుచు నెల్లూరితిరుకాళమనుజవిభుని
సమ్ముఖంబున సాహిత్యసరణి మెఱసి
మహిమ గాంచిన పెద్దయామాత్యసుకవి
మనుమఁడవు నీవు నీవంశమహిమ యొప్పు.

క. ఆడఁడు మయూరు రేఖను
కాడఁడుఁ బాణుండు బాణగతి మన మెఱియన్
బ్రోఁగు పెద్దయయన్నయ
మాడకు మాడెత్తు వానిమాటలు జగతిన్.

క. అని మీతండ్రిమహత్త్వము
జననుతసరసప్రసంగసంగతకవితా
ఘనతేజులు కవిరాజులు
గొనియాడుదు రఖిలరాజకుంజరసభలన్.

* * * *

క. చకటన నీవైదుష్యము
చకటన నీకావ్యరచనచాతుర్యంబుల్
చకటన నీవాగ్వైఖరి
చకటన నీయాశుమహిమ జకటనసుకవీ.

తే. వనము నిధియును నల్లిల్లు వరుస సుతులు
చెరువు గుడియును ధరఁ బ్రతిష్ఠితము లయ్యెఁ
గృతియుఁ గైకొన్న సప్తసంతతులవలనఁ
గీర్తి సుకృతంబులకు నేను గర్తనగుదు.

* * * *

చ. తలఁపఁ దదీయనాయకవితానముకంటెను సాహసక్రియా
కలితవదాన్యతాదిగుణగౌరవరేఖల విక్రమార్కభూ
తలపతి యెక్కుడై నెగడెఁ దచ్చరితంబు ప్రబంధశయ్యగాఁ
దెలుఁగునఁ జెప్పి యాకృతి పతిత్వము మా కొడఁగూర్ప నేర్పునన్.

వ. అని సవినయంబుగాఁ గనకమణిభూషణాంబర తాంబూలంబు
లొసంగి గారవించిన బ్రమోదించి తత్ప్రబంధబంధనాముఖాకల్పంబు గా
వాప్రధానోత్తమువంశంబు ప్రశంసించెద.

* * * *

సీ. వేదశాస్త్రపురాణవిజ్ఞానసరణిమై
నధిగతపరమార్థుఁ డై తనర్చె
నెద్దనపూఁడిరాజేంద్రచోడక్ష్మా
రమణుచే నగ్రహారములు వడసెఁ
గనకదండాందోళికాచ్ఛత్రచామర
ప్రముఖసామ్రాజ్యచిహ్నముల నొప్పె
సర్వతోముఖముఖ్యసవనక్రియాప్రౌఢి
నుభయవంశంబుః నుద్ధరించె
నన్నదానాదికానవిద్యాఘనుండు
పరమశైవసదాచారపారగుండు
హారితవంశాంబునిధిచంద్రుఁ డార్యనుతుఁడు
సుగుణవిభ్రాజి సూరనసోమయాజి.

క. అమ్మహితాత్మునిమనుమఁడు
సమ్మానదయాభిధానసౌజన్యరమా
సమ్మోదితబాంధవుఁ డై
యిమ్మహిలో సిద్ధమంత్రి యెన్నికకెక్కెన్.

చ. వనరుహనాభు కుద్ధవుఁడు వజ్రికి జీవుఁడు వత్సభారుణీ
శునకు యుగంధరుండు దితిసూతికి దైత్యగురుండు విక్రమా
ర్కునకును భట్టిరీతి నధికుం డగునన్నయగంధవారణం
బునకుఁ బ్రధానుఁడై నుతులఁబొందెను సిద్ధనమంత్రియిద్ధరన్.

వ. అమ్మహాప్రధానోత్తముండు.

చ. పరిణతనవ్యసౌఖ్యరసభావవిజృంభణభూతివిక్రియా
స్ఫురితచరిత్రతత్త్వసరసుం డగు పేరయయన్ననార్యసో
దరి యగుసూరమాంబిక ముదం బలరంగఁ బరిగ్రహించె భా
స్వరకమలాజనార్దనవివాహమహోత్సవలీల మీఱఁగన్.

క. ఆదంపతులకు సుకృత
ప్రాదుర్భావ మన మంత్రిభాస్కరుఁడు దయా
పాదితబాంధవనికరమ
హోదయుఁ డగుజన్నమంత్రి యుం గలిగె రొగిన్.

* * * *

సీ. విమలవర్తనమున వేదశాస్త్రపురాణ
వాక్యార్థసరణికి వన్నె వెట్టి
పరమహృద్యంబైనపద్యశతంబున
దేవకీతనయు విధేయుఁ జేసి
రసికత్వమున దేవరాయమహారాయ
కరుణాకటాక్షవీక్షణము గాంచి
కర్ణాటకటకము ల్గలయంగ మెచ్చంగ
గణకవిద్యాప్రౌఢి ఘనత కెక్కి
గురులఁ బోషించె సత్కవీశ్వరుల మంచెఁ
బ్రజలఁ బాలించె భాగ్యసంపద వహించె
హారీతమునిముఖ్యవంశరత్నాకరేంద్ర
చంద్రుఁ డైయొప్పు సిద్ధయజన్నమంత్రి.

* * * *

వ. అమ్మహామంత్రీశ్వరునకుఁ గులపాలికారత్నంబు.

సీ. . . . .
రూపమున నీవధూమణిఁ జూపి చెప్ప
జోడు లేరు సురాధిపసుదతి దక్క
ననఁగఁ బుణ్యపుమడి మోచి యక్కమాంబ
బంధువులపాలిసురభి నాఁ బరగె ధరణి.

క. ఆరమణీరమణులకును
శ్రీరంజిల్లంగ నవతరించిరి విభవో
దారుఁడు సిద్ధనమంత్రియు
నారూఢయశుండు భైరవామాత్యుండున్.

* * * *

సీ. చిత్రగుప్తులకైనఁ జింతింప నరుదైన
గణకవిద్యాప్రౌఢి ఘనత కెక్కె
నవరసంబులయందు నవ్యకావ్యంబులు
కవిజనంబులు మెచ్చగాఁ నొనర్చె
నాణిముత్తెముల సోయగము మించినవ్రాల
వరుసతో నిరుగేల వ్రాయఁ నేర్చె
నాత్మీయలిపిరియట్ల యన్యదేశంబుల

లిపులను జదువంగ నిపుణుఁ డయ్యె
దేవరాయనుహారాయధీవిధేయ
మంత్రివల్లభ చామనామాత్యదత్త
చామరచ్ఛత్రశ్రీకాదిసకలభాగ్య
చిహ్నముల నొప్పె జన్నయసిద్ధమంత్రి.

*   *   *   *

క. చందురుఁ గన్నపయోనిధి
చందంబున సిద్ధమంత్రి జనకానయనా
నందుండు తిప్పధీమణి
నంగనుఁ డగునిత్యసేవనస్థితి మించెఁ.

వ. తదీయానుజుండు.

సీ. . . . .
నీతిచేత వినీతిచే నేర్పు మెఱసె
గరిమదనరాజు ధనరాజుగా నొనర్చె
సుగుణచంద్రికానందితసుజనహృదయ
కైరవుం డగుజన్నయభైరవుండు

*   *   *   *

వ. ఈ దృగ్వంశవర్ణనాసముదీర్ణకీర్తి నిధానంబైన యమ్మంత్రి నిధానంబునకు.

*   *   *   *

ఉ. వెన్నెలకంటిసూర్యుఁడు వివేకగుణాఢ్యుఁడు వేదశాస్త్రసం
పన్నుఁడు రెడ్డివేమనరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్నకవీంద్రకుంజరుఁ డకుంఠితతేజుఁడు పెద్దతండ్రిగా
సన్నుతిగన్నసిద్ధనకు సంతతదానకళావినోదికిఁ.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నారచియింపంబూనిన కావ్యకథాలక్ష్మికి సుధాసాగరంబైన మధురానగరం బెట్టిదనిన.

(రెండవయాశ్వాసాంతమున.)

శా. శ్రీమద్బెల్లముకొండ_రవకృపాశ్రీలబ్ధసామ్రాజ్య

End:

ఉ. పాడిసమస్తముం బొగడఁ బాయక యాశ్రమవర్ణధర్మముల్
జాడలు దప్పకుండ మఱి సజ్జనరక్షణదుష్టశిక్షణ
క్రీడల భూషణంబులుగఁ గీర్తి వహించె ధరిత్రి నవ్విభుం
డేడవచక్రవర్తి పదియేడవరాజును నై మహోన్నతిన్.

* * * *

మ. శ్రీమదుభయాన్వయవిశేషతరకీర్తిబుధశేఖరవిరాజితవివేకా
కామితఫలప్రకరకల్పితవితీర్ణిజితకల్పకసమాజ సురరత్నా
స్వామిహితకార్యగతిసంఘటననైపుణవిచారనయమార్గమహనీయా
సామజహయాదిబహుసంపదభిరామగృహసన్నిహితమంగళమహాశ్రీ.

Colophon:

గద్య. ఇది శ్రీమదఖిలకవిమిత్ర పెద్దయయన్నయామాత్యపుత్ర శారదాదయావిధేయ జక్కయనామధేయప్రణీతం బైన విక్రమార్కచరిత్రం బనుమహాకావ్యంబునందు సర్వంబు నష్టమాశ్వాసము.

ఎనిమిదాశ్వాసములుగలవు. వ్రాఁత బాగుగా నున్నది. ప్రతి పత్రమున రెండువంతులుమాత్రమే వ్రాయఁబడినది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు చాలఁగలవు.

ఈ ప్రబంధమున విక్రమార్కుని సాహసౌదార్యాది గుణములను వెల్లడించు గాథలు వర్ణింపఁబడినవి. గ్రంథకర్త జక్కనకవి. ఈతఁడన్నయామాత్యునిపుత్త్రుఁడు. ఇతని తాత పెద్దయామాత్యకవి నెల్లూరు తిరుకాళరాజును దనపాండిత్యప్రకర్షచే మెప్పించినాఁడట. ఈగ్రంథము సిద్ధనమంత్రికిఁ గృతియీయఁబడినది. ఇతని తండ్రి జన్నమంత్రి. ఇతఁడు దేవకీతనయశతక కర్తయట! పెదతండ్రి మంత్రిభాస్కరుఁడు. జన్నమంత్రి సిద్ధనమంత్రి వీరిరువురును దేవరాయ మహారాయలచేతఁబోషింపఁబడి యాయనవలన ననేక పారితోషికములంబడసిరట. వెన్నెలకంటి సూరన్న యీసిద్ధమంత్రికిఁ బెదతండ్రియఁట. ఈ సూరన్న విష్ణుపురాణ కర్తయగు సూరన్నవంశమున పూర్వుఁడగును. ఈతఁడు రెడ్డి వేమాధీశ్వరుచే నగ్రహారములంబడసిన కవిశ్రేష్ఠుఁడట. విశేషములకుదాహృతభాగములంగాంచునది.

ఇది ఆర్. నె 153 రున వర్ణింపఁబడియున్నది.

ఈ గ్రంథకరణమును గుఱించినవిషయము కొంత బ్రౌనుదొరగారిచే నింగ్లీషున ముఖపత్రాదులపై వ్రాయఁబడియున్నది.

No. 769. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, paper. Size, $7\frac{7}{8} \times 6$ inches. Pages, 232. Lines, 15 on a page. Mode of writing, good but faulty; written on only one side of the paper. Condition, injured. Appearance, old.

Complete but imperfect owing to omissions here and there.

This is the same work as the one described under R. No. 68, Vol. I, Part III.

The different readings are noted in the MS. On the fly leaf of the MS., there is a pencil note probably of Mr. Brown which runs as follows :—

Chemacura Vencut Raz, author of this poem, wrote also the Sāraṅga-padya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు మెండు. గ్రంథపాత ములుగలవు. శైథిల్యము గలదు.

ఇది ఆర్. నె 68 రున వర్ణింపఁబడిన గ్రంథమే. ఇందు పాఠభేద ము లధికముగఁ జూపట్టుచున్నవి.

No. 770. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{3}{8}$ inches. Pages, 85. Lines, 5 on a page. Mode of writing, fair but incorrect. Condition, injured. Appearance, old.

Contains the second and the third Āśvāsas only.

Same work as that described under the previous number.

The name of the scribe and the date of transcription are given at the end of each of the Āśvāsas.

(వి-వి.)—

ద్వితీయ తృతీయాశ్వాసములు మాత్రము గలవు. వ్రాంత యొక తరబడిగా నున్నది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథ పాతము కాన్పింపదు.

ఇది పూర్వ వర్ణిత గ్రంథమే.

ద్వితీయాశ్వాసాంతమున :—

"సాధారణ సం॥ వైశాఖ బ. ౨ శె॥ నాడువరుకు కోటంశేషాచలం గుంమ్మిడి గంగులు కొమారుడు శివనాగులు అనువాడికి వ్రాషి యిచ్చెను" అనియు

తృతీయాశ్వాసాంతమున :—

"సాధారణ సంవత్సర శ్రావణ బ. ౯ సోంవ్వారం మూండుః మూడవరుకు గుంమ్మడి గంగులు (గంగులు) బాహదరుగారికి త్మ కొమాళ్లు శివంనాగులు స్వహస్థ లిఖితంగా వ్రాసి సమర్పించెను" అనియు నున్నది.

No. 771. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 61. Lines, 5 on a page. Mode of writing, fair but not correct. Condition, injured. Appearance, old.

Contains the first Āśvāsa without the introductory portion.

Same work as the above.

(వి-వి.)—

కృత్యవతరణిక వినా ప్రథమాశ్వాసము మాత్రము గలదు. వ్రాంత యొక తరబడిగా నున్నది. తప్పులు మెండు. శైథిల్య గ్రంతపాతములు లేవు.

పూర్వమువోలె.

No. 772. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $16 \times 1\frac{1}{4}$ inches. Pages, 84. Lines, 8 on a page. Mode of writing, fair but faulty. Condition, injured. Appearance, old.

Complete, but without the prefatory portion. The seventh leaf in the MS. is *missing*.

Same work as the above.

(వి-వి.)—

కృత్యవతరణికదక్క తక్కినదంతయు సమగ్రముగా నున్నది. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు కలవు. 7 వ పత్రము లేదు.

పూర్వమువలె.

No. 773. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $17\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 63. Lines, 5 or 6 on a page. Mode of writing, not good and not much faulty.

Condition, injured. Appearance, old.

Contains the first Āśvāsa complete without the prefatory portion and the second Āśvāsa incomplete.

Same work as the above.

(వి-వి.)—

కృత్యాది భాగము తక్కఁదక్కిన ప్రథమాశ్వాసభాగమును, ద్వితీయాశ్వాసమున గొంత దనుకను గలదు. వ్రాఁత మంచిది కాకపోయినను తప్పులు మిక్కిలి లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు నుండవచ్చును.

పూర్వమువలె.

గ్రంథముఖపత్రమున

"ప్లవంగ నామ సం॥ జ్యేష్ఠ శు ౧ శె తారికున కాలీవాసా వచ్చి వుప్పి నీరు పొంగిన తారీకు.

యీ విజయ విలాసమూ యీ శు ౩ సోమవారాన మాజేటి సర్వేశలింగంకు దొరికినది."

అని యున్నది.

No. 774. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{5}{8}$ inches. Pages, 74. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Condition, injured. Appearance, old.

Contains the second Āśvāsa complete and the third Āśvāsa incomplete.

Same work as the above.

(తె-తె.)—

ద్వితీయాశ్వాసము సమగ్రముగను తృతీయాశ్వాసమునఁ గొంత దనుకను గలదు, వ్రాఁత మంచిది కాదు. తప్పులును గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 775. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1½ inches. Pages, 126. Lines, 7 on a page. Mode of writing good, but full of mistakes. Condition, injured. Appearance, old.

Complete, but wants the prefatory portion.

Same work as the above.

(తె-తె.)—

గ్రంథావతరణికతప్ప తక్కినదంతయుఁ గలదు. వ్రాఁతయందమైనది. తప్పు లధికము. శైథిల్యము గలదు. గ్రంథపాతము కాన్పింపదు. పూర్వమువలె.

No. 776. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Pages, 43. Lines, 5 on a page. Mode of writing, scribbled and resembles Kanarese and full of mistakes. Condition, fair. Appearance, old.

Begins on fol. 1*a* of the MS. described under No. 468.

Pages 1—22 contain a portion of the first Āśvāsa from the beginning and the remaining pages contain certain select stanzas from the work. The foll. 12 and onwards are not numbered.

Same work as the above.

(వి-వి.)—

తొలినుండి కథారంభమునఁ గొంతవఱకు మొదలి పదొకొండు పత్రములయందును గలదు. తర్వాత పత్రములయందు సంఖ్య కానరాదు. వానియందు గ్రంథమున నక్కడక్కడ కొన్నికొన్ని పద్యము లెత్తి వ్రాయఁబడియున్నవి. వ్రాత కన్నడముఁ బోలిజిలుఁగుగా నున్నది. తప్పులు మెండు. శైథిల్య మంతగా లేదు. గ్రంథపాతము కలదు.

పూర్వమువలె.

No. 777. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Pages, 14. Lines, 6 on a page. Mode of writing, fair but incorrect.

Begins on fol. *3a* of the MS. described under No. 659.

Contains a fragmentary portion in the middle of the first Āśvāsa.

Same work as the above.

(వి-వి.)—

ప్రథమాశ్వాసమందలి నడిమి భాగము కొంతగలదు. వ్రాఁత యొక తరబడిగా నున్నది. తప్పు లున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వము వలె.

No 778. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¾ inches. Pages, 96. Lines, 8 on a page. Mode of writing, good and apparently correct. Condition, much injured and wants one leaf at the end. Appearance, very old.

Complete but very imperfect.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రమేకాని యతి శిథిల మగుటచే గ్రంథపాతము లధికముగాఁ గలవు. వ్రాఁత మంచిదే. తప్పు లంతగా లేవు. కడపట నొక పత్రము గూడ లేదు.

పూర్వమువలె.

గ్రంథాంతమున ఎద్దపూండి గ్రామ కరణములు కాపులు శనగ వరపు వెంకటాచలంగారి కుమారుడికా గ్రామమున నేపాతికెకుం (చెడు) వి స్తీర్ణం భూమిని దానముచేసినట్లు వ్రాసియిచ్చిన దానపత్రము శిథిల మొకటి కలదు.

No. **779.** విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Pages, 58. Lines, 5 on a page. Mode of writing, fair but not correct. Condition, much injured, and many leaves are missing and many of the existing leaves are broken and without numbers.

Begins on fol. 1 *a* of the MS. described under No. 535.

Incomplete. Contains only fragments here and there owing to the injured condition of the MS.

Same work as the above.

(వి-వి.)—

గ్రంథ మింతయున్నదన నలవికానంత శిథిలముగా నున్నది. పెక్కు పత్రములు కాన్పించవు. ఉండెడు వానిలోఁ జాల విఱిగిపోయినవి. గ్రంథపాతము లధికము. వ్రాఁత యొక తరబడిగా నున్నది. తప్పు లధికము.

పూర్వము వలె.

No. **780.** విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 112. Lines, 6 on a page. Mode of writing, not good and not correct. Condition, much injured. Appearance, very old. Many leaves are broken.

Complete but without the prefatory portion.

Same work as the above.

Name of the scribe and the date of transcription are extracted below as found at the end of the Ms.

(వి-వి.)—

కృత్యవతరణిక మాత్రము లేదు. వ్రాత మంచిది కాదు. తప్పు లున్నవి. శైథిల్యమువలననైన గ్రంథపాత మధికము.

పూర్వము వలె.

No 781. విజయవిలాసము.

VIJAYAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 112. Lines, 7 on a page. Mode of writing, fair but incorrect. Condition, injured. Appearance, old.

Wants the prefatory portion.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS.

(వి-వి.)—

కృత్యవతరణిక భాగముతక్కిందకి్కిన దంతయు గలదు. వ్రాంత యంత మంచిది కాదు. తప్పులు కలవు. శైథిల్యముకలదు. గ్రంథ పాతములు కలవు.

పూర్వమువోలె.

No. 782. విజయవిలాసము (సవ్యాఖ్యానము).

VIJAYAVILĀSAMU (WITH COMMENTARY).

Substance, paper. Size, $12 \times 7\frac{3}{4}$ inches. Pages, 376. Lines, 22 on a page. Mode of writing, good but not correct. Condition, fair. Appearance, old.

Complete but without the prefatory portion.

The text is the same as the above. The commentary is by Jūlūri Appayapaṇḍita who seems not to have commented upon the prefatory portion.

Beginning:

Text:

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యీ విజయవిలాసంబను శుభోదర్కప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన నైమిశారణ్యమహామునులకు రౌమహర్షణి యిట్లని చెప్పం దొడంగె.

Comment:

టీ. అభ్యుదయ . . . . వృద్ధిగా అభ్యుదయ శ్రేయస్సులయొక్క పరంపరా పంక్తులకు అభివృద్ధిగా మిక్కిలివృద్ధియగునట్టు

గాను నాయొనర్పంబూనిన నేనురచించుటకుయత్నముచేసినటువంటి యీ విజయవిలాసమనేపేరుగలిగిన శుభోదర్క శుభరూపమైన ఉత్తరకాల ఫలముగల ప్రబంధంబునకు కావ్యమునకు కథా కథయొక్క క్రమంబు సరళి యెట్టిదనిన యేలాగంటిదంటెను నైమిశారణ్యమహామునులక్కు నైమిశ నైమిశమనేపేరుగల అరణ్య వనమందలి మహామునులకు మునిశ్రేష్ఠులకు రౌమహర్షిణి రోమహర్షణునియొక్క కుమారుడైన సూతుడు యిట్లనియె యీలాగనిచెప్పెను.

End :

Text :

భు. అరాతిక్షమాభృద్భిదాంచత్కృపాణా !
నరాధీశ్వరాకారనాళీకబాణా !
స్థిరానందనారామసేవాధురీణా !
విరాజచ్చతుష్షష్టివిద్యాప్రవీణా. !

Comment :

టీ. అరాతిక్షమాభృద్భిదాంచత్కృపాణా అరాతి శత్రువులైనటువంటి క్షమాభృత్ రాజులయొక్క భిదా భేదనమందు అంచత్ ప్రకాశిస్తున్నటువంటికృపాణా ఖడ్గముగలవాడా, నరాధీశ్వరాకారనాళీకబాణా నరాధీశ్వర నరులకుప్రభువైనరాజుయొక్క ఆకార రూపమువహించినటువంటి నాళీకబాణా కమలమయ్యేవేబాణముగలిగినటువంటిమన్మథుఁడా అనగా మన్మథునితోసమానమైన చక్కదనముఁగలవాఁడా అని అర్థము, స్థిరానందనారామసేవాధురీణా స్థిరా భూమియందలి నందనారామసేవా నందనవనమునుసేవించడమందు ధురీణా ధురంధరుడైనయింద్రుడవైనవాఁడా అనగాభూమియందుయింద్రునివలెప్రకాశిస్తున్నవాఁడా అని అర్థము, విరాజచ్చతుష్షష్టివిద్యాప్రవీణా విరాజత్ మిక్కిలిప్రకాశిస్తున్నటువంటి చతుష్షష్టి అరువదినాలుగైనటువంటి విద్యా విద్యలయందు ప్రవీణా సమర్థుడవైనవాఁడా.

Colophon :

Text :

గద్య——ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధసారసారస్వతనయ. వినయధురీణసకలకళాప్రవీణ అచ్యుతేంద్రరఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమానవేంకటరాజకవిప్రణీతంబైన విజయవిలాసంబను మహాప్రబంధంబునందుసర్వంబును ద్రుతీయాశ్వాసము.

Comment:

టీ. యిందుకు ప్రథమాశ్వాసప్రకారమే.

(వి-వి.)—

అవతారికతక్కఁదక్కిన గ్రంథమెల్లఁగలదు. వ్రాఁతమంచిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది చేమకూరవేంకటపతికృతవిజయవిలాసమునకు, జూలూరి-అప్పయపండితుఁడు రచియించిన టీక. గ్రంథావతారిక కాయన టీక వ్రాయలేదు కాఁబోలును; ఇందుమూలముకూడఁగలదు.

No. **783.** విజయవిలాసము (సవ్యాఖ్యానము).

VIJAYAVILĀSAMU (WITH COMMENTARY).

Substance, paper. Size, 13¾ × 8¼ inches. Pages, 23. Lines, 25 on a page. Mode of writing, good but not quite correct. Condition, good. Appearance, old.

Begins on fol. 141*a*. The other works herein are:—Kṛṣṇakatha 1*a*, Āndhradīpika 12*a*, Dēśiyapadanighaṇṭu 23*a*; Vaidyanighaṇṭu 48*a*; Śivayōgasāramu 108*a*; Cauḍappa Śatakamu 120*a*; Vēmanapadyamulu 129*a*.

Contains 32 stanzas in the first Āśvāsa from the beginning of the story.

Same work as the above.

(వి-వి.)—

కథారంభమునుండి ౩౨ పద్యములు మాత్రముకలవు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

No. **784.** విజయవిలాసము (సవ్యాఖ్యానము).

VIJAYAVILĀSAMU (WITH COMMENTARY).

Pages, 63. Lines, 36 on a page. Mode of writing, good but not quite free from mistakes. Condition, good. Appearance, old.

Begins on fol. 226*a* of the MS. described under No. 436.

Contains 129 stanzas in the first Āśvāsa from the beginning of the story.

Same work as the above

(వి-వి.)—

కథారంభమునుండి ౧౨౯ పద్యములు కలవు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వవర్ణితగ్రంథమే.

No. **785.** విజయవిలాసము (సవ్యాఖ్యానము).

VIJAYAVILĀSAMU (WITH COMMENTARY).

Substance, paper. Size, $11\frac{3}{8} \times 7\frac{1}{4}$ inches. Pages, 286. Lines, 29 on a page. Mode of writing, good and not quite correct. Condition, injured. Appearance, old.

Complete but without the prefatory portion.

Same work as the above. This is the original from which the work described under No. 781 ante was copied.

A note, apparently of Mr. C. P. Brown, which appears on the fly-leaf of the MS.f runs as follows :—

" This commentary on the Vijayavilasam, a very celebrated Telugu poem, was written by the learned Zuluri Appaya, on a comparison of six manuscripts under the directions of C. P. Brown at Masulipatam in 1831.

N.B.—The preface is wanting in this copy and must be supplied from my first manuscript when the book is copied fair."

The name of the commentator and the date of the completion of commentary are extracted as given at the end of the MS.

(వి.వి)—

కృత్యవతరణిక తక్కఁ దక్కినదంతయుఁగలదు. పత్త్రమున కొక్కవైపున వ్రాయఁబడినది. వ్రాఁతమంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కలవు.

పూర్వవర్ణితగ్రంథమే. ఇది నె 781 రున వర్ణింపఁబడిన గ్రంథమునకుమాతృక.

గ్రంథాంతమున.

"యీవిజయవిలాసప్రబంధమునకు టీకరచించేలాగున చార్లీసు పిలిఫ్ బ్రౌణుదొరగారు సెలవిచ్చినందున మచిలీపట్టణమందు జూలూరి అప్పయ్యా పంతులు రచించడమైనది. ఇంగిలీషు సంవత్సరము ౧౮౩౦ డిశంబరు ది ౧౧. వికృతినామసంవత్సర మార్గశిర బ॥ ౧౨ లవరకు సంపూర్ణమైనది"

అనియున్నది.

No. 786. (అల్లాడ) విజయభూపతి సింహవిలాసము.

(ALLĀḌA) VIJAYABHŪPATI SIṀHAVILĀSAMU.

Substance, palm-leaf. Size, $9\frac{7}{8} \times 2\frac{1}{4}$ inches. Pages, 80. Lines, 13 on a page. Mode of writing, good and incorrect. Condition, fair. Appearance, old.

Begins on fol. 2*a*. The other works herein are: Rājamahēndrapuramōhana daṇḍakamu, 41*a*; Rājayōgasāramu; 48*a*.

Complete but without the first canto.

A prabandha purporting to describe the amours of Allāḍa Vijaya Bhūpatisiṁha who is stated to have ruled at Rajahmundry after Rājarāja Narēndra. The work is stated to have been written by his wife Saundaryadēvi, daughter of Rācavītī Narapati and Mauktikāmba. This is made out from the work itself, which appears to be a literary larceny; and it is evidently the same as Mannārudāsavilāsamu of Raṅgāji who has described the amours of her paramour Vijayarāghava Naik of Tanjore.

Beginning:

క. శ్రీవిజయభూపతినృప
భూవలయప్రాజ్యరాజ్యపోషణదక్షా
శ్రీవత్సకలితవక్షా
శ్రీవరమహేంద్రపురీశశ్రీలక్ష్మీశా.

వ. అవధరింపుము.

ఉ. ఎంతటివేడ్క-గాంచెనవనీశుమహోత్సవముంగనుంగొనన్
కాంతలుదామలోకమునఁగల్గుబుధోత్తములేఁగుదేరన

త్యంతమనోహరాకృతిని దానునువచ్చెవసంతమంత నే
కాంతసుగంధవాసితదిశాంతలతాంతముసంతసంబునన్.

Colophon:

ఇది శ్రీమన్నారాయణకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమానసారసారస్వతధురీణయు, విచిత్రతరపత్త్రికాశతలిఖితవాచికార్థావగాహన ప్రవీణయు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషావిశేషశారదయు, రాజనీతివిద్యావిశారదయు విజయభూపతిసింహనరేంద్రవిభునిత్యసంభావితయు విద్వత్కవిస్తుతగుణసేవితయు రాచవీటినరపతిబహుజన్మతపఃఫలంబును మౌక్తికాంబాగర్భశుక్తిముక్తాఫలంబును, సరససద్గుణకదంబయునగు-సౌందరివచనరచనాచమత్కృతిం జెన్నుమీర అల్లాడ భూపతిసింహవిలాసంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

End:

సీ. శ్రీరామచంద్రనిర్మితమైనయాసేతు
వెన్నివేలేండ్లు తా నెసఁగుచుండు
నలవిభీషణుఁడు నత్యకలంకమతి లంక
నెన్నివేలేఁడ్లుతా నేలుచుండు
. . . ఇలనెన్నివేలేండ్లు
సొంపుమీఱఁగభరియింపుచుండు
మహేంద్రనాథుచరిత్రమహినెన్నివేలేండ్లు
విబుధులుగొనియాడవెలసియుండు
నన్నివేలేఁడ్లుపుత్త్రపౌత్త్రాభివృద్ధి
రాజ్యలక్ష్మీసమృద్ధినిరంతరముగ
విజయమ్ముఁజాలఁగైకొనివెలయఁగలఁడు
విజయభూపతిసింహనరేంద్రవిభుఁడు.

(వి.వి.)—

ప్రథమాశ్వాసముతక్కుఁదక్కినగ్రంథమెల్లఁగలదు. వ్రాంతచక్కనిది తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

రాజరాజనరేంద్రునవంతరము రాజమహేంద్రపురాధీశ్వరుఁడయిన యల్లాడవిజయభూపతిసింహుని శృంగారచరిత్రమునాతనిభార్యయు, రాచవీటినరపతికినిమౌక్తికాంబకునుఁబుత్రియునగు సౌందరీదేవి, అల్లాడ విజయభూపతిసింహవిలాసమను పేరఁ బ్రబంధముగా రచియించినట్లిందుఁగలదు.

ఇది వట్టిబూటకముగాఁ దెలియవచ్చుచున్నది. తంజావూరి తెలుఁగు రాజై సుప్రఖ్యాతుఁడైన విజయరాఘవనాయకుని ప్రేమపాత్రమగు రంగాజియను స్త్రీ రచియించిన విజయరాఘవనాయకచరిత్రమే యగు మన్నారుదాసవిలాసమను ప్రబంధమే యిది యగును. కర్తపేరు, కృతినాయకునిపేరు, మొదలగునవి యిందన్యథాకరింపఁబడినవి. ఇందిప్పుడున్నవిధమునఁ గృతినాయకాదులు చరిత్రాంశపరిశీలకులకు గోచరింపకున్నారు.

No. 787. విష్ణుమాయానాటకము.

VIṢṆUMĀYĀNĀṬAKAMU.

Substance, paper. Size, 12¾ × 8 inches. Pages, 319. Lines, 25 on a page. Mode of writing, good but not free from mistakes. Condition, good. Appearance, old.

Complete except without the prefatory portion.

A classical Prabandha in five Āśvasas by Cintalapūḍi Ellakavi dealing with the different wonderful actions of God Viṣṇu. A reference may be made to R. Nos. 346 and 347 for more particulars regarding the author. His other works are Rādhāmādhava and Tārakabrahmarājīyamu.

Beginning:

తే. భాగవతముఖ్యుఁడగు శుకబ్రహ్మచేత
భాగవతసత్కథా పరబ్రహ్మవిద్య
యెలమి వినుచుఁ బరీక్షిన్నరేంద్రచంద్రుఁ
డచ్యుతక్రీడ లాత్మ కింపారఁ బలికె.

చ. కనుఁగొన నింద్రనీలమణికాంతినొకప్పుడు పూర్ణచంద్రచం
దనరుచి నొక్కవేళ నరుణద్యుతి కుంకుమదీప్తి నొక్కచోఁ
దనర్చి గుణత్రయాత్ముఁడయి తానె సమస్తమునైన దేవునిన్
వనరుహనాభుఁ బల్మరు మనంబున భావనచేసి వేఁడియున్.

* * * *

శా. ఈమార్గంబున శాస్త్రవాక్యములు ప్రత్యేకార్థయుక్తంబులై
భూమిం బెక్కుమతంబులన్నడవఁగా బుద్ధిప్రకారోన్నమ
త్సామర్థ్యంబున నెల్లవారు బహువాదప్రౌఢి నాయామతం
బే మేలంచు భ్రమింపుచుంద్రు తమకేదిష్టంబు తన్ముద్రతోన్

చ. కమలదళాక్షుఁ డింతటికిఁ గారణ మావెడగాని యింద్రజా
లము భువనత్రయంబు సకలక్రియలుం దదభీష్టకేళితం
త్రములరయంగ నాతనిమనంబున కెట్టులుదోఁచెనట్ల వి
శ్వముఁజరియించు నెవ్వరికిశక్యము స్వేచ్ఛఁ బరంబు పొందగన్.

వ. మహామాయానాటక సూత్రధారుండగు నప్పరమ పురుషుండును జూపు దివ్య కేళీకృత్యంబులు బహువిధ విచిత్ర ప్రహ్లాదకారణంబులు వినవలతువేని సావధానుండవై యాకర్ణింపుము.

* * * *

End :

వ. అని సన్నుతించిన నమ్మహామునిమండల మధ్యంబుననున్న యప్పుండరీకాక్షుం డక్షిగోచరంబైన యట్లందఱు జయజయధ్వానంబు లొనర్చిరి దివిజపుష్పవర్షంబులు గురిసె నతనియందుల భక్తికభినందించి గోవిందశర్మ వీడ్కొలిపిన ద్వారకానగరంబునకుంబోయి శార్ఙ్గపాణి యాలింగనాది సంభావనలు గైకొనియుండె; నారదాదియోగీంద్రులును నమ్మహామునీంద్రులును ధర్మనందను దీవించి యాతనికి గోవిందశర్మ యుపదేశించిన బ్రహ్మోపదేశంబు తమకతమక యుపదేశించుటగాఁ దలంచి హరిని స్మరించుచుఁ దమతమ నెలవులకుం బోయిరి. ధర్మపుత్త్రుండును సహోదర బంధుమిత్రవ్రాతంబుతో, హరినారాధించుచు సమస్త సామ్రాజ్య లక్ష్మీవిభవంబు లనుభవించుచు సుఖంబుననుండెనని పరీక్షిన్నరేంద్రునకు శుకబ్రహ్మ చెప్పుటయును.

క. వేదాంత తత్త్వనిశ్చయ
వేదమనోవేద్య మదనవిద్యాలీలా
మోదితరాధా ముఖకమ
లోదర తాంబూలరస సముత్సుకహృదయా.

స్రగ్విణి. సామజప్రస్తుతా సన్మునీంద్రార్చితా
హైమపీతాంబరా స్వాంఘ్రిభూతాంబరా
కామలీలాకృతీ కౌస్తుభాలంకృతీ
కోమలాంఘ్ర్యంబుజా కుందదంతవ్రజా.

Colophon :

ఇది శ్రీ మదనగోపాల చరణకమల సేవాధురీణ సత్కళాపారీణ కృష్ణభట్టారక పౌత్త్రి చింతలపూఁడి కామయ ప్రభుపుత్త్రి సుకవివర్య

రాధామాధవ యెల్లనార్యప్రణీతంబైన శ్రీవిష్ణు మాయానాటకంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

గ్రంథావతరణిక కొఱంత. కడమగ్రంథమెల్లఁ గలదు. వ్రాఁత బాగైనది. శైథిల్యము లేదు. గ్రంథపాతము లల్పముగాఁ గలవు. తప్పులు లేకపోలేదు.

విష్ణుమాయావిలాసమను పేరుగల యీ యయిదాశ్వాసముల రసవత్ప్రబంధమున విష్ణుదేవుని మాయామాహాత్మ్యము దెలుపు కథలు వింతవింతలవి వర్ణింపఁబడినవి. గ్రంథకర్త చింతలపూఁడి యెల్లకవి. ఆర్. నెం ౩౮౬ రు రాధామాధవము, ఆర్. నెం ౩౮౭ రు తారకబ్రహ్మరాజీయము, నీతని యితరకృతులు. ఈ కవినిగూర్చి మీఁది గ్రంథముల విషయ వివరణములందుఁ జూచునది.

No. 788. విష్ణుమాయానాటకము.

VIṢṆUMĀYĀNĀṬAKAMU.

Substance, paper. Size, $11\frac{3}{8} \times 7\frac{1}{4}$ inches. Pages, 354. Lines, 22 on a page. Mode of writing, good but not without mistakes. Condition, injured. Appearance, old.

Complete but without the prefatory portion.

Same work as the above.

The MS. described under No. 786 is copied from this MS.

(వి-వి.)—

అవతారిక కొఱగాఁ గడముగ్రంథమెల్లఁగలదు. వ్రాఁత మంచిది. శైథిల్యమున్నది. తప్పులు లేకపోలేదు.

ఇది నెం 786 రు వర్ణితమగు దానికి మాతృకయే.

No. 789. విష్ణుమాయావిలాసము.

VIṢṆUMĀYĀVILĀSAMU.

Substance, paper. Size, $12\frac{1}{8} \times 8$ inches. Pages, 297. Lines, 22 on a page. Mode of writing, good but incorrect. Condition, good. Appearance, old.

Complete in five Āśvāsas.

A classical poem dealing with the part played by God Viṣṇu when he appeared in the form of Mōhini a lovely and captivating damsel. Similar to the work described under R. Nos. 786 and 787. The author of the work is Vēṅkaṭakavi, son of Narasāmātya, of Bhāradvājagōtra. Eragudipāṭi Śrīgirimantri is the remote ancestor. Historical information regarding the author's genealogy, and the place Bitraguṇṭa are given in the work which is dedicated to God Veṅkaṭēśvara.

Beginning :

ఉ. శ్రీయలమేలుమంగ నెదఁ జెన్నుగఁ దాల్చి మహానురక్తిచేఁ
బాయకభర్తలోకమునఁ గృపారసవీక్షణ సంప్లుతాత్ములం
జేయుచు బిట్రగుంట నివసించిన వేంకటభర్త నవ్యకా
వ్యాయతవాగ్విలాస మహిమాతిశయంబులఁ బ్రోచుఁగావుతన్.

ఉ. ఎవ్వరికిత్తు నీకృతిని నెవ్వరు దీనికి దక్షులంచు నే
నువ్విళులూరుచు న్వెదక నుజ్జ్వల రత్నవిభూషణాంగుఁడై
మవ్వముతోడ నాకలను మన్మథకోటి విలాసమూర్తితో
మువ్వలు నందెలు న్మొఱయ మ్రోలను నిల్చిన కృష్ణుఁగొల్చెదన్.

* * * *

సీ. . . . .

మోహనసత్కవి ముఖ్యుబాణాఖ్యుని
నాంధ్రభాషాచార్యు నన్నపార్యు
శ్రీకరకృతివిరాజిని సోమయాజిని
నీశ్వరార్చనధుర్యు నెఱ్ఱపార్యు
మొదలు పూర్వకవీశ్వర ముఖ్యులకును
వర్తమానోత్తమ కవీంద్ర వర్యులకును
బ్రణుతిగావించి తత్కృపా భరితమతిని
గావ్యమొకటి రచియింపఁ గడఁగినాఁడ.

* * * *

వ. అని నిశ్చయించి మదీయ వంశావతారంబు వర్ణించెద.

సీ. . . . .

ఘనుఁడు భారద్వాజ మునివరేణ్యుని గోత్ర
సంభవుఁడార్య ప్రసన్నముఖుఁడు
సకలకళానిధి యకలంకమతిశాలి
సద్బుద్ధి దేవతాచార్యసముఁడు

సర్వసద్గుణమణిఖని సత్యధనుఁడు
భాగ్యసదనుఁడు యెఱగుడిపాటిఘనుఁడు
అతులితాచారి సర్వసమ్మతవిహారి
మానితోదారి శ్రీగిరి మంత్రిశౌరి.

ఆ. అట్టి నరసమంత్రి కా వెంగమాంబకుఁ
బుత్రకుండ శుభచరిత్రకుండ
విష్ణుభక్తిరతుఁడ వేంకటాఖ్యాతుండ
సుకవిజనహితుండ సుమహితుండ.

* * * *

ఉ. ఇట్టి మదీయవంశమున కెంతయు నభ్యుదయాభివృద్ధిగా
గట్టిగ వేంకటేశపదకంజయుగార్పిత మైనకావ్యమే
నిట్టురచింపఁబూనితి మహీసలిఁ జంద్రదివాకరంబునా
నట్టుగ సత్కవీశ్వరుల కాత్మముదంబుగఁ బెద్ద లౌననన్.

వ. అని . . కృతీశ్వరుఁడగు బిట్రగుంట వేంకటేశ్వరుల చరిత్రంబుగొంత నే నెఱింగినంత వివరించెద.

క. పతగ కులేశ్వరగతికిన్
హతదితిజపతికిని గాంచనాచలధృతికిన్
శ్రుతిసంస్తుతికిని సన్ముని
వితతిపతికి బిట్రగుంట వేంకటపతికిన్.

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన విష్ణుమాయా విలాసంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమంబు.

End:

మ. అనుచున్ శౌనకముఖ్యమౌనులకు నెయ్యంబొప్పసూతుండుచె
ప్పిన యీపుణ్యచరిత్ర సర్వజగతిం బెంపొందుసత్యంబునై
యినచంద్రస్థితిలోకపావనమునై యిష్టార్థసంధాయియై
వనజాతాక్ష కృపాకటాక్షవశతన్ వర్ధిల్లు నెల్లప్పుడున్.

చతుర్థకందము. శారివనరుహాలోచన
భూరతవినిహత దితిసుత బుధనుత విష్ణో
ధీరాఘన వర్ణిహరీ
శ్రీరతకనకవసనధర చిరతరకరుణా.

Colophon:

గద్య. ఇది శ్రీమద్వేంకటేశ్వర వరలబ్ధ కవిత్వ రచనాచమత్కార సుజనభజనాచార భారద్వాజ గోత్రపవిత్ర నరసనామాత్య పుత్ర సకల సుకవిజనసఖ్య వేంకటాఖ్య ప్రణీతంబైన విష్ణు మాయావిలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతము లక్కడక్కడ నున్నవి.

అయిదాశ్వాసముల యీ రసవత్ప్రబంధమున విష్ణుమూర్తి మాయావిలాసములు వర్ణింపఁబడినవి. నె 786, 787 రుల వర్ణితములగు గ్రంథములవంటిదే. కృతికర్త వేంకటకవి, నర్సనకొడుకు, భారద్వాజగోత్రుఁడు, ఎఱగుడిపాటి శ్రీగిరిమంత్రి యీతనివంశమున మూలపురుషుఁడు. కవివంశవృత్తాంత మతిదీర్ఘముగా వర్ణింపఁబడియుండుటచే నిం దుదాహరింప లేదు. ఈకృతి బిట్రగుంట వేంకటేశ్వరస్వామికి సమర్పింపఁబడినది. బిట్రగుంటను గూర్చియు, వేంకటేశ్వర స్వామిని గూర్చియుఁ గొంతచరిత్రము గ్రంథమునఁ గలదు. కాని అదికూడ నతిదీర్ఘముగా నుండుటచే నిందుదాహరింప లేదు.

No. 790. విష్ణుమాయావిలాసము.

VIṢṆUMĀYĀVILĀSAMU.

Substance, paper. Size, 9⅛ × 6½ inches. Pages, 159. Lines, 16 on a page. Mode of writing, good and written only on one side of the paper, but not correct. Condition, good. Appearance, old.

Complete in three Āśvāsas but two stanzas at the end of the third Āśvāsa are wanting.

Begins on fol. 1*a*. The other work herein is Kāvyālaṅkāra Saṅgrahamu.

A Prabandha dealing with the same story as that described under R. Nos. 786—789. The author, Rōsanūri Vēṅkaṭapati, son of Gaṅgaṇamantri, bears the title "Tikkayajva" which was awarded by Kumāra Ecabhūpāla, the father of Baṅgarēcanṛpāla, Zamindar of Veṅkaṭagiri, to whom the work was dedicated.

Beginning:

శా. శ్రీవక్షోజతటీపటీర మెదప్పైఁ జెన్నొందఁగానంజన
గ్రావేంద్రార్జున కూటకల్పిత శుభాగారంబునం దుజ్జ్వల
ప్రావీణ్యుండగు వేంకటేశ్వరుఁడు శుంభత్పుత్త్రపౌత్త్రాదిక
శ్రీవర్ధిష్ణుఁడు బంగరేచవిభునిన్ శ్రీమత్కృపం బ్రోవుతన్.

* * * *

మ. స్వవశంబైతగు కాళికావరకృపా సంపూర్ణతన్ శబ్దసౌ
ష్ఠవచిత్రార్థసలక్షణ క్రమనిరూఢ ప్రక్రియాన్వితమా
కవితాతత్వమహత్వను స్ఫుభలవకార్ణించె నేమేటి భ
వ్యవచోమాధురి నా పెడూరికవిఁ బెద్దామాత్యుఁ గీర్తించెదన్.

* * * *

క. వింతగనొకకృతి సేయఁగఁ
జింతించుచు సకలరీతి శృంగారకళా
క్రాంతమగునట్లు గాఁగను
సంతసమునసుండునట్టి సమయమునందున్.

చ. పటుభట హేమమందిర శుభక్రమరత్నకవాటకూట వి
స్ఫుటతరసాలఖేయ నవసుందరపద్మవిలాస సంభృతో
త్కట మదనాగవేగజిత గౌరవవాయుతురంగమైన వేం
కటగిరిరాజధాని నతికౌతుకకీర్తి కళాభిరాముఁడై.

సీ. . . . .

తనకటాక్షంబు శ్రితజనోద్యానవనవ
సంతనైరంతరీ విలాసంబుగాఁగ
వెలసినకుమార యేచభూవిభుకుమారుఁ
డెలమి నెలుగోటి బంగారు యేచవిభుఁడు.

* * * *

పనరేంద్రుఁడు వైరి సైనికాసీశ్వర
కోటకారాగార పేటినుంచె.

* * * *

మ. నను శ్రీభూపతి లింగపాదభజనానందున్ గుమారేచభూ
జనపాలాగ్రణి తిక్కయజ్వయనుచుం జాలంగఁ బేరిచ్చి ప్రో

చిన(బెంపొందిన రోసనూరికులునిన్ శ్రీవేంకటాఖ్యుంగృపా
ఘనగంభీరశుభైకదృష్టి వెలయంగాఁజూచి పల్కెం దగన్.

క. నీవొకర్ కృతి ఘటింపఁగ
భావంబునఁ దలఁచియున్న బహువిధశృంగా
రావిర్భవమగు తత్కృతి
శ్రీవెలయఁగ నంకితంబు సేయుము మాకున్.

శా. శ్రీనారాయణచర్యయై యిహపరశ్రేయస్కరంబై శివా
జానిస్వాంత మహానురాగయుతమై సర్వక్రియాసంపదన్
మాన్యౌ సుందర బంధురస్థితులఁ బ్రేమన్విష్ణుమాయావిలా
సానూనంబగు సత్కృతి న్విరచితంబైయొప్పఁ గాఁజేయుమీ.

చ. అని బహుమానపూర్వ వినయాదరతోషణ మంజుభాషణా
ద్యనుపమకర్ణభూషణ నవాంబర సంభృతుఁగాఁగ వేడ్కని
చ్చిన కపురంపుఁదమ్ములము చేకొని మంచిదటంచు నెమ్మనం
బున ననురాగవల్లి కలుపాల్పుదలిర్పఁగ సమ్మతంబునన్.

సీ. ఏవర్ణనీయుఁడియ్యి లను శ్రీహరిపాద
జలజజాతుఁడు పద్మకులుఁడనంగ
నేబంగరేచ భూమీశ్వరుఁడతివీర
మాతసుపౌత్రుఁడీ మహినుతింప
నేకుమారేచ భూమీంద్రుఁడుపట్టంపు
కోమలికమ్మకర్కును సుపుత్రుఁ
డేబంగరేచ మహీమండలాధ్యక్షుఁ
డభినవ విష్ణుమాయానిలాస

గీ. సత్కృతికినాథుఁ డాతనిసన్నుతింపఁ
దగిన న్నాద్దైనభాగ్య మెంతగవచింప
ననుచు మదిలోన సంతోషమగ్గలింప
నెరసిమతియును దృఢబుద్ధి నివ్వటిలఁగ.

క. సితకేతనునకుఁ దద్విల
సితకాంతికరోర శత్రుచేతోభీతి

స్థితి హేతునకును భూనుత
సతతపరాక్రమవిశాల సంజాతునకున్.

*　　*　　*　　*

క. శ్రీయుతముగ నంకితముం
జేయంగాఁ బూనినట్టి శృంగారకళా
శ్రేయోదాయక హరిహర
మాయావిలసత్ కథాక్రమం బెట్లనినన్.

Colophon:

ఇది శ్రీమద్దత్తాత్రేయ గురుచరణారవింద మకరంద బిందుసందోహా నందమానసేందిందిర భద్రకాళీవరప్రసాదాసాదిత కవితాచమత్కార కుమారేచ నృపదత్త "తికర(?)యాజ్వ" నామాంతరభాసుర రోసనూరిలింగనామాత్య పౌత్రగంగన మంత్రిపుత్త్రి కాశ్యపగోత్రపవిత్ర వజ్రకంకట విశంకటమతి వెంకటపతి కవిప్రణీతంబైన విష్ణుమాయావిలాసంబను శృంగార ప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

End:

క. శ్రీరోసనూరిభూపతి
గౌరీశదయానులబ్ధ కామితఫలశృం
గార వెలుగోటికుల బం
గారేచ నృపాలచంద్రకవనమ్ము గేంద్రా.

*　　*　　*　　*

క. అని వైశంపాయనముని
జనమేజయునకును విమలచారిత్రునకున్
వినవిన వేడుకపరిగొన
వినిపించిన పుణ్యకథ వివేకస్ఫూర్తి.

క. శ్రేయుంబగలువిష్ణు మాయావిలాస మీ
కథపఠించివ్రాయఁ గన్నవిన్న
జనులకెల్లఁబుత్ర సంపద లాయురా
రోగ్యభాగ్యములు నిరూఢమగును.

శా. నానారత్నవిచిత్రభూషణ కళానైపుణ్యమూర్ధన్య గౌ
రినారీరమణాంఘ్రి పద్మవిలసద్భృంగాంతరంగాజయ

శ్రీనిత్యోత్సవ మందిరాంతర బహుశ్రేయస్కరా బంధు సం
తానా వెల్గోటి బంగరేచనృపతీ ధర్మజ్ఞ విద్వన్నిధీ.

(వి-వి.)—

సమగ్రము కాని తృతీయాశ్వాసాంత మించుక లేదు. వ్రాఁతతిన్ననిది. పత్రమున కొక వైపున మాత్రము వ్రాయఁబడినది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

ఈ మూఁడాశ్వాసముల యపూర్వకావ్యమున విష్ణువు మాయామోహినీరూపమున నీశ్వరుని మోసపుచ్చినకథ వర్ణింపఁబడినది. కర్త రోసనూరి వేంకటపతి. గంగనమంత్రి పుత్త్రుఁడు. కృతిభర్త వెలుగోటి బంగరేచనృపాలుఁడు. వేంకటగిరి ప్రభువు. ఈతని తండ్రియగు కుమారేచభూపాలుఁ డీకవికిఁ "దికరయజ్వ" యను బిరుదము నొసంగెనట. విశేషము లుదాహృతపద్యములం గాంచునది.

No. 791. వీరభద్ర విజయము.

VĪRABHADRAVIJAYAMU.

Substance, paper. Size, $11\frac{3}{4} \times 7\frac{1}{8}$ inches. Pages, 229. Lines, 23 on a page. Mode of writing, fair but not correct. Variations in reading are interlined. Condition, injured. Appearance, old.

Begins on fol. 1*b*. The other works herein are Sūryatanayāpariṇayamu 123*a*, Dvipada Bhallāṇacaritra 229*a*, Dvipada Sāraṅgadhara-caritraṭīka.

Complete.

Same work as that described under R. No. 292 of the Triennial Catalogue of MSS., Volume 2, part III.

A note, apparently in Mr. C. P. Brown's hand, on the fly-leaf of the MS., is as follows :—

"This poem is grounded on a story in the Śiva Vāyupurāṇa. The style is classical and elegant. The present copy is grounded on two manuscripts."

(వి-వి.)—

సంపూర్ణము. వ్రాఁత యొకతీరుగానున్నది. తప్పులు మెండు. శైథిల్య మధికము. గ్రంథపాతములు కలవు. పాఠాంతరములు బంతులనడుమ నెక్కింపఁబడినవి. ఇది ఆర్ నెం 292 రున వర్ణింపఁబడిన గ్రంథమే.

No. 792. వీరభద్రవిజయము.

VĪRABHADRAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1¼ inches. Pages, 162. Lines, 6 or 7 on a page. Mode of writing, fair, but full of mistakes. Condition, fair. Appearance, old.

Complete.

Same work as the above.

The name of the scribe and the date of transcription are extracted below as given at the end of the third Āśvāsa.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంతమంచిదికాదు. తప్పులు మెండు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు కాన్పింపవు.

పూర్వమువోలె.

తృతీయాశ్వాసాంతమున: "శ్రీహాలసూరసోమేశ్వరార్పణమస్తు . . . క్రోధనామసంవత్సర ఫాల్గుణశుద్ధ ౧౨ అంగారకవారంనాడు . . . . హాలసూరు సుబ్బయ్య కుమారుఁడు చాయప్పవ్రాశిన వీరభద్రవిజయం . . . . " అని యున్నది.

No. 793. వీరభద్రవిజయము.

VĪRABHADRAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 16⅜ × 1¼ inches. Pages, 152. Lines, 7 or 8 on a page. Mode of writing, not good and not quite correct. Condition, injured. Appearance, old.

Complete.

Same work as the above.

The name of the scribe and the date of transcription are given below as found at the end of the MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులు లేకపోలేదు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున: "ప్రమోదూతనామసంవత్సర జ్యేష్ఠశుద్ధ 3 లు శకిర-తాళ్ల మామిడికి అవిరిసుందరి వ్రాసిపెట్టుచ్చిన ప్రతిప్రకారాన మాదేటి రాముడు వ్రాసిన వీరభద్రవిజయం . . . " అని కలదు.

No. 794. వీరభద్రవిజయము.

VĪRABHADRAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1½ inches. Pages, 215. Lines, 6 or 7 on a page. Mode of writing, fair but not correct. Condition, injured. Appearance, old.

Complete, but a few leaves here and there are wanting.

Same work as the above.

The name of the scribe and the date of transcription are extracted below as found at the end of the MS.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత యొకతరబడిగా నున్నది. తప్పులు కలవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు గలవు. అకడకడ కొన్ని పత్రములు కాన్పింపవు.

పూర్వమువోలె.

గ్రంథాంతమున: "భావనామసంహ్వత్సర కార్తిగ బ॥ ౧౧ సో వరకు . . . అల్లైగోపుౘ్రవ్రాశిన పొస్తుకం" అనియున్నది.

No. 795. వీరభద్రవిజయము.

VĪRABHADRAVIJAYAMU.

Substance, palm-leaf. Size, 13¾ × 1¼ inches. Pages, 160. Lines, 5 or 6 on a page. Mode of writing, not good and not correct. Condition, injured Appearance, old.

Many leaves are wanting. Contains the third and fourth Āśvāsas imperfectly.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. తృతీయ చతుర్థాశ్వాసములు అరకొరలుగా గలవు వ్రాత తిన్ననిది కాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు గలవు.

పూర్వమువోలె.

No. **796**. వైజయంతీవిలాసము.

VAIJAYANTĪVILĀSAMU.

